భగవంతుని మీది పగ



ఉపోద్ఘాతము

ఇవి పురాణవైరమను శీర్షికతో వ్రాయఁబడుచున్న పదునాలు నవలలు. ఏనవల కానవలే. పదునాలింటను కలిసి ఒకటే కథయుండదు. ఒకదానితో నొకదానికి సంబంధ ముండదు. కొన్నింటియందు సంబంధమున్నను, అది ప్రధానము కాదు. కాని ఈ నవల లన్నింటికి కలిపి పురాణవైరమన్న శీర్షిక ఎందులకు? పురాణ వైరమన్న పేరెందులకు?

ఈవిషయము ఈనవలలో నచ్చటచ్చట పరామర్శింపఁబడును. మనకు వేదశాస్త్ర పురాణేతిహాసములు గలవు. వానిలో పురాణమున్నది. పురాణ మనగా నేమి? "పురాణం పంచలక్షణం" అని మనవా రన్నారు. పురాణ మైదు లక్షణములు గలది. సర్గము, ప్రతిసర్గము, మన్వంతరములు, రాజవంశములు, అనువంశములు, అని ఈ అయిదు లక్షణములు పురాణములయందుండును. సర్గమనగా మొదటజరిగిన సృష్టి లక్షణము, మహాప్రళయము జరిగిన తరువాత తొలిసారి సృష్టిక్రమము స్వరూప మెట్లుండునో అది సర్గము. తరువాత కొన్ని కొన్ని ప్రళయములు జరుగును. అప్పుడు మరల సృష్టి జరుగును, దానిపేరు ప్రతిసర్గము. మన పురాణములలో ఒక [illegible] స్నానమునకు పోయినట్లు, ఒక చేప [illegible] రక్షింపుమని అడుగగా, దానిని తన చెంబులో తీసి [illegible] అది చెంబునకు పెద్దదై నాకు ఈచెంబు చాలుట [illegible] పాత్రలో వేసెను. అట్లు పెరిగి పెరిగి సముద్ర [illegible] దయ్యెను. ఆచేప ఆమనువుతో [illegible] సముద్రములు పొంగి భూమి మునిగి [illegible] నున్న జీవరాశులలో ఒక్కొక్క జీవ

రాశి కొక్కొక్క వ్యక్తిగా తీసికొనివచ్చి నావపైన నెక్కి
ప్రళయాంతమున మరల సృష్టిని నిలుపుదువుగాని
చెప్పగా నతడట్లు చేసెను. ఇది ప్రతిసర్గము. అనగా మహ
అహంకారము మొదలగు వాటినుండి మరల సృష్టి జరు
లేదు. మహదహంకారాదులనుండి జరిగెడు సృష్టి సర్గము.
తత్పూర్వమందున్న జీవరాశులయొక్క ప్రతులు మిగిలి
వానినుండి మరల సృష్టి సాగుట ప్రతిసర్గము. బైబిలులో
'నోవాస్ ఆర్క్' అని యున్నది. నోవా అనువాడు ఒకతె
డలో జీవరాశులయొక్క ప్రతులను తీసికొనివచ్చినట్లు దాని
వలన మరల సృష్టి ప్రారంభమైనట్లు చెప్పబడినది. అది ప్రతి
సర్గము. సర్వ విద్యలు సర్వజ్ఞానము నితర దేశములకు, భారత
దేశమునుండియే వెళ్ళినవి. అట్లు వెళ్ళిన జ్ఞానములో బైబిలు
లోని కథ యొకభాగము. మూడవది మన్వంతరములు. కృత
త్రేతాద్వాపర కలి యుగములు నాల్గు కలిపినచో నొక
మహాయుగము ఇట్టి మహాయుగములు 71 జరిగినచో నొక
మన్వంతరము. అట్టి పదునాల్గు మన్వంతరములు జరిగినచో
నప్పుడు మహా ప్రళయము వచ్చును. ఈ లెక్క ఎక్కడ!
పాశ్చాత్యులు మనకు నేర్పెడి చరిత్రలోని లెక్క ఎక్కడ!
అల్పమైన యూహగల వారి మార్గమును మన మనుసరించు
చున్నాము. నాల్గవది రాజవంశము. సృష్ట్యాదియందు గల
సూర్య చంద్రవంశ రాజుల చరిత్రములు మన పురాణము
లలో నున్నవి. అనువంశములనగా వారినుండి కలియుగములో
వచ్చిన బహు రాజవంశముల చరిత్రము. ఇది నేడు చరిత్ర
మను పేరున కళాశాలలలో పాఠశాలలో చదివింపబడు

[illegible] దానిని పాశ్చాత్య చరిత్రకారులు పలువిధము
[illegible] మార్పు చేసి వారి ఇష్టమువచ్చినవి చదివించు
[illegible] మన పెద్దలు వాని ననుసరించుచున్నారు. మనకు
[illegible] లేదని పాశ్చాత్య పండితులు నేర్పిరి. వారి
[illegible] మన ఇంగ్లీషు పండితులు దానిని ప్రతిదినము
[illegible]. కొందరు నిజమే యనుకొనుచుండిరి. ఏ
[illegible] అగూటిపలుకే పలుకునని యా ఇంగ్లీషు చదువే
[illegible] పాశ్చాత్య సంప్రదాయమునందే దగుల్కొన్న
[illegible] వారి మాటలే విశ్వసించుటలోఁ దప్పేమియు లేదు.
ఇంతకు చెప్పవచ్చిన దేమనగా మన పురాణములు
[illegible]. మన ఋషులకు చరిత్ర జ్ఞానము లేదనుట, మన
[illegible] నాగరికతను ఎంత తక్కువ పరచినచో వారి ఏలుబడి
[illegible] గొప్పగా సాగునని పాశ్చాత్యులు పన్నిన పన్నుగడ.
ఇంగ్లీషువారు క్రైస్తవులు. బైబిలునందు విశ్వాసము
[illegible]. పాశ్చాత్యదేశములన్నియు నింతే. వారి బైబిలులో
సృష్టి క్రీస్తుపూర్వము రెండువేలసం॥క్రిందజరిగినది. నూటతొం
[illegible]కోట్ల సంవత్సరముల పూర్వము మనసృష్టి జరిగినదని
[illegible] చెప్పుచున్నారు. ప్రతి సంవత్సరములో పంచాంగ
[illegible] తీసి చూడుడు. సృష్ట్యాది గతాబ్దాః సృష్టి మొదలు
[illegible] తరువాత గడచిన సంవత్సరములు. అవి ఎన్ని? నూట
[illegible]యైదుకోట్లపై చిల్లర. కలిగతాబ్దాః కలిలో గడచిన
[illegible]సరములు. అవి ఎన్ని? అయిదువేల అరువది. ఇట్లు మన
[illegible]లు సంవత్సరము సంవత్సరము లెక్కపెట్టుకొని
[illegible]చున్నారు. దానిని కాదనుట ఎట్లు? పాశ్చాత్యుల

బుద్ధి ప్రమాణమెట్లు? క్రీస్తుశకము 1960. మరి పదిలక్షలసంవత్సరములు జరిగిన తరువాత క్రీస్తుశకము నెట్లులెక్కపెట్టుదురు? వేలమీఁదనున్నప్పుడు లెక్కపెట్టవచ్చును. లక్షలు కోట్లైనప్పుడెట్లు? క్రీస్తు పూర్వమున లెక్కవేసినను, కోట్లమీఁదనున్న సంఖ్య వారినెమరుకురాదు.

మన కలియుగము ప్రవేశించినప్పటికే వారికి లెక్కకుదరలేదాయె. వారి సృష్టి అప్పుడు జరిగినట్లాయెను. ఇది ఏమి లెక్క! అయిదువేల అరువది సంవత్సరముల క్రింద కలి ప్రవేశించెనని పంచాంగములు చెప్పుచున్నవి. భారతయుద్ధమప్పుడు జరిగినదని భారతములో దాఖలాలున్నవి. ఆర్యభట్టు మొదలైన మనపూర్వ ఖగోళ శాస్త్రజ్ఞులు వ్రాసిపెట్టినారు. వాని నన్నింటిని పాశ్చాత్యులు కాదన్నారు. ఇంగ్లీషు నేర్చిన మన పెద్దలు వారినే విశ్వసించుచున్నారు. మనవాండ్రకు పురాణములయందు చెప్పఁబడిన సర్గ ప్రతిసర్గములయందు విశ్వాసములేదు. డార్విను సిద్ధాంతమునందు విశ్వాసము.

మన దేశములో కొందఱు పెద్దలీవిషయమును చాల పరిశ్రమచేసి పాశ్చాత్యుల సిద్ధాంతములు తప్పులని ఋజువుపరచినారు. టి. యస్. నారాయణశాస్త్రిగారు శంకరుని కాలము నిర్ణయించుచు ఈ విషయములను సమగ్రముగా చర్చించి మహాభారతయుద్ధము సుమారు అయిదువేలఏండ్ల క్రింద జరిగినట్లు నిరూపించిరి. తరువాత నడింపల్లి జగన్నాథరావుగారు నిరూపించిరి. తరువాత కోట వెంకటాచలముగారు మన సర్వచరిత్రము విస్పష్టముగా విలిఖించినారు.

గ్రీకుల రచనలలో సాంద్రకోటస్ అన్నమాట యున్నది. దానిని పాశ్చాత్యులు మౌర్యచంద్రగుప్తుడని యర్థము చెప్పినారు. దానిలో పురాణములలోని కలిరాజవంశ మంతయు తారుమారైనది. ఈయన గుప్తచంద్రగుప్తుఁడు గాని మౌర్యచంద్రగుప్తుఁడు గాఁడు. మనకు మగధరాజవంశ చరిత్ర యున్నది. కల్హణపండితుఁడు తన రాజతరంగిణిలో కాశ్మీర రాజ చరిత్రము పూర్తిగా వ్రాసినాఁడు. నేపాళరాజవంశ చరిత్రము సమగ్రముగఁ గలదు. గుప్తచంద్రగుప్తుని వదలిపెట్టి మౌర్యచంద్రగుప్తుఁ డనుటతో సర్వము నాశనమైపోయినది. పాశ్చాత్యచరిత్ర కారులు ఈ సిద్ధాంతము అకాండ తాండవము చేసినారు. మనచరిత్రను వారియిష్టము వచ్చినట్లు మలచిరి. మన పండితు లదియే చదువుచున్నారు. విద్యార్థులచేత అదియే చదివించుచున్నారు.

ఈ విషయము సమగ్రముగ నెఱుఁగఁగోరువారు భారతచరిత్రభాస్కర బిరుదాంకితులైన పండిత కోట వెంకటాచలముగారి గ్రంథములను చదువ వలయును. భారతయుద్ధము అయిదువేల ఏండ్లక్రితము జరిగినదని తెలిసికొనగోరువారు, నడింపల్లి జగన్నాథరావుగారు వ్రాసిన మహాభారతయుద్ధకాలనిర్ణయమును టి. యస్. నారాయణశాస్త్రిగారు వ్రాసిన శంకరాచార్యకాల నిర్ణయములను చదువవలయును. ఈ రెండు గ్రంథములు ఇంగ్లీషు భాషలో వ్రాయబడియున్నవి. ఆ గ్రంథములు గ్రహములయొక్కచారము, వాని లెక్కలు మొదలైన వానితో నిండియుండును.

ఈ చరిత్రను పలుమంది పాశ్చాత్యులుద్ది పాడు

చేసిరి. పంక్తులు తప్పించి దుర్వ్యాఖ్యానములు చేసి హిందువులయొక్కయు, బౌద్ధులయొక్కయు వ్రాతలను పరిహసించి దుర్మార్గములు చేసిరి. ఈ దౌర్మార్గ్యమును ప్రారంభించినవాఁడు సర్ విలియమ్ జోన్సు. తరువాత చాలమంది పాశ్చాత్యచరిత్రకారులు వారి ననుసరించిరి. మన వేదాంతములయం దభిమానముగల మాక్సుముల్లరుకూడ చరిత్ర విషయములో దుష్టముగానే వ్రాసెను. ఇంగ్లీషులో నొక సామెత యున్నది Blood is thicker than Water.

ఇంతకు సప్తర్షి మండలముయొక్క గమనముమీఁద మహాభారత యుద్ధకాల నిర్ణయము చేయఁబడవలయును. ఇది పెద్ద కథ. పోనిండు. పురాణముల ప్రకారము చూచినచో సప్తర్షిమండల చారమునుబట్టి లెక్కకట్టినచో సాంద్రకోటస్ గుప్తచంద్రగుప్తుఁడని అంగీకరించినచో, నన్నియు సరిపోవును. సరిపోయెడు నీలెక్కయుండఁగా, సరిపోని లెక్కకట్టి పురాణములు తప్పనుటలోని తెలివి ఏమి? అందులోని న్యాయమేమి? దానియందలి విశ్వాస మిట్టిది.

ఆలెక్క ప్రకారము కలి ప్రవేశము మొదలు సంయుక్త పృథ్వీరాజుల కథ దనుక పాశ్చాత్యులు తారుమారు చేసిరి. ఆ కాలము అనగా సుమారు మూఁడువేలఏండ్ల కాలము. మహమ్మదు గోరీ వచ్చువఱకు మన చరిత్రలో పాశ్చాత్యులు చేసిన యవక తవకలు కాదని నవలల రూపమున నిరూపించుటకు చేసెడి ప్రయత్న మిది.

అందుచేత దీనికి 'పురాణవైర'మని శీర్షిక ఏర్పరుపబడినది.

పీఠిక

ఇది మొదటి నవల. ఇందులో భారతయుద్ధమైన తరువాత వందయేండ్లు గడచిననాటి కథవ్రాయబడినది. నవలకు కావలసిన కల్పన లన్నియు నుండును. కాలము మాత్రమది. అప్పుడు జనమేజయ మహారాజు తుంగభద్ర యొడ్డున, కొందఱుమునులకు కొంత స్థలము దానముచేసినాఁడు. ఆ దానశాసన మున్నది. మరి యింతకన్న నేమి ప్రమాణము కావలయును. ఈ నవలలోని కథ ఆ నాటిది.

మగధరాజవంశ చరిత్రము సంపూర్ణముగాఁ గలదు. భారతకాలములో భీమార్జున కృష్ణులు వెళ్ళి, జరాసంధుని చంపిరి గదా! జరాసంధుని కొడుకు సహదేవుఁడు. అతని కొడుకు మార్జారి. ఇరువదియిద్దఱు రాజులు మహాభారత యుద్ధము జరిగిన తరువాత గిరివ్రజము రాజధానిగా వెయ్యియిరువదియొక్క సంవత్సరములు రాజ్యము చేసిరి. ఇట్లు మగధరాజ వంశచరిత్ర మంతయు చక్కగా నిరూపితమై యున్నది. ఇది మొదటి నవల. ఈ కథలో ప్రధానముగా నాంధ్రదేశమే వర్ణింపఁబడినది. తరువాత వచ్చు కొన్ని నవలలో ఈ మగధరాజవంశములు, వాని మార్పులు చేర్పఁబడును.

పాశ్చాత్యుల చరిత్రలోని మొదటి విచిత్రమేమనగా శాలివాహన మహారాజును, విక్రమార్క మహారాజును కల్పిత చక్రవర్తులనుట. విక్రమార్క మహారాజు కాలములో కాళిదాసుండెను. కాళిదాసు 'జ్యోతిర్విధాభరణము' అన్నజ్యోతిషగ్రంథము వ్రాసి దానిలో తాను రఘువంశకుమారసంభవ మేఘసందేశములు వ్రాసితిననియు ఆ రాజునకు తాను స్నేహితుఁడయుననియు చెప్పికొన్నాఁడు. ఆవిక్రమార్క మహారాజు కల్పితమహారాజట! (Myth). ఇంక పాశ్చాత్యుల చరిత్రను నమ్ముట ఎట్లు! మన పెద్దలు నమ్ముచున్నారే! దానికి సమాధాన మేమి?

విశ్వనాథ సత్యనారాయణ.

భగవంతుని మీది పగ

౧

వేసఁగిసూర్యుఁడు నడిమింటికి రాఁబోవుచున్నాఁడు. ఎండలో దూరానఁ దెలియుంగరాలు కట్టుచున్నవి. ధాత్రి యుడుకు లుమియుచున్నవి. అదియంతయు ఱాతినేల. ఱాతినేల యనఁగా వట్టికొండప్రదేశ మని కాదు. చెక్కలు చెక్కలుగా ఱాళ్ళు పొరలు పొరలుగా ధాత్రియంతయు నిండి యున్నది. అది యానేలయొక్క స్వభావము. తీవ్రాతపము మేనిచర్మ మెరియించుట సహజమే. కనులు బైరులు క్రమ్మించుటయు సహజమే. చెవులకుఁ జిలుతలు వేయుట యచ్చెరువుగా నున్నది. పైనుండి యొకసన్నని జలప్రవాహము వచ్చుచున్నది. ఎక్కువ వెడల్పు లేదు. అంకించి దూఁకినను దూఁకవచ్చును కాని దానిపేరుమాత్రము నది. ఆమె చంద్రభాగ. పూర్వ మెప్పుడో చందురునినుండి విడివడ్డ యొక్క వెన్నెలపాయ నీటికట్టుగాఁ బ్రవహించియుండుట వామె కాపేరు కల్గుటకు కారణ మయియుండవచ్చును. ఆ చంద్రభాగ ప్రవహించి ప్రవహించి యొక ప్రదేశము చేరెను. అక్కడితోఁ గొండ యాగిపోయెను. క్రిందికి నాలుగయిదు తాళ్ళ లోతుండును. ఆకొండయంచునుండి క్రిందికిదూఁకెను. ఆ ప్రదేశ మొకపెద్దలోయ. దూఁకిననీరు పెద్దచెలువు కట్టుట సహజమే. ఆలోయలోఁ జల్లగా నుండును. నీరు నిలువ

యుండును. పెద్ద చెఱువులుగాఁ గట్టిన నీరు దానికి మించి
నప్పుడుగదా ప్రవహించుట. ప్రవహించి చాలదవ్వు పోయి
నప్పుడుగాని కొండమీఁది పలుచని కాలువవంటి కాలువగా
నేర్పడదు. ఈలోయలోమాత్రము జలసమృద్ధి, చెట్లు, తీగలు,
పచ్చిగడ్డి, కాయగసురులు, నోషధులు, చిన్నచిన్ని నీటినిలు
కడలు, ఱాలఱాలనడుమ సన్నని నీటివెల్లువలు, పట్టిన పాచి
చేతఁ గాలుజారుటలు, బ్రహ్మాండములయిన వృక్షములు పెరిగి
పై నెండ రాకుండ నెండ తగులకుండ నడివేసంగిలో నా ప్ర
దేశము హిమాలయపర్వతమువలె నుండునట్లు చేసెను.

మానవజాతి విచిత్ర మయినది. కొందరు వట్టి క్షుద్బా
ధానివారణమాత్రజీవులు. మరికొందరు శరీరసౌఖ్యమార్గా
న్వేషణాపరులు. ధనముయొక్క లేమియుఁ, గలిమియు నిట్టి
మానవప్రకృతిభేదమునకు హేతువులుగాఁ జెప్పఁ దగినట్లు
కనిపించును. యథార్థమునకు ధనము తత్స్వభావభేదమునకుఁ
గారణము కాదు. కొందరు సహజముగా సుఖలాలసులు.
కొంద రూఱకే బ్రదుకుదురు. ధనవంతులయిండ్లలోననే
కొంద రేమి వేసి పెట్టినను దిందురు. కొందరి కాపదార్థ
మున్ననే రుచించును. ఇది ధనవంతుల యిండ్లలోననే కాదు
పేదసంసారములలోఁగూడ నిట్లే యుండును. ఒకఁడు తన కిష్ట
మైన వ్యంజనము లేక ముద్ద యెత్తఁడు. ఇది ప్రకృతిసిద్ధమైన
భేదము.

ఇక్కడ చంద్రభాగ ప్రవహించుచున్నది. జలపాత
మున్నది. అదుగునఁ బరమశీతలమైన ప్రదేశము. గ్రీష్మా
తప మొడలు బొబ్బ లెక్కించుచున్నది. ఈనడియెండవేళల

నాయఖాతములోఁ జల్లని ప్రదేశమునందుఁ బోయి చెట్లనీడ
వాలిన యేశిలాతలమునందైన విశ్రమించి ప్రొద్దు వాటాఱిన
తరువాత నింటికిఁ దిరిగి రావచ్చును. ఆ ప్రాంతమున నొకటి
రెండు పల్లె లున్నవి. అచటి కొందరిజనుల కిచట జలపాత
మున్నదనియే తెలియదు. కాని యానాఁడు తదతిశ్శీతలప్రదేశ
మున నిద్దఱు వ్యక్తు లచ్చట శైతల్య మనుభవించుచుండిరి.
అందులో నొకఁడు రూపసి చంద్రబింబమువంటి ముఖము.
తెల్లని మేను, మనిషి పొడుగరి, చెవులకుఁ గుండలములు,
మెడలోఁ జందెము. ఉత్తమక్షత్రియకుటుంబమునకుఁ జెందిన
వాఁడు. రెండవానియందుఁగూడ క్షత్రియలక్షణము
లున్నవి. కాని మనిషి నల్లనివాఁడు. కన్నులు చిన్నవి
మొగములో నేదియో యొకవికారరేఖ యున్నది. వానిని
చూచినచో నొకవెగటు తోఁచును. ఇద్దఱును మిక్కిలి చెలి
కాండ్రు. వారొకశిలాతలమున నాసీనులై యుండిరి. రాజు
కొడుకు పండుకొనియున్నాఁడని చెప్పవలయును.

ఆయఖాతములోనికి దిగుట కష్టము. మెట్లు లేవు
తీగలను బట్టుకొని కొండఱాళ్ళమీఁదఁ గాళ్ళిడుకొనుచు
నెమ్మదిగా దిగవలసియుండును. పై కెక్కనను నట్లే. వీరిద్ద
ఱచ్చటికి జాముప్రొద్దెక్క వచ్చిరి. అచ్చటికి రాజధాని
చాలదవ్వున్నది. ఈప్రదేశముయొక్క రామణీయకము పలు
మార్లు వినివిని రాజకుమారుఁ డీస్థలమును జూడవలయునని
నడివేసంగిలో నీశైతల్య మనుభవించవలయునని నాలు
గయిదేండ్లుగా భావించుచుండెను. తొలుతగా నీస్థలరామణీ
యకమును వినిపించినవాఁ డీస్నేహితుఁడే ఆస్నేహితునిపేరు

జయద్రథుఁడు. రాజకుమారుని పేరు శ్రీముఖుఁడు. శ్రీముఖుఁడాంధ్రరాజకుమారుఁడు. ఆంధ్రులు త్రేతాయుగమునుండి ప్రత్యేకజాతిగా నేర్పడినవారు. పూర్వము యయాతి యను మహారాజు కలఁడు. శుక్రాచార్యునికొమారైయైన దేవయానిని పెండ్లాడినవాఁడు. వృషపర్వునికూతురు శర్మిష్ఠకూడ నాయనభార్యయే. ఈయయాతి కైదుగురు పుత్రులు. వారిలో ననువు పేరుగలవాఁ డొకఁడు. ఆవంశములో బలి యను రాజు పుట్టెను. అయన భారతదేశమునఁ దూర్పుప్రాంత మంతయు బాలించుచుండెను. దానికిఁ బ్రాచ్యకదేశ మని పేరు. ఆబలి కాఱుగురు కుమారులు. అంగరాజు, వంగరాజు, కళింగరాజు, సుహ్మరాజు, పుండ్రరాజు. ఆంధ్రరాజు, ఆబలి తన యీయార్గురు కుమారులకుఁ దనభాగమైన ప్రాచ్యకదేశ మంతయు విభాగించి పంచిపెట్టెను. కృష్ణాగోదావరీనదుల నడుమనున్న యీదేశ మాంధ్రరాజువంతు వచ్చెను. నాఁటి నుండి యీదేశమున కాంధ్రదేశ మని పేరు వచ్చెను. ఈ యాంధ్రరాజు శ్రీరామచంద్రుని తండ్రియైన దశరథమహారాజునకు సమకాలికుఁడు.

ఈ శ్రీముఖుఁడు ఆంధ్రదేశమునకుఁ బ్రభువైన రోమపాదునికుమారుఁడు. శ్రీముఖుఁడు చదివినవాఁడు. వివేకి. కాని యావేశము కలవాఁడు. అతని స్నేహితునిపేరు జయద్రథుఁడు. ఆతఁ డీదేశమువాఁడు కాదు. అతఁ డేదేశమునుండి వచ్చెనో యెవ్వరికిని దెలియదు. పలుమంది పలువిధములుగా జెప్పుకొందురు. కొందరు కాశ్మీరదేశస్థుఁ డందురు. మఱి కొందరు మగధదేశస్థుఁ డందురు. మఱికొందరు నేపాళరాజ

వంశీయుఁ డందురు. కాని యతఁడు బహుదేశములు తిరిగిన వాఁడు. అనంతమైన లోకానుభవము కలవాఁడు. మాట నేర్పు గలవాఁడు. అతనిమొగము చూచినంతనే జనులు [illegible]పోదురు. కాని యతఁడు కొందరితో స్నేహము చేయును. అతనిస్నేహము మద్యమువంటిది. అనుభవించిన కొలది మత్తెక్కించును. ఈ జయద్రథుఁడు శ్రీముఖునితోఁ జెలిమి చేసెను. అట్లు చెలిమి చేయుటకుఁ గొన్ని పరిస్థితు లేర్పడినవి. జయద్రథుని తల్లియు, జయద్రథుఁడును నాలేండ్ల క్రింద నాంధ్రరాజధానికి వచ్చిరి. ఆరాజధాని కృష్ణాతీరమున నుండెను. క్షత్రియవంశీయులు పలుదేశములు తిరిగి పొట్ట [illegible] వచ్చినవారని రాజదర్శనము లభించెను. రాజు జయద్రథున కేమియు నుద్యోగము నీయలేదు. కాని ధర్మశాలలో వారికి వసతి యేర్పఱచెను. దినదినము వారికి బత్తె [illegible]ల కానువాయితగా వచ్చుచుండెను. జయద్రథునకు వేఱే పని లేదు. శ్రీముఖునకు జయద్రథునియందుఁ గొంత ప్రేమ పెఱిగినది. జయద్రథుఁడు పదిమంది యున్నప్పుడు శ్రీముఖునితో మాట్లాడఁడు. ఏకాంతముగా నున్నప్పుడు మాట్లాడును. ఎంతసేపును వానితో మాట్లాడవలయునని శ్రీముఖునియుత్సాహమే తప్ప జయద్రథుని యుత్సాహము కనిపించదు. కాని జయద్రథుఁడు మాటాడిన ప్రతిమాటయు శ్రీముఖునిలో నొకవాంఛయు, నొకనిగూఢమైన యభిలాషయొక్క యల్పణమును రేకెత్తించుచుండును. జయద్రథునకది యొకవిద్యగాఁ గనిపించుచుండెను. నాలుగయిదేండ్లలో

శ్రీముఖుని సర్వవ్యాపారాభిముఖత్వము జయద్రథోపజ్ఞకమై యుండెను. కాని యిది యెవ్వరికిని దెలియదు.

ఈ చంద్రభాగాజలపాత రమణీయశీతలప్రదేశదర్శనాగమనాభిలాష శ్రీముఖునియందు ఎత్తినది, యంకురింపించినది జయద్రథుఁడే. శ్రీముఖునివెంట నిచ్చటికి జయద్రథుఁడు వచ్చుచున్నాఁడనియు, నెవ్వరికిఁ దెలియదు. రాజపుత్రుండును గొందరు సేవకులు గుఱ్ఱములమీఁద నిచ్చటికి వచ్చిరి. దూరముగా నున్న యొకపల్లెటూరిలో రాజకుమారుఁడు విడిసెను. ఆ వెనుకటి నాల్గయిదు దినములక్రింద మువ్వురు సేవకులును, శ్రీముఖుడును దత్ప్రదేశమంతయుఁ బరిశీలనము చేసి వెళ్ళిరి. శ్రీముఖుఁడు లోనికి దిగుటకుఁ గొన్ని పీళ్ళుగాఁ కొన్నిచోట్లు మెట్లుగాఁ, గొన్నిచోట్ల నాలంబనమునకు దృఢమయిన లతలుగా మార్గ మేర్పాటు చేయఁబడినది. రెండుమూఁడుదినములీ ప్రయత్నమంతయుఁ జేయఁబడినతరువాత నొక్క రాజసేవకునితో శ్రీముఖుఁడు వచ్చి యీయఖాతమునఁ గొంతసేపువిశ్రమించి వెడలిపోయెను. మఱునాఁడు తానొక్కఁడే యచ్చటికి పోవుదునని యువరాజు చెప్పెను. మార్గము సులభముగాఁ జేయఁబడెను. చిన్న విశ్రాంతి పొందిన పరిచితస్థలములున్నవి. రక్షకభటుఁ డంగీకరించెను. అంగీకరించక తప్పలేదు. శ్రీముఖుఁడు నిశ్చయముగా వానిని వారించెను.

ఆనాఁడు జాముప్రొద్దెక్కినతరువాత శ్రీముఖుఁడులోనికి దిగెను. రాజపురుషుఁడు రెండుగుఱ్ఱములను బట్టికొనెను. దూరముగా నొకవృక్షచ్ఛాయయందు నిలుచుండెను. చంద్రభాగానది ప్రవహించు నాకొండపై భాగమున వృక్షమన్నది లేదు.

అన్నియు దుబ్బులే. అవియైన నందం దున్నవి. వృక్ష మని చెప్పుటకు వీలులేనిది ఇచ్చట వృక్ష మని చెప్పవలసివచ్చినచో దానికన్న గతిలేనిది యొక రెండుగజములు బోదగలిగి పైకొమ్మ లాకులు ముండ్ల పొదవలె నున్న యొకచెట్టచ్చట నుండెను. ఆ చెట్టునకు నీడ యనుచు నుండునా! ఆ చెట్టు నాశ్రయించుటతప్ప రాజపురుషునకు గత్యంతరము లేదు. గుఱ్ఱముల నాచెట్టుబోదకుఁ గట్టివేసి రాజపురుషుఁ డచ్చటనే యుండెను. గుఱ్ఱము లెండకు దపతప లాడిపోవుచుండెను. వానిమేనఁ జెమ్మట లోడికలు కట్టుచుండెను. చంద్రభాగలోని నీళ్ళు కొబ్బరిపాలవలెఁ బ్రవహించుచుండెను. చెట్టు చంద్రభాగదగ్గఱగా యుండెను. ఆతపముయొక్క తీవ్రతయంతయు రాజపురుషుఁడు చంద్రభాగాజలములచేత నుపశమింపఁ జేయుచుండెను. అంతటితీవ్రమైన యెండయు రాజపురుషుని దృష్టిలోఁ జంద్రభాగాజలములకు లోఁకువ యైనట్లే కనిపించుచుండెను. రాజపురుషుని మనస్సులో నొక్కటియే బాధ. జలపాతముయొక్క యడుగున నున్న రాజకుమారున కేదయిన నాపత్తి కలిగినచో నతఁడు తన్ను బిలిచినను దనకుఁ బిలుపందదు. నడుమనడుమ జలపాతపు టొడ్డునకుఁ బోయి చూచినచోఁ దన్ను రాజకుమారుఁడు చూడకున్న సరియే. చూచినచో నెందుకు వచ్చితి వని కోపపడును. ప్రొద్దు వాటాఱు వఱకు రాజకుమారుని దోడితెచ్చుటకుఁ దన కనుజ్ఞ లేదు. అట్లు చంద్రభాగాల్పశీకరపరిషిక్త తటప్రదేశమునఁ గొంతసేపు నాజానేయపరామర్శబుద్ధియయి, కొంతసేపు గుఱ్ఱములకునీళ్ళు

పెట్టుచుఁ, గొంతసేపు నీళ్ళు తీసుకొని పోయి గుబ్బముల ముఖ
ములమీఁదఁ బృష్ఠప్రదేశముల జల్లుచుఁ గొంతసేపు కాల
యాపనము చేయుచుండెను.

ఇంతలోపల శ్రీముఖుఁడు లోనికి దిగి తత్పూర్వదిన
మున విశ్రమించిన శిలాతలమునఁ గూరుచుండెను. ప్ర
ద్దెక్కుచుండెనో, కాలము గడచుచుండెనో యచ్చట తెలి
యుట లేదు. అనాఁ డచ్చట నతఁడు జయద్రథునికై ప్రతీ
క్షించుచుండెను. జయద్రథుఁ డెట్లు రాఁగలఁడు? ఎట్లు వచ్చి
నను రాజపురుషునకుఁ గనిపింపక తప్పదు. పైనుండి క్రిందికి
దిగవలయు నన్నచో రాజసేవకు లేర్పఱచిన మెట్లవంటి
ప్రదేశ మతనికి తెలియదు. నీ కెందుకు? నేను వత్తునుగదా
యన్నాఁడు. ఈ జయద్రథుఁ డతిలోకమేధాశాలి. అతనిని
జూచినచో నందఱు తొలఁగిపోయెదరు. తనతండ్రి యతని
కొకయుద్యోగమైన నీయనే లేదు. తాను, తనతల్లియు నిన్ని
యేండ్లుగా ధర్మశాలలో నివసించుచున్నారు. వా రేమియు
నడుగరు. తండ్రి యీయఁడు. తానే ధర్మశాలలోఁ గొంత
భాగము వానికి నివాసయోగ్యముగాఁ, గొంతవఱకు భోగ
యోగ్యముగా సంతరింపించెను.

జలపాతమయిన కొండలోయ యడుగుభాగమునందు
నీరు చెఱువు కట్టి పార్లి కొంతదూరము పోయినతరువాత
మరల సన్నని కాలువగాఁ బ్రవహించుచుండును. ఆ కాలువ
యేర్పడువఱకు రెండువైపుల నెత్తయిన కొండలు, ఆ
కొండలు దాటినతరువాత సమప్రదేశమే. ఆపైన నంతయు
మెట్టప్రదేశము. ఆ దిగువ నంతయుఁ బల్లపుప్రదేశము. శ్రీ

[illegible] కాకాలువ ననుసరించి రెండువైపుల నున్న యెత్తైన
[illegible]ముగాఁ బల్లపుమేరఁ బ్రవహించు నదినిజూచి వత్తి
[illegible]ంచెను. ఇదియంతయుఁ దనరాజ్యమే. పోయి చూఁత
[illegible]ంచుచుండెను. లేవలేదు. కాని దూరాన నాకొండలు
[illegible] యిచ్చు తెరపిప్రదేశమునఁ జూచుచు గూర్చుండును.
[illegible]వ్వున సన్నగా నొకచిన్న పాదవలె నది క్రమముగా
[illegible]చున్నట్లు, కదలుచున్నట్లు, కొంతదూరమైనతరువాత
[illegible]వలెఁ, జాలదగ్గఱకు వచ్చినతరువాత జయద్రథుని
[illegible] గనిపించెను. శ్రీముఖుఁడు మందహాసముతో నింతదూర
[illegible] నడచి వచ్చితివి? ఈ దేశమంతయు నీకుఁ బరిచితమా?
[illegible] వెనుక గ్రామము లున్నవా యని పది ప్రశ్నలు వేసెను.

జయద్రథుఁడు వచ్చి కూర్చుండెను. శ్రీముఖుఁ డి
[illegible]. ఓయి జయద్రథా! నీ కింత భయ మెందులకు?
[illegible]ము కలసియే వచ్చెడివారముకదా?

జయద్రథుఁడు - రాజకుమారా! నేను బుట్టినప్పటి
నుండి తిరుగని దేశము లేదు. దేశములు దిరుగుటయే
నాకు వ్రత మైనది. పనియుఁబాటయు లేక నే నూరకయే
[illegible]వచ్చుచుండును. నాకు మహారాజోద్యోగ మేమియు
[illegible]లేదు. నీతోడి నాస్నేహము నలుగురికిఁ దెలిసినచో నా
[illegible]ందు రాజోద్యోగుల కీర్ష్య యేర్పడును. నన్నును, నా
తల్లిని మీరు పోషించుచున్నారు. మనస్నేహము రహస్యము
గానే యుండవలయును. లేనిచో నీమాత్రము పోడిమి చెడిపో
వచ్చునుకదా?

శ్రీముఖుఁడు – నీవు వివాహము చేసికొనుము.

జయ – నాకు వివాహ మైనది. నా కొకకుమారుడు కూడఁ గలఁడు.

శ్రీము – అరే! నాకు దెలియదే! నీకు త్తవా రేయూరు! ఆమెను వదలిపెట్టి యిన్నాళ్ళిచట నొంటిరిగా నెట్లుంటివి!

జయ – ఆమె కాశ్మీరరాజవంశమునకుఁ జెందిన స్త్రీ ఆమె కళింగదేశమున నున్నది. మా కచట బంధువులున్నారు. నే నచ్చటికిఁ బోయివచ్చుచుందును.

శ్రీము – ఔను. నడుమనడుమఁ గొన్నినెలలు కనిపించుచుండవు. అచ్చటికి బోయివత్తు వన్నమాట. నీకుమారుని వయ సెంత?

జయ – నాలుగేండ్లు. మీకుమారునితో సమానమయిన వయస్సు కలవాఁడు. మీకుమారునిపేరు విక్రముఁడు కదా! ఆయనకంటె నాకొడుకు రెండునెలలు చిన్నవాడు. నాకొడుకుపేరు రశ్మికుఁడు.

శ్రీము – నీభార్యాపుత్రులను వెంటనే మనరాజధానికిఁ దీసికొని రావలయును.

జయ – రాజకుమారా! ఈ జన్మలు చిత్రమయినవి. తా దూరఁ గంత లేదు. మెడకొకడో లని నేనును, నా తల్లియే మీపంచలఁ బడి బ్రతుకుచుంటిమి. నాతల్లియు రాజకుమార్తెయే. కాని తీవ్రమయిన కష్టములెఱిఁగిన జీవి. తీవ్రవ్రతములు దాల్చిన రాణి, ఒకవ్రతముకొఱకు, నొక

[illegible]కొఱకు, నొక ప్రతిజ్ఞకొఱకు బ్రదుకు బ్రదుకునంతయు [illegible] చేయగలిగిన తీవ్రప్రకృతి యామెది. నాభార్య [illegible] కాదు. మేము క్షత్రియుల మయినను రాజ్యము [illegible] క్షత్రియులము. బుద్ధిపూర్వకముగా రాజ్యము పరి[illegible] క్షత్రియులము. నాభార్య రాజవైభవము నెఱింగిన [illegible]బిడ్డ. ఒక ధర్మశాలలో, రెండుగదులలో నామెయుండ [illegible]. ఈమాటలు తమతో నేను తమనుండి ధనము సంపా[illegible]వలయుననిగాని, మాకొఱకొక భవనము ప్రత్యేకింపించి [illegible]వలయుననిగాని చెప్పుటలేదు. నా దొకవిచిత్రమయిన [illegible]. బ్రదుకుటలో నే మున్నది! వివాహ మాడితిని. [illegible] వచ్చినది. తొలుతటిదినములలో సంగమములోనున్న [illegible]త్సుక్యము తరువాతిదినములలో లేదు. మనము బుద్ధిచేత [illegible]చేత దానిని బొడమించికొని తొలినాఁటి యౌత్సుక్య[illegible]లోచించికొని లేని దున్నట్లుగా భావించికొని వృథాశ్రమ[illegible]దుము. అది జీవించుట యనుకొందుము. యథార్థముగా [illegible]ములో నేక్రొత్త యనుభవమయినను నొక్కసారియే [illegible]ను. తరువాత జరిగెడు ననుభవములలోఁ గ్రొత్త దన[illegible]యు నుండదు. ప్రథమానుభవస్మృతిచేతఁ దాడితమయిన [illegible] వృథా పరిభ్రమించును. కొందరు స్మృతిజనితదనంతరా[illegible]యందే విశేష మున్నదని వాదించవచ్చును. నాకుఁ [illegible]యందుఁ బ్రత్యయము లేదు. ఒక సాహసకార్యము [illegible]దుము. అది చేయకముందు మనము దానినిఁ జేయఁ[illegible] మన్న విశ్వాసము లేదు. విశ్వాస మున్నదనుకొనుము [illegible]యము లేదు. నిశ్చయముకూడ నున్న దనుకొందము.

ఆ సాహసకార్య మాచరించిన తాత్కాలికోద్వేగానుభవము
లోని యొకమనశ్చలనము నొకరమణీయప్రాణనూతనపరిచ
యము తత్సాహసకార్య మాచరించినపుడేయుండును. యుద్ధ
మునం దిద్దఱు క్షత్రియులు తారసిల్లినారు. ఇద్దఱును రణ
యోద్ధలే. ఇద్దఱును యుద్ధపాటవము కలవారే. ఇద్దఱును బల
శాలులే. ఇద్దఱును జయకాంక్ష గలవారే. ఒకరిని సంహరిం
చుట కొఱ కెదుర్కొనిరి. కొంతసేపు యుద్ధ మాడిరి ఒకడు
రెండవవానిని సంహరించెను. తనకత్తి దెబ్బచేతఁ దనశత్రువు
వధింపఁబడినాఁడని తెలిసిన లిప్తలో నా యోధునియొక్క
మనస్సెట్లుండును! తాను చనిపోవుచున్నానని రెండవ
వానికిఁ దెలియును ఆలిప్తలో వానిమనస్సెట్లుండును? నే
నూహించఁగా నూహించఁగాజీవితముయొక్క పరమరహస్యము
తాదృశములైన లిప్తలయందలి విచిత్రానుభవవిశేషముల
యందే యున్న దనిపించును. అదియే బ్రతుకుపరమార్థము.
లేనిచో నే మున్నది? సూర్యుడు ప్రాగ్గిరిశిఖరారోహణము
చేసినవెంట మన మందఱమునిద్రమేల్కొందుము. దైనం
దినముగాఁ గాల్యకృత్యములు నిర్వర్తింతుము. స్నానపానా
దులు సేయుదుము. భోగములనుకూడ ననుభవింతుము. దీని
లోని విశేష మే మున్నది? ఒకకాలువ ప్రవహించుచున్నది.
ఈ చంద్రభాగానదియే గలదు. దీనిని నది యనుట యేమి!
దీనిని నది యని పిలిచెడి యాంధ్రుల వివేకమే వివేకము.
తుదకు గంగానదియంతదైనను లేదు. కృష్ణయు, గోదావరి
యును బెద్దనదు లనవచ్చును. ఈ చంద్రభాగ చిన్నకాలువ
ప్రవహించుచున్నది. ఎచ్చట దిగినను నడుములోతు నీ

ళ్ళుండవు. ఆ ప్రవాహములో నున్న విశేషమేమి? ఏమియును
లేదు. నీళ్లు ప్రవహించుచున్నవి. అంతే విశేషము. కాని
యాకొండచివఱకు వచ్చినది. అచ్చటినుండి క్రిందఁ బడినది.
పడుటలో నైరావతముయొక్క తొండము ఘూర్ణిలినట్లు
పడుచున్నది. క్రిందఁ బడి యింత చెఱువు కట్టి యీలోయ
నంతయు నింత రమణీయము చేసినది! చిత్ర చిత్రములయిన
స్రోతస్సులు ప్రతిశిలామధ్యమునందుఁ బ్రజ్వలింపించినది.
దాని చలువచేత నీకొండలోయయంతయుఁ బులకరించినది.
[illegible]సైన దుబ్బులేదు. పచ్చగడ్డి లేదు. నాపఱాళ్ళమయము ఈ
లోపల దీనినీళ్ళచేతఁ గొండలోతట్టులలోని శిలాఖండముల
నడుమఁగల మృత్స్న తడిసి తదంతర్నిహితప్రాణశక్తి చిత్ర
చిత్రములయిన యోషధులుగాఁ బ్రాదుర్భావము గాంచినది.
జలసిక్త పృథివీపదార్థమునందు నేవిచిత్రమైన శక్తి కలదో
యీ రెండుభూతముల సంయోగముచేత నెట్టిప్రాణము లోన
లోనఁ జిఱుకదలికయై కళకళలై యే యాకారముతోఁ ద్రవ్వి
కొని వెలికి వచ్చునో మనకుఁ దెలియదు. ఈరెండుకొండల
నడుమగాఁ జడియలుగాఁ గట్టి పొంగిన నీరు పాఱుచున్నది.
మరల నీనది కొండమీఁద నెట్టి వట్టిసీటిపాయకట్టో మరల
వట్టివట్టికట్టే, ఈనదీజీవితములో నీజలపాతము, నీలోయ, యీ
విచిత్రౌషధినికాయసమావిర్భావము నిది యొకవిచిత్రమయిన
యనుభూతి. ఈయనుభూతి యీనదీమూర్తికి నిత్యముగా
భాసించుచున్నది, ఏతదనుభూతినిత్యతాపరమమాహేశ్వరీ
దేవి యీనదీదేవత పరమయదృష్టవంతురాలు. మానవజీవిత
మునం దీసౌందర్యము లేదు. మానవజీవితమునం దొకయను

భూతివిశేషము కలిగినచోఁ దన్నిమేషపరిభుక్తమై తన్నిమేష
పరిలుప్తమగును. అందుచేత మానవుడు ఒకమహావిచిత్రా
నఃభూతి నొందినపుడు సద్యోమరణము నొందినచో జన్మ
చారితార్థ్యము నందును.

నాభార్యను నేను ప్రేమించలేదు. మావంశములో
మేము ప్రేమించి పెండ్లి చేసికోము. మాది యొకవ్రతము.
మే మొకతీవ్రమయిన ప్రతిజ్ఞ చేసినవారము. తరతరము మే
మాప్రతిజ్ఞ పాలించెడివారమైయుందుము. ఆ ప్రతిజ్ఞాపాలనము
కోసమే మేము జన్మ మెత్తుదుము. మావంశము తరతర
ములఁ బాలింతుము. అందుచేత నాజీవితముమీఁద నా కధి
కారము లేదు.

శ్రీము - ఉన్నచో నేమి చేసెడివాఁడవు?

జయ - ఏమి చేసెడివాఁడనా! నాగుండెలో నవధు
లెఱుఁగని సౌందర్యాభిమాన మున్నది. ముల్లోకములయందలి
సౌందర్యమును బల్లెవాండ్రు సముద్రములోఁ గొన్ని యోజన
ములమేర వలలు పఱచి యామేరలోని చేపల నన్నిటిని నొక
చోటికిఁ బ్రోగు చేసి వందపడవలనిండ నాచేపలను ప్రోవు
చేసినట్లుతత్సౌందర్యమునంతయు నొక్కచోటికిఁ బ్రోవుచేసెడి
వాఁడను. ఆ ప్రోవు చేసిన సౌందర్యమునంతను స్త్రీగా
మూర్తి కట్టించెడివాఁడను.

శ్రీము - అట్టిస్త్రీ లోకమునం దుండదు.

జయ - ఎందు కుండదు? పాండవుల భార్యయైన
ద్రౌపది యటువంటిదట!

శ్రీము - కావచ్చును. కానిచో నామెపేర నంతటి
మహాయుద్ధము జరిగియుండదు. సరే. ఆ స్త్రీలభించిన తరువాత
నేమి చేసియుందువు!

జయ - (వికారముగా నవ్వుచు) ఆమెతోఁడి తొలి
రాత్రి ప్రథమసంగమమునందు నామహానంద మనుభవించుచు
నాయనుభూతివిశేషమును మనసా గుర్తు పెట్టుకొని వెంటనే
కత్తి పెట్టి పొడుచుకొనిచనిపోయియుందును. అది తన్నిమేష
పరమార్థము. అది జీవితానుభవపరమార్థము.

శ్రీము - నీవు చెప్పినది చాల బాగుగా నున్నది.
నిజమే మఱునాఁటిరాత్రియందుఁ దొలినాఁటిరాత్రియందలి
నూత్నతా వైశిష్ట్యము లేదు. కాని మఱియొక వినూత్నత
కలదు.

జయ - రెండవనాటిరాత్రివినూత్నత యచ్ఛమయిన
అనుభవములోని భాగము కాదు. పరిచయము పెంపొందించు
కొన్న కొలది మనస్సుచేత నూహ చేసి తెచ్చికొన్న కృత
కానుభూతి. మొదటిసారిదియే యచ్ఛమైన యనుభూతివిశే
షము. తరువాతఁ దరువాతఁ బొందెడిది సుఖభ్రాంతి. మను
ష్యుఁడు జన్మించుచున్నాఁడు. ఈశరీరము పంచభూతసమ్మేళ
నము. ఈసమ్మేళనములో నొకక్రొత్త దన మున్నది. బ్రతికిన
కొలంది జీవితము ప్రాతబడిపోవుటలేదా? తొలుతటి కొన్ని
దినములు క్రొత్తదన మున్న దనుకొందము. క్రొత్తదన
మున్న దనుకొన్నదినములలో పూర్వాపూర్వమునం దున్న
క్రొత్తదనము పరపరమునందు లేదుగదా! యాదార్థ్యమునకు
ప్రథమదినమందలి నూత్నత్వమే నూత్నత్వము. మొట్ట

మొదటిసారి దేని ననుభవింతుమో యదియే జీవుఁడు శరీరముతోఁ బొందెడి విచిత్రానుభూతిలోని పరమరమణీయత. తక్కినది పాతపడ్డదనము

శ్రీము - ఐనచో నీవును నేనుగూడఁ దాదృగనుభూతినుండి బాహిరింపింపఁబడినవారమే.

జయ - అది యేమి రాజకుమారా! తమరిభార్య లోకోత్తరసౌందర్యవతి యని చెప్పుదురు. తమ రామెను ప్రేమించి వరించిరని చెప్పుదురు.

శ్రీము - ఔనయ్యా! నే నా ప్రథమరాత్రమునందుఁ దత్సుఖానుభూతివేళ మరణించలేదుగదా? పోనీ. ఏదియో యొకవిచిత్రమయిన యనుభూతివేళ మరణించినచో నీజన్మకది చారితార్థ్య మగునుగదా?

జయ - అది యేమిమాట. మీరు వేదములు వేదాంగములు చదివినవారు. చాతుర్వర్ణ్యమును రక్షింపదగినవారు. ఆంధ్రదేశప్రజలు మీమీఁద నాశ పెట్టుకొనియున్నారు. మీతండ్రి వృద్ధుఁడై యున్నారు. రాజ్యము మీ కప్పగించి వానప్రస్థాశ్రమమునకుఁ బోఁదలంచియున్నారు. రాజకుమార! మనుష్యుల జీవితములు రెండువిధములు. ఒకటిస్వార్థపరమయిన జీవితము. రెండు పరార్థ మయినది. రాజుల జీవితములు పరార్థపరము లయినవి. వారిమీఁద వారికి స్వాతంత్ర్యము లేదు.

శ్రీము - ఈ రెండువిధములయిన జీవితములలో నేది యుత్తమ మందువు?

జయ - నన్నడిగినచో స్వార్థమయిన జీవితమే జన్మకుఁ [illegible]మైనది. కాని నేను బరార్థమయిన జీవితము గడపు[illegible]న్నాను నా కిది యొక ప్రతిజ్ఞ యైనది. ఈప్రతిజ్ఞ నాతో [illegible]గునది కాదు. నాకొడుకున కీ ప్రతిజ్ఞనే నందించవల[illegible] అందుచేత నాజీవితమునకుఁ జారితార్థ్యము లేదు. [illegible]చిత్రమయిన యనుభూతియే చారితార్థ్యము.

శ్రీము - యోగులు బ్రహ్మవేత్తలు నొక విశిష్టమైన [illegible]భూతిని బొందుదురని విన్నాముగదా అదికదా చారి[illegible]ము.

జయ - అది యొకానొకజన్మయొక్క చారితార్థ్యము [illegible]. జన్మకు సహజమయిన చారితార్థ్యము కాదు. శరీరాను[illegible]వైశిష్ట్యము సంపాదించుటచేత వచ్చిన చారితార్థ్యము [illegible]దు. పలుజన్మలు లేకుండఁ జేసికొనునది ఆచైతన్యమునకు [illegible]న్మలకు నీశరీరములకు నేమియు సంబంధము లేదు. ఒకవేళ [illegible]సిద్ధాంతము లంగీకరించినచో నేదియో యొకవిచిత్రమైన [illegible]భూతిని బొందవలయు ననియేకదా యీశరీరమును ధరించు[illegible]. ఈశరీరమును ధరించినప్పుడే తచ్ఛరీరగతపంచభూతస[illegible]మ్మిశ్రణజనితబహ్వణుపరామర్శ పరమార్థభూతమైన యను[illegible]భూతి యొకఁ డుండవలయును. దానికిని బ్రహ్మజ్ఞానమునకును సంబంధము లేదు. ఇంతకుముందు చెప్పితినే. ఈజలపాతము వలన నీలోయయంతయు శిశిర మయినది. ఈలోయలోతట్టు [illegible]శిలాఖండముల యంతర్భాగము శిశిరమయినది. తదంతర్వర్తి[illegible]యైన పృథ్వీపదార్థము తడిసి యేవిచిత్రమయిన యనుభూతిని

బొందుచున్నదో మనకుఁ దెలియదు. తదనుభూతిఫలితము తదావిర్భావము ఘూసాదులు నోషధులు. ఏతదావిర్భావ ఘూర్వరూపమయిన యీశిశిరతమమృత్ పదార్థమునందలి భిన్నాణువులలోపల నొకయవిదితమయిన సంచలన మున్నది కదా. అది నిజమయిన శరీరధారణమునందలి శరీరగతపంచ భూతాణువులు కదలిక గాని కదలిక పొంది పొందఁగలయను భూతి. అట్టియనుభూతిని బురుషుఁడు దాను మనసా ప్రేమించిన లోకోత్తరసౌందర్యవతియొక్క ప్రథమసమాగమమునందుఁ బొందును. తనకుఁ బరమవిరోధియైన శత్రువుయొక్క శిరస్సు ఖండించిన నిముసములోఁ బొందును. లేదా ప్రజ్వలించుచున్న మహాగ్నికుండము దూకుచున్నప్పుడు పొందును లేదా యిటువంటి మహాజలపాతము వెంట నధఃపాతాళమునకుఁ దనశరీరమును వదలిపెట్టినచోఁ బొందును. ఈయనుభూతివంటిది యిదియే. మఱియొక యనుభూతి దానినిఁ బోలినది యుండదు.

శ్రీము - నీవు చెప్పినది చాలవినూతనమయిన సిద్ధాంతము. నీవు వ్యాసమహర్షి యంతటివాఁడవు. శ్రీకృష్ణదేవుని యంతటివాఁడవు.

శ్రీముఖుఁ డిట్లనఁగా జయద్రథుఁడు చెవులు మూసికొని మొగము మోకాళ్ళమీఁదఁ బెట్టికొని కూర్చుండెను. ఆచెవులు మూసికొనుట శ్రీకృష్ణుల నామములువినుట నతనికిష్టము లేనట్లు ప్రదర్శింపఁబడలేదు. మరికొంతసేపటికి శ్రీముఖుఁడు 'జయద్రథా! ఈపాటికిఁ బొద్దు వాటాఱియుండవచ్చు ననుకొందును పైకిఁ బోయి చూతమా' యని లేచెను. జయద్రథుఁడు రాజకుమారు ననుసరించెను. రాజకుమారునితోఁ పైకిఁ బోవుటకు జయద్రథున కిష్టము లేదు. అచట రాజపురుషు లెవ్వరో యుందురు. వారికిఁ దాను గనిపించును. కాని తాను రా ననరాదు. కొంతదూర మనుసరించి దిగఁబడవలసెను. కాని మనస్సులో నొకసందేహము కలదు.

జయద్రథునకు నాలుగేండ్లుగా శ్రీముఖునితోడి రహస్యసంబంధము కలదు. ఆతఁడు శ్రీముఖునిఁ గాచి వడఁబోసినవాఁడు. శ్రీముఖుని స్వభావములోని యెగుడుదిగుడులన్నియు వానికిఁ దెలియును. శ్రీముఖునకుఁ బరమనూత్నవిషయములన్నచో మిక్కిలి మమకారము. కాని యతఁడు సంప్రదాయవాది. క్రొత్తగా దేశమునందు వ్యాపించిన భగవద్గీతయు బ్రహ్మసూత్రములను బఠించినవాఁడు. వానిమీఁది క్రొత్త క్రొత్త వ్యాఖ్యానముల రుచిమఱిగినవాఁడు. ధర్మశాస్త్రములు నిర్ణయించిన క్షుణ్ణములయిన మార్గములందు రేఖామాత్రమయిన వైదొలగనివాఁడు. కాని రాజలక్షణ మధికముగాఁ గలవాఁడు. సుఖానుభూతియందు మమకారము గలవాఁడు. సాహసకార్యములం దెక్కువ యిష్టము కలవాఁడు. జీవితమును దృణప్రాయముగాఁ బరిగణించువాఁడు. ఒకక్రొత్త విషయమును విన్నచో దానిని వెంటనే యనుభవమునకుఁ దెచ్చువాఁడు.

జయద్రథుని రాజపురుషులు చూడరాదు. శ్రీముఖుఁడు కొండపై కెక్కుచున్నాడు. జయద్రథుఁడు తటపటాయించుచున్నాడు. శ్రీముఖుఁడు వెనుకకుఁ జూచి తన్నను

పరింపుమని యాఁగినాఁడు. జయద్రథునకుఁ దప్పలేదు. కొ
పై భాగమునకు శ్రీముఖుఁడును జేరెను. చేరి జయద్ర
రమ్మని నిలఁబడెను. జయద్రథుఁడు తప్పక యనుసరించె
అతఁడు తన శరీరము కొండతట్టున నుండఁగాఁ దల పైకి
డించి చూచెను. దూరప్రదేశమును బరామర్శించి పరి
చూచెను. రాజపురుషుఁడు చాల దవ్వున నున్నాఁడు. ఎ
మిటమిట లాడుచున్నది. రెండుజాములు దాటి మూ
జాములోని మొదటిసగము గడచుచుండఁగా నెండలలో
తైక్ష్ణ్యము విలక్షణముగా నుండును. కనులు కనిపించ
దూరమునందలి మానిసి విస్పష్టముగా గనుపించఁడు. క
చుట కెండలలోని వెలుఁగుంగరా లడ్డము వచ్చును. మరి
నిర్వృక్షమైన శిలామయమైన ప్రదేశములందలి యెం
కంటికాంతులను సూటిగాఁ బ్రసరించనీయక మళ్లించు
డును. అట్టిప్రదేశమునందు సన్నని నీటిపాయ యొ
ప్రవహించుచున్నచో నెండలు నీళ్ళను గొట్టును.
మెండల కెదురు తిరుగును. ఎండలు కల్లోలితము లగు
ఎండలయొక్క తరంగములు విలులితము లగును. తా
విలులితాతపప్తరంగములలోఁ గంటికాంతులు సుడి
చూపు చక్కగా బ్రసరించదు. ఈరీతిగా నెండలు
తరంగములును గళవళపడు వెలుఁగుల దారులలో రాజపురు
డున్నాఁడు మఱియు జలపాత మగుచోట నీయాతపా
స్సుల సంఘర్షణ మెక్కువ. తా నెవరో రాజపురుషుఁ
తొండఱగాఁ బోల్చుకొన లేఁడు. జయద్రథుఁడు శ్రీము
డును జలపాతము జరుగు ప్రదేశమునకుఁ బోయిరి.

రాజపురుషుఁడు రాజకుమారునిఁ జూచెను. రాజకుమా
రుఁడని గుర్తుపెట్టెను. గుర్తుపెట్టె ననఁగా రాజకుమారుఁ
డిచట నున్నాఁడని తెలియును. లోనికి దిగి పోవు ప్రదేశము
ద్వారానికి గుర్తే. అచటనుంచియే యాయనయెక్కి వచ్చి
యున్నాఁడు. ఆయన ధరించిన దుస్తులు పరిచితములే. ఈ
హేతువులచేత విస్పష్టముగా రాజకుమారుని మూర్తి
గాంచకపోయినను రాజకుమారుని గుర్తుపట్టఁగలుగుట. ఆ
రెండవవ్యక్తి యెవరు? జయద్రథుఁడని తెలిసికొనుట యెట్లు?
జయద్రథునకు రాజకుమారున కంత పరిచయ మున్నట్లు
చాలమందికిఁ దెలియదు పైగా జయద్రథుఁ డచ్చటి కెట్లు
వచ్చెను. పాతాళలోకమునందుండి యెవఁడైన నాగరాజు
రాజకుమారుని దర్శింప వచ్చెనేమో. దూరానికి వ్యక్తి
నల్లగా నున్నాఁడు. బక్కపలుచగ నున్నాఁడు. అతని
నెక్కడో చూచిన ట్లున్నది రాజపురుషుఁడు సాహసించి
సమీపమునకుఁ బోవుటకు వీలులేదు. మరియు నెండలు
వార్ద్ధజిమీఁద దిమ్మరించి పోయుచున్నవి. జలపాతము
యొక్క పైభాగపు నీటిపెళ్ళలు విదల్చికొనుచు దూఁకు సం
రంభములోఁ బృషత్పరంపరలు తెల్లనిదయ్యము తల విరియఁ
బోసికొన్న ట్లుండెను. ఇంద్రధనుస్సులు విఱిగెను. విఱిసిన
స్థితి వేఱు. విఱియఁబోయిన స్థితి వేఱు. విఱిసిన స్థితి నేత్రాభి
రామముగా నుండును. విఱియఁబోయెడి స్థితి లోచనకాంతి
ప్రతారణముగా నుండును. హరికార్ముకములు విఱియుట
కాతపముల ప్రశాంతి కావలయును. ఇచట నాతపముల ప్ర

శాంతి లేదు. హరికార్ముకములయొక్క ప్రథమదశయున్నది. ఆస్థితిలో జయద్రథుఁ డెవ్వరో రాజపురుషున కంతు పట్టుట లేదు.

ఇద్దఱును రెండుగడియలసేపు జలపాతముఖమునందుఁ గూర్చుండిరి. శ్రీముఖుఁడు స్నాన మాడుదమా యనెను. ఇద్దఱును దుస్తులను దీసివేసిరి. సరిగాఁ గొండయంచునజలము క్రిందికిఁ బడఁబోవుచోటఁ బడుచున్నచోట స్నానము లాడుచుండిరి. జలపాతముయొక్క వెడల్పు చాలఁ దక్కువ. ఒక పురుషుఁ డందుఁ గూర్చుండి చేతు లడ్డము పెట్టి ధార నడ్డగించవచ్చును. పురుషుని వెనుక జలము పడె గట్టి నీరు నిలిచి యతని భుజములపై నుండి దొరలిపోవును. రెండుగడియలు తీవ్రాతపముల నైశిత్య మనుభవించిన వారిశరీరముల కా చల్లనినీరు పరమసుఖము నాపాదించెను. శ్రీముఖుఁ డిట్లనెను. నీవు చెప్పిన శరీరసుఖపారమార్థ్యము ననుభవింపవలయునని యున్నది. ఈధార వెంటఁ క్రిందికిఁ బోయెదను. జయద్రథుఁడు వల దనెను. శ్రీముఖుఁ డభిలాష నధికాధికముగాఁ బ్రదర్శింపఁ జొచ్చెను. జయద్రథుఁ డధికాధికముగ వారించెను. ఆతనిచేతులు పట్టుకొని వెనుకకు గుంజెను. శ్రీముఖుఁ డుపసంహరించినట్లు నటించెను. అతఁ డభినయించుచున్నాఁడని జయద్రథునకుఁ దెలియును.

మఱియుఁ గొంతసేపు గడచెను.

అపుడు జయద్రథుఁడు లేచి దుస్తులు ధరించి కొండలోయలోనికి దిగిపోయెను. జయద్రథుఁడు కొండలోయలోనికిఁ

ఈపాటికిఁ బూర్తిగా దిగిపోయియుండునని యనుకొన్నంత సమయములో శ్రీముఖుఁడు బయలుదేరెను. వెలికి వచ్చి దుస్తులు ధరించుకొనుచున్నవాఁడు మరల దుస్తులు తీసి నీటిలోనికి దిగినాఁడు.

ఆపాటి కెండలు కొంచెపు దూరపుచూపానవచ్చు[illegible]ను. ఆ రెండవపురుషుఁ డెవ్వఁడో వెడలిపోయెను. రాజ[illegible]రుఁ డొక్కఁడే యుండెను. అతఁడు మరల స్నానము [illegible]టకు దిగెను. నీటిధారలోఁ గూర్చున్న రాజకుమారుఁడు [illegible]పురుషునకు సరిగాఁ గనుపించలేదు. రాజపురుషున కేది [illegible] సందేహము కలిగెను. అతఁడు జలము పడుచున్న ధార [illegible] వచ్చుచుండెను. రాజకుమారునకుఁ గొంత దగ్గఱగా [illegible]ను. శ్రీముఖుఁడు ధారవెంటఁ బడి పోయెను. రాజపురు[illegible] పరుగెత్తుకొని వచ్చెను. తానుగూడ ముందువెనుకలు [illegible]ించకుండ ధారవెంట దూకెను.

—o—

౨

ఆకొండమీఁద నర్జునుఁడు శివునికొఱకుఁ దపస్సు చేసె[illegible] కొండ అందురు. ఆయన తపస్సు చేసినది హిమాలయ పర్వతములలో. ఇచ్చట గాదని కొందఱుఁ. ఇంతకుఁ దపస్సు [illegible] చెప్పఁదగిన కాలము నాఁటికి సుమారు నూటయేఁబది సంవత్సరముల క్రిందట పాండవుల యరణ్యవాసములో

సగము గడచిన తరువాత ననుకొందము. అది యేడేండ్లు. ధర్మ
రాజు రాజ్యము చేసినది ముప్పదియాఱేండ్లు. పరీక్షిత్తు
రాజ్యము చేసినది యఱువదియేండ్లు. ఇప్పుడు జనమేజయ
మహారాజు పాలించుచున్నాఁడు ఇంకను నూటయేఁబది
యేండ్లు పూర్తియైనదని చెప్పుటకు వీలు లేదు. అప్పుడే ప్రతీ
తులు బయలుదేఱినవి. నిజాని కాయూరిలో భారతయుద్ధము
నాటికి బ్రతికియున్న కొందఱు కలరు. వారి కప్పుడు చిన్న
తనము. ఇప్పుడు వారు వృద్ధులు. నూటయేఁబదియేండ్లు
నూటతొంబదియేండ్లనుండి బ్రతికియున్నవారు. వారిలో నొక
వృద్ధుఁడు నిశ్చయముగా నీకొండమీఁదనే తపస్సు చేసెనని
చెప్పుచుండును. నాచిన్నప్పుడు నే నొకసారి కొండమీఁదికిఁ
బోయితిని. అచట నొకాయన కూర్చుండి జపము చేయుచుం
డెను. ఆయన పక్కనే విల్లంబులు కలవు నీ విచ్చటికెందుకు
వచ్చితివి వెళ్ళిపొమ్మని కసిరెను. ఆయనయే యర్జునుఁడు.
నాకుఁ దెలియునని చెప్పుచుండును. ఆకొండ నాఁటి కృష్ణా
నది ప్రవహించుచున్నది. ఆ కృష్ణానది చంద్రభాగానదికి
రెండుమూఁడురె ట్లుండవచ్చును. రెండువైపుల కొండలు.
కొండలను కృష్ణానది భేదించి ప్రవహించుచున్నదని చెప్ప
వచ్చును. వర్షకాలములో నీమహానది కొండల కెగువ మహా
సముద్రమని చెప్పవచ్చును కొండలకు సగముమట్టమువఱకు
జలముండును. కొండలనడుమనుండి దిగువకుఁ బ్రవహించు
నీరు నిలువయున్న నీటిప్రమాణమునకు సరిపోదు. అందుచేత
నీయింద్రకీలపర్వతముకడనుండి వేదాద్రివఱకు నది యొక
మహాసముద్రముగా నుండును. వేసంగిలో మాత్రము జలము

[illegible]ల్లను. ఏయేటి కాయేడు కృష్ణానదీ ప్రవాహము కొండ
[illegible]కోయుచున్నట్లు కనిపించును. అందుచేతఁ బైనున్న
[illegible]నదీ ప్రవాహముయొక్క వెడల్పు యోజనముమేర
[illegible]ను. ఈయింద్రకీలపర్వతముయొక్క యెగువ నాల్గు
[illegible]నములకుఁ బైన నదీ ప్రవాహమునకు దక్షిణదిశయందు
[illegible] రాజధాని కలదు. రాజధాని యనినంతనే పెద్దపట్టణ
[illegible] భ్రాంతి కలుగ వచ్చును. అది మహానగరము కాదు.
[illegible]ఁ జిన్నపల్లెవంటిది కాదు. ఎక్కువభాగ మచ్చటి
[illegible] రాజు రాజవంశము తదాశ్రితులు కొంత సేనయు.
[illegible]నానికి మఱియు నెగువను గొంత దిగువను వరుసగాఁ
[illegible] పల్లెటూళ్లు కలవు. ఆదేశము సుభిక్షమయిన దేశము.
[illegible]జలము సర్వర్తువులయందు సమృద్ధిగా నందుబాటు
[illegible] స్థలము. పారలివచ్చు ప్రవాహమునకు నడ్డకట్టలు
[illegible] పొలాలకు మళ్లించుకొందురు. నది తీయునపుడు కొంత
[illegible] జలము మళ్ళిపోకుండఁ గట్టలు కట్టి నిలువచేయుదురు.
[illegible]టూళ్లన్నియు వరిధాన్యమే పండించును. ఒకవంద
[illegible]లై వరిపంట పండును. ఆంధ్రదేశము ధాన్యపు రుచి
[illegible] యాసేతుశీతాచలము నాంధ్రరాజధాని చుట్టుపట్ల
[illegible] యీబియ్యమును వెల యెంత పెట్టియైనఁ గొందురు.
[illegible] యాంధ్రదేము రెండు వస్తువులకు ప్రసిద్ధమయి
[illegible] మొదటిది బియ్యము. రెండవది తమలపాకులు. కృష్ణా
[illegible]నదుల నడుమ సముద్రతీరమునఁ గొన్ని గ్రామములు
[illegible]. అచట నాగవల్లీవనీసంతానము తుదికవటాకుల కదలిక
[illegible] గామధేనువులు బెదరుచూపులు వెలార్చిన ట్లుండును.

జనమేజయమహారాజు ప్రతిదినము తెలుఁగుదేశపుఁ దమలపాకులఁగాని సేవించఁడని ప్రతీతి. శ్రీకృష్ణదేవుఁడుకూడ నిమాంధ్రదేశపుఁ దమలపాకులనే సేవించెడివాఁడని చెప్పుదురు.

ఆ రాజధానిపేరు ధాన్యకటకము. ఆపే రారాజధానికి సహజముగా వచ్చినది. ఆంధ్రదేశ మీరెండుపంటలకు నెట్లు ప్రశస్తి పొందినదో ఖడ్గవిద్యయందుఁగూడ నట్టి ప్రశస్తిపొందినది. ఆకాలములో ననఁగా నిప్పటి కయిదువేలయేండ్ల క్రిందట భారత్వ మొక్కొక్క దేశ మొక్కొక్కవిద్యయందుఁ బ్రశస్తి పొందినదిగా నుండెను. ద్వారకానగరప్రాంతమున గదాయుద్ధముయొక్క ప్రశస్తి యెక్కువ. ఆ ప్రాంతముల గదాయుద్ధ ప్రవీణు లెక్కువమంది యుండెడివారు. ఆవిద్యలోఁ బాటవము సంపాదింప నెంచినవారు ద్వారకానగరము పోయి నేర్చుకొనెడివారు. హస్తినాపురప్రాంతములయందు విలువిద్యలో నేర్పెక్కువ. ఆంధ్రదేశమునందు ఖడ్గవిద్యానైపుణ్య మెక్కువముగా నుండెడిది. ఖడ్గవిద్యానిపుణు లందఱు రాజాశ్రయముకొఱకు రాజధానికిఁ జేరుదురు. రాజు వారందఱి నాదరించును. ఆంధ్రరాజధాని ఖడ్గవిద్యానిపుణులకు నివాసభూమియని చెప్పవచ్చును. గోదావరీపినాకినీతీరభూములయం దెచ్చటెచ్చట ఖడ్గవిద్యానిపుణు లున్నను వారందఱును రాజధానిఁ జేరుదురు. ఆంధ్రసైన్యము ఖడ్గవిద్యానిపుణము. ఆంధ్రులయొక్క పదాతిసైన్య మనగాఁ బొరుగు రాజ్యములకు భయహేతువు.

సామాన్యముగా నాయాప్రాంతములయందుఁ దత్తదాయుధవిద్యలకుఁ బ్రశస్తియున్నను దత్సర్వవిద్యానైపుణ్యము రాజవంశములోనున్న యొకరిద్దఱియందు మూర్తీభవించియుండెడిది. ఏల యనఁగాఁ దద్విద్యామహానిపుణులచేత రాజు రాజకుమారులను శిక్షింపించెడివాఁడు. పరమేశ్వరదత్తమైన ప్రతిభచేత నందులో నొకఁడు మహాప్రవీణుఁడై పేరుకెక్కెడివాఁడు. ద్వారకలోఁ బూర్వము బలరామకృష్ణులు గదాయుద్ధనిపుణుఁ డగుటకు, హస్తినలోఁ గర్ణార్జునులు ధనుర్విద్యానిపుణు లగుటకు నీసంప్రదాయ మొక హేతువు. అట్లే యాంధ్రరాజవంశములోఁగల రాజకుమారులందఱు ఖడ్గవిద్యానిపుణులు. వారిలోఁ బరమనిపుణుఁడు విజయసింహుఁడు.

విజయసింహుఁడు శ్రీముఖుని తమ్ముఁడు. వారు ముగ్గురన్నదమ్ములు. శ్రీముఖుఁడు, విజయసింహుఁడు, నాగార్జునుఁడు. ఈ విజయసింహుఁడు ఖడ్గవిద్యలో మహానిపుణుఁడు. ఖడ్గవిద్యలో నాతనియంతవాఁ డాసేతుశీతాచలము లేఁడని చెప్పుదురు. ఈప్రథకుఁ గారణమున్నది. ఖడ్గవిద్య యాంధ్రదేశములో నున్నంత గొప్పగా మరియొకదేశములో లేదు. ఆంధ్రదేశములోనున్న సర్వఖడ్గవిద్యానిపుణులు రాజధానియందే కలరు. వారందఱిలో విజయసింహుఁడు మహానిపుణుఁడు. కనుక **నామాటకు** విలువ కలదు.

ఒక్కొక్కవిద్యయం దొక్కొక్క యహంకారలక్షణము సన్నిహితమై యుండును. గదావిద్యయం దొకమోటు

తన ముందును. ఆవిద్యయందుఁ బ్రవీణు లయినవారు మది
చిన గజములవలెఁ బ్రవర్తింతురు. వారికి వెనుక ముం
లేదు. కొండలనుకూడఁ బిండి కొట్టఁగలుగుదు మనుకొందు
మదపుటేనుఁగు తామరకొలనులోఁ బ్రవేశించినట్లే శత్రువు
సంహరింపఁగలుగుదురు. సంహరింపలేరు. ప్రవృత్తిమాత్రమ
మదగజప్రవృత్తి. ఇది గదాయుద్ధాశ్రయమయిన లక్షణమ
ధనుర్విద్య యున్నది. అది నేర్చినవానియందుఁ దొందర
యుండదు. గదావిద్యాప్రవీణుఁడు తాను శత్రువుకడక
బోవును. ధనుర్విద్యాప్రవీణునికడకు శత్రువు రావలయున
గదావిద్యాప్రవీణుఁడు శత్రువుమీఁదికి దూఁకును. ధనుర్విద
నిపుణుఁడు శత్రువు తనయమ్ముయొక్క లక్ష్యపుమేరకు
నెదురు చూచును. గదావిద్యానిపుణుని ప్రకృతి మత్తగ
ప్రకృతి యైనచో ధనుర్విద్యానిపుణుని ప్రకృతి పొంచియున
పెద్దపులిలక్షణము. ఖడ్గవిద్యానిపుణుని పద్ధతి వీనికంటె
అయినది. వాఁడు త్రాచుపామువంటివాఁడు. ఒకలిప్తలో
గాటు వేయును. నిముసములోఁ దోకమీఁద నిలుచుండున
అమితవేగప్రకృతి. కాటు వేసినతరువాత నిస్సారపడిపోవున
ఆమూఁడువిద్యలయందలి నైపుణ్యము తద్విద్యాగతములైన య
లక్షణములచేతఁ గాలక్రమమునఁ దద్విద్యానిపుణునియం
నాయాలక్షణములను బాదుకొలుపును. త్రాచుపామున కన
సరముగాఁ గోపము వచ్చును. దానికిఁ దాకిడి తగిలిన
బుస్సుమని లేచును. ఆతాకిడియొక్క స్వరూప మేమని వి
రణ లేదు. తాను దేనిని కఱవఁబోవుచున్నదో తెలియ
ప్రక్కనున్నది శిలాఖండము గావచ్చును. వెంటనే కా

వేయును. దానివిషాగ్నికి శిలాఖండము బ్రద్దలు కావచ్చును.
దీనికోఱలు విఱిగిపోవచ్చును. ప్రకృతి దురతిక్రమణీయ
మయినది. అభ్యాసవశముచేతఁ బ్రకృతి కానిదికూడఁ బ్రకృతి
గా మాఱును.

విజయసింహుఁ డిట్టివాఁ డయినాఁడు. అతఁడుమిక్కిలి
యందగాఁడు, కాముకుఁడు, సులభకోపి, వేగరి. అతనికత్తిపో
టెప్పు డెవనికి దగులునో తెలియదు. ఎందుకుఁ దగులునో
తెలియదు. ఫలశః త్రాచుపామునకు ఖడ్గవిద్యానైపుణ్యమునకు
విజయసింహునకు భేదమే లేనట్లున్నది. అది యొక యవినా
భావసంబంధముగా నున్నది. ఇతని యిట్టిప్రకృతి యతఁడు
యువరాజు కాక వట్టి రాజకుమారుఁ డగుట వృద్ధి పొందు
టకు వీ లిచ్చినది. రాజకుమారుఁ డగుట నిరంకుశత్వము
ప్రబలినది. యువరాజు కాకపోవుటచేత బాధ్యత లేకపోయి
నది. మధ్యముఁ డగుటచేత యథేచ్ఛావృత్తి కలవాటు పడి
నాఁడు. తండ్రి కితనిమీఁద శ్రీముఖునిమీఁద నున్నంత శ్రద్ధ
లేదు. తల్లి కితనిమీఁద నాగార్జునునిమీఁద నున్నంత ప్రేమ
లేదు. తల్లిప్రేమ మిక్కిలి లేదుకనుక నాగార్జునునివలె జెడి
పోవుటకు వీలు లేదు. తండ్రికి బిట్టు శ్రద్ధ లేదుకనుక శ్రీము
ఖునివలె ధర్మమార్గపుఁ బొలిమేరలలో నొదిగియుంచఁబడుట
యుజరుగలేదు. విజయసింహుఁడన్నచో నందఱకు భయము.
అతనితో మాటాడునపుడు ప్రాణము లఱచేతిలోఁ బెట్టికొని
మాటాడవలయును. అతనికి రాజధానియందే గాక యాసీమ
సీమయంతయు స్వేచ్ఛావిహారముగా నుండును.

ఆంతకు నాల్గుదినముల క్రిందట శ్రీముఖునకు యువరాజ పట్టాభిషేకము జరిగినది. రోమపాదుఁడు రాజ్యపట్టాభిషేకమే చేసి తాను వానప్రస్థాశ్రమము స్వీకరింతునని చెప్పెను. శ్రీముఖుఁడు సుంతయు నంగీకరించలేదు. తనకు రాజ్యమే వలదనెను. తన్ను యువరాజుగా నియమించి తండ్రి మఱికొన్నియేండ్లు పై పరామరిక చూచుచున్నచో శ్రీముఖుఁడు యువరాజ పట్టాభిషేకమునకు మాత్ర మంగీకరించెను. శ్రీముఖుని రాజును జేయవలయునని రోమపాదుఁడెంతయో యాశించెను. శ్రీముఖుని స్వభావము రోమపాదున కెంతయుఁ దెలియును. అందులో జలపాతమునద్ద జరిగిన సన్నివేశము రాజపురుషుడు విన్నవించెను. శ్రీముఖుఁ డిట్టి సాహస కృత్యముల కనుమతించుననియు నతనికి రాజ్యాభిషేకము చేసినచో బాధ్యతను బొంది యిట్టి సాహస కృత్యములకు దిగఁడనియు రాజభిప్రాయపడి యెట్లయినను రాజ్యము శ్రీముఖున కప్పగించి తాను దొలఁగవలయునని రోమపాదుఁడు భావించెను. రోమపాదునకు నూటయిరువదియేండ్ల వయస్సు. నిజముగా వృద్ధుఁడుకాలేదుకాని వార్ధక్యము రాలేదని చెప్పుటకు వీలు లేదు. శ్రీముఖునకు నేఁబదిరెండవ సంవత్సరము. శ్రీముఖున కప్పగార్లు మువ్వురున్నారు. ముగ్గురు స్త్రీ సంతానము తరువాత వరుసగా రోమపాదునకు మువ్వురు పుత్రులు కలిగిరి. వారునాల్గునాల్గేండ్లెడముగా జన్మించిరి. నాగార్జునునకు వయస్సు నలుఁబది నాల్గేఁడ్లు.

ఈ యువరాజ పట్టాభిషేకమహోత్సవములు మూఁడు దినములు మహావైభవముతో జరిగినవి. అది నాలుగవ

దినము. ఆనాఁటిరాత్రి యొక యుత్సవముచేయుటకు రాజవంశములోనున్న యువకులందఱు నిర్ణయించికొనిరి. ఆరాత్రి పూట రాజవంశములోని యువకులందరు సమావేశమై తమ తమ ఖడ్గ విద్యానైపుణ్యమును యువరాజప్రీత్యర్థమయి నెఱపుదురు. ఈ యుత్సవములకు దూర దూరములందున్న రాజవంశీయులయిన యువకులందఱు వచ్చిరి. ఆనాటిరాజ్యస్థితి రాజు రాజధానియందుండును. రాజ్యమునందలి ముఖ్యప్రదేశములకు రాజవంశములోని సమర్థులయినవారినిఁ బాలకుఁలగా నియమింతురు. వారందఱువచ్చిరి. వారిలోఁ గొందఱు పినాకిని తీర గ్రామపాలకులు. ఒక పది గ్రామములు కలిపి యొక పాలకుఁడుగా నుండును. అట్టివారొక పదిమంది యుండిరి. మఱి పదిమంది పన్నిద్దఱు గోదావరీతీర గ్రామపరిపాలకులు. వారువచ్చిరి. రాజసేనలోఁ గొంతమంది సేనానాయకులు గలరు. వారును రాజవంశీయులే. వారునుండిరి. ఆనాఁడు భారత దేశసంపద పశువులమందలమీఁద నాధారపడియుండెను. ఈ మందలు విడియు ప్రదేశములకుఁ దొడ్డుపట్లని పేరు. రాజ్యమునందిట్టి తొడ్డుపట్లు పదిదాకఁగలవు. వానిలో నయిదాఱింటిమీఁద నధికారులు రాజవంశీయులు. వీరందఱుయువరాజాభిషేకోత్సవములకు వచ్చిరి వీరితోఁ గనీసము పదిమంది యువకులు యువకులనుటకంటె బాలురనవచ్చును. కొందఱు బాలురు కొందఱు యువకులు కౌమారావస్థయందున్నవారు ఆనాఁడు ముప్పదియేండ్లు వచ్చువఱకు బాలకులుగానే చెప్పఁబడుచుండిరి. ముప్పదియేండ్ల మొదలు ఎనుబది యేండ్లవఱకు యౌవనావస్థయని చెప్పవచ్చును. అప్పటి

నుండి నూటయేబదియేండ్లు దాటువఱకుఁ గౌమారావస్థగా నుండెను.

ఈ ఖడ్గవిద్యానైపుణ్యప్రదర్శనోత్సవములందు నందఱు రాజవంశీయులే కాక కొంద ఱితరులయినవారుకలరు. వారిలోఁ గొందఱు విద్యాగురువులు కలరు. మఱికొంద ఱుత్తమ వర్ణములకుఁజెందినవారును గలరు. ఈ విద్యాప్రదర్శనము చీఁకటి పడినతరువాత నేర్పాటు చేయఁబడినది. అది శుక్ల పక్షము నాఁడు దశమి.

ప్రొద్దు గ్రుంకినంతనే వెన్నెలలు బిలబిలా చనుదెంచెను. అది శరత్కాలము. కృష్ణాశైవాలినీగతతరంగడోలికా విహారణశీలములయిన జ్యోత్స్నాతరంగములు కన్నుల నప్పళించుకొనుచుండెను. ఒడళ్లయందుఁ బచ్చకప్పురపుసిరమును మెత్తుచుండెను. కంటికొనలయందుఁ డాగురేకుల తళతళలు కనిపించుచుండెను. ఉత్సవములు మూన్నాళ్ళతో నైపోయినవి. ఇది పరిశిష్టోత్సాహ లక్షణము. ఈవిద్యాప్రదర్శనము కోటలో నేర్పాటు చేయఁబడినది. కోటలో నొక ప్రత్యేకమయిన స్థలము గలదు. అది విశాలమయిన రంగభూమి. అది రాజకుమారుల శిక్షాస్థలము. సామాన్యముగా నిట్టిప్రదర్శనమునకు రా జంగీకరించఁడు. రాజకుమారులలో వివాదములు విలక్షణముగా నుద్భవించును తొలుత సుహృద్వ్యాపారముగా నారంభించును. ఏదియో యొకమలుపులోఁ దామసము చెలరేగును. కోపములు వచ్చును. అది జీవితాంతము కొనసాగు విరోధముగాఁ బరిణమించుటయుఁ గలదు. ఒక్కొకప్పుడు ద్వంద్వయుద్ధములకు నిట్టి సుహృత్క్రీడలు

హేతువు లగుటయు సంభవించినది. ఈఖడ్గవిద్యావినోదము లగా రోమపాదునకుఁ దెలిసినను యౌవరాజ్యాభిషేకము చేతఁ దనపెద్దబిడ్డయొక్క ప్రకృతి తాను సహజముగా నదుపునికిఁ వచ్చునని యనుకొనిన రాజుమనస్సులోఁ గలిగిన శాంతి దీనిని బరామర్శించలేదు. దానియందున్న దోషములు నియమితములు కావు. యాదృచ్ఛికములు. అందుచేత రాజు తూష్ణీంభావ మవలంబించెను. మఱియు నిప్పుడు శ్రీముఖునకు స్వయముగాఁ దెలియవలయును. ఈ సన్నివేశమునందిట్టిదేదయిన సంభవించినచో శ్రీముఖునకే తెలిసి వచ్చును. తెలిసిరావలయును. అని రోమపాదుఁడు తూష్ణీంకృతి నూనెను.

ఆ విశాలమయిన ప్రదేశములో రాజవంశీయులయిన యువకులును రాజధానిలోని కొందఱు విద్యానిపుణులును సమావేశమైరి. వారే యందులోఁ బాల్గొనువారును. వారే ద్రష్టలు. పాల్గొననివారు నల్గురైదుగురికన్న నెక్కువ లేరు. యువరా జొకఁడు, నిద్దఱు రాజవంశవృద్ధులును గలరు. వారిద్దఱు వృద్ధులయినను యువకులు చేసికొను సర్వోత్సవములందు వారు పాల్గొందురు. వారు నిర్వ్యాపారులు. ఒకాయన పేరు హరివర్మ. రెండవయాయన పేరు సహానుభూతి. వీరిద్దఱును నారాజవంశములో నొకవైలక్షణ్యముగల వ్యక్తులు. వారు గొప్పరాజకీయవేత్త లని సర్వశస్త్రవిద్యానిపుణు లని గొప్ప భావుకు లని విద్వాంసు లని ప్రతీతి. వారి నందఱు గౌరవింతురు. వా రెప్పుడు నేయుద్యోగము చేసినవారు కారు. ఏయుద్ధములయందుఁ బాల్గొన్నవారు కారు. ఎవ్వరితో

మత్సరించినవారు కారు. గొప్పపండితు లని ప్రసిద్ధియేకాని యేశాస్త్రచర్చయందుఁ బాల్గొన్నవారు కారు. వారిద్దఱకు సంతానము లేదు. ఇద్దఱకుఁ బిత్రార్జితములయిన యాస్తుల కలవు. సర్వరాజకార్యములందు సర్వరాజసభలయందు వారి మన్నింతురు. వారిహితోపదేశమును స్వీకరింతురు.

వీరు కాక మఱియొకపురుషుఁ డున్నాఁడు. అత డెవ్వరో యచ్చట సమావిష్టులైనవారిలోఁ జాలమందికిఁ దెలి యదు. తక్కినవారికి లీలగాఁ దెలియును. అతఁ డచ్చటి కెట్లు వచ్చెనో వచ్చుటకెట్లు వీలు పడెనో తెలియదు. కాని యందఱును శ్రీముఖునకుఁ దెలియకుండ రాఁడుగదా, య యనే యామోదించినపుడు వానియచ్చటి యునికిలోని యో గ్యత తమ రేల పట్టించికొనవలయును. పట్టించికొన్నచో నది యువరాజునకుఁ గోపహేతువు కావచ్చును. అందుచే నందఱు నూరకుండిరి. కాని యచ్చటనున్నవారిలో నొక్క కతఁ డచ్చట నుండుట యిష్టము లేదు. ఒకనికి మిక్కి యిష్టము తక్కినవారికిఁ బట్టదు. అతనియచ్చటి యునికి వివదించుటకును శక్తి చాలదు. ఆ యిద్దఱును విజయసింహు డును నాగార్జునుఁడును. నాగార్జునుఁ డా క్రొత్తపురుషు మిక్కిలి సౌహార్దముతోఁ జూచుటయు మన్నించుటయు నంద ఱకుఁ దెలియుచునే యున్నది. విజయసింహుఁ డాతనివం జూడఁడు. అట్టిపురుషుఁ డొకఁ డచటనున్నాఁడని యభిజ్ఞ యే లేనట్లతఁడు ప్రవర్తించుచుండెను. తక్కిన రాజకుమారులతనిని నాగార్జునుఁడు తెచ్చెననియనుకొనుచుండిరి. యువరాజునను మతి లేకుండ నాగార్జునుఁడు తీసికొని రాఁడు. విజయసింహునకతఁ

డభిమతుఁడుగాఁ గన్పించుచుండెను. నాగార్జునుఁడే యతనిని తెచ్చెనచో విజయసింహుఁ డూరకుండఁడు. యువరాజుకూడ నతని మన్నించియుండవలయును. ఈ భావములు సమావిష్టు లనకులలో వారిమనసులలో వారికిఁగలిగినది. కాని పైకెవ్వరు నుచ్చరింపలేదు. రాజవంశీయులు కాని యితర విద్యానిపుణుల కతనిప్రసక్తియే బట్టలేదు. అతఁడు జయద్రథుఁడు. అతఁ డేదేశమువాఁడో తెలియదుగాని రాజవంశీయుఁడని యిచ్చటికి వచ్చెనని రాజుద్యోగ మీయలేదని ధర్మశాలయందుంచి యతిథిగా మన్నించుచుండెనని కొందఱికిఁ దెలియును. ఇంతే యతనిని గుఱించి తెలిసిన విషయము. అతని నిచ్చటికిరమ్మని పిలిచినది యువరాజా! నాగార్జునుఁడా యువరాజు పిలిచినచో నేను యనుటకును వీలు లేదుగాని నాగార్జునుఁడు పిలిచినచో యువరాజు మన్నించుట చిత్రమే. యువరాజునకు జయద్రథు నకుఁగల చెలిమి యెవ్వరికిని దెలియదు. నాగార్జునునిలో నొక లక్షణ మున్నది. అతఁ డితనిని పిలిచికొని రాకపోయినచో నతఁ డిచ్చటఁ గనిపించినంతనే నీ వెట్లు వచ్చితి వని యడు గును. నాగార్జునుఁ డడుగలేదుగనుక యువరాజే తీసికొని వచ్చియుండును. ఇది విజయసింహునియూహ. అందుకనియే విజయసింహుఁ డూఱకుండెను. నాగార్జునుఁ డన్నచో విజయ సింహున కొకతిరస్కారము. అతడు చిన్నవాఁడని ముందు వెనుక లెఱుఁగనివాఁడని పెడత్రోవలఁ బోవువాఁడని. కాని తన విశృంఖలత్వమునుఁగూర్చి తా నెన్నఁడు భావించఁడు.

విజయసింహుఁ డెట్టివాఁడయినను నన్నగా రన్నచో మర్యాద గలవాఁడు. ధర్మ మన్నచో నభిమానము గల

వాఁడు. వైదిక ధర్మమునందుఁ బరమాదరము గలవాఁడు. అనాదినుండి యీనేలయందు రాముఁడు దైవము. రామాలయములు కలవు వందయేండ్లనుండి శ్రీకృష్ణుఁడు దైవమైనాఁడు. భగవద్గీత ప్రమాణగ్రంథముగా స్వీకరింపఁబడుచున్నది. వ్యాసమహర్షి భారత మని యొక మహాగ్రంథమును వ్రాసెనఁట. అది వాల్మీకి రామాయణమంత గ్రంథము. ఆంధ్రదేశములోని కింకను రాలేదు. కాని యెవరో పండితులొకరిద్దఱు ఉత్తరదేశములకుఁ బోయి దానినిగుఱించి విన్నవారు కలరు. ఈ సర్వవిషయములయందు శ్రీముఖునివలె విజయసింహుఁడును విశ్వసించును. నాగార్జునుఁడు విశ్వసించునో విశ్వసింపఁడో తెలియదు. అతఁ డేమాట చెప్పినను నవ్వి యూఱకుండును. విజయసింహుఁ డెంత తొందర మానిసియో నాగార్జునుఁ డంత నెమ్మది గలవాఁడుగాఁ గనిపించును. విజయసింహుఁ డెంత వైదికమార్గమునం దభిమానము కలవాఁడో నాగార్జునుఁ డంత కాదని చెప్పుటకు నాగార్జునుఁడు తనయభిప్రాయముల నెవ్వరితోడను జెప్పఁడాయెను. తెలియు టెట్లు?

అందఱు మాటాడుచుండిరి. అందఱు నుత్సాహము ప్రదర్శించుచుండిరి. జయద్రథుఁ డేమియు మాటాడఁడు. ఉత్సాహమును ప్రదర్శించఁడు. అందఱునుఁ గ్రొత్త కనుకనటు లుండెనా లేక యది యతని స్వభావమా. జయద్రథుని చూపులు నాగార్జునుని చూపులతోఁ గలిసినపుడు నాగార్జునునికనులు నవ్వుచుండెను. జయద్రథుని వదనమునందు వికాసము లేదు. రాజకుమారుఁడు తన్నట్లు చూచుటచేత మరి

యెవ్వఁడయినన గొంత సంతోషించకమానఁడు. అతనివదనమునం దావికాసము లేదు.

ఖడ్గవిద్యా ప్రదర్శనము సమారంభింపఁబడినది. తొలుత నూరిలోని యితర వర్ణములవారి పోరాటములతోఁ బ్రారంభింపఁబడినది. కొంతసే పయినతరువాత గురుస్థానీయులైనవారిలోఁ గొందఱి కొందఱి విద్యానైపుణ్యము ప్రదర్శింపఁబడినది. ఒకొకప్పు డిద్దఱే పోరాడుదురు. మరియొకప్పు డొక్కపక్షమున నిద్దఱుముగ్గురు చేరి పోరాడుదురు. మరియొకప్పు డొక్కనిమీఁదకు నలుగురైదుగురు వచ్చి పోరాడుదురు.

ఇట్లొకయర్థయామము గడచెను. అప్పుడు పదిమంది రాజవంశీయులయిన యువకులు విజయసింహుఁడు తన విద్యానైపుణ్యమును బ్రదర్శించ వలయునని సూచన చేసిరి. శ్రీముఖుఁడు మందహాసముతో నంగీకరించెను. విజయసింహునివదనములో నంగీకృతి యెక్కు వగాఁ గనిపించలేదు. నల్గు రైదుగు రడుగుటయు విజయసింహుఁ డూఱక యుండుటయు జరిగిన తరువాత హరివర్మయు సహానుభూతియు విజయసింహు నడిగిరి. విజయసింహుఁడు తనవిద్యా ప్రదర్శనము చేయువలయునన్నచో నెదిరి యెవ్వఁడు! అతనితో దీటయినవాఁ డొక్కఁడే కలఁడు. అతనిపేరు నిరంకుశుఁడు. అతఁడు దగ్గఱి రాజబంధువు.

రాజవంశము లున్న వనఁగా రాజయొక్క పెద్దకొడుకు రాజగును. తక్కినకొడుకులు రాజకుమారులు వారిసంతానము రాజవంశము. ఒక్కొక్క రాజవంశములో నైదాఱుతరములనుండి వచ్చు నిట్టిరాజకుమారుల సంతానము ప్రబలి

యుండును. వారిలోఁ బలుమంది రాజకీయోద్యోగములలో సైనికోద్యోగములలో నుండుచు వచ్చుచుందురు. మఱియ రెండుమూఁడు తరములవా రయినచో వారు దగ్గఱిరాజబ ధువులుగాఁ జెప్పఁబడుచుందురు. తాతాసహోదరులు తం కిఁబినతండ్రిబిడ్డలు. ఇట్టివా రుందురు. వీరిలోఁ జాలమం పరదేశములకుఁ బోయి రాజ్యములోననే దవ్వులకుఁ బోయి నివసించుచుందురు. కొన్నికుటుంబములు రాజధానియం యుండును. వారు పరస్పరము దగ్గఱబంధువులుగాఁ బరి గణించికొందురు. ఈనిరంకుశుఁ డట్టివారిలో నొకఁడు. అత తండ్రియు రోమపాదుఁడును సహాధ్యాయులు. కలిసి శస్త్ర విద్యలు నేర్చికొనిన వారు అభ్యాసకాలమున నిరంకుశు తండ్రి రోమపాదునికంటె నధికనైపుణ్యముకలవాఁడని సర్వ నాంగీకృతమయిన విషయము. అతనితండ్రి తనతనయుని సర్వవిద్యలు నేర్పెను. అతనితండ్రియు రోమపాదుఁడు నేర్పిన విద్యలలో భేదము లేదు. ప్రదర్శించు నేర్పులో నున్నది భేదము. నిరంకుశున కీసంగతి తెలియదు. తనతం రాజుకంటె నెక్కువ ఖడ్గవిద్యావేత్త యని యభిప్రాయము ఆవిద్యయంతయుఁ దనయందు సంక్రమించినది. పైగా వి యసింహునకుఁ దనకు ఖడ్గవిద్యాగురువు తనతండ్రియే. కా యతనితండ్రి యతనిని ప్రత్యేక సమయములయందుఁగూ శిక్షించుచుండెను. ఇది నిరంకుశునకు భ్రాంతిహేతువు. వి యసింహుఁడును నిరంకుశుఁడును సుహృద్ద్వంద్వయుద్ధము నందుఁ బూర్వము పెక్కుసారులు పాల్గొనిరి. విజయసింహు చురుకుఁదనము నిరంకుశునియందు లేదు. విజయసింహుఁడు

ప్రదాయేతరముగా నొకప్పుడు యుద్ధము చేయును. అది ప్రదాయేతర మని విస్పష్టముగాఁ జెప్పుటకు వీలు లేదు. కని కొక్క విద్యయందుఁగల ప్రతిభాసంపత్తి సంప్ర బద్ధమై సంప్రదాయేతరవిషయ మన్నట్లు భాసించి బడినచో సంప్రదాయబద్ధమయినదిగానే నిరూపింపఁ . దానినే ప్రతిభ యందురు. ఆప్రతిభ విజయసింహునకు ద్యయందుఁ గలదు.

వీరిద్దఱకు బాల్యమాది యంతర్మాత్సర్యము కలదు. బంధుత్వమర్యాద కెప్పుడును భంగము లేదు. వారి తర్మాత్సర్యములు గలవని వారిద్దఱికే తెలియును. విజయ ఖడ్గవిద్యా ప్రదర్శనప్రసక్తి వచ్చినవెంటనే నిరంకుశుఁడని యందఱకును దెలియును. విజయసిం డు నిరంకుశునివంక నొకచూపు చూచెను. నిరంకుశుఁడు చూచెను. ఆచూపులు దక్కినయందఱకు సామాన్యము గనిపించెను. వారిద్దఱియొక్క యంతర్మాత్సర్య మా పులలో నున్నది. దానిని జయద్రథుఁడు వెంటనే గ్రహిం ను. వారిద్దఱు కాసెకోకలు బిగించి రక్తచందనాలంకృతు ఖడ్గములు పూని రంగావతరణము చేసిరి. అంతవఱకు దివ్విటీలు వెల్గుచుండెను. మఱినాల్గు వెల్గింపఁబడినవి. జయసింహుఁడు తన కత్తిని డాలుమీఁదఁ గొట్టి మ్రోగిం ను. ఆ మ్రోతలో నొక తిరస్కారమును జయద్రథుఁడు హించెను. అంతకుఁ బూర్వము జయద్రథుఁడు సర్వ విద్యా దర్శనమును జూడనేలేదు. తన యచ్చటి యునికి తానే

మెఱుఁగడు. ఇంతలో నతనికి జాగ్రత్తకలిగినది. అతనిలోప
నున్న సర్వఖడ్గవిద్యాజ్ఞాన నైశిత్యము వానికన్నులలో వచ్చి
కూర్చున్నది.

తొలుత నిద్దఱు కత్తిసాములోఁ దమనేర్పు వెలయిం
చుట ప్రధానముగా నెదుర్కొనుట యప్రధానముగాఁ గ్రీడిం
చిరి. కొంతసేపటికి సులభములయిన కత్తిపోటులను డాళ్ళతో
నొడ్డికొనుచు లఘులంఘనములచేత నివారించుకొనుచుండిరి.
ఒక విద్యలోని ప్రాథమికవిషయములయందు గూడ సిద్ధహస్తు
డయినవాఁడు ప్రకటించు చాతుర్యము విలక్షణముగా ను
డును. అల్పశక్తిమంతులకది యేమహావిషయముగాననిపించును.
గడియగడియన్నరపాటు వారిద్దఱు తమశరీర లాఘవమును
విద్యాపాటవమును బ్రదర్శించిరి. ఇంతలో నిరంకుశుఁడు
పొడిచిన యొకపోటు సుహృద్యుద్ధలక్షణము నతిక్రమించినట్లు
కనిపించెను. విజయసింహుఁడు దానికి వెంటనే సమాధా
మిచ్చెను.

జయద్రథునకు వెంటనే యొకభావము కలిగెను. నిరం
కుశుఁడు మర్యాదాతిక్రమణము చేయఁగలవాఁడు. అవస
మైనచో విజయసింహుని సంహరించుటకు వెనుదీయఁడు.
మరియు విజయసింహుఁడు తోకత్రొక్కిన త్రాచువలె ఖడ్గ
విద్యయందు నిత్యవ్యగ్రుఁడు. ఏమఱుపాటుగా నతనికి ఖడ్గ
విద్యలో నేమి చేయుటకును వీలులేదు. అంతటితో
యుద్ధము నిజముగా బ్రారంభమయినది. మాత్సర్యము పెరి
నట్లు కనిపించినది. విద్యాప్రదర్శనముకంటె జయాభిలాష
యధికముగా భాసించుచున్నది. అరగడియసేపు కత్తుల త

తప్ప మఱియొకఁడు కనిపించనట్లు కనులుమిఱుమిట్లు
లుపునట్లు వారిరువురు రెండు కోడెత్రాచులు పెనవేసి
న్నట్లు యుద్ధముసాగించిరి. ఖడ్గవిద్యాపాటవము వానియం
లాఘవము తెలియనివారికి వారిద్దఱు విడివడు మేరకు
శరీరములు రక్తమయములుగా నుండుననుకొనుట జరు
అదియేమియు లేదు. ఆ విద్యాస్వభావమే యటువంటిది.
లిప్తయందు నొకని కత్తి మఱియొకని కంఠమునందో వక్ష
నందో బాహువునందో పార్శ్వమునందో దిగఁబడఁబోవు
ట్లు కనిపించును. రెండవవాని తనూచాలన నైపుణ్యము
త హస్తప్రసరణ చాతుర్యముచేత రెండవవాని కత్తియే
కటివాని కాపత్కారిగాఁ గనిపించును. అవియన్నియు నా
లోని మెలఁకువలు. ఒక్కొక్క పద్ధతి కొక్కొక్క పేరు.
ప్రయోగమునకు మఱియొక ప్రయోగము విఱుగుడు. ఇట్లి
గడియసేపు తమ నేర్పంతయు వెలయించిరి. గురువులు
తోషించిరి. హరివర్మయు సహానుభూతియు సెబాసనిరి. అంత
జయద్రథుఁడు వారిలోని భేదమును గుర్తుపట్టుటకుఁ బ్రయ
ంచెను. ఎవ్వరి యాధిక్యమును భాసించలేదు. విద్యాను
గాఁ బరస్పరము పోరాడుచున్న మెలఁకువలలో దాని
కొనుట దీనికిట్లొడ్డుకొనుట మొదలయిన విద్యాపద్ధతులు
ఎంతసేపు విస్పష్టముగా నెవరి యాధిక్యమును జెప్పుటకు
లేదు. ఏకగురుముఖమునఁ జదివినవిద్య విద్యాధారమార్గ
న నేకాకృతిగనేయుండును. ఈ యేకాకృతి భిన్నమగుటకు
యందు స్పర్ధభాసించవలయును. స్పర్ధననుసరించి యొకరి
రు గెలువవలయునన్న తీవ్రతపుట్టవలయును. ఆ తీవ్రత

పుట్టినపుడు విద్యాపరిజ్ఞాన సౌధముయొక్క సోపానము లొక
దాని తరువాత నొకదాని నెక్కినట్లుండదు; పదిసోపానము
లొక్కసారిలంఘించినట్లుండును. ఆ లంఘించిన వేళ నెదుర్కొ
నుటకుఁ బ్రత్యర్థి పదునొకండు పండ్రెండు సోపానములు లం
ఘించినఁగాని సాధ్యపడదు. దానికిఁ బ్రతిభ కావలయును.

ప్రతి విద్యలో నొక క్రమముండును. ఆ విద్యలో నిష్ణా
తుఁడైనను బ్రతిభారహితుఁడా క్రమముననే యనుసరించును.
ప్రతిభావంతుడు క్రమరహితముగా సర్వప్రదేశములయందు
నెచ్చటఁబడిననచ్చట హఠాత్తుగానైనను సరే తాను మేల్కొన్న
వాఁడయి ప్రవర్తించును.

పోరాటము జరుగఁగా జరుగఁగా నట్టిజాగ్రత్త విజయ
సింహునకున్నంత నిరంకుశునియందుఁ గనిపించలేదు. నిరంకు
శుని యందొక వైశిష్ట్యమున్నది. క్రమపరిణామములోఁ బ్ర
విషయమునందు గాఢత్వము నధిక పరిచయము భాసించు
చున్నది. విజయసింహునియందుఁ గ్రమపరిణామ రహితము
దేనియందయినను సర్వోవ్యగ్రత భాసించుచున్నది. విజయ
సింహుడు హఠాత్తుగా నొక మెలఁకువను బ్రదర్శించును. అ
తట్టుకొనుటకు నిరంకుశుఁడు సమర్థుఁడే కాని లిప్తైక దేశమున
గొంచెము వెనుకముందాడుట భాసించుచున్నది. అదితొలఁ
నంతనే యిద్దఱును సమానులుగాఁ గనిపించుచుండిరి. నిరం
శుఁడొకసారియైనను హఠాత్క్రమణము చేయుటలేదు. విజయ
సింహుడు చేయునవన్నియు హఠాత్క్రమణములే. అన్నింటి
నిరంకుశుఁడు తట్టుకొనుచున్నాఁడు. కానియట్టివాఁడు తన్ను
దారక్షించుకొనఁగలఁడుగాని శత్రువు నాక్రమించలేఁడు. కా

ంకుశుని వెలయింపు నిస్సంశయముగా నధికశిక్షాఫలిత
గా భాసించుచున్నది. నిరంకుశుఁడదియొక క్రమములో
ని తనకున్న పాండిత్యములోని లోతులను వెలయించలేకు
న్నాఁడు. విజయసింహుఁడే లోతయినను సరే యాకస్మికముగా
కొనుచున్నాడు. అనుకోకుండ నొక విద్యారహస్యమైన
కనత్తోడి కత్తిపోటును జూపించుట నిరంకుశుఁడు చేయలే
డనున్నాఁడు. తనతండ్రి యుపదేశించిన క్రమము వానిబుద్ధి
ందు రూఢమైయున్నది. విద్యను విద్యగా నేర్చికొన్నాఁడు.
నినిఁ దనదిచేసికొనలేదు. అప్పుడుగాని ప్రతిభ భాసించదు.
తిభయనఁగా దాను నేర్చినవిద్యయందుఁగల సర్వదేశము
ందుఁ బ్రత్యేక ప్రత్యేకోపాసనచేసి సాధించినట్లుగా నిత్య
గత కల్గియుండుట.

అది విజయసింహుని యందెందుకున్నది. నిరంకుశుని
ందెందులకు లేదు. విజయసింహుఁడు రాజకుమారుఁడు, స్వతం
డు. యథేచ్ఛముగాఁ బ్రవర్తించఁగలవాఁడు. నిరంకుశుఁడు
జసేవకుఁడు. అతనికి స్వేచ్ఛతక్కువ. నిర్వర్తించవలసిన
ర్యతలు కలవు. విజయసింహునకు నిత్యాభ్యాసముకలదు.
ంకుశునకులేదు. మఱియుఁ బరమసూక్ష్మముగాఁజూచినచో
జయసింహునకున్నంత శరీరలాఘవము నిరంకుశునకు లేదు.
నఁగా నెక్కడనో పైస్థాయిలో రేఖాకారముగాఁదఱు
న్నది.

మఱియు నిద్దఱిలో నింకొక భేదము భాసించుచున్నది.
జయసింహుఁడు కత్తిపోరాటము నొకహేలగాఁ జేయుచుం
. దానియందొక శ్రద్ధయున్నట్లు చూపించుటలేదు. తన

యిష్టమువచ్చినట్లు తన యవయవచాలనము చేయును. క[illegible]
విసరును. పెడకుఁదొలఁగించును. వెనుకడుగు వేయును. ముందు[illegible]
నకుమూకను. అన్నియునొక హేలగానున్నవిగాని శ్రద్ధాపూర్[illegible]
కముగా నున్నట్లులేవు. నిరంకుశునియొక్క యివియన్నియు[illegible]
దీర్చిదిద్దిన విద్యాప్రదర్శనమువలె నున్నవి. దీనికిఁ గారణమ[illegible]
వారి జీవలక్షణములయొక్క భేదమా? రాజ్యములోని వా[illegible]
పరిస్థితులయొక్క స్థితులయొక్క యానుషంగిక ఫలితమా[illegible]
నిరంకుశునియందొక భయము నెలకొనియున్నదా! నిరంకు[illegible]
శుఁడు మరియొకనితో యుద్ధమాడినచో నెటులుండును, అ[illegible]
చూచినఁగాని జయద్రథునకు నిరంకుశుని యథార్థ స్వరూ[illegible]
పము దెలియునట్లు లేదు. జయద్రథునకొక్క విషయము విస్ప[illegible]
ముగాఁ దెలిసినది. నిరంకుశునకు విజయసింహుఁడు రాజకుమా[illegible]
రుఁడన్న భయమో, విద్యాసంప్రదాయబద్ధత్వమో యతనిలో[illegible]
నున్నది. అదియేది?

3

రాజధాని కృష్ణానది కుడిగట్టున. కృష్ణానది సముద్రా[illegible]
ముఖముగాఁ బ్రవహించి హంసలదీవివద్ద సాగరసంగమము[illegible]
చేసినది. అచటినుండి యెడమగట్టున యోజనముదాటిన మే[illegible]
నొకప్రదేశము సస్యసమృద్ధిగల దేశము. చెట్లు చేమలుఁ న[illegible]
కొనియున్నవి. ఆ ప్రదేశమెటు చూచినను క్రోసుక్రోసున్న[illegible]
మేర. అందు దొరువులు చెఱువులు సమృద్ధిగాఁగలవు. నా[illegible]
కేళవృక్షముల వరుసలు పలుచోట్ల ప్రకాశించుచు నాప్రదే[illegible]

[illegible] కమిత రామణీయకమును సమకూర్చుచున్నవి. కొద్ది
[illegible] వృక్షములుగలవు. వేఁపచెట్లు చింతచెట్లు నెక్కువ. నడుమ
[illegible] విశాలములయిన ప్రదేశములుకలవు. సమృద్ధిగాఁ
[illegible] బయళ్లుకలవు. ఈ ప్రదేశమునకుఁ దూర్పుతట్టునఁ జిన్న
[illegible] పల్లెలుగా ననేకములయిన కుటీరములు నిర్మింపఁబడెను.
[illegible] రెండు పెంకుటిభవంతులు కూడఁగలవు. ఆచుట్టుపట్ల
[illegible] సారవంతమయిన నేల. జొన్న రాగి మొక్కజొన్న
[illegible] బండెడి దేశము. ఎటుచూచినను బదిపండ్రెండు
[illegible] మేర సర్వధాత్రియు నాంధ్రధరాపతిది. రాజుపక్షమున
[illegible] గులాపాలము యందుఁ బంటఁబండింతురు. ఆ సర్వ
[illegible] ముల యందలి చొప్పదంటు వరి సర్వము నీసస్య
[illegible] మలమయిన ప్రదేశమునందు నిలువయుంతురు. అది రాజు
[illegible] న్న తొఱ్ఱుపట్టులలో నొకటి. అచటఁ గొన్ని వేలపశు
[illegible] కలవు. ఎఱ్ఱావులు, తెల్లావులు, దోరావులు, దేహమం
[illegible] నల్లగానుండి మొగము తెల్లగానున్న యావులు, మొగాన
[illegible] చ్చలుగల యావులు, పొట్టివి, భారీయావులు పలువిధము
[illegible] న గోవులసమూహములు తొఱ్ఱుపట్టునఁగలవు. గోపాల
[illegible] సుమారు వందమంది గలరు. ఎఱ్ఱనిపగిడీలు తెల్లనిదోవ
[illegible] కొంకికఱ్ఱలు నిత్యపరిశ్రమవశమున నయిన దృఢగాత్ర
[illegible] గలవారు సతత రవికిరణస్పర్శహేతుక శ్యామలీకృత
[illegible] యష్టులు, పొడుగరులు నిత్యగోపాలనైకమతులు సంచ
[illegible] చుండిరి.

ఒకనాటి ప్రొద్దున సూర్యోదయమైనది. ఉదయదంభో
[illegible] బంధు మందారకుసుమసందోహారుణకిరణ సంతాన

తంతన్యమాన ధారుణీరుహ కిసాలయచ్ఛవిచ్ఛటాపరిదీప్తమై
యాప్రదేశము నాకబలి ముగ్గులు పెట్టినట్లుండెను. అవియొ
వింత వెలుఁగులు ప్రసరించి యాలమందలు ధామములయిన
కావు. ఇది గోలోక మనిపించుచున్నది. ప్రాతఃకాల సమ
యాతమందానిల సుందరతరంగ డోలికాకలిత క్రీడావిలా
పేశలములయిన ప్రాతర్వికసితకుసుమములు శిశువులవలె సు
దరమందహాస ప్రదర్శితపరిమిత దంతకాంతి ప్రరోహామధు
హేలానిదానములుగాఁ గనిపించుచుండెను. సద్యోవికసి
పద్మశేఖరద్వార నిర్యయాసుమధుకర శిరోదర్శనము చేశ
జూచుకముతోడి ముక్తకంచుకయైన ప్రౌఢయువతీ పరమర
ణీయ వక్షోమండలమువలె సరోవరైక దేశములు భాసించ
చుండెను. తద్గతోషఃకాల పతితహేమకణచారు శేఖరమ
లయిన ఘాసాగ్రము లరుణసూర్యకిరణచ్ఛటాసందీప్తముల
శత్రుఁని బొడిచితసిన బాకు తుదిఁగల రక్తబిందువులవలె భాసి
చుచుండెను. కొన్ని కోడెదూడలు మోరలువంచి తోకనెత్తి
కొని నాల్గుకాళ్లుకలిపి దూకగలుగుట యభ్యాసము చేయ
చుంటను విడంబించుచుండెను. ఆమెగుచున్న దూడ
వంకఁ దల్లులుముట్టెలు వానివైపునకుఁ ద్రిప్పి యప్పుడేపగి
దూదికనిపించు పచ్చిప్రత్తికాయలవంటి కనులతోఁ దదే
ధ్యానవివశములై యుండెను మూఁడుపాలదుత్తలు చేతఁబూ
గోపాలకు లిత స్తతః ప్రచారపరిరమ్యమూర్తులు నెడమచేత
లలో బందపుఁ ద్రాళ్లుకలవారు ధెయ్, ధెయ్-అనుచుఁ బ
డిన యావులమందనువదలి మెడపలుపులయొజపిడికి గొంతుల
తెగిపోవునోయన్నంత బిఱ్ఱుగాలాగికొను నాదూడల సడలి

బెట్టిదమయి కూర్చుండి దూడలను బుజములతోఁ గట్టు
య్యలవైపు త్రోయుచు వానిత్రొక్కుడివలనఁ దొఁలుత
పాలదుత్త కొంచెమొడ్డిగిలఁగా నేలనొలికిపోయిన పాలకు
డలను మోచేతులతో బొడుచుచు దుత్తలను దూరముగా
చి మరలఁ బలుపుముడియూడఁదీయఁ బ్రయత్నించుచుం
ఇంతలో వానితల్లులుతమజీవితపరమార్థమంతయు వానికిఁ
లిచ్చుచేయన్నట్లు తత్పరమార్థ ప్రతీక్షాపరమములయిన
త్రములతో నిలంబడి యుండెను. దూడలు పొదుగులలో
ట్టెలుపెట్టి రెండుగ్రుమ్ములుగ్రుమ్మెనో లేదో గోవులంతలోఁ
ఫోధ్నులయ్యెను. బిడ్డలకోసము గోవు చేపిన వేళ నామె శరీ
మునందలి పశ్చాద్భాగము వేల్పుపీటియమృతపు బావి
సర్వజనపిపాసాపనయన దోహలమయిన చలువఱాతి
డలవలె నుండెను. క్రమక్రమముగా సూర్యకిరణారుణ
ంతులు వళుచ్ఛాయలుగా విఱుఁగజొచ్చెను.

ఆ తోఁటపట్టు ప్రాగ్దిశనున్న క్రోసుమేరగల చదరుకుటీ
ములతో నడుమనొకచోట నొకభవనముకలదు. ఆ భవనము
ఁ గుడివైపున విశాలమయిన ప్రదేశముగలదు. అది యేఁబది
రపుగజములవైశాల్యముగలపట్టు. దానిచుట్టున వరుసఁగా
బ్బరిచెట్లుగలవు. నీటిబొంకములు మొవ్వలలోఁ గనిపించు
న్నవి. ఆప్రదేశమంతయు సికతామయము. ఆయిసుక నేల
ంతయుఁ గాలిత్రొక్కుళ్ళచేఁ గ్రుమ్మినట్లున్నది. ఆ ప్రాతః
లమున నాదిద్దఱు కత్తిపోరాటము జేయుచుండిరి. అందులో
కఁడు నిరంకుశుఁడు. రెండవయాతఁడు వృద్ధగోపాలురలో
కఁడు. అతనిపేరు గంగు. అతనికి నూటపాతిక యేండ్లు

దాటియున్నవి. అతఁడు పాతికయేండ్లకుమున్ను ఖడ్గవిద
ప్రవీణులలో నొకఁడు. ఆచుట్టుపట్లఁ బలుమందికి ఖడ్గవిద
గురువు. అతఁడు తనజీవితమంతయు నాసముద్రతీరప్రదేశమ
లందే గడపెనేగాని రాజధానికిఁబోయి రాజాశ్రయ మెఱఁగ
వాఁడు కాఁడు. వాని బంధుగులును వానినేస్తులును గొన్ని
యేండ్లు వరుసగా వానిని రాజాశ్రయమునకుఁబంపఁ బ్రయ
త్నించి ప్రయత్నించి విఫలులై యూఱకుండిరి. అతని పే
రాజధానిలోఁ దెలియదు. సముద్రతీర దేశమంతయు వాని
రెఱుంగుదురు. అతని శిష్యులు కొందఱు రాజసేనలోనుం
య్యతని పేరప్పుడప్పుడచ్చటఁ జెప్పుచుందురు. అతనినిజ
మెఱుఁగని జనులకతని పేరు పేరుగామాత్రమే యున్న
సైనికులలోఁ గొందఱతని పేరెఱుఁగుదురు గాని సైనికాధికా
లెఱుఁగరు; రాజోద్యోగులెఱుఁగరు. రాజధానిలో నున్న ఖ
విద్యావిశారదులెఱుఁగరు. నిరంకుశుఁడీతొట్టుపట్టున కధిక
గావచ్చి నాల్గయిదేండ్లయినది. అప్పుడప్పుడు గంగుపే
వినుచునేయుండెను. అతనిని దనవద్దకు దీసికొనిరమ్మని చా
సార్లువార్తలు పెట్టెను. గంగు రాలేదు. అతఁడు స్వతంత్రుఁడ
అతనికిఁ గొంత కొండ్రయున్నది. నల్గురు కుమారులు కల
వారు నలుపురును బరదేశములయందుండిరి. ఒకఁడు కళిం
రాజు సేనలోనుండెను. ఒకఁడు కాశ్మీరముననుండెను. ఒకఁ
చేది దేశముననుండెను. నాల్గవవాఁడు సుహ్మరాజాస్థానము
నొకయుద్యోగి. కొండ్రపండినంతపండును. పదియాఁవులు కల
కొడుకులంతో యింతో యున్నడప్పుడు పంపించుచుందురు
అతఁడింటియందే కూర్చుండియుండును. అతనికి నూ

...దియేండ్లున్నను వానిశరీరసౌష్ఠవమేమియుఁ జెడలేదు.
...లనుసాము చేయుచునేయుండును. అతని భార్య వయస్సు
...దియేండ్లుండును. ఆమె మిక్కిలి వృద్ధురాలుగాఁ గనిపిం
...తలయంతయు నెరసెను. ఒడలు ముడతలుపడెను. పొలము
...తయు నీమెయే చేయవలయును. ఇల్లామెయే తీర్చవల
... గంగేమియుఁ జేయఁడు. ఉభయసంధ్యలయందు విశాల
...డ్డిలోఁ గత్తిసాము చేయును. దొడ్డిలో నరఁటిచెట్లు
... రెండుపొన్నమొక్కలు కలవు. అవియే యతని శత్రు
... తనవిద్యయంతయు వానిమీఁదఁ జూపించుచుండును.
...న్న చెట్లబోదెలు తూట్లుపడియుండును. అరఁటిబోదె
... నిటునుండి యటువైపునకు నెన్నిసార్లు కత్తులు దూరినవో
...యదు. సహజముగా నీటితో నిండియున్న యాబోదెలకు
... బైటికివచ్చుటకు వీలు లేదు. రక్తము పొడసూపకమున్న
...లసహావృతిచేత నెత్తురుపశమించునుగావలయును.

పదివార్తలకు బయలుదేరిరాని గంగుకొఱకు నిరంకు
...వాఁడు జాముప్రొద్దున్నదనఁగా రెండుక్రోసుల దూరము
...పోయి యతనిని లేపి తానుతానని యదలించి బెదరించి,
...లి బామాలి వానినెట్లయినఁ దనవెంటఁగొని తెచ్చెను.
...సుని భావమిది. ఇతనియందు విద్యలో నేమి క్రొత్తమె
...లు కలవు. ఈమెలఁకువలు రాజధానియందుఁ దెలియనివి.
...ద్ద విశేషములున్నచో నేర్చికొందము. నిజముగాఁ
... క్రొత్తమెలఁకువలున్నచో నవి తాను నేర్చినపుడు
... ధాన్యకటకగతఖడ్గవిద్యావిశారదులందఱికంటెఁ బై

చేయిగాఁ బ్రకాశించును. కాని నిరంకుశునకొక సం[illegible]
మున్నది. తనతండ్రికంటెఖడ్గవిద్యావేత్తమఱియొకఁడుండ[illegible]
ఆయనకుఁ దెలియని రహస్యములు పరులకుఁ దెలియ[illegible]
ఎచ్చటనో రాజధానికి దూరముగా సముద్రతీరములనొక[illegible]
టూరిలోనివసించు వీనియందు విద్యాధిక్యము భాసించున[illegible]
పోసఁగదు. కాని యాశయాశయే. మఱియుగంగునుఁగు[illegible]
యొక ప్రథగలదు. ఇతఁడు తనవిద్యను బహుదేశములయ[illegible]
నేర్చినవాఁడని. రామఠదేశమున, గాంధారదేశమున, లం[illegible]
దేశమున. బాహ్లీకమున త్రిగర్తమున నితఁడు పలుచోట్లఁ[illegible]
మందివద్ద శుశ్రూషచేసి విద్యనేర్చికొనివచ్చినాఁడట. రా[illegible]
షులు లంపాకులు తీవ్రప్రకృతులు. వారియందాంధ్రదేశ[illegible]
సంప్రదాయముకంటె భిన్నములయిన సంప్రదాయములు [illegible]
వని వినికిడి. ఈ యాశచేత గంగు గోపాలుఁడైనను [illegible]
క్షత్రియుఁడయి గంగు తనవార్తనిరాదరించినను దా న[illegible]
రియైవినయమవలంబించి నిరంకుశుఁడీపనిచేసెను. గంగుకు[illegible]
దొలుతఁ దనయింటివద్దనే యభ్యాసము చేయుద మనెను. [illegible]
నిరంకుశునకు మర్యాదానష్టము. అందుచేతఁ దనతొట్టు[illegible]
వర్ణించి తానున్నప్రదేశముయొక్క రామణీయకమును వర్ణి[illegible]
రంగభూమియొక్క రమణీయతయు వైశాల్యమునుజుట్టుకొ[illegible]
కొబ్బరిచెట్లను నచ్చటఁగల దొరువులలోనిఁ నీళ్లయొ[illegible]
మాధుర్యమును వందప్రజకుటుంబముల యుల్లాసమును వా[illegible]
నిరూపించి వానినిఁ దోడ్తెచ్చెను.

వారించుమించుగా రెండున్నర మూఁడుగడియల[illegible]
యుద్ధమాడిరి. తొలుత గంగు తాను నిలుచున్నచోటిను[illegible]

[illegible]దలలేదు. నిరంకుశునకుఁ గోపమువచ్చెను. కాని
[illegible] దానినిసర్దుకొనెను. తరువాత నతనిమీఁదికి యథేచ్ఛ
[illegible]మాకి యెట్లుపడినటట్లు పొడిచెడుపోడుములు తీవ్రముగా
[illegible]ంచెను. గంగు కదలక తప్పలేదు. కాని తొలుతటి
[illegible]మానిని పూర్ణముగా విసర్జించలేదు. నిరంకుశుఁడు
[illegible]విద్యాప్రదర్శనము చేసినగాని యతఁడు లొంగిరాఁడని
[illegible] నెను. ఐదాఱుమెలఁకువలు కలవు. వానినిఁ దనతండ్రి
[illegible]వ్వరికిని చెప్పలేదు. తొలుతఁటినాళ్లలోఁ దనకొక్క
[illegible] చెప్పెననుకొనెనుగాని తరువాత దరువాత వానిని దన
[illegible] విజయసింహునకుఁగూడఁ జెప్పెన్న తెలిసినది. అవి
[illegible] మఱియెవ్వరికిని దెలియవన్నమాట విస్పష్టము.
[illegible] నాల్గింటిని శత్రువు తట్టుకొనుటకే వీలులేదు.
[illegible] వానిసంగతిఁ దెలిసినవాఁడయినచో నొడ్డికొనవల
[illegible] లేనిచోలేదు. ఆనాల్గుమెలఁకువలు శత్రువుమీఁదఁ
[illegible]ంచినపుడు ఇదిగో దీనినిఁ బ్రయోగించుచున్నాను.
[illegible]చో నొడ్డుకొమ్మని శత్రువుతోఁజెప్పి ప్రయోగింప
[illegible]ని తండ్రియాదేశము. ఆమెలఁకువలలో నింకొకవిశేష
[illegible]. తక్కిన యెన్నిమెలఁకువలైనను గ్రీడాపరముగాఁ
[illegible]చ్చును. వీనిని గ్రీడాపరముగాఁ జేయుటకు వీలులేదు.
[illegible]నచో శత్రువొడ్డికొనుట, లేనిచో నిస్సందేహముగాఁ
[illegible] గాయపడుట.

[illegible]నిరంకుశుఁడు వానిని గంగుమీఁదఁ బ్రయోగించుట
[illegible] అవి వానికి దెలియకపోయినచో నతఁడు నిస్సందేహ

ముగాగాయపడును. అది తనకభిమతముకాదు. అదియొకవి
మయిన కదలికతోఁ దీవ్రమయిన వేగముతోఁ బ్రయోగి
వలసిన ప్రయోగములు. క్రీడాలక్షణముగాఁ గత్తి మె
వాని యొడలొత్తుకొనువేళఁ గత్తివేగమును దగ్గించుట
సాధ్యమైనవికావు.

నిరంకుశుఁడు గంగుతో నిట్లనెను. నేటికి మాని వే
దము. నేను నా ఖడ్గవిద్యను నీకుఁ బ్రదర్శించవలెనని రా లే
నీవువయసుమీఱినవాఁడవు; లోకానుభవముకలవాఁడవు.
దేశములందు విద్యనేర్చినవాఁడవని విన్నాను. నీ వద్దను
క్రొత్తలు నేర్వవలయునని యున్నాను గాని నీకు నా వి
ప్రదర్శనము చేసి చూపింపవలయునన్న విడంబనతోఁగా
నీవు సానలుతీరినవాఁడవు. కాలుకదల్చవు. నా తీవ్రత
గొంచెము కదల్చితివి. నావయసులోనింత వేగముండుట
నీవయసులో నంతనెమ్మది యుండుటయు సహజమైన
ఎవఁడో రాచవాఁడు పిలిచెను, బతిమాలెను. పోదమని వ
తివికాని నీవలన నే నేదయినఁ నేర్చికొనవలెనని ప్రవర్తి
తివికాదు. మఱియు నిన్నిది నేనుదొలుతనడుగను లేదు. నే
బలెనే రేపుదయమున మీయింటికి వత్తును. కలిసితిరిగివత్తు
నీకు మనస్సు మెత్తపడినచో నీదగ్గఱనున్న విశేషములు న
నేర్పిపెట్టుము. తరువాత నీ యిష్టము-అనెను. గంగు
'దొరా! నీ విద్యయంతయు నాకు జూపించలేదుగదా' యన
నిరంకుశుఁడు నివ్వెఱపోయెను. నావద్దఁగొన్ని రహస్యప్రయో
గములుకలవు. అవి యీరాజ్యములో నాతండ్రిగారికొక్క

యును. నాకును దనకుఁ బ్రియశిష్యుఁడై రాజుగారి రెం
డవ కొడుకయిన విజయసింహునకు మాత్రమేయవి నేర్పెను.
వాని నీమీఁదఁ బ్రయోగించుటకు వీలులేదు. అవి ప్రయో
గించినచో నీవు తట్టుకొన గలిగినచోఁ దట్టుకొనగలుగుట,
లేనిచో గాయపడుట. అందుచేత నేనవిచూపించలేదు. మఱియు
సమయిన శత్రువుతో యుద్ధమాడునపుడు వాని యాక్రమణ
వైఖరినిబట్టి మననేర్చినవిద్యలో మూలమూలనున్న చిన్ని
చిట్కావలు సద్యస్ఫూర్తిగా భాసించును. అవి యన్నియు
నున్నదు నెవ్వరికిని జ్ఞాపకముండవు. పెద్దవిశేషములని చెప్ప
వలసినవి లుండదు. కాని ప్రత్యర్థిప్రయోగమునకు దిరుగు జవా
బుగా నెఱపినపుడు తళుక్కుమని ప్రతిభాద్యోతకముగా నుం
డును. దీనికి సామాన్యులు నెవ్వెఱపోదురు. అట్టివేమైన నా
యందుండియుండవచ్చును. కాని విద్యాదృష్టితోఁ బ్రధానము
లైనవి నీకు జూపియున్నాను' అనెను.

ఈ మాటలనుచున్నప్పుడు గంగు కత్తియుద్ధమునఁ
గానసిద్ధమయ్యెడువేళ పంచారించిన పాగాయు నడుమునకు
గట్టిన కాసెయు నూడదీయుచుండెను. అతఁడు మరల రంగ
స్థలమునకుఁబోదము. ఆ ప్రయోగములవైఖరి నేను దెలిసికొన
వలయును. రెండుమూఁడు చిన్నగాయములైనచో లెక్క
చేయుంకాదు. పెద్దగాయములే యనుకొందము వచ్చిన నష్ట
మేమి! శత్రువుతో యుద్ధమాడినపుడే గాయములు తగులును.
మిత్రులతో నాడినప్పుడు కలుగవని యున్నదా! మన భారత
దేశము వాయువ్యదిశయందుఁ జాలమ్లేచ్ఛదేశములు కలవు.

మీకుఁ దెలియునాయనెను. నిరంకుశుఁడు కొన్ని తెలియు
ననెను. గంగిట్లు చెప్పెను. పది పదిహేను దేశములుగలవు.
పారశీకుల దేశమున కెగువనొక సముద్రమున్నది. దానికి
ఖాసాసముద్రమనిపేరు. ఖాసాదేశమని యొకఁడున్నది. ఆదేశ
మునకు నీసముద్రమునకు నడుమఁ దుషారదేశమని యొకఁడు
కలదు. ఐనను నాసముద్రమునకు బేరు ఖాసాసముద్రమని
వచ్చినది. ఈఖాసాదేశమునకు దిగువ మురవ దేశముపైన
మహాకేశ మహానాస దేశములు కలవు. ఆపైది మహానాస
దేశము. అవి యన్నియు మ్లేచ్ఛదేశములు. ఆ మ్లేచ్ఛులొక
విచిత్రమయిన జాతి. వారియందు నాగరికతలేదు. దేవాల
యములులేవు భక్తిలేదు. ఇచ్చట మనబ్రాహ్మణులు యజ్ఞ
యాగాది క్రతువులు చేయుదురు. వారుచేయరు. మనుజులు
మోటువారు. ఎప్పుడును ముక్కుమీద గోపమును బెట్టుకొని
యెదరు. నిత్య సురాపానమత్తులు. పరలోకములున్నవని
వారికిఁ దెలియునో తెలియదో వ రట్టివారు. ఖాసాదేశపు
రాజును రాజుఁగొడుకును యుద్ధమాడుచుండిరి. కొడుకునకుఁ
దండ్రి నేర్పుచుండెను. తండ్రికి మోపయిన దెబ్బలుతగులు
నేమోయని కొడుకునకులేదు. కొడుకునకుఁ దగులునేమోయని
తండ్రికినిలేదు. ఇంతలో వారికిఁ గోపము వచ్చెను. కోపమును
నిగ్రహించుకొనుటయే వారిక్త్రిఁ దెలియదు. యుద్ధమాడుచు
యుద్ధమాడుచుఁ గొడుకును దండ్రి వెక్కిరించెను. వెక్కిరిం
చుట యనఁగా జెప్పినది సరిగా గుర్తుపెట్టుకోలేవైతివని మా
టాడుట. ఆ కొడుకు వెంటనే తండ్రిని బొడిచిచంపెను. వా
రంత దుష్టులు. ఎందుకుఁ జెప్పితిననఁగా మైత్రియుద్ధములోఁ

కూడ నొక్కొక్కప్పు డెగుడుదిగుడులు జరుగవచ్చును. నేను
పెద్దవాఁడను. మీరు రాజవంశీయులు. నాకుఁ గొంచెముగాయ
మైనను తప్పులేదు. కనుక మీ రాప్రయోగములు నాకుఁ
జూపింపుఁడు. నేను తెలిసికొందును. అని మరల రంగభూమి
నవతరించెను. నిరంకుశుఁడాలోచింప నారంభించెను. అతఁడే
మయిన గ్రొత్తవి చెప్పునేమోయని తానాశించుచుండఁగా
వాఁడు తన సర్వరహస్యములను గ్రహించుటకు నెత్తులు
చేయుచున్నాఁడు. తన రహస్యములు చెప్పినతరువాత నతఁడు
తన రహస్యములు చెప్పునేమో! తన రహస్యములతనికిఁ
తెలియనీయవచ్చునా, తెలియనీయరాదా? తనవద్దనున్న విశిష్ట
మయిన యాఱు ప్రయోగములలో రెండుతక్కువవి. నాలు
గెక్కువవి. అందులో మూఁడు ప్రయోగములు చూపించి
యప్పటి గంగుయొక్క పరిస్థితి విచారించి తక్కినవి తెలియ
జెప్పుటయో తెలియఁజెప్పక యుండుటయో చేయవలయును.
కాని యిప్పుడు తటపటాయించినచో నతఁడనుమానపడ
వచ్చును. నిరంకుశుఁడు వెంటనే తానుగూడ రంగభూమి కవ
తరించుచు గంగూ! దానికి నీవు తొలుతటివలె నిశ్చలముగా
నుండరాదు. మనమునిజముగాఁ బ్రత్యర్థులమన్నట్లు నటించి
యథార్థముగా యుద్ధము చేయవలయును. అప్పుడుగాని నేను
దానిని నేను జూపించుటకు వీలులేదు. నీవునాకన్నఁ జాలఁ
బెద్దవాఁడవన్నమాట నిజమే, అని కత్తిదూసెను. గంగుకూడఁ
గత్తిదూసి సిద్ధపడెను. అంతటముసలివాఁడు బరిమీదఁ బాము
తిరిగినట్లు తిరుగనారంభించెను. దాని విలక్షణమైన చంక్రమణ
మునకు లిప్తకాలముగూడ నజాగ్రత్త వహించుటకు నిరంకు

కునకు వీలులేకపోయెను. పెద్దప్రయోగములదాక నెందులకు
సామాన్య విద్యాప్రదర్శనము వేళలోననే ఖడ్గవిద్యలోని ప్ర
చిన్న విషయమే వాని విచిత్ర చంక్రమణముచేత మహ
విద్యాగత విషయమువలెనే కనిపింపఁజొచ్చెను. నిరంకుశు
కొక్క విషయము తెలిసెను. గంగువద్దఁ గనుపించుచున్న
యీ విలక్షణమయి సౌదామినీ ప్రాయమయిన చంక్రమ
వైఖరి కొంత విజయసింహునివద్ద నున్నది. తనవద్ద లేదు. అ
విజయసింహుని యాధిక్యము. తనయొక్కయు విజయసింహు
యొక్కయు విద్యావైశారద్యము సమానమే. కాని యత
విచిత్ర చంక్రమణ వైఖరిచేత విజయసింహుని విద్య యధి
మైనదిగా భాసించుచున్నది. ఈ చంక్రమణ నైపుణ్యమ
విజయసింహునిఁ దనకంటె నధికమైనవానినిగాఁ గన్పింప
జేయుచున్నది. విద్యసమానమైన దగుటచేత విజయసిం
హుఁడు తన్నేమియుఁ జేయలేకుండెను. లేనిచోఁ దానెప్పు
డైన నతనికి వోగిపోవలసినవాఁడే. ఆ చంక్రమణ పద్ధతి త
యందు లేదు. తాను విజయసింహుని గెలువవలయుననఁగా
రెండేమార్గములున్నవి. ఒకటి తానంత చంక్రమణశీలి కావ
యును. అని తనూలక్షణము జన్మస్వభావము. నేఁడ
మాఱుట లేదు. శరీరలాఘవమునకుఁ దానెక్కువ ప్రయత్న
ములు చేయుచునేయుండెను. కొన్నాళ్లాహారమే మానివే
వట్టి గోక్షీరపాయిగా నుండెను. కొన్నాళ్ళు సంసారము మా
వేసెను. ఆదినములలో శరీరమునకు లాఘవము సమకూడినను
జంక్రమణరేఖాధిక్యము భాసించలేదు. దానివలనఁ బ్రయో
జనము కనిపించలేదు. రెండవది విజయసింహుఁడెఱుగని

త్రవిద్య నేర్చుట. అపుడు విజయసింహుని చంక్రమణ
యుఁ బనిచేయదు. ఎదిరి యెఱుఁగని ప్రయోగములు
వానికాధిక్యము నిశ్చయముగా సమకూడును. అందు
గంగువద్దఁ గ్రొత్తప్రయోగములు నేర్చితీరవలయును.
కొక గడియసేపు బెట్టిదముగా గంగుతోఁ బోరాడెను.
కొంతసేపు జరిగినచోఁ దానలసట పొందిపోవును. ఈ
గనే తాను జూపించఁదలచుకొన్న మూఁడు ప్రయోగ
వానినిఁ దృప్తిపఱచవలయును. అందుచేత రెండు
వ ప్రయోగములలో నొకదానిని దీని పేరిది యని చెప్పి
రంభించెను. తాను గుడివైపునకు లంఘించెను. లంఘిం
తకపుగాఁ గత్తితోఁ బొడవఁబోయెను. గంగుడాలొడ్డెను.
లోనే మరియుఁ గుడికి లంఘించి గంగు నిస్సంశయముగా
సుకున్నచోట డాలొడ్డి తానతని యెడమపాదము నఱ
ప్రయత్నించెను. గంగునకీ ప్రయోగము తెలియు
తెలిసెను. నిరంకుశుఁడు మఱియుఁ గుడికి లంఘించి
గంగు తాను మఱియుఁ గుడికి లంఘించెను. అప్పటికి
శుని కత్తికి గంగుపాదములకు సంబంధ ముండదు. ఇది
వమైన ప్రయోగమేమైనను బెద్దచెప్పికోఁ దగినంత
యోగము కాదు. మఱియింకొకఁడుకూడ నిట్టిదే. దాని
నముకూడ గంగునకుఁ దెలియును. దీనిప్రయోగ దశా
మును బ్రయోక్త చెప్పఁడు. దాని పేరును మాత్రము
. ఇందులోఁ గొన్ని పద్ధతులుకలవు. ఒకే ప్రయోగ
భిన్న దేశములయందు భిన్న నామములు కలవు. ఆ
ములు సంస్కృత భాషలోనున్నవి. కొన్నికలవు; మఱి

కొన్ని దేశభాషలలోనుండును. ఒకే ప్రయోగము పేరు క[illegible]
గాంధ్రప్రాంతము లందొకటి, సింధుదేశప్రాంతముల[illegible]
మరొకటిగా నుండును. తొలి రెండు ప్రయోగములు గంగున[illegible]
దేశిసినతరువాత మూఁడవది యచ్ఛమైన యాంధ్రఖడ్గవిద[illegible]
పరమరహస్యములలో నొకటి నిరంకుశుఁడు ప్రయోగించె[illegible]
అది బహువేగముతోఁ బ్రయోగింపఁబడఁదగినది. ఉద్ధ[illegible]
చంక్రమణముచేత శత్రువుయొక్క డాలునుఁ దనడాలుతో[illegible]
దాడించును. ఆ తాడనమునకు రెండుడాళ్ళును క్రిందఁబడవ[illegible]
నదే. అదియొక విలక్షణమయిన తాడనము. ఆ పడుట[illegible]
శత్రువుయొక్క డాలు నేలమీఁద గుబ్బగాఁబడును. ప్రయో[illegible]
యొక్క డాలుమీఁద గుబ్బగావేసి యా రెండు డా[illegible]
చేతనైన యెత్తు ప్రదేశమునకు లంఘించి చేతిలోను[illegible]
డాలుజాఱిపోయిన దిమ్మవదలని యెడమచేతిమీఁదగొట్టు[illegible]
శత్రువుయొక్క కుడిచేయి పనిచేయుచునే యుండును, శత్రు[illegible]
యొక్క ఖడ్గ మతనిమీఁదికి వచ్చును. డాళ్లమీఁది కెగు[illegible]
టయు శత్రువుయొక్క యెడమచేయి నఱకుటయు శత్రు[illegible]
యొక్క కుడిచేతికత్తి తనమీఁదఁబడకముందే మరల డా[illegible]
మీఁదినుండి వెనుకకులంఘించుటయు ఆసమయమున శత్రు[illegible]
తనమీఁదికి దూకివచ్చుటకు డాళ్లడ్డముగానుండును. శత్రు[illegible]
కొట్టినదెబ్బ డాళ్లమీఁదఁబడును. ఆసమయములో శత్రువు[illegible]
ఆ చేయి నఱుకవచ్చును. ఈ ప్రయోగముయొక్క చాతు[illegible]
మంతయు శత్రువుచేతిలోని డాలు క్రిందఁబడునట్లు తనడాలుతో[illegible]
గొట్టెడి నేర్పులోనున్నది. దానికింత దూరమునుండి యింత[illegible]

[illegible]తో నొక కోణములోఁ గొట్టవలయును. ఆ కొట్టుటకు
[illegible] తన డాలు నొక ప్రత్యేకపద్ధతిగా ధరించి యుండవల
[illegible] నిరంకుశుఁడు గంగుయొక్క డాలు నారీతిఁదాడించెను.
[illegible]డాలు క్రిందఁబడెను. కాని గంగుయొక్క యెడమచేయి
[illegible]యినట్లు లేదు. తాను తనడాలును గంగుడాలుపైన
[illegible]గా వేసి దానిపై నెక్కఁబోవుచుండెను. చూచెను. గంగు
[illegible] దిమ్మలేదు. గంగుదూరముగా నిలుచుండెను. నిరంకు
[illegible] డాళ్ళమీఁద దాను నిలఁబడక దూరముగా నిలుచుండి
[illegible] నిట్లనెను 'ఇదియొక ప్రయోగము. నాడాలుపల్లకవలె
[illegible]యును. నేను దానిని నేర్పుతో నీడాలుపైన గుబ్బగా
[illegible]. ఈ యెత్తైన స్థలమునందు నేనెక్క యిట్లిట్లు చేయవల
[illegible]. ఇది ప్రయోగస్వరూపము' అని నిరంకుశుఁడనగా
[illegible] ముఖమునందొక వికాసమేర్పడెను. అతఁడిట్లనెను.
[illegible]నిట్లు తాడించి పడగొట్టుట మరియే దేశమునను నేను
[illegible]విద్య. బాగుగానున్నది. ఈ తాడింపఁబోవునపుడు
[illegible]ంత దూరమున నిలుచుండితిరి. ఈ కోణములో సమీ
[illegible]. అప్పుడు నా డాలీ ప్రమాణములోనున్నది. ఈ
[illegible]వనున్నది.' అని గంగు తనప్రయోగముయొక్క కొల
[illegible] చెప్పెను. నిరంకుశుఁడాశ్చర్యపడెను. అది గంగున కివి
[illegible] తెలియునా? కాని యీ యర్ధనిమేషములో దాని వ్యవ
[illegible]మంతయు నర్థము చేసికొనెనా? తెలిసినచో డాలు క్రిందఁ
[illegible]ండఁ బట్టికొనెడివాఁడే. ఈ ప్రయోగము తెలిసినవాఁ
[illegible]చో శత్రు వాప్రయోగము నెఱపఁబోవుచున్నాఁడని
[illegible]ంచినంతనే తనడాలు పట్టింకొకవిధముగాఁ ద్రిప్పును.

త్రిప్పలేదు కనుక గంగునకుఁ దెలియదు. అని నిరంకుశుఁ
నిర్ణయించి నవ్వుచు నిట్లనెను. నీ వీ విద్యలో నఖండుఁడ
ఈ విద్యలో నెన్ని ప్రయోగములున్నను సర్వప్రయో
వైఫల్యహేతువయిన యొక జాగ్రత్తకలదు. నిత్యము క
దూరముగాఁ దన శరీరమునుంచుట. కత్తి యెప్పుడెట్లు తి
నను, ఇప్పుడిట్లు తిరుగుననన్న నియమమెప్పుడును గల
తనశరీరము దూరముగానుంచుట. దిగ్భ్రాంతుఁడు కాకుండు
శరీరమలసట పొందకుండుట. ఉద్రిక్తుఁడు కాకుండుట.
లక్షణము లన్నియు నీవద్దఁగలవు. ఖడ్గవిద్యలోఁ దులాయ
మున నిన్నువ్వఁడును నిర్జించలేఁడు. నావద్దనున్న వి
ప్రయోగములు నీకుఁ దెలిసి లాభములేదు. నీకు ఖడ్గవి
వినోదము. శిష్యులకు నేర్పెడి విద్యగాని శత్రువులను సా
చుట కోసమయిన విద్యగాదు. నీవు పరదేశములయం
నేర్చిన నాలుగైదు క్రొత్త ప్రయోగములు నాకు నేర్పిన
నేను నీకొక విధమయిన శిష్యుఁడనగుదును. నేను రాజసై
ములో నొక సేనానాయకుఁడుగా నుండ వాంఛించుచుంటి
రాజు న న్నితో డుపట్టున కధికారిగా వేసెను. రాజును న
తండ్రియు సహాధ్యాయులు. నేను సుఖపడవలయునని రా
యొక్కయుద్దేశ్యము, కాని నాకిచ్చటనుండుట యిష్టములేదు
నీవు నాకు నాల్గయిదు క్రొత్త ప్రయోగము లీదేశము
లేనివి నేర్పిన నేను రాజునెదుట వానినిఁ బ్రదర్శించి యొ
చమూపతి యుద్యోగము సంపాదించుకొందును–' అనె
గంగు మాటాడక నిలుచుండెను. అప్పటికి జామున్నర ప్రొ
క్కెను. ఎండ రివరివ లాడుచుండెను. వారియొడళ్లఁ గ

లేవు; గాని యంగీలుండెను. ఆ యంగీలు తడిముద్దలై
ండెను. రంగభూమిమధ్య ప్రదేశమున నెండ తీక్ష్ణముగా
చుండెను. వారి పాదములందు బిగించికట్టిన పాదరక్షల
గానిచోఁ గ్రిందనిసుక వేడియెక్కుచున్నదని వారికిఁ
యుండెడిది. గంగిట్లనెను–"ఇప్పటికే మిక్కిలి ప్రొద్దెక్కె
నేను మరల రెండుక్రోసులమేర నడచిపోవలయును. నేను
, మూఁడు క్రొత్త ప్రయోగములు చెప్పెదను. అవి యీ
మున లేవు. కాని వానిని నేర్చికొనెడి పద్ధతి వేఱు." అని
నిరంకుశుని గృహసమీపమునందున్న రంగభూమి
యుత్తరపుటెల్లయైన నారికేళవృక్ష పంక్తియొక్క
దేశమునకుఁబోయి తనపాగయుఁ గాసెయు నూడఁ
చుండెను. అప్పుడెట్లును గంగు తనకుఁదన క్రొత్తవిషయ
ను జెప్పఁడు. మరల నెప్పుడో తెలియదు. నిజానికిఁ ప్రొద్దె
అతనినిచట నతిథిగానుండమన్నచో నుండునోయుం
తెలియదు. తానతని బలవంతము చేసినచో నతఁడు
దురర్థము చేసికొనునేమో! తానును దనయుద్ధవేషమునుఁ
వేయుచుండెను.

కొంతసేపటికి గంగు బయలుదేరెను. నిన్న నీ యింట
ంచి నేను తిరిగివత్తునని నిరంకుశుఁడనెను. గం గంగీక
లేదు. నీవు రాజవంశీయుఁడవు. రాజపురుషుఁడవు, నేను
మాన్యుఁడను. నాయందింత మర్యాద నెఱపుట న్యాయము
నెను. 'ఇదినీయందు నెఱపు మర్యాదకాదు. నీవిద్యయందు
మర్యాద' యని నిరంకుశుఁడనెను. గంగప్పు డిట్లనెను.
య్యా! నేను నా విద్యారహస్యములు నీకు జెప్పనని

భయమూ! నిజముగాఁ జెప్పెదను. చెప్పుట నాకిష్టములేదు
కాని చెప్పవలయుననియే యున్నది. చెప్పెదను. ఇందా
నేను మ్లేచ్ఛులను గుఱించి కొంతప్రసంగించితిని. నాకుమ్లేచ్ఛు
లన్నచో నేమియునిష్టములేదు. నేను రామతాది దేశము
యందుఁబోయి వారితోనుండి వారివలె నటించి కొన్ని నేర్చు
కొనినమాట నిజమే. అవిమ్లేచ్ఛదేశములు. అచ్చట శ్రీరా
చంద్రుఁడు దేవుఁడుకాఁడు. అచటఁ జాతుర్వర్ణ్యము లేదు
పరమేశ్వరభావము తక్కువ. మన దేశములలో సర్వవ్యవ
రములందుఁ బరమేశ్వరుఁడు భాసించుచుండును. ఎవ్వఁడు
బరమేశ్వరబుద్ధిఁ జేయనిపనియేయుండదు. ఒకానొకవ్య క్తి
బరమేశ్వరభావము లేకపోయినను బరమేశ్వరభావము
నిండిన సంప్రదాయాచారములవలన భారతదేశము నంద
సర్వవ్యక్తుల జీవితము పరమేశ్వరభావమయముగా నుండును
నేను గొల్లవాఁడను. నేనిట్లుమాటాడుట నీకచ్చెరువు కొలు
వచ్చును. కాని నాపరదేశములందలి నివాసముచేత నాయ
స్వదేశమునందలి పారిశుద్ధ్యముచేత వారన్నచో నొక వెగ
కలిగినది. మేము గొల్లవాండ్రముగదయ్యా. భగవంతు
డయిన శ్రీకృష్ణుఁడు మాకులమున జన్మించెను. భారతయుద్ధ
నాఁటికి నేను జిన్నవాఁడను. లేనిచోఁ జోయి భగవంతు
జూచివచ్చి యుండెడివాఁడను. మన దేశమునందు విద్యకు
గుత్సితమంత్రములకును సంబంధములేదు. శివకేశవు
శ్రీరామచంద్రమూర్తిని వ్యక్తు లుపాసించవచ్చును. తమ
జయము గల్గుటకుఁ గోరవచ్చును. మంత్రములున్నవి. మ
ధానుష్కులు నేర్చెడి యాగ్నేయాద్యస్త్రము లున్న

యో వాయువో గరుత్మంతుఁడో తన్మంత్రాధి దేవతలుగా
రు. ఈయగ్ని వాయు గరుత్మదాదులు సుప్రసిద్ధులయిన
లు వేదమునందుఁ బేర్కొనఁబడినవారు. ఈ దేవతలకును
దేశములయందలి దేవతలకు నేమియు సంబంధములేదు.
ట నింతమంది దేవతలు లేరు. ఆచారములు లేవు. ఆ
వారములు స్మృతివిహితములైనవి కావు. సంఘజీవనము
వెసులుబాటు కొలఁది వెలసినవి. ఇట్లుండగా వారిలోఁ
లు కొన్ని మంత్రములు నేర్చిరి. ఆ మంత్రము లాదే
ందే వెలసినవి. మన దేశమందు మంత్ర మనఁగా
ృతభాషలోననేయుండును. ఆ దేశములలోని మంత్రములు
భాషలలోనుండును. ఆ మంత్రాధి దేవతలు విచిత్రమయిన
లు. మేరువదేశము నందొక పెద్ద బావికలదు. ఆ
ములోని సర్వజనులా బావినీరనే వాడుకొనుచుందురు.
గనీసము నలుగురైదుగురయినను దానిలోఁబడి
హత్య చేసికొందురు. ఆ బావియొక దేవత. ఒక
ముకలదు. ఆ మంత్రమునకా బావి యధిదేవత. అచ్చటి
కొందఱు తమ విరోధిపేరుతో నామంత్రమును గొన్ని
జపము చేయుదురు. ఆవిరోధి తప్పకుండ నానూతిలోబడి
వును. ఆ మంత్రద్రష్ట యెవడో తెలియదు. ఈ
మునకు నేను రేపు నీకుఁ జెప్పఁబోవు నొక ఖడ్గ ప్రయో
కును సంబంధముకలదు. ఆ మంత్రమును బదిలక్షలసారు
ించి యీ ఖడ్గప్రయోగమును శత్రువుమీఁదఁ జేసినచో
వు దానిని దట్టుకొనలేఁడు. అది ఖడ్గవిద్య కాదు. ఆ ప్రేటు
యించి తత్కాపాధిదేవత యైన యొక పిశాచము

శత్రువును సంహరించును. మీరు సుక్షత్రియులు ఇట్టి దు[illegible]
మంత్రముల నుపాసించరు. నాకప్పుడప్పుడొక సందేహము[illegible]
డిది. సామాన్యముగా శకయవనరామఠదారదబాహ్లీ[illegible]
మ్లేచ్ఛ దేశవాసులు మన భారతదేశముమీఁదికి దండె[illegible]
వచ్చుటకలదు. వా రా తుచ్ఛప్రయోగమును జేసినచో మ[illegible]
వీరు లేమగుదురని. తత్సందేహ నివారణకొఱకు నేనొకపని చే[illegible]
తిని. నాకు నలుగురు కుమారులు. నా నాల్గవకుమారు[illegible]
సుహ్మదేశ రాజాస్థానమునం దొక యుద్యోగి. వానికి నా[illegible]
విద్యయంతయు నేర్పితిని. అతఁడు రామభక్తుఁడు. వా[illegible]
గూర్చుండఁబెట్టి రామనామము లక్షసారులు జపముచేయ[illegible]
చితిని. నేను బదిలక్షలసార్లీ తుచ్ఛజపముచేసి వానితోఁ [illegible]
యుద్ధమాడుచు నా ప్రయోగము వానిమీఁద సెఱపితిని. [illegible]
సమయములో వాని కేమి తోచినదో నాకుఁదెలియదు. వా[illegible]
రామా యని కేకవేసి నాకత్తికి దనకత్తి యడ్డముపెట్టె[illegible]
నాకత్తి రెండుగా విఱిగిపోయెను. ఆ సమయమున మాద[illegible]
లోని బావిలో నేదియో పెద్దబండ పడినట్లు చప్పుడయ్యెను.

తరువాత నాకొడుకులో నీసంగతియంతయుఁ జెప్పి[illegible]
నాయనా! ఈ తుచ్ఛమంత్రముల బలమెంతయో చూడ[illegible]
యునని నీవు నాకన్నబిడ్డవైనను మనదేశముయొక్క [illegible]
వేదములయొక్క మనదేవతలయొక్క శక్తిని విచారించుకొ[illegible]
టకునేను నీమీఁద నీప్రయోగము చేసితిని. నీవు చనిపో[illegible]
నచో నేనును గత్తిపెట్టి పొడుచుకొని చనిపోయెడివాఁడ[illegible]
మన యీ భారతదేశమునందలి సర్వవిశ్వాసమును నా[illegible]
బోయెడిది. మన సంప్రదాయమునందలి నమ్మకము నశి[illegible]

[illegible] మనపూర్వులు చెప్పిన యనంతకాలము కల్పకములు
[illegible]ములు భారతదేశముయొక్క నిత్యత్వము వీనియందలి
[illegible]యము నాశనమయ్యెడిది. కాని యట్లుజరుగలేదు. అది
[illegible] యదృష్టము'' కాని నా పిల్లవాఁడు కొంత పిచ్చివాఁడు.
[illegible] నేనీ ప్రయోగమును దనమీఁదఁ జేసినందులకు క్షమిం
[illegible]పోయెను. తానింకఁ గత్తి ముట్టనని ప్రతిజ్ఞచేసెను. నా
[illegible]ర్వురు పెద్దకొడుకులును బరరాజసేనలలోనున్నారు. వీఁడు
[illegible] యుద్యోగి.

నిరంకుశుఁడు సగము దూరము గంగుతో వెళ్లెను.
[illegible] తను దిరిగివచ్చెను.

౮

"గంగునిల్లిదేనా" "మీరెవరు. మీదే దేశము"
[illegible]ది సింధుదేశము ఇదేనా చంగునిల్లు' ఇదే. ఆయన
[illegible]లో నున్నాడా! "ఆయనతో నీకేమిపని" నేనాయనను
[illegible]నలయునని వచ్చితిని". ఏమి పని? నేను కులకనందివద్ద
[illegible] వచ్చితిని. కులకనందివద్దనుండియా? నేనే గంగును
[illegible] రాఁ పోదము;

ఇద్దఱును గంగునింటిలోనికిఁబోయిరి. గంగు గృహము
[illegible]కులపాక. కాని విశాలముగానున్నది. లోపలనంతయు
[illegible]లము గానుండెను. ఆవుపేడతో నలుకఁబడి గచ్చుచేయఁ
[illegible]న్నది. గోడలు పాటిమట్టితోఁ గట్టబడినవి. గోడలు
[illegible] నలుకఁబడియున్నవి. మూలరెండు నులకమంచము
[illegible]న్నవి. కొబ్బరియాకులతో నేసినచాపలు రెంటినిదెచ్చి
[illegible] నేలపైఁ బఱచెను. వానిపై నిద్దరును గూర్చుండిరి.

పాకయంతయు నొక్కటియేచావడి. గదులుగా లేవు. ఇంటి
వంట చేసిన జాడ లేదు. వానకాల దినములలో గంగు భా
దొడ్డిలో నొక చిన్న గుడిసెయున్నది. దానిలో వంట చేయు
తక్కినప్పు డారుబయటనే చేయును. వానకాలములోఁ దప
యింటిలో నెవ్వరును బండుకొనరు. లేనప్పుడు మంచా
వేసికొని వాకిటిలోననో దొడ్డిలోననో పండుకొందురు.
టిలోఁ బెద్దసామానుకూడ లేదు. గోడఁకు దగిలించి మూ
ఘాళ్లను నోరలలోనున్న నాల్గుఖడ్గములు నున్నవి. చూ
టకు బరిశుభ్రముగా నున్నది. కాని యంతటి పేదయి
మఱియొక్కఁడుండునని తోఁచదు. బియ్యము పోసికొన్న కు
డైనను లేదు. పాత్రసామాగ్రి లేదు.

వారిద్దఱు కూర్చున్న తరువాత గంగిట్లనెను. కు
నంది నిన్నుఁ బంపించెనా! ఆయనను జూచి యెన్ని దిన
లైనది. ఆయన క్షేమముగా నున్నాడా! ఆయనభార్య ఇ
వతి యామె యీ దేశములలో బుట్టఁదగినది కాదు. ఆ
సేమముగానున్నదా! అప్పటికాయన కిద్దరు మగపిల్లలు. వా
పెరిగిరా! పెద్దవారయిరా! ఏమి చేయుచున్నారు? కులకనం
నిన్నెందుకుఁ బంపించెను? ఆయనకు నేను జ్ఞాపకమున్నా
ఎన్నాళ్లనాటిమాట ఎనుబది తొంబది యేండ్లనాటిమా
నాకు గురుపుకనుక నేను మఱచిపోలేదుగాని లేనిచో మఱ
పోవలసిన విషయము. కులకనందియా! ఆయనకిప్పుడు రెం
వందల యేండ్ల వయస్సైన నుండవలయును. ఇంతకు జీవి
యున్నాఁడు. సేమముగా నున్నాఁడా?

గంగు మాటాడనే మాటాడఁడనియు, వాకిటిముందే
ట్లుననియుఁ బదిమాటల కొక్కమాట జవాబు చెప్పి
గొప్పయనియు వినివచ్చిన యాపురుషునకీ గంగు
ప్రశ్నపరంపర లచ్చెరువుగొలిపెను. కులకనంది సేమ
యున్నాఁడు. చాల వృద్ధుడైనాడు. ఇరావతి మిక్కిలి
లయినది. ఆయన కొడుకులిద్దరు మేరువదేశములో
కంగరక్షకులుగా నున్నారు అని యాపురుషుఁడు
చెప్పుచున్నను గంగుయొక్క ముఖశరీరలక్షణములను
ంచుచునే యుండెను. గంగు ముఖ మూర్ధ్వభాగము
ముగానున్నది. చెక్కిళ్లును గడ్డమును సన్నవడి కోనదేఱి
న్నవి. అతనితలయంతయుఁ బాపటదీయఁబడినజుట్టు రెండు
లుగా నున్నది. ఆ పాయలు వెనుకకు దీసి ముడివేసి
న్నది. మూతిమీఁద మీసములు లేవు. గడ్డము లేదు. కాని
ము గడ్డమునందు స్థానములందుఁ జెవరు వెంట్రుకలు
వు. ఆ రోమములు సర్వమును బాతిక ముప్పది యుండ
వును. అవి యేఁనుపంది ముండ్లవలె నుండును. అతని
ము చూచుటకు నెగటువేయుచున్నదని చెప్పవలయును.
వాని కన్నులలో నొక తళ త్తళ కలదు. ఆ కన్నులు
ర్శించును. నీకు భయము కలిగించును. మఱలఁ జన
వును. అతని ఫాలనమున నూర్ధ్వపుండ్రములు కలవు. అతని
ము దీర్ఘముగానుండి బలిష్ఠముగానుండి ప్రక్కనరము
చువ్వలవలె నుండెను. బుజములు పొంగియుండెను.
స్సు విశాలముగానున్నదని చెప్పుటకు వీలు లేదుగాని బలి
గా నున్నదని చెప్పవలయును. అతని బాహువు లినుప

గుదియలు. నడుము మిక్కిలి సన్నముగానున్నది. అతని బ[illegible]
నంతయుఁ చేతులలో నున్నట్లుండెను. అతఁడా సమయమ[illegible]
నందు మేననంగీ లేకుండనుండెను. మొగము చూచిన[illegible]
నతని వయసు భాసించుచున్నది కాని శరీరమునందతని వా[illegible]
క్యము కనుపించుటలేదు.

జయద్రథుఁడు గంగుయొక్క శరీరమునంత సూక్ష[illegible]
ముగాఁ దానెందుకు బరిశీలించుచున్నాఁడో తానే తెలిసికొ[illegible]
జాలకపోయినాఁడు. తాను గంగుతోఁ గత్తియుద్ధము చేయ[illegible]
దలపెట్టలేదు. మరియు గంగెవ్వరితోడను గత్తియుద్ధ[illegible]
చేయఁడని తానువినెను. అతఁడెవ్వరితోడను స్పర్ధలు పె[illegible]
కొనఁడఁట. అతనితో నెవ్వరు స్పర్ధలు పెట్టికొనరన్నది వే[illegible]
మాట. మఱియెందుకతని శరీరమునంత విమర్శగాఁ బరిశీలిం[illegible]
చుండెను?

గంగిట్లనెను. "నీవీ పూట మాయింటనే భోజన[illegible]
చేయవలయును. కులకనంది పేరు వినినంతనే నా చిన్నతన[illegible]
తయు నాకు జ్ఞాపకమువచ్చుచున్నది. కులకనంది పెద్దకొడు[illegible]
సుగానోరి. ఆఁ సుగానోరి యేమనుకొందును. వారి పే[illegible]
లదొక చిత్రముగానుండును. ఆతఁడు నాకన్న రెండు నెల[illegible]
పెద్దవాఁడు. నాకంటెఁ గత్తియుద్ధమునఁ దానే యధికుఁడన[illegible]
కొనుచుండువాఁడు. స్నేహముగా యుద్ధమాడుచున్నప్పు[illegible]
కూడ శత్రువునుసంహరింపఁ దలంచెమనట్లే తలంచెడివాఁ[illegible]
ఆ కొడుకు నన్నెప్పుడు చంపునోయని నాగురువయిన కుల[illegible]
నందికి భయముగానుండెడిది. అందుచేతఁ గొడుకకంటె న[illegible]
కెక్కువవిద్య చెప్పెను. నాయందున్న యధిక విద్యావశమ[illegible]

[illegible] నన్నేమియుఁ జేయలేక పోయెడివాఁడు. ఆ దేశ
[illegible] కీర్ఘబాహులు. మిక్కిలి యెత్తైనవారు. సహజముగనే
[illegible]కాయులు. అది జాతి దేశము. ఆ జాళ్ళనడుమ వాగుల
[illegible] నీరు జాళ్ళుఅగించెడిది. దుంపలెక్కువ. స్వాదువులయిన
[illegible]లెక్కువ. ఆ యాహారము మూలమున వారి శరీరములు
[illegible]ములయియుండును. ఈ యాధిక్యము సుగానోరికి నా
[illegible]ఁ గంటెఁ గలదు. ఆహేతువునతఁడు నామీఁదికి సుల
[illegible]గా లంఘించెడివాఁడు. కాని కులకనంది నాకుఁ జెప్పిన
[illegible] సుగానోరి యెంత యేమఱుపాటున దూకినను నేను
[illegible]ఁ దట్టుకొనెడివాఁడను. ఆ దేశస్థుల శరీరము లెంత బలి
[illegible]యినను మా దేశస్థుల మనస్సులలోని చుఱుకుఁదనము
[illegible] లేదు. ఈ దేశస్థులు మిక్కిలి చుఱుకుబుద్ధి కలవారు.
[illegible] గొల్లవాండ్రము. మా జాతి యమాయికపుజాతియని
[illegible]ములోఁ బేరు. అట్టి నా మనస్సునకున్న చుఱుకుఁ
[illegible] సుగానోరి కుండెడిది కాదు. అతఁడు నాతో సరిగా
[illegible]డెడివాఁడుకాదు. నేను కులకనందివద్ద నాల్గేండ్లుంటిని.
[illegible] నన్నాళ్ళుంటిననఁగా నిరావతియొక్క దయావిశేష
[illegible] చెప్పవలయును. ఆమె నాకు సుగానోరికి భోజన మొక్క
[illegible] మెన్నఁడును బెట్టలేదు. తొలుతటి దినములలో సుగా
[illegible] కత్తిపోట్లు నా మేన రెండు మూన్నాళ్ళకొకటి కనిపించు
[illegible] యుండెడిది. అల్లేడాది యేణ్ణర్థము గడచెను. ఇరావతికి
[illegible]ందు దయగలిగెను. వీఁడెవో పరాయి దేశమువాఁడు.
[illegible] సుగానోరిచేతిలోఁ జనిపోవుననుకొనెను. ఆ దేశములలో
[illegible]లు చనిపోవుట యనఁగా లెక్కలేదు. కుక్కలు చని

పోయినచో నీడ్చివేసినట్లీడ్చివేసెదను. పైగా నా యూ[illegible]
కట్టు చమత్కారమయినది. పరదేశస్థు నెవనినయిన [illegible]
గ్రామములో నెవఁడైనఁ జంపినచో దానికి విచారణలేదు. [illegible]
పల్లెటూళ్ళట్టివి. ఆ పల్లెటూళ్ళు భారతదేశమునందలి [illegible]
టూళ్ళవంటివికావు. ఇచటఁ బ్రతి గ్రామమునకు గ్రామ[illegible]
లోని పెద్దలు పాలకులుగా నుందురు. ఏ యన్యాయము [illegible]
గుటకు వీలులేదు. వెంటనే విచారణయు శిక్షయు. ఆయూ[illegible]
లోనట్లు కాదు. ఆగ్రామములో నేమిజరిగినను జరుగవచ్చు[illegible]
ఇది యిట్లు జరిగెనని యెవ్వఁడును జెప్పఁడు. ఎవనికిని బట్టి[illegible]
ఎప్పుడో కర్ణాకర్ణిగా వినిన యొక రాజభటుఁడు విచారించు[illegible]
వచ్చును. అతనికి గ్రామము మొత్తముమీఁద గొంత గ్రా[illegible]
చేసి యిత్తురు. వాని దారిని వాఁడుపోవును. తావచ్చటిను[illegible]
బ్రదికిపోవునో పోవఁడో వాని కీభయము. అచ్చటి వ్యవ[illegible]
మిట్లుండును.' ఎవఁడో పరదేశస్థుఁడు రాగా వానినావీథి[illegible]
నేమి చేయో చేసిరటకదా' యని రాజభటుఁడడుగును. ఆ గ్రా[illegible]
వాసి తాను మాటాడఁడు. రాజభటుఁడు మరల నిటులను[illegible]
అతఁడు మఱునాఁడు కనిపించలేదటగదాయని నవ్వు[illegible]
గ్రామవాసియునవ్వును. దానితో విచారణ పూర్తియయ్యె[illegible]
అది యాదేశముల లక్షణము. ఇట్టి పరిస్థితులలో నేను నా[illegible]
గేండ్లచ్చటనుండి బ్రదికివచ్చితిననగా నాయాయువెంత [illegible]
దందువు. ఆ యూరిలో సుగానోరియే కాదు. ఉన్న యు[illegible]
ల్లందఱు నట్టివారే. యువకులేమి, వృద్ధులుకూడ నట్టివా[illegible]
యువకులకు వృద్ధులకు భేదమేమనఁగా యువకులు నిరా[illegible]
ముగాఁ గర్వించి మీఁదికి వత్తురు. వృద్ధులు రారు. కాని[illegible]

[illegible]ఁ గ్రౌర్యములో మోటుదనములో నిద్దఱు నొకటియే.
[illegible] చిన్న విషయము జ్ఞాపకమున్నది. నిన్నుఁజూచిన
[illegible]నే యువియన్నియు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి.
[illegible]నంది పేరు నామీఁద నొక మంత్రమువలెఁ బనిచేయు
[illegible]న్నది. నేను బదిమాటలకు మించి మాటాడి యెన్నఁడుఁ
[illegible]గను. నిన్నఁ బ్రొద్దున నొకాయనతో మాటాడితిని
[illegible] నీతో మాటాడుచుంటిని. కులకనంది గ్రామము పేరేమి!
[illegible]నాకుచున్నది. ఆఁ ఆఁ విలాఘుర. ఆ యూళ్ళ పేర్లు
[illegible]ండును. నేనాయూరికి వెళ్ళినక్రొత్తలో నా గురువు
[illegible] పన్నిపనులమీఁద పంపించుచుండెడివాఁడు. ఒక వీధి
[illegible]న్నది. నేను వెళ్లిన వచ్చిన నావీథి వెంటనే నడువవల
[illegible]. ఆ యూరే యొక గుట్టమీఁదఁ నున్నది. ఒక యిల్లు
[illegible]వనుండును. ఒక యిల్లు పెద్ద బండమీఁద నుండును.
[illegible]వీథియని చెప్పుటకుఁగూడ వీలులేదు. అందందు గుడి
[illegible] నిర్మించినట్లుండెడిదిగాని యదియొక గ్రామమని చెప్ప
[illegible] వీలులేదు. ఆ వీథిలోఁ బల్లములో నొక యిల్లున్నది.
[illegible]ాతిమిద్దె. మిద్దెయనుటకన్న జాళ్ళు పేర్చిరని చెప్ప
[illegible]ను. ఇల్లు వెనుకఁ బల్లములో నుండెడిది. ఇంటిముందొక
[illegible] బండయుండెడిది. ఆ బండమీఁద నెండపడకుండ రెండు
[illegible]మీఁద నీతాకులు పఱచియుండెడివి. ఆ యఱుగుమీఁద
[illegible]డు కూర్చుండెడివాఁడు. వాఁడు నాకంటెఁ జిన్నవాఁడు.
[illegible] దేశములోఁ బదునాల్గేండ్లు రాకముందే మనుజులు తాళ
[illegible]ాణ దేహులగుదురు. బాగుఁగా బొడుగెదుగుదురు. వారికి
[illegible]వ్యముగ్గుపాలతోఁ బెట్టినవిద్య. నారాక పోకలయందు

వాఁడు సర్వదా నావంక నొకచూపు చూచుచుండెడివా
వాని కన్నులు నామీఁద బడినంతసేపు నామొహలఁ
పాకుచుండెడివి. ఆ నిర్వ్యాజమయిన కోపము నామీ
నెందులకో నాకుఁ దెలిసెడిదికాదు. వాఁడు చూచినంత
ముగా నేను వానిని జూచినచో వానికేమి కోపము వచ్చు
ఎందుకట్లు చూచెదవని యడుగగా నేనేమి చెప్పవలయు
నీవు నావంక నెందుకట్లు చూతువని యడిగితినా, వా
కత్తిపుచ్చుకొని నామీఁదికి దుముకును. నాకది తెలియ
నేను ఖడ్గవిద్య నేర్చికొనుటకుఁ బోయితిని కాని య
నెవ్వని చేతిలోనో చచ్చుటకుఁ బోలేదు. అవియొక వి
మయిన దేశములు. అపుడు జయద్రథుఁడు "భారతదే
దాటి రెండు మూఁడు దేశములు గడచినగాని ఖాసదే
రాదు. నీవచ్చుటకిఁ బోవుట యెట్లుతటస్థించినది" యని
గెను. గంగిట్లు చెప్పెను. నేను బరదేశములకుఁ బోకము
నా దేశములోఁ గత్తివిద్య నేర్చికొనియే వెళ్ళితిని. అ
విశేషములు నేర్చికొనుటకుఁ బోయితిని. గాని ప్రాథమిక
నేర్చికొనుటకుఁ బోలేదు" అని యూరకుండెను. జయద్ర
నికు వెంటనే తెలిసినది. కులకనందియు నాగ్రామమును
సంగతి యెంతయైనను గంగుచెప్పెనుగాని తక్కిన విషయము
చెప్పఁడని జయద్రథుఁ డిట్లగెను. "విశేషములు నేర్చు
టకుఁ బోయితిరి కదా! నాలుగేండ్లేల పట్టినది."
"మొదటి యేడాది నేను నేర్చినదేమియు లేదు. వారింటి
బోయి యుండెడివాఁడను కులకనందివద్ద విద్య నేర్చు
వచ్చితినని చెప్పితిని. వారి యింటనేయుంటిని. పదిపంద్రె

లెచ్చుటనో తింటిని. ఒకనాఁడు కులకనంది భార్యతో
కూడ సన్నము పెట్టుమని చెప్పెను. ఏడాది గడచెను.
తో దేలికగా నెలకొకసారి దెబ్బలాట జరుగుచునే
డెను. అతఁడు నెక్కువ దినములు మాటాడకుండెడి
ఒకనాఁడేదో జిమ్మపుట్టిమీఁది కుటికెడివాఁడు.
నా కత్తితో నిత్య జాగ్రదవస్థయందుండెడివాఁడను. నే
కత్తిదెబ్బలు నొడ్డికొనుటయేగాని నాకత్తిని వానికత్తి
కును దాకనీయలేదు. అతఁడు నాకుఁ జాలనుపకారము
ఆ దేశపు జనము మనమీఁదికేవాటుగా దూకుదురో
నిత్యస్వాధీనములయిన కత్తిదెబ్బ లెట్టివో యవి
యు నాకుఁ దెలిసెను. ఆయూరిలో నేనున్న తొలుతటి
సంవత్సరములు కనీసమొక పదిమందితోనైన నిట్టిసంఘ
జరిగెను. మనము కత్తియందు నేర్పరులమని తెలిసి
మనజోలికి రారు. ఒకయేడాది గడచిన తరువాత నా
లో నందఱికిఁ నేను గులకనంది శిష్యుఁడనని దెలిసెను.
వాత నాజోలికెవ్వరును రాలేదు. ఈ సుగానోరి నాతో
చుచుండెను. అతఁడెప్పుడు నామీఁదికిఁ గత్తితో
నను నేనోడుకొను చుండుటచేత వానికి నామీఁది
శ్చర్యమంతకంతకుఁ బ్రబలెను. అతఁడొక సంగతి గుర్తిం
ఆ దేశమునందలి ఖడ్గవిద్యలోని విలక్షణములయిన
యోగములు నాకుఁ దెలిసియుండవని గ్రహించి మనసులో
చించికొని యొక్కొకదాని నొక్కొకప్పుడు నామీఁదఁ
యోగించెడివాఁడు. నామొడల గాయమయ్యెడిది. తల్లి
చెడిది. కులకన దికిఁజెప్పెడిది. అప్పుడాయన యా ప్రయో

గము యొక్క లక్షణము నాకుఁజెప్పి దాని నొడ్డుకొను విధా
నము చెప్పెడివాఁడు. తక్కిన మూఁడేండ్లు నా విద్యాభ్యా
మిట్టిదే. చివఱకు నేను బయలుదేరి వచ్చుచుండగా నొ
ప్రయోగమును జెప్పెను. అది యొక్కటియే యాయన నా
విశిష్టముగాఁ జెప్పినది. తక్కినవన్నియుఁ దనకొడుకు బా
నాకు లేకుండుటకుఁ జెప్పినవే.

జయద్రథుఁడు నవ్వుచు నా ప్రయోగముపేరు 'బగ
కాదా! యనెను.

గంగు కూర్చున్నవాఁడు హఠాత్తుగాలేచి "ఎవ
వయ్యా నీవు? నీకెట్లు దెలియును? ఇది సింధుదేశములో
దెలిసెడి మాటకాదే! నాకుఁ గులకనంది యిది నేర్పినని
కెట్లు తెలియును? నీ వెవ్వరవు? నీ విచ్చటి కెట్లు వచ్చితివి
నీవు వయస్సుచేతఁ గుఱ్ఱవాఁడవు. నీవుకులకనందివద్ద శుశ్రూ
చేసితివనుట వీలులేకుండ, నున్నదే? ఆయన బ్రది
యున్నాఁడో, లేదో, తెలియదు. బ్రదికియున్నను మిక్కి
వృద్ధుడయి యుండును. నీకీ రహస్యము దెలియవలసిన య
సరమే లేదు. ఈ రహస్యము నాకును గులకనందికిని ద
మూఁడవవానికిఁ దెలియదు. నీవెవ్వఁడవని గద్దించెను. జయ
ద్రథుఁడు నవ్వుచు నిట్లనెను. "తొందఱలేదులే. నేను నీక
శత్రువనుగాను. నీకును నాకును వయోభేదముచాలయున్న
నేనును గులకనందిశిష్యుఁడనే. పదియేండ్లుఁ గులకనందికి నేన
శుశ్రూష చేసితిని. అప్పటికే యాయన వృద్ధుఁడు. ఆయ
నడివయస్సులో నుండఁగా నీవు శుశ్రూష చేసితివి. అనాఁటి
కులకనంది వేఱు. పదియేండ్ల క్రిందటి కులకనంది వేఱు. ప్ర

సాయంకాలమునందు నాతోఁ గూర్చుండి ప్రాత
ఁ గథలన్నియు జెప్పుచుండెడివాఁడు. ఇరావతి ప్రక్కన
చుండి వినుచుండెడిది. ఆయన కొడుకు లిద్దఱును జెప్పి
మేరువరాజు సైన్యములో నుద్యోగులుగానుండిరని;
్యములో నాయనకుఁ దోడెవ్వరు? రెండేండ్లు నేను వారి
కొంటిని. నేనే వారికి రొట్టెలు చేసిపెట్టెడివాఁడను.
రెండు మేకలు, మూఁడు గొఱ్ఱెలు కలవు. వానిపాల
సిపెట్టెడివాఁడను. వారించుమించుగానాఁమీఁద నాధార
ుండిరి. నాతోఁ బరాచికము లాడుచుండెడివారు. ఆ
ాటి కథలన్నియుఁ గులకనంది నాతోఁ జెప్పుచుండెడి
. చెప్పిన కథయేఁ మరలఁ జెప్పుచుండెడివాఁడు
సారైనను విసుగులేదు. ఎప్పుడయిన కిరావతి
థ నెన్నిసార్లు చెప్పితివి' యనెడిది. ఎన్నిసార్లు చెప్పిన
నాకెప్పుడును వినవలయుననియే యుండును. మరలఁ
మని నేననెడివాఁడను. అందుచేతఁగులకనందికి నామీఁద
లి ప్రేమ. అప్పుడప్పుడు నీ ప్రస్తావనయు వచ్చెడిది. నీవు
దంతయు నా కిరావతి చెప్పెడిది. కాని గంగూ! కులక
నీమీఁద నెట్లున్నను నిరావతి కా మెనుబదియేండ్ల
నీమాటలు నీచేఁతలు మిక్కిలి ప్రియములుగా నుం
ఎందుచేతనో నీకు దెలియునా యనెను. గంగు తనకుఁ
దనెను. జయద్రథుఁ డిట్లుచెప్పెను ఓయీ! పెద్దపులి
ది. దానిస్వభావము క్రౌర్యము. దానిని దీసికొనివచ్చి
దానిని పంజరములోఁబెట్టి పాలించుచుండుము. దానికిఁ
యునఁగా లాలిత్యమనగా ననురాగమనగా మెత్తని

స్వభావమునఁగా దెలియుదు. ఈ లక్షణము లన్నియు [illegible]
దానిని బాలించునపుడు దానికిఁ గ్రొత్తగాఁ దెలిసివచ్చు[illegible]
అందుచేత నిన్నది యొక విలక్షణముగా జూచును. నీ యం[illegible]
దానికిఁ బ్రేమ ప్రబలును. ప్రేమయను నొక గుణమున్న[illegible]
దాని యందొక మాధుర్యమున్నదని దాని స్వభావగత[illegible]
కాని యొక లక్షణము దానియందు సముద్భవించును. దా[illegible]
ప్రకృతి దానియందెక్కువ రసించును అందుచేతనే క్రూ[illegible]
జంతువులు పెంచెడివాని నేమియుఁ జేయవు. ఆకలియైనప్పు[illegible]
వాఁడన్నము బెట్టునని ప్రతీక్షించుట యెందులకు? దా[illegible]
స్వభావమును క్షుధాతురములైన సమయమునఁ గనబ[illegible]
జంతువుమీఁదబడి దీసికొని తినుటగదా! కనుక దాని ప్ర[illegible]
తిలో నొక మార్పువచ్చినది. ఇరావతికి నీమీఁద దయ క[illegible]
గుట కిదియొక కారణము. కడుపున బుట్టిన బిడ్డలయం[illegible]
మమకారముండుట జంతులక్షణము. ఆ బిడ్డలు పులులు, [illegible]
చనుబాలు వదలిన తరువాత నడవిలోని వాని విహార[illegible]
వానిదే వాని వేట వానిదే. ఈ జంతులక్షణమున కధికము[illegible]
వారు మానవులగుటచేతఁ గొంత సౌహార్దము సుంతయూ[illegible]
చన మఱికొంత యధికమైన యార్ద్రతయు నుండినను నా[illegible]
స్థులయందుఁ గ్రూరమైన వ్యాఘ్రలక్షణమే పాతుకొని యు[illegible]
డును. నీ వీ దేశమువాఁడవు. నాగరకమైన దేశమువాఁడ[illegible]
మానవ ప్రకృతి వికసించిన దేశములో జన్మించినవాఁడ[illegible]
నీవామెయందు గురుపత్నియైనను తల్లిభావము నెలకొ[illegible]
నీవే ప్రేమ యామెయందుఁ జూపించితివో యామె యా ప్రే[illegible]
తన సొంతబిడ్డలనుండి యెప్పుడు నెఱుఁగదు. ప్రేమయొక[illegible]

[illegible] తామర తూడులలోని సన్నని దారములవంటిది;
[illegible]లోఁ దదనుగతములయిన చేఁతలలోఁ బరమ సుకు
[illegible]గా నుండునుగదయ్యా! ఆజాతిలోని యొకానొక
[illegible]మైన సౌకుమార్యముగల నీపుత్రభావము నందలి చిన్ని
[illegible]ములచేత వేలార్పఁబడుచున్న దైనందినముగా నను
[illegible]ముగాఁ బ్రవహించుచున్న, యామెయన్నచో నీవు
[illegible]న్న, యొకదిరిసెన పూవువంటి మెత్తనయిన యను
[illegible] సూక్ష్మతంతువులచేత నామెగుండె నీయెడల నంత
[illegible]మైనది. ఆమెత్తన యామె యెదలోఁ బాతుకొన్నది.
[illegible] నామెత్తదనము నామె యూహించినప్పుడామె తద్దే
[illegible]వలెఁ గనిపించదు. మఱియు వార్ధక్యముచేత నా
[illegible]ము మిగులఁ బండిన పండువోలె మఱియు మెత్త
[illegible]. పదియేండ్లక్రింద నీపేరు వచ్చినచోఁ జాలు నామె
[illegible]ముఁ జిత్రమైన ప్రసన్నభావము గోచరించెడిది.
[illegible] నీకథలు చెప్పుచుండును. ఆమె యేమియు మాటా
[illegible] అప్పుడామె మొగము చూడవలయును. అసలాదేశ
[illegible] మొగములయందే క్రోధాదులు భాసించినట్లు మెత్తని
[illegible] భాసించవు. వారు వృద్ధులయినపుడు వారి మొగ
[illegible] శరీరములును ముడతలుపడి చూచుటకేమియు నిం
[illegible]వు. అట్టి యిరావతి మొగము పులకనంది నీ కథలు
[illegible] విచిత్రమైన యొక ప్రసన్న భావముతో
[illegible]."

ఈ మాటలు గంగునకుఁ దన్నుదీసికొనిపోయి స్వర్గము
[illegible]చ్చుండఁ బెట్టినట్లుండెను. ఆతఁడు తబ్బిబ్బయ్యెను.

మొదట జయద్రథునియందు గంగునకు లేని ప్రసన్నత య
రించెను. గంగు వానితో కులకనంది ప్రస్తావన మిక్కిలి
జేయుట కులకనంది ప్రస్తావన యెప్పుడు వచ్చినను నా ప్ర
వన నధికముగఁ జేసెడియలవాటేగాని జయద్రథుని యం
ప్రసన్నతకాదు. ఇపు డా ప్రసన్నతకలిగెను. సహజము
గులకనందికి మ్లేచ్ఛులను దద్భావములును ప్రియములుకా
ఇట్టి తన వ్యతిరేక భావమును ఖడ్గవిద్యానేతయా యదుప
బెట్టికొనియే చిన్ననాఁడు కొన్నియేండ్లు మ్లేచ్ఛ దేశము
విద్యాసంపాదనము చేసెను. తరువాత నా ప్రసక్తి వచ్చి
డెల్ల వారి వాచారములయందు సంప్రదాయములందుఁ
యనిష్టమును బ్రకటించుచునే యుండెను. జయద్రథుని
గూడఁ దన యనిష్టమును గోపనము చేయలేదు. కాని య
యెడదలోఁ గులకనంది యన్నచోఁ గల తొలినాటి యార్ద్ర
మెండిపోలేదు. ఇరావతి యన్నచో నాయార్ద్రితకుఁ బచ్చి
యాఱలేదు. ఇంచుమించుగా నెనుబది తొంబదియేండ్లు
ననుఁ దరువాత వాని జీవితములోననే యనేకములైన మా
ర్పులు వచ్చినను గులకనందియు నిరావతియు వాని చిన్న
నాటి యెడద పచ్చిదనమును నిలుపుకొనుచునే వచ్చి
బాల్యము నం దెడదలోఁ గలిగిన రమణీయతా ముద్రల
దొలకించుకొనుట సాధ్యము కాదు. గంగు జీవితములో
గిన మార్పులును దక్కనవి కావు. వాని నలుగురు బిడ్డ
తనవద్ద యొక్కఁడయిన నుండకుండఁగా వెడలిపోవుట గం
నకొక భరింపరాని కష్టముగనే యుండెను. ఏవేళ యెట్టి
తనకు మృత్యు వెప్పుడు వచ్చునో? యామృత్యువు చెప్పిరా

తాను దృఢముగా నున్నమాట నిజమే. ఈ శరీరదార్ఢ్య
ము మృత్యువునకును సంబంధము లేదు. ఆ మృత్యువు
స్తుగా సమీపించినచోఁ దనకిన్ని తులసినీళ్లు పోసెడి
ని వాని మనస్సులో నొక యనుస్యూత మయిన
రేఖ యుండుచునే యున్నది. ఆతఁడేమియు రాజాస్థా
, రాజసైన్య పదములు మెట్టినవాఁడు కాదు. కాని
యొక్క దుడుకులు క్రిందుమీఁదులు పలుమంది
విరినవాఁడే ఒక విద్యయందు నిష్ణాతుడయినచో
ందుఁ బ్రౌఢికలిగినచో సహజముగా జీవునకుఁ దదితర
ములందుఁ గూడ నీప్రౌఢయొక్క లక్షణము వ్యాపిం
గంగుకున్న మనస్సులోని ప్రౌఢి తాదృశమైనది ఆ
యొక్క బిగింపువలననే గం గెవరితోడను మాటాడ
యుఁ దనదారి తాను పోవుచుండుటయు జరుగుచుం
జయద్రథుఁడు వాని చిననాటి మనసులోని యీ ఖడ్గ
దంపతుల యందలి మెత్తఁదనమును దన మాటల
సింపించెను. వయసుముదరి పెళుసైన జీవితముల
గూడ నార్ద్రిత శుష్కించిపోయిన జీవితములయందు
జీవితములయొక్క యీ దార్ఢ్యము సంశయగ్రస్తమై
దెరువులు వేఱమలఁగిన చోటఁగూడఁ జిననాటిస్మృ
వానికి విశిష్టమయిన యొక సుకుమారరేఖను బొటము
చేయుచునే యుండును. ఇట్టి భావము గంగుయొక్క
ముఖలక్షణములయందు భాసించెను. అప్పుడు గంగు
ముఖములో నొక విధమైన బాల్యరేఖ ప్రకాశింపఁ
. అతని మొగమొక రమణీయతాముద్ర వహించెను.

సాకుమార్య భావముచేతఁ గిసలయించెను, జయద్రథ[illegible]
గుండెలు దీసినబంటు. ఆవులించిన ద్రేవులు లెక్కఁబె[illegible]
వాఁడు. అతఁడీరీతిగా గంగుయొక్క హృదయముఁ ద[illegible]
నానవనిచ్చి, దానియందుఁ దానే వి త్తనము నాటఁ[illegible]
కొన్నాఁడో, యావి త్తనము నాటుటకుఁ బూర్వము కొం[illegible]
త్రవ్వి తానుపోసిననీరుచేత మృత్యువుయొక్క లోపలి పెళ్ల[illegible]
దడిసి మెత్తనగుటకుఁ బ్రయత్నముచేయ సంకల్పించినాఁ[illegible]

అతఁడు మరల నిట్లనెను. ఓయీ గంగూ! ఆ య[illegible]
వతీ కులకనందులన్నచో నీ కింత ప్రేమయుండునని నా[illegible]
తెలియును. నాకుఁ దెలియుట యేమున్నది. ఇరావతి[illegible]
చెప్పినది. వాఁడు నాపెద్ద బిడ్డయనుచుండెడిది. ఒకటి రెం[illegible]
సార్లు కులకనందియు సుగానోరియుఁ అది యెన్నేళ్లయి[illegible]
స్త్రీల లక్షణమిదియే. అతఁడీమె నింకను జ్ఞాపకముంచు[illegible]
వచ్చెనా యనికూడ ననిరి. ఆమె యా మాటల కెప్పు[illegible]
సీయందుఁ దనకుఁగల ప్రేమాతిశయముచేతఁ విలువనిచ్చె[illegible]
కాదు. నాకు నీవన్నచో నెంతయో యభిమానము కల్గి[illegible]
నీవామెకుఁ దొలినాఁడెంత ప్రియమైన బిడ్డవో, మలినా[illegible]
నేనంత ప్రియుమయినవాఁడను. అందుచేత నాకప్పుడ[illegible]
నిన్నుఁ జూడవలె ననిపించెడిది. కాని యెచ్చటి ఖాసదేశ[illegible]
యెచ్చటి యాంధ్రదేశము! నేనిచ్చటికి వత్తునని యను[illegible]
లేదు. కాని వచ్చితీరవలసిన యవసరము కులకనంది నా[illegible]
గల్పించినాఁడు. వృద్ధులకు వయసు మీఱినకొలఁది కొ[illegible]
పట్టుదల లెక్కువగును కొన్ని యాచారములయందుఁ గొ[illegible]
సంప్రదాయములయందుఁ గొన్ని నియమములయందు [illegible]

[illegible] ప్రత్యయము కలుగును. చిన్నప్పుడు జీవితములోని
[illegible]జగత్తు క్రమవికాసము పొందుచుఁ దత్తదనుభవ
[illegible]యందు మనస్సు ప్రసక్తమై భోగలాలసమనస్సు
[illegible]చియుండును. ఆయనుభవము మిక్కుటమై జీవితము
[illegible]దుడుకులను భూతిదశకువచ్చి తదాభిముఖ్య ముప
[illegible]బడి శరీరానుభవ భావరేఖా ప్రత్యగ్రత సన్నగిలి
[illegible] దేహియొక్క మనస్సు సంప్రదాయములయందుఁ
[illegible]యియుండును. జీవునకుఁ దెలియకుండఁగనే మృత్యువు
[illegible]న్నమగుచున్న లక్షణము బుద్ధికి భాసించుచుండును.
[illegible] కొన్నియాచారములయందుఁ గొన్ని విశ్వాసముల
[illegible] దృఢముగాఁ దగుల్కొని యచ్చట రమించు చుం
[illegible] ఈ రమణము కూడఁ దనకుఁ బరిచితములైన విషయ
[illegible]దే కలుగును. ఒకఁడు వ్యాకరణ శాస్త్రమునందుఁ
[illegible]డను కొందము. పెద్దపండితుఁడే. అదియొక పట్టె
[illegible]. ఆ శాస్త్రము నేర్చినందువలన శబ్దములయొక్క
[illegible] తెలియును. ప్రయోగ రామణీయకము తెలియును.
[illegible]ంతట నది భగవంతునికడకుఁ దీసికొనిపోవు విద్య
[illegible] కాని తానావిద్యయందు మహాప్రౌఢుఁడైన లక్షణము
[illegible]మునందు వానినిఁ దద్విద్యాగతములయిన కొన్ని
[illegible]ములయందుఁ బట్టుదలకలవానినిగాఁ జేయును. ఆ విశ్వా
[illegible]ందు వాఁడు పీటమెట్టికొని కూర్చుండును. వాని జీవిత
[illegible]యే ప్రధానము. ఆ రీతిగాఁ గులకనంది యొకటి
[illegible] విషయములయందుఁ జివఱిరోజులలో నొకపట్టుదలపట్టి
[illegible] కూర్చుండెను. తనదగ్గఱనున్న విద్యలలో నొకటి రెండు

విద్యలయందుఁ గులకనందికి మహాభిమానము చెలరేగెను. [illegible]
విద్యలు కులకనంది ముప్పురన్నచో ముప్పురికే నేర్పెను. [illegible]
విద్యలకొక సంప్రదాయము కలదు, ఆచారము కలదు. [illegible]
పనాక్రమము కలదు. ఆచరించుటలో నొక పద్ధతి కల[illegible]
కులకనంది మనస్సు వానియందు లగింపఁబడినది. తనకు [illegible]
క్యము వచ్చిన తరువాత మరి ముప్పురకా విద్యలు నేర్పె[illegible]
అందులో నేనొకఁడను. మా ముప్పురి దగ్గఱ నతఁడు [illegible]
వాగ్దానములు తీసికొని మాచేతఁ బ్రతిజ్ఞలు చేయించి[illegible]
వానిని నేర్పెను. ఇట్లు మాకు నేర్పు సమయములయం[illegible]
బూర్వము తనవద్ద నేర్చికొన్న ముప్పురి విషయము జ్ఞాప[illegible]
నకు వచ్చెను. వచ్చినపుడెల్లమీ ముప్పురిచేత వాగ్దాన[illegible]
చేయించికొనలేదని, ప్రతిజ్ఞలు చేయించలేదని యా[illegible]
మిక్కిలి యారాట పడుచుండెడివాఁడు. నాతోఁ బలుసా[illegible]
విషయమును ముచ్చటించుచుండెను. నే నొకనాఁడు [illegible]
నందితో నీవిషయము నీ మనస్సున కంత దుఃఖదాయక[illegible]
నచో నేను వారి వారి కడకుఁబోయి నీయభిమతమును [illegible]
దెలిపి వారు నీ కోరికను మన్నించునట్లు చేయఁగలవా[illegible]
చెప్పుచుండెడివాఁడను. ఆయన మొదట మొదట నా మా[illegible]
కంత పట్టిం పిచ్చెడివాఁడు కాఁడు, గాని నేనే పలుసా[illegible]
చెప్పుచుండుటచేత నొకసారి యిట్టులనెను. ఓయీ! [illegible]
యెట్లు సాధ్యమగును? ఆముప్పురిలో నొకఁడు చేది [illegible]
నందున్నాఁడు. అచ్చటికిఁ బోయినచోఁ బోవచ్చు[illegible]
వానితోఁ జెప్పినచోఁ జెప్పవచ్చును. కాని తక్కిన య[illegible]
ప్రాంతములయందు లేరు. ఒకఁడు వంగదేశము

[illegible]డు. మఱియొకఁ డాంధ్రదేశము నందున్నాఁడు. వారిని
[illegible]ంచుఁ బోవుటయే కష్టము. ఇంతకు వెదకికొంచుఁ
[illegible] వారచ్చట నుండక మఱి యెచ్చటనో యుందురు.
[illegible] వారిని వెదకికొంచుఁ బోవుచునే యుండవలయును.
[illegible]సాధ్యమైన పనికాదు. మఱియు వారిన్ని యేండ్లు
[illegible] తరువాత నామాటకంత పాటింపు నిత్తురా? వారిది
[illegible]ముకాదు. వారివి మనయాచారములుకావు. వారు
[illegible] వచ్చి నాయందుఁ జేసిన శుశ్రూషయొక్క యాధి
[illegible]చేత నేను వారి కావిద్యలు నేర్పితిని. గాని లేనిచో
[illegible]వాఁడను గాను. మఱియు నా యాంధ్రదేశము నందు
[illegible] వచ్చి భారతీయుఁడు. వానికి వేదమతము నందభి
[illegible] ఆ విద్య నేను వానికి నుపదేశించునప్పుడే వాఁడు
[illegible]మాటకు వెనుకాడెను. దానియందు వానికి విశ్వాసము
[illegible] అట్టివానినుండి మనమిట్టి ప్రతిజ్ఞ యింతకాలానికిఁ
[illegible] చేయించికొనుట తేలికయిన విషయముకాదు.'' అని
[illegible] మూఁడుసారు లనెను. నేను భయములేదని చెప్పితిని.
[illegible]కున్న మరియాద యావిద్యదే. ఆవిద్య మంచిదియో
[illegible]యో, సంప్రదాయసిద్ధమైనదియో, కాదో? విద్య
[illegible] అందులో భారతీయులు సంప్రదాయదాసులు.
[illegible] గొల్లవాఁడని చెప్పుచున్నారు. భారతీయ జాతులలో
[illegible] దెలిసినంత వఱకు నుత్తమ వర్ణముల వారియందుఁ
[illegible] నవరవర్ణముల వారియందు సంప్రదాయాభిమాన
[illegible] యుండును. ఉత్తమ వర్ణములవారు శాస్త్రములు
[illegible] తర్కపద్ధతి యులవారై వారి సొంత యూహాలు వారు

చేయుచుందురు. అవర వర్ణములవారు శాస్త్రగత చ
నిరూఢులు కాక విషయములను స్థూలముగాఁ దెలిసి
వానియందు బద్ధాదరులయి యుందురు. అతఁడు గోపా
డయి యుండుట మఱియు మంచిది. ఆవులను బెంచి
వాఁడు నావుపాలను త్రాగెడివాఁడు నావులమీఁది
నిచ్చలు తనమీఁద బ్రసరింపించుకొనువాఁడు మనశ్శా
ల్యము కలవాఁడై యుండఁడు. గోవుల యందదియొక
మున్నది. వాఁడావులను ముద్దుపెట్టికొనును. 'అమ్మా'
పిలుచును. దానికేదో పేరు పెట్టికొనును. భారతదేశ
నావునకును మనుష్యునకును భేదముగా నెంచి
ఆదూడలుకూడఁ దమయింటిలోని పిల్లలనియే యనికొం
వారి మనసుమెత్తన వేళ, వాని గంగడోళ్లు దువ్వ
వానిని ముద్దు పెట్టుకొందురు. మెడలు కౌఁగిలించి
పృష్ఠ దేశములు, తోకలు, పాదములు గిట్టలు, ని
పరామర్శించు చుందురు. వారికి సంప్రదాయమెక్కువ.
తీవ్రమయిన భావమున్నచో దాని తీవ్రత పెఱ విషయ
యందుఁగూడ సహజముగనే భాసించును. నేనుపోయి వా
గలిసికొందును. నీకోరిక వారితోఁ జెప్పెదను. వా
బ్రతిజ్ఞలు తప్పకుండఁ జేయింతును." అని చెప్పఁగా
నంది సంతోషించి యిట్లనెను. 'మఱి యీపని కొన్ని
మీఁద జరుగవలసినది. నీవీ మూఁడు దేశములకుఁ
టయు వారిని వారిసిఁ గనుగొనుటయు వారిచేత సంగీ
జేయుటయుఁ జేసి మరల నింటికిఁ దిరిగివచ్చుటయు నీయ
గము నీజీవితము నీదేశము నీభార్యా పుత్రులు నొక

పొసగెడివికావు" అన్నాడు. నేను నవ్వితిని. అయ్యా!
ంచి నాయందొక తీవ్రమైన పట్టుదల కలదు. నీ కొఱకు
కొఱకు నేపని జేయుమన్నను జేయుదును. ఆ మువ్వు
కలిసికొని యీ ప్రతిజ్ఞలు చేయించుట పదేండ్లు పట్టినను
చ్చును. నేనంతవఱకు వివాహమాడను. అనేక దేశ
తిరుగుదును. వారివారి యాచారములు తెలిసికొని
దేశముల యందలి పరిస్థితులు తెలిసికొనుట దాని యం
యే యొకవిద్య. నేనెచటనో సింధుదేశములోఁ బుట్టిన
ను. ఖడ్గవిద్య కొసమింత దూరము రాలేదా? నాదాఁక
లకు! అటునెచ్చటనో దక్షిణదేశమునుండి యీ గంగే
వచ్చెనుగదా! జన్మమెత్తిన మానవులలో నెక్కువ
తాము జన్మించినచోటి విద్యలే నేర్చికొందురు. ఆచ
జీవితములు వెళ్లబుచ్చికొందురు. కొంతమంది యట్లు
వారి సంఖ్య యల్పమేకావచ్చును. వారు జన్మించిన
విద్యలు నేర్చుటతోఁ దృప్తిపడరు. తమకుఁ బరమే
డిచ్చిన సంపత్తుతోడను దృప్తిపడరు. అన్ని దేశము
పోవుదురు. అన్ని విద్యలు నేర్తురు. అధికమైన సంపదను
ంచుటకుఁ బ్రయత్నింతురు. పరదేశములకుఁ బోయి
జుల కొలువులలో జేరి మెచ్చట గీర్తి సమార్జింతురు.
టనే నిలిచిపోవుదురు. వారి సంతానము నాల్గయిదు
లు గడచిన తరువాత మాపూర్వులిచ్చోటివారు కారు.
పూర్వమా దేశస్థులమని చెప్పుచుందురు. కాని వారి
భిమానాదులన్నియు నీ క్రొత్తదేశపు టభిమానులే.
పరజాతిలో గలసిపోదురు. ఇట్టివారిదొక ప్రకృతి. నేను

కులకనంది కీవాగ్దానము చేసి చేది దేశము, వంగదేశము పో
వారిద్దఱిచేతఁ బ్రతిజ్ఞలు చేయించికొని వచ్చితిని. నీవే మి
నావు. చేది దేశములోని శిష్యునిపేరు శతారి. అతనిని దే
గానే కలసికొంటిని. వంగదేశములోని వానిపేరు నిరం
నుఁడు. అతనినిఁ గనుగొనుటకు నా బొమికలు చిట్టెము
కట్టినవి. నిన్నుఁ గనుకొనుటయు నంత కష్టము కాలే
వేమియు లేదు. నీకుఁ గులకనంది 'కాలంజరి' యన్న విద్య
నేర్పెనుగదా! ఆ విద్య నీతోడనే చావఁగూడదు. అది యొ
నికో మరొక్కనికి నేర్పి నీవు చావవలయును. ఆసంప్ర
యము చెడిపోకుండ రక్షింపవలయును. ఈ విద్య యా ప్ర
యాంతము సంప్రదాయముగా ననుస్యూతముగా సాగవల
నని కులకనంది యూహ. దాని యుపాసనా క్రమముతో
చారముల పాటింపుతోఁ బ్రయోగ రహస్యములతో ఫల
సంధానముతో నెవనికో యొకనికి నేర్పి తీరవలయును. నే
కుండ నదిలోపింపరాదు. ఇది కులకనందియొక్క పట్టుద
విశ్వాసము. ఇంతే'' యనెను.

గంగునకు వెంటనే నిరంకుశుఁడు జ్ఞాపకము వచ్చె
ఈ విద్య యతనికి నేర్పవచ్చును. అతఁడు దీనియందుఁ బ
దల కలవాఁడుగా నున్నాఁడు. తన చిన్ననాటి గురువుయొ
కోరిక తీర్చినట్లుండును. దీనివలన వచ్చెడు నాపదయు లే
ఇంత చిన్న పనికోసమీ జయద్రథుఁడు మిక్కిలి శ్రమ
వచ్చినాఁడు. వయస్సులోఁ దారతమ్యమున్నను జయద్రథు
తనకు సతీర్థ్యుఁడు. ఈ రీతిగా నొక గురుఋణము తీర్చు
సులభ మార్గమున సమాసన్నమై యున్నపుడు తిరస్కరించు

యను కొనెను. జయద్రథునితో ననెను. ''ఎవరో యొక
...శీయుఁడు నాకు సమీప దేశమునందలి తొఱ్ఱుపట్టు
...యధికారి. తనకేదో నేర్పుమని నా ప్రాణములు తీయు
...న్నాఁడు. అతనికి నేర్పెదను. ఈ మాత్రమునకు నీవింత
...ఱ్ఱనక్కఱలేదు. కాకిచేతఁ గబురంపించినచో నే నీపని
...వాఁడను-అనెను.

జయద్రథుఁడు 'నేనేయా కాకి' నని నవ్వెను.

౨౪

ఎప్పుడైన గంగునింటికిఁ బరదేశీయులు వచ్చుట
... అచట రెండు మూన్నాళ్లుండి పోవుట కలదు. రాజ
...డతని యింటికి వచ్చుట యెన్నఁడును లేదు. నిరంకు
... చుట్టుపట్ల నందఱకుఁ దెలిసినవాఁడే. ఆ కాలమునఁ
...పట్టు నధికారియనఁగా గొప్పవాఁడు. అదియొక గొప్ప
... వేలయనఁగా నట్టి పదవి రాజవంశీయులకుఁగాని యీ
... సేనానాయకుఁడు కావచ్చును. మంత్రి కావచ్చును.
...డు కావచ్చును. కాని తొఱ్ఱుపట్టునధికారి కాఁడు.
... దగ్గఱి బంధువులే తొఱ్ఱుపట్టుల కధికారులుగా
...రు. తొఱ్ఱుపట్టు లనఁగా గోకదంబముల విడిదిగదా!
...నఁగా నాకాలములో ధనము. ఒక రాజుయొక్క
... సంపత్తి యతనికున్న యాలమందలనుబట్టి పరిశీలింపఁ
... క్రయ విక్రయాదులయందు నొక వస్తువుయొక్క

వెలయెంతయని యడుగగా రెండు గోవులు మూఁడుగోవు...
సమాధానము చెప్పెడివారు. అందుచేతఁ దొడ్డిపట్టునధి...
యనఁగాఁ బ్రధాన ధనాధికారి యని యర్థము. బంగార...
వెండియు నుండెడివి. నాణెములుగా ముద్రింప బడెడివి కా...
ఆ లోహములు తూకము ప్రధానముగా వినిమయము జ...
చుండెడిది. కాని సర్వవ్యవహారము వస్తువులకు బదులు వ...
వులుగనే జరుగును. వస్తువినిమయమునకు దాటిపోయిన...
గోధనము తోడనే వ్యవహారము. గోవులయొక్క పరిశీలన...
సంరక్షణము నా నాఁడొక మహావిద్యగా భాసించె...
నాటికి నూఱు నూటయేఁబది యేండ్లక్రిఁద పాండవు లుం...
కదా! వారిలో సహదేవుఁడు మహారాజ పుత్రుఁడయి మ...
రాజ సోదరుఁడయి మహావీరుఁడయి గోసంరక్షణ వి...
నిపుణుఁడై యుండుటయే దీనికిఁ దార్కాణము. నిరంకుశు...
గొప్ప యధికారి.

అతఁడు గంగునింటికిఁ దొలుసారి తెలవాఱుజామ...
వచ్చినను వానిరాక నెఱింగినవారు పలుమంది కలరు. ...
నాటి దేశములో సూర్యోదయము కాక ముందఱ మేలొ...
సర్వజనులును స్నానాదులఁ జేసెడివారు. ఆనాటి జ...
దీర్ఘాయుర్దాయములకు నిదియొక కారణము. నాల్గు దినము...
గడచిన తరువాత మరల నిరంకుశుఁడు గంగునింటికి వచ్చె...
పలుమంది యతనిని జూచిరి. ఒకగొప్పయధికారి సామాన్యు...
యింటికి వచ్చుట పలుమంది గొప్పగాఁ జెప్పికొనుటకు ...
యిన మాట. గంగు గొప్ప విద్యావంతుఁడని యందఱు...
తెలియును. కాని నిరంకుశుని రాక యతని గొప్పఁదనము...

...వెలుఁగు పెట్టినట్లున్నది. ఆ ప్రాతఃకాలమున నిరంకు
...దర్శనము కొఱకుఁ బదిమంది యూరిలోని పెద్దలు
... ఆమాట యానోట నానోట నిముసములో నాచిన్న
...నఁ దెగబ్రాకి పదిమందియు గంగునింటివద్ద నిరం
...కలిసికొని నమస్కారములు చేసి యిట్లు విన్నవించి
"మా గంగీ యూరిలో నున్నాఁడు గనుక తమవంటి
ప్రభువులు మాపల్లెలో నడుగు పెట్టుట తటస్థించినది.
...ధాత్రి పవిత్రమయినది. మాపల్లియ ధన్యాలయినది"
...ప్రశంసావాక్య పరంపరా పరిచితుఁడయిన నిరంకు
... వారి నాదరించుచుండెను. వెనుకటిరోజున నిరంకు
... వచ్చుటయు గంగుతో మాటాడుటయు గంగురాన
... నిరంకుశుఁడు తన తొడ్డిపట్టు శోభవర్ణించి చెప్పి
...మరులు కొలిపి తీసికొనిపోవుటయు జరిగినది. మరల
...శుఁడు వచ్చెను. అతఁడేమి మాటాడెడువాఁడో తెలి
...యితఁడేమి యనెడివాఁడో తెలియదు. ఊరిలోని పది
... నుండఁగా నిరంకుశుని చేత బతిమాలించుకొను
... దాను బిగియుటయు మొదలయినవి చేయుట న్యా
...కాదు. నిరంకుశునకుఁ గోపమువచ్చెను. అత, డెట్లయి
...రాజాధికారి. కారణము లేకుండఁ దన్ను బంధించ
... రాజాధికారము క్రిందనుండు వ్యక్తియొక్క విశేష
... పరిగణింపఁబడదు. అందుచేత గంగు ఖడ్గమును
... దనచేతిలో గైకొని నిరంకుశునివెంట బయలు
... ఊరిలోని పెద్దలు గ్రామపుటంచుదాక వచ్చి వెను
...మలిరి. వారిలో వారిట్లనుకొనిరి. "గంగునకును రాజ

పురుషునకు మిక్కిలి స్నేహము. ఎంత స్నేహము కాకపో [illegible]
నచో నిరంకుశుఁడు కాలినడకను గంగు కుటీరమునకు వచ్చు [illegible]
ఆయన వచ్చెను. ఇతఁడు మారుపలుకు లేకుండ నా [illegible]
వెంటఁబడి పోయెను. ఇద్దఱు ఖడ్గవిద్యాభ్యాసము చేయు [illegible]
కాబోఁలు. ఇతఁడు ఖడ్గవిద్యలో గొప్పవాఁడని తెలియ [illegible]
పరదేశములకుఁబోయి నేర్చికొని వచ్చినవాఁడు. కొడుకు [illegible]
నేర్పినాఁడు. చాలమంది వచ్చి యతనివద్ద నేర్చికొని [illegible]
చుందురు. కాని యింత గొప్పవాఁడని తెలియదు" ఆనాటి [illegible]
గంగునకు గ్రామములో గల మరియాద యిబ్బడియు [illegible]
డియునయ్యెను.

గంగును నిరంకుశుఁడును దారిని పగఱు దూ [illegible]
పోయిరి. గంగు తానిట్లు మొదలుపెట్టెను. ఆనాటినుండి [illegible]
ఖడ్గవిద్యను సరిగా నభ్యాసము చేయుటలేదు. దిన ది [illegible]
ప్రాతఃకాలములఁ గొంత కత్తి త్రిప్పుదును. చెట్లను [illegible]
దును. అంతకన్న నేనేమి చేయఁగలను. నాకుఁ జదువు [illegible]
ఉన్నకొఁద్ది నాభార్యయే చూచికొనుచుండును. [illegible]
పొరుగువారు నాయందలి గౌరవముచేత దానిని దున్ని [illegible]
పెట్టుదురు. విత్తులు చల్లిపెట్టుదురు. మావి రెండు పొట్ట [illegible]
ఏది తిన్నను నేదిత్రావినను సరిపోవును. నాకిది యొక్క [illegible]
వినోదము. అలవాటయి పోయినది. నామూఁడవబిడ్డ [illegible]
ద్యోగిగాఁబోయి నాలుగేండ్లపైనయినది. మేమిద్దఱమింటి [illegible]
బిక్కు బిక్కు మనుచుఁ గూర్చుందుము. తెలవాఱుట [illegible]
ప్రొద్దు గ్రుంకుట యెట్లు! ప్రొద్దుపోవుట యెట్లు! రే [illegible]
చుటయెట్లు? నా భార్య కెట్లో యట్లు గడచును. పవ [illegible]

[illegible] లోఁ బనిజేయును. రాతిరికివచ్చి యింత కూడుడక
[illegible] నాకుఁబెట్టును. తాను బండుకొని గుఱ్ఱుపెట్టి నిదురించును.
[illegible] శరీరము నట్లు నిట్లు త్రిప్పనిచో నాకు నిదుర పట్టదు.
[illegible] యన్న మరుగదు. అందుచేత నభ్యాసముచేసి తీరవల
[illegible] కొడుకులు నన్ను వదలిపోయిరన్న దిగులుచేత
[illegible] రెండేండ్లు నేను నిర్వ్యాపారుఁడుగనే యుంటిని. ఆ
[illegible] న్నము సయించలేదు. నిదురపట్టలేదు. ఇదికాదు
[illegible] మని మరల నభ్యాసము నారంభించితిని. ఒక్కనాడును
[illegible] పొలములలోనికిఁ బోయినది లేదు. నడుము వంచినది
[illegible] నేనటికిఁబోయి యేమిచేయఁగలను. చెమటపట్టువఱకు
[illegible] ము చేయుటయు, గంటసేపు స్నానము చేయుటయు,
[illegible] పెట్టు కూటికయి ప్రతీక్షించుటయు, దిని కొంతసేపటికిఁ
[illegible] ప్రొద్దుపోవుటయు, రాత్రి పండుకొని నిదురపట్టనిచో లేక
[illegible] ట్టెడివఱకు నాకుఁ గొన్నిశ్లోకములు వచ్చును. వానిని
[illegible] కొంచుఁ బండుకొందును. అయ్యో! నిజానకు శ్రీరామ
[illegible] మూర్తి నాకొడుకును రక్షించెనుగాని లేనిచో వాఁడే
[illegible] వాఁడు. నాబ్రదుకేమి కావలయును. చేతులార
[illegible] నుఁ జంపికొని యుండెడివాఁడను. మరియును బుద్ధి
[illegible] మెటువంటిది. ఆ మంత్ర మంత శక్తిమంతమో
[illegible] మని పరీక్షించుటకుఁ గొడుకుమీఁదఁ బ్రయోగింతురా!
[illegible] ను బూర్వజన్మ పుణ్యము బుద్ధిలోనికివచ్చి యాదు
[illegible] ది. కొడుకుచేత రామజపము చేయించితిని. అది రక్షిం
[illegible] ఈ తుచ్ఛ విద్యలు మహాశక్తిమంతములుకావు. పైగా
[illegible] శత్రువులమీఁదఁ బ్రయోగింపఁ దగినవి. మన దేశములో

నీవిద్యలు లేవు. కొన్ని యుత్కృష్టములైన విద్యలు నీచవర్ణ[illegible] యందుఁగలవు. వానిపుట్టుక తెలియుటకు వీలు లేదు. మ్లేచ్ఛ దేశములలో నవి యధికముగాగ నచ్చట నివి[illegible] పుట్టినవి? ఇచ్చట నధమ వర్ణములవారియందే యవి [illegible] యున్నవి! ఇది విచారించవలసిన విషయము. అసలు [illegible] లెట్లు పుట్టినవి మంత్రముచేత నుత్పన్నములగును. [illegible] విద్యకు నొక సంప్రదాయము కలదు. గురుపరంపర కల[illegible] ప్రయోగక్రమము గలదు. విద్యలు తుచ్ఛములయినవే. [illegible] హంగామా ప్రతిదానికిని గలదు" ఆపాటికి వారిద్దఱు నిర[illegible] శుని భవనము కడకు జేరిరి. నిరంకుశుఁడును లోనికిఁబో[illegible] యుద్ధ వేషమును వేసికొని వచ్చుటకుఁ గొంతసేపు పట్టె[illegible] ఆ నాల్గు దినములక్రింద వీరాడిన యుద్ధవార్త కర్ణాక[illegible] బలుమంది గోపాలురకుఁ దెలిసినది. వారు కొందఱు వ[illegible] చూచుటకు కాసక్తులై యుండిరి. ఇది మఱలఁ జిన్న సమ[illegible] యయ్యెను. గంగు తెల్లవాఱుజామున మాటాడకుండ [illegible] బయలు దేరవలసి వచ్చెనో మనలనల్లే నిరంకుశుఁడు [illegible] కత్తిపోరాటము గంగుతో నెఱపవలసి వచ్చెచు. ప్రొద్దె[illegible] నది. గంగుదారిని గంగు వెడలిపోయెను. నిరంకుశున కా[illegible] సమావేశము నిష్ప్రయోజనమయ్యెను. మరల నెప్పుడు [illegible] వని యడుగుటకును వీలు లేకపోయెను. గంగు తనంతటఁదా[illegible] రాఁడని నిరంకుశునకును దెలియును. అడిగి ప్రయోజన[illegible] లేదు 'నేను మరల రేపో యెల్లుండియో వత్తును.' అని తా[illegible] రాడు. అనినచో నది తన మరియాదకు నష్టము. తా[illegible] గంగునింటికిఁ బోవుట తన ప్రజకుఁదెలిసినచో వారి దృష్టి[illegible]

[illegible] తక్కువవాఁడగును. తన కంటె గంగు గొప్ప ఖడ్గ [illegible]వేత్తయని యనుకొందురు. అతనివద్దఁ దాను నేర్చి [illegible]నాఁడని యనుకొందురు. ఆ రాష్ట్రములో నిద్దఱే [illegible] నిపుణులు. విజయసింహుఁడును దానును. వారిద్దఱు [illegible]. సృష్టిలోఁ దనయంతటి ఖడ్గవిద్యా నిపుణుఁడు [illegible] లోకమనుకొందురు. తాను ననుకొనును. ప్రాసంగిక [illegible] దాను నకులుని యవతారమని చెప్పుచుండును. మరి [illegible] నిదియే చెప్పుచుందురు. దానికది భంగకరముగా [illegible].

మఱల గంగునెట్లు కలిసికొనవలయునో నిరంకుశునకుఁ [illegible]లేదు. మరల నింకొక దినమున వానియింటికిఁ దెల [illegible]మున నేగినచో నచట జనము మరల మూగుదురు. [illegible] మరల గోపాలురు మూగుదురు. అందు నిందు నెం [illegible]హాస్యమునకు వీలు లేదు. గంగున కేమి పట్టినది. అతఁ [illegible] రావలయును!

[illegible]విచారణతో నెల, రెండు నెలలు గడచెను. నిరంకు [illegible] మనసులో నొక తీవ్రతకలిగెను. తక్కినవిద్య లె [illegible] తక్కుపాధి దేవతాధి దేవతాకమయిన యాప్రేటు [illegible]వలయును. అది సుక్షత్రియులు నేర్వరానిదని గంగు [illegible] నేర్పినచోఁదప్పేమి? ప్రయోగించినచో దప్పుగాదని [illegible]చున్న నిరంకుశుని మనస్సుయొక్క వేఱొక [illegible]ఁ బ్రయోగించవలయునన్న యభిలాష లేకపోలేదు. [illegible]ఁ బ్రయోగించవలయునో ఎందుకుఁ బ్రయోగించ [illegible] లీలగా మనసులోఁ దారాడుచునే యుండెను.

ఆ మంత్రమునకుఁ బురశ్చరణ చేయవలయునట. దాని [illegible]
మములేవో తనకుఁ దెలియవు. అధికారికముగా గం[illegible]
రావలసినదని వార్తపెట్టినచో నతఁడవమానితుఁడై త[illegible]
రహస్యమును జెప్పఁడు. రాక తప్పదు కావున వచ్చు[illegible]
మఱి యీసమస్యాపరిష్కారమెట్లో తెలియుటలేదు. ఆనా[illegible]
శుక్లాష్టమి. చంద్రుఁడు మూఁడవజామున నస్తమించు[illegible]
అప్పటికి రేయి జామున్నర మిగులును. తానాచీకటిలో [illegible]
టరిగా లేచి గంగునకై పోవలయును. అపు డతఁడు [illegible]
నిద్రలో నుండును. పిలిచినచో బొరుగింటివారికిఁ దెలియ[illegible]
అంత నడికిరేయి తా నేగినచో గంగుభార్య యేమనుకొను[illegible]
ఆమె యెడదలో నూఱక సందేహములను రేకెత్తిం[illegible]
యుగును. గంగు తన్నుఁగూర్చి యేమనుకొనును. తాను [illegible]
మనసుఁవాడనుకొనును. అతని దృష్టిలోఁ దాను బలుచ[illegible]
పోవును.

అష్టమిగడచెను. నవమి గడచెను. ఏకాదశి వచ్చె[illegible]
అప్పటికి నాల్గు క్రోశముల దూరమునందున్న [illegible]
గ్రామమునుండి యొక బ్రాహ్మణుఁడు ప్రతి యేకాదశి[illegible]
తన వద్దకువచ్చి నెలసరి పంచాంగము చెప్పి పోవుచుం[illegible]
ఆనాఁడతఁడు వచ్చెను. వచ్చి పలువిషయములు చెప్ప[illegible]
'వచ్చెడి పూర్ణిమనాఁడు చంద్రగ్రహణ మున్న' దనెను. [illegible]
యీనాఁడుగదా "అయ్యా! గ్రహణ సమయమందు స్నా[illegible]
చేసి మంత్రోపదేశము పొందినను మంత్ర పురశ్చర[illegible]
చేసినను మిక్కిలి ఫలదాయి. మన దేశమున వందలే[illegible]
క్రిందటివఱకు నాగ్నేయాది మహాస్త్రము లుండెడివి. [illegible]

[illegible]లు వానినుపాసించెడివారు. యుద్ధములలో వానిని
[illegible]త్రువులమీాఁదఁ బ్రయోగించెడివారు. మహా భారత
[illegible]తో నామంత్రములన్నియు వెనుకఁబట్టెను. దేశము
[illegible]న శస్త్రవిద్యయే మిగిలెను. గాని యస్త్రవిద్యలు
[illegible]లేదు. మహా భారతయుద్ధము జరిగిన తరువాత వంద
[illegible]బది యేండ్లు జరిగినను దేశమింకను గోలుకొనలేదు.
[illegible]రావణ యుద్ధము జరిగిన తరువాత మఱలనంతటి
[illegible] జరుగలేదని పౌరాణికులు చెప్పుచున్నారు. ఒక
[illegible]ద్ధము జరుగుటయనఁగా నొక ప్రళయము వచ్చుట.
[illegible]ద్ధము ద్వాపరాంతమున జరిగినది. కృతా త్రేతా
[illegible] కలియుగములు నాల్గును గలిసినచో మహాయుగము
[illegible] మహాయుగాంతమున నొక గొప్ప ప్రళయము జరుగును.
[illegible] యుగ యుగాంతముననను బ్రళయములు జరుగు చుం
[illegible] త్రేతాంతమున జరిగిన ప్రళయము రామ రావణ
[illegible]. ద్వాపరాంతమున జరిగినది కురుపాండవ యుద్ధము
[illegible]గాంతమున జరిగినది దేవాసుర యుద్ధము. ఆ కురు
[illegible] యుద్ధంలోఁ బదునెనిమి దక్షౌహిణుల సైన్యము
[illegible]యెనుననఁగా నెంతమంది జనము. నెన్ని గుఱ్ఱములు,
[illegible]యేనుగులు నెంత ధనము నష్టమో! ఎన్ని వస్తువులు,
[illegible]సంపద! దేశ దేశములయందలి సైనికులా యుద్ధమునకు
[illegible]రాయెను. మన యాంధ్రులెంతమంది యా యుద్ధమున
[illegible]రో తెలియదు. కొద్దిమంది తిరిగి వచ్చినవారు
[illegible] మాయూరిలో నొక మహావృద్ధుఁ డున్నాఁడు. అతఁ
[illegible]కథలు సెప్పుచుండును. జనము చెవులుకోసికొని విను

చుందురు. తమరు సుక్షత్రియులు. తమరి కేదయిన
మంత్రమున్నచో నానాఁడు పురశ్చరణము చేసినచో
సారవంతమగును." అని చెప్పి నిరంకుశుఁడిచ్చిన గో
మును బియ్యమును గూరలును దీసికొని యా బ్రాహ్మ
వెడలిపోయెను.

ఆనాఁడు ప్రొద్దు గ్రుంకెను. వెన్నెలలు వచ్చె
సంజ వెన్నెలలో గోవత్సముల 'యంభా' రవములు
మధురముగా వినిపించుచుండెను. తనకు భోజనము
య్యైనది. మనస్సవ్యవస్థితముగానున్నది. భోజనము చేయ
మనిపించలేదు. వంటవాఁడు ప్రతీక్షించుచుండెను. తన కొ
రెండుసార్లు కనిపించి పోయెను. వంటయైనది భోజనము
రండని వాఁడు నోటితో ననరాదు. వాఁడు ద్వారమున
నిలుచుండి నిరంకుశునివంకఁ జూచును. దాని తాత్పర్య
వంటయైనదని తాను చెప్పుట. వంటవాఁడదివఱకే రె
సార్లు ద్వారమునందు నిలుచుండి యాగుర్తు నభినయించె
నిరంకుశున కొక్కటే దిగులు. గ్రహణమింక నాల్గుదిన
లలోనున్నది. ఆనాఁటికా మంత్రోపదేశము జరుగవలయు
గ్రహణము రాత్రి మూఁడవజామునఁ బట్టునని బ్రా
ణుఁడు వెడలిపోవునపుడు తా నడుగగా నతఁడు చెప్పె
సంపూర్ణ గ్రహణము. ఆ సమయమున వంతయుఁ జీ
చీకటి. గంగా రాత్రి తన యింటికి వచ్చుటయో తానచ్చ
బోవుటయో జరుగవలయును. అది యెట్లు జరుగును! ని
శునకుఁ దెల్లవాఱలేదు. కాని తెల్లవాఱినది. తాను
రాచఠీవిని వదలుకొనవలయును. నలుగురు నేమనుకొంద

న్న సంకోచమును బరిత్యజించ వలయును. ఇంతలో
యూహవచ్చినది. అచ్చట నీతిని గ్రామములోఁగాని
తి తనప్రజలలోఁగాని పరిశీలించగాఁ దానును గంగును
లన్నట్లు వారనుకొనుచున్నట్లు వారి కదలికలలో
వ్యలలో వారి చూపులలోఁ జూడగట్టెను. వారి యెద
నున్న యీ మైత్రియన్న భావమునకుఁ దాను వాని
బోయినచోఁ బ్రాచుర్యము కలుగును. నష్టమేమియు

ద్వాదశినాఁడు సంధ్యాకాలమునఁ దానొక రాజ
వెంటఁదీసికొని గంగు పల్లెటూరికిఁ బోయెను. గంగు
నిఁ జూచి నివ్వెఱపోయెను. ఇది రహస్యాగమనము
బాహిరముగా నున్నది. గంగునకొక యూహ తోఁ
ఇది కాలంజరీ మంత్రోపదేశమునకు యోగ్యమయిన
ము. గురునిర్దేశము చేసినట్లగును. కాని గంగు మన
నొక ద్వైధీభావముకలదు. ఈ మ్లేచ్ఛదేశ మంత్రమును
మైన రాజపుత్రున కుపదేశించుటయా! ఆ మంత్ర
ధమ వర్ణములలో వ్యాప్తికలిగిన కలుగవచ్చును.
వర్ణములకుఁ జెందిన జనులలో నీమంత్రముల నిషే
జరుగుట, కలి ప్రవేశించిన లక్షణము. ఆ మంత్ర మీ
చెప్పవలసిన యవసరమేమి? కడచిన నాలుగేండ్లుగాఁ
విద్య నేర్చుకొనుటకుఁ దనవద్ద కెవ్వఁడును వచ్చుటలేదు.
తానావిద్యను మానివేసితి ననఁగా శిష్యులు
మానివేసిరి. మఱికొన్నాళ్ళకు శిష్యులుగా నెవరో
చ్చును. వారికది నేర్పవచ్చును. వారు సైన్యములలోఁ

జేరవచ్చును. వారు సామాన్యయుద్ధములలోఁ బరులమీ
ప్రయోగింతురు. ఇచట నట్లుకాదే. ఈయన యీవిద్య
కొనుట కింత పట్టుదల యెందుకుఁ జూపుచున్నాఁడు ని
ప్రబలమయిన విరోధి యెవఁడయినఁ గలఁడా? ఇతఁడు
ఖడ్గ విద్యా విశారదుఁడు. రెన్నాళ్ళతనితో ఖడ్గవిద్యా
సము చేయుటచేతఁ దెలిసినది. మొదటిసారికంటె
సారి తనవిద్యా ప్రదర్శనము ప్రచండముగాఁ జేసిన
అతని కత్తి దెబ్బలకుఁ దాను గొంచెము గడ్డుగా
కొనవలసి వచ్చెను. ఇంతటి యోధుఁడు మఱియొకఁ డె
యుండవలయును. అతఁడు నింతటి విద్యావంతుఁడై
వలయును. అతఁడును నిస్సంశయముగా రాజవంశీయ
యుండవలయును. ఈ తుచ్ఛమైన విద్యనుపయోగించి
రాజవంశీయు నితఁడు సంహరించినచోఁ దన
వచ్చునో? ఆతలివాఁడు రాజ వంశీయుఁడయినచో
మ్లేచ్ఛవిద్యకు లొంగవలసిన యవసరములేదు. అతఁడు
నాది సంస్కారములు పొందియుండును. వైదిక మంత్ర
సనాపరుండయి యుండును. తనకొడుకు శూద్రుఁడు.
చేత వట్టి రామనామము చేయించెను. దానిముందే
తుచ్ఛమంత్రము నిలువలేదు. వైదికమార్గమున
పాసనా పరులయిన వారిముందఱ నిది యే మాత్రము
వదు. కాని తాను తనకొడుకుమీఁదఁ బ్రయోగించి
నది 'బగల', 'కాలంజరి' కాదు ఈ కాలంజరిని మఱె
యుపదేశించుమని కులకనంది యాజ్ఞ. ఆ జయద్ర
చెప్పఁగా విని యూరకుండనైన లేదు. 'అల్లో' యని

మానలేదు. ఆ జయద్రథుఁడు ప్రచండుఁడు. అతఁడు
మీఁద జేయి వేయించి గురువుపేరు చెప్పుచుఁ
చేయించినాఁడు: బగల కంటెఁ గాలంజరి భయంకర
విద్యయా! ఆ విద్యలలో దేనికే శక్తియున్నదో తానెప్పు
విచారించలేదు. నేర్చుకొనెను. వచ్చెను. వాని ప్రసక్తి
పట్టించికొనలేదు. తను దన శిష్యులకెవ్వరికి నీవిద్య
చెప్పలేదు. తన కొడుకులకే చెప్పలేదు. ఈ నిరంకుశు
'బగల' విద్యా ప్రస్తావన తానెందుకుఁ జేసెను? అతని
విద్యా ప్రావీణ్యము చూచెను. అంతకమించి ప్రావీణ్య
ను? ఆ విద్యయే శరీరముయొక్క యధికలాఘవము.
ఘనము, నవయువచాలన నైపుణ్యము మొదలయిన
నధికముగా భాసించవచ్చును. ఈ నిరంకుశుఁడేదో
తో చెప్పుమని బలవంతముచేయఁగా దనకు మ్లేచ్ఛ
యందుఁగల ద్వేషముచేత వారి విద్య యందుఁగల
ముచేత దానినిఁగూర్చి ప్రస్తావించెను. అది
వచ్చి కుత్తుకకుఁ బట్టికొన్నది. మఱియు నీ సమ
ందే జయద్రథుఁడు వచ్చుటయేమి? ఈ యాజ్ఞ భా
యేమి? ఆ జయద్రథుఁడు చెప్పినమాటలన్నియు నిజ
! అతఁడు నిస్సందేహముగాఁ గులకనంది శిష్యుఁడు
ంది యాజ్ఞ యిచ్చుటయు నిజమే. అతఁడిరావతి
లమునఁ దాను ధరించిన నడుమునకుఁ గట్టికొనెను
ప్రాతది తెచ్చి నాకు గుర్తు చూపించెను. నా కామెను
యుండెను. ఆయిరావతి ముద్ర నామీఁద నెంత
! నా తల్లిమీఁదకంటె నామెమీఁదనే నాకెక్కువ

యనురాగమైనట్లున్నదే. ఔను, నాలుగేండ్లా దేశము
నే నే నాఁడు చచ్చినను జావవచ్చును. ఆమెకు నాయం
గల ప్రేమచేత బ్రదికియున్నాను. ఈ సంగతి నా యొ
మీఁద నంతగా నత్తికొని యున్నది. ఇరావతిమీఁదఁ బ్రే
యున్నది. కులకనందిమీఁద లేదు. పరిస్థితులనుఁబట్టి య
వతియొక్క మాట యొత్తిడిచేత నాకతఁడు కొన్ని ప్రయో
ములు నేర్పినాఁడు, కాని బుద్ధిపూర్వకముగా నేర్పలే
అతని యాజ్ఞ నేనెందుకు నెఱవేర్చవలయును! ఈ యాజ్ఞ
వేర్పవలయునని యిరావతి కూడఁ జెప్పినదిగదా! ఆమే
దుస్తులలోని యొక భాగమును బంపించెను. నేను గత్తి
వాఁడను. కత్తి వాదఱిమీఁదఁ జేయివేసి ప్రతినచేసి
హించక పోవుట కత్తివిద్యకు సిగ్గుచేటు. ఆ ప్రయో
నీయనకే యేల చెప్పవలయును? పరిస్థితులన్నియు ని
చెప్పినఁగాని ప్రతిజ్ఞానిర్వహణము జరుగనట్లున్నవి. నాకో
జ్ఞాపకము వచ్చుచున్నది ప్రతిజ్ఞ చేసినప్పు డీ స్ఫురణ
కాలంజరీ విద్య పరున కుపదేశించిన తరువాత నల్ప
ములో నుపదేష్ట కేదియో యాపదవచ్చునని కులక
నాతో నన్నాఁడు. ఆమాట విచిత్రముగా నిపుడు స్ఫు
నున్నది. ఇంచు మించుగా వందయేండ్ల క్రిందటిమాట.
యిప్పుడు స్ఫురణకు వచ్చుటయేమి? అంతయు విచిత్రమ
నున్నది. కులకనంది నా కుపదేశించిననాఁడు. అతని
యాపదవచ్చినది! సుగానోరి తండ్రితోఁ గలహించి
పోయెనని జయద్రథుఁడు చెప్పెను. అదియా యతనికి వ
యాపద? నాకొడుకులు కలహించక పోయినను నన్ను

నారు. నాకట్టి యాపదవచ్చుటకు వీలులేదు. ఆపద
న్నారుగాని యిట్టి యాపదయని నిర్ణయములేదే.
కమున్న దాని స్వరూప మెవ్వరికిఁ దెలియును!
గంగు నివ్వెఱ పోవుటయు నూఱకే తన్నుఁజూచుచు
చుండుటయు నేదియో యాలోచించు చుండుటయు నర
పిట్లు జరిగెను. నిరంకుశుఁడు చివఱ కిట్లనెను.
గంగూ! నీతో నేను మాట్లాడవలయును. మన
మేకాంతముగా నొక చోటికిఁ బోవలయును. నీకే
బనియున్నదా! రాగల్గుదువా? వచ్చుట కేమయిన
ంతర మున్నదా" నివ్వెఱనుండి వెలికివచ్చి గంగు
చించి సమాధానము చెప్పుటకు మనసులో వెసులు
లేక 'నాకేమియు నభ్యంతరము లేదు. తమరి యాజ్ఞ
వచ్చుచున్నాను' అని నిలుచున్నవాఁడు నిలుచు
బయలుదేరెను. అప్పటికి వెన్నెలలు వచ్చెను ప్రాగ్ది
మున రెండు బాఱలమేర మొలకియుండియు లేనట్లు
ను చంద్రుఁడు లేఁత దెలిమబ్బు దొలఁగిపోగాఁ దెలి
క జల్లించెను. వెన్నెలకాయును ఎండలు కాయును.
విసరును. సృష్టిలో నివి సామాన్య లక్షణములు
చునే యుండును. విసరుచునే యుండును. మనమనస్సు
మీఁద నుండనపుడు వాని కాయుటలోని, వాని విసరుట
తళుకు స్ఫురించును. అవి కాయుచునుండఁ గాలి విస
నుండగాఁ నొక కాలైక దేశమున మనశ్రద్ధ వాని
వ్యాపించును. అప్పటి వాని సొగసు వేఱు. ఈ శ్రద్ధ
చిన కాలైక దేశమునకు దత్కాలమునందే మబ్బ

తొలఁగినతనమునకు సంయోగము కలిగిన వేళయైనచో
రమ్యత యెడఁద లోఁతులకుఁ దగులును. నిరంకుశు
యొక్క నిర్వాణమును దత్కాలము నందనుభవించెను.

నిరంకుశుఁడు తనవెంట వచ్చిన భటునితోఁ
ప్రొద్దుపోయి వత్తుననియుఁ దనకై ప్రతీక్షించ వలదని
జెప్పి వానినిఁ బంపించెను. వాఁడు తన చేతిలోని ఖడ్గము
నిరంకుశున కందీయఁ బోయెను. నిరంకుశుఁడు ఖడ్గము
నవసరము లేదనెను. గంగు 'కాదు కాదు ఖడ్గముతో న
ముండవచ్చును. అర్ధరాత్రమునందు దిరిగి యింటికిఁ
వేళ నేమి యెదురువచ్చునో యెవరికిఁ దెలియును. ఖ
దగ్గఱనుండుటయే మంచి' దనెను. నిరంకుశుఁడు 'నేనునిన్
చోటికిఁ దీసికొని పోవుచున్నాను. అచ్చటి నుండి నీవు నా
రిగనే తిరిగిరావలయును. నీవద్ద ఖడ్గము లేదుగదా'
నవ్వెను. గంగు 'నేను రాజపురుషుఁడనుగాను. రాజవంశీ
డనుగాను. నా బ్రదుకెట్లయిన నేమి? ఐనను భటు
మాఱు నేను దమ ఖడ్గమును మోసికొని వచ్చెదను'
భటునివద్దనుండి ఖడ్గమును దానుతీసికొని నిరంకుశుని
నడచుచుండెను. నిరంకుశుఁడు ఖడ్గము తనచేతికిమ్మని
మూఁడుసార్లు బలవంతము చేసెను. గంగీయలేదు.

అచటికి నొక క్రోశములోపు దూరమున నొక
తటాకమున్నది. అది త్రవ్వినది కాదు. నీటి వాలును
యడ్డ కట్టవేసి దానిక్రింద సాగు సాగించెడిది. సాగు జ
మేర నాల్గయిదు పల్లెలుగలవు. ఈతటాకము నెగువభాగ
నీరు వాగుగాఁ దటాకము లోనికివచ్చు ప్రదేశములయ

మ్యముగాఁ బల్లెలుండవు. అంతయు నడవిగా నుండును.
కయ్యలు కోసియుండును. నిరంకుశుఁడు గంగు నచ్చ
కొనిపోయెను. అది పెద్ద యడవియుఁగాదు; కాకను
అందందు వల్మీకములు పెరిగియుండెను. చిన్న
లు-ఎండిన తుంగప్రదేశములును గ్రీష్మకాలము వర్ష
కాకపోవుటచేత రాత్రులు చల్లఁబడినను, బవళ్లెండ
చేతఁ గొంతమేర గరికయెండి కాళ్లలో గ్రుచ్చుకొను
. పాదరక్షలుగన నిరంకుశునకా బాధలేదు. వాకిటిలో
వాకిటిలోనుండి బయల్దేరివచ్చిన గంగునకా బాధ
చుండెను. అతఁడింటినుండి కదలెడివాఁడు కాఁడు.
లలో దిరిగెడి వానికివి లెక్కయుండవు. కత్తియుద్ధము
వానికి యుద్ధముచేయు సమయమునందుఁ బాదములకు
కట్టుకొనెడు చెప్పులు యుద్ధవేష యోగకములు. ఆ
మునకు పట్టి సమయములకు సంబంధము లేదు. కాని
గరిక ముళ్లే చల్లఁబడిన తరువాత గొంచెము కొంచె
మెత్తఁబడుచుండెను. ఇంతదవ్వు నిద్దఱుమాటాడకుండఁ
నడచిరి. ఒక సమగ్రప్రదేశము చూచి కూర్చుండుట
ట్టు మెత్తగా నుండునని భావించి నిరంకుశుఁడచట
ర్చుండదమా యనెను. అని కూర్చుండెను. గంగు నిలఁ
చే యుండెను. నిరంకుశుఁడతనిని బలవంతపెట్టెను.
కూర్చుండక పోయినచో నిరంకుశుఁడు తానేవచ్చి
ని కూర్చుండఁ బెట్టునా యన్నట్లుండి గంగు కూర్చుం
కత్తియుద్ధము చేసెడు వేళఁ దత్ప్రస్తావన జరిగెడు వేళ
కాయన రాజవంశీయుఁడనిపించలేదు. రెండుసార్లు

వెళ్లెనురెండుసార్లు యుద్ధముచేసెను. ఆసమయములయంది
ఖడ్గవీరులు. గంగుకా భేదము తెలియలేదు ఈపరిస్థితి తద
మయినది. గంగున కతఁడు రాజవంశీయుడుగా భాసింప నా
భించెను. తాను వినయ మవలంబించవలయును. అవల
చుటకాదు. వినయము సహజముగా నతని గుండెలో
తలుముకొని వచ్చుచుండెను. గంగునకుఁ గూర్చుండి
ముండ్లమీఁదఁ గూర్చున్నట్లుండెను. నిరంకుశుఁ డిట్ల
'అదియేదో కూపపిశాచ విద్యయంటివి. దానిని గుఱించి
వలయుననియున్నది. అందుకనియే నిన్నుఁ దీసికొనివచ్చి
నిరంకుశుఁ డీమాట యనినంతనే గంగున కాలోచనా
పోయినది. అతని కిట్లువచ్చుటయుఁ గూర్చుండుటయుఁ ప్ర
గించుటయు నలవాటులో లేనివి. విశ్రాంతి కలవారు ధ
తులు నధికారులు వాహ్యాళి పోదురు. ఇది వాహ్యాళి
నున్నది. వాహ్యాళియున్న యూహయు గంగునకు లే
ఇద్దఱు స్నేహితులు పనియుఁ బాటయులేక పల్లెకం
దూరముపోయి యచటఁ గూర్చుండి ముచ్చటించు కొ
యన్న విషయ మతని కనుభవములో లేనిది. గంగున కచ
నుండి యెంత పెండలకడ నింటికిఁ బోయిన నంత ప్రా
తేలిక యిచ్చునట్లుండెను. అందుచేత నతనికి నూహా
పోయినది. అతఁడిట్లనెను. 'అయ్యా! తమరికూఱక వినవల
ననియున్నదా? నేర్చికొనవలయునని యున్నదా! నేర్చి
వలయునని యున్నచో దానికంటెఁ బెద్దవిద్య యొకటి కల
మీతోఁ దొలుత నేను మనవిచేసిన విద్య దీనికంటె న
మయినది. నాకొడుకుచేత రామ నామము చేయించిన

నది వ్యర్థమయినదని మనవి చేసితినిగదా!
నేర్చుకొందమన్నచో నేనింకొక విద్య నేర్చెదను.
త్రి నేను బరీక్షించలేనుగాని తొలుతటి దానికంటె
మైనదని నాకు గట్టియూహ యేర్పడినది. ఏల
నా గురువు 'దీనిని నీవింకొకనికి జెప్పితీరవలయును.
దాని వరుస చెడరాదు.' అని నాకాజ్ఞయిచ్చుట
మహాశక్తిమంతమయిన విద్యయని నేననుకొను
దానిని మీకు నేర్పెదను. అది నేర్చుకొనుటకు
వేళ కావలయును.' అనఁగా నిరంకుశుఁడు నేఁడు
రేపు నెల్లుండిలేదు. ఆ మరునాఁడు పూర్ణిమ ఆ
చంద్రగ్రహణమున్నది. రాత్రిమూఁడవజాము గ్రహ
ట్టును. సంపూర్ణ గ్రహణము. నాకది నేర్పుమనెను.

గంగునకు మనస్సులో నేదియో తళుక్కుమనెను.
మనెను. అతఁడాశ్చర్యపోయి యిట్లనెను. 'ఔను
! ఆగ్రహణమునకు మూనాళ్లకుఁ బూర్వము రాత్రి
జాములవేళ స్నానముచేసి దీక్షపుచ్చికొనవలయును.
నాళ్లొక నియమముతో నుండవలయును. గ్రహణము
త్రము పుచ్చికొనవలయును' అనెను. నిరంకుశుఁడు
చటనే రాత్రి రెండుజాములవఱకు నుందము. దూర
చెఱువులో నీళ్లున్నవి. స్నానముచేసి వచ్చెదను.
లేవియో నీవు చెప్పుము.' నేనీ మూనాళ్ళు వాని
చెదను. పూర్ణిమనాఁడు రాత్రి రెండుజాములవేళ నే
త్తును. నీవును రమ్ము. మనము వచ్చిన తరువాతనే

గ్రహణము పట్టును. ఆసమయమునందు నీవు నా కామ
మును చెప్పుదువుగాని.

గంగునకు మనస్సులో మఱల రెండు చీలికలు బయ
దేరును. నోటిదాక వచ్చుచున్నది. 'ఇది తుచ్ఛవిద్య.
త్రియ వంశీయులకు యోగ్యమయినది కాదు. దీనివలన
యాపదలు వచ్చునో తెలియదు' అని. 'కాని యీమా
నోటినుండి రాలేదు. కాని తన మనస్సు తొంబది సంవ
ములకు వెనుకకుఁ బోయెను. తానావిద్య వలద నెను.
నంది నేర్చికొమ్మని బలవంత పెట్టెను. ఆవిద్య నేర్వని
ఏ దేశములో బ్రతుకలేవని చెప్పెను. అదినేర్చిన
కెదురులేదనెను. నేను నీకీ విద్య చెప్పితినని క్రమక్రమ
నందఱకుఁ దెలియును. నీ వంక దేఱిచూచెడి వాఁ
డనెను. తన యనుభవముకూడ నట్టిదే. ఆకొండ దేశమ
కులకనంది పల్లెకుఁ జాలదవ్వున నొక కొండప్రక్క నొక
యున్నది. ఆ రాత్రిపూట కులకనంది తన్నచట స్నా
చేయించెను. కూర్చుండఁబెట్టి కొన్నిమాటలు చెప్
వాని నామూన్నాళ్ళు జపించుచుండ వలయునని చె
నీవు నావెంట రాఁగూడదు. నేను వెళ్ళిన తరువాత జా
వుండి నీవింటికి రావలయును. నీ వింటికిఁ దిరిగివచ్చి
నీవు బ్రదికియున్నట్లే. తరువాత మూన్నాళ్ళు భయము
ఆ రాత్రికి మంత్రము నేర్పెదను ఆ మంత్రము నేర్చిన
వాత దానికి యోగ్యమైన కత్తి మలుపులును బ్రయో
లును బాద చంక్రమణమును నేర్పెదనని చెప్పినాడు.
స్నానము చేసెను. అతఁడు నాల్గక్షరములతోఁడి యొక

. కులకనంది వెడలిపోయెను. తానామాట యనుచు
చ్చుటనే కూర్చుండెను. తానుఁ బయలుదేరఁబోవు
జాంద్రుఁడ స్తమించుచుండెను. తడిగుడ్డలతోఁ దాను
దేరెను. ఆదేశమునందు, బవలెంత వేడియో రేల
చలివాఁడి. వారు ధరించెడు దుస్తులు వంద మడుతలు
డ్డలు. పవళ్లయందలి యెండ నెంత పరిహరించునో
యందవియు నంతయుక్క పోసి చంపును. కొంత
పును. కాని యవి తడిగుడ్డలైనచో శీతమండములలో
ఆ గుడ్డలతోఁ దానా రాత్రి పడిన యమబాధ తన
జ్ఞాపకమునకు వచ్చెను. అతఁడు కత్తి చేతఁబుచ్చి
యింటికిఁ దిరిగివచ్చుచుండెను. అది యెలుఁగుబం
దేశముకాదు. సివంగులుండెడు దేశముకాదు. పాముల
సమృద్ధిగాఁ గలవు. ఆదారి తనకుఁ బరిచితమయినను
కానట్లేయుండెను. వెళ్లునప్పుడు దారిలో వల్మీ
లేవు. తిరిగి వచ్చునపుడన్నియు వల్మీకములే. పుట్ట
నుండి పాములు పడగలూపి తనమీఁదికి వచ్చుచుండెను.
లోఁ గొన్ని ప్రత్యక్షముగాఁ దనమీఁదికి దూకెను.
కత్తితో వాని పడగలయందు నడిమికి ఖండించెను.
తఁ గొన్ని సివంగులు కొన్ని యెలుగుబంట్లు తన
వచ్చెను. వానిని గూడఁ దాను జంపెను. అవి
నుండి వచ్చినవో తనకుఁ దెలియదు. మఱునాఁడు
వానిశవము లచ్చటనున్న వేమో చూడవలయు నను
. తరువాత రెన్నాళ్లు తాను గదలుటకు వీలులేదు.
లోఁ గూర్చుండి నిద్రాహారములు మాని యా యక్షర

ములే యుచ్చరించుచుండవలయును. కదలఁగూడదు. …
డవనాటి రాత్రి కులకనందియు దాను నచ్చోటికిఁ బో…
ఆ రాత్రి పూటఁ దనకు సర్పముల కళేబరములు కాని, సి…
లయు భల్లూకములయు కళేబరములుకాని కనిపించ…
ఏమో గ్రద్దలు తినవచ్చును. నక్కలు లాగికొని పోవ…
తాను కులకనంది నడుగలేదు. గం గిట్లనుకొనెను. …
మహా ఖడ్గవిద్యా నిపుణుఁడు. పడగవిప్పి పాములను …
నడుముగా ఖండించ గలఁడు. సివంగులను భల్లూకమ…
సంహరించఁ గలఁడు.

గంగు నిరంకుశుని స్నానము చేసి రమ్మనెను. …
స్నానము చేసి వచ్చెను. ఆనాల్గక్షరము లతనికిఁ జె…
దాని నియమములన్నియుఁ జెప్పెను. 'నేను వె…
చున్నాను మీరు చంద్రాస్తమయమైన తరువాత నీతడి…
తోడనే యింటికిఁ బోవలయును. మూన్నాళ్ళు నిద్ర…
ములు పనికిరావు. ఆయక్షరములే యనుచుండ వల…
పూర్ణిమనాఁడు రాత్రి రెండుజాముల వేళను నేని…
వత్తును. మీరుకూడ రావలయును. రాత్రి రెండుజామ…
తరువాత నేఁడు చీకటిలో మీరింటికిఁ దిరిగిపోవువేళ …
మీకుఁ గత్తివిద్యలోఁగల నైపుణ్యమంతయు జ్ఞాపకమ…
కొనవలయును.

౬

శ్రీముఖ విజయసింహ నాగార్జునులు మువ్వురికి వివా
…నవి. శ్రీముఖుఁడు యువరాజు. రేపు రాజు కాఁ
…వాఁడు. అందుచేత నతనికి రాజ్యము చేయురాజు తన
…నిచ్చును. కాని విజయసింహుఁడును నాగార్జునుఁడును
…త్తులో రాజులు కారు. వారికి రాజ్యముచేయు రాజులు
… కూతులనీయరు. కాని రాజకుమారులు కనుక రాజ్యము
…రాజునకు దగ్గఱివారి కూతులనిచ్చి పెండ్లి చేయుదురు.
…సింహున కట్టి సంబంధమే వచ్చినది. నాగార్జునుని
… మఱియొక రీతిగానయ్యెను. నాగార్జునుఁడు చిన్నప్పటి
… కొంత యథేచ్ఛముగాఁ బెరిగినవాఁడు. కృష్ణ కుడి
… రాజధానికి దిగువనున్న పల్లెటూళ్ళలోఁ గొన్ని యూ
… కలిపి రాజవంశీయుఁ డొకఁడు పాలకుఁడుగా నుండును.
…క చిన్నకోట కట్టి దానిలో నుండును. ఆయన పేరు
…ఁడు. ఆయన రాజధానికిఁ బూర్వము మిక్కిలిగా
…కలు చేసెడివాఁడు. రోమపాదుని భార్యయు నతఁడును
… బంధువులు. విక్రముని తల్లియు రోమపాదుని యత్త
… వ్రేలువిడిచిన మేనత్త మేనమామ బిడ్డలో, యేదో?
…చేత విక్రముఁడు రాజధానికిఁ బూర్వము తఱచుగా
…కలదు. నాగార్జునుఁడు తల్లివద్దనే చిన్నతనమున
…వ తిరుగుచు విక్రమునకు నతనికిఁ బరిచయ ప్రేమము
…వయ్యెను. నాగార్జునుఁడు తఱచుగా విక్రముని యింటికిఁ

బోవుటయు నచటనే యెక్కువ దినము లుండుటయు
చుండెడిది. విక్రమునకు సంతానములేదు. అతఁడు తన
బంధువయిన యొక క్షత్రియుని కుమార్తెను దనయిం
నుంచికొని పెంచుచుండెను. ఆక్షత్రియుఁడు చాలపేదవా
కాని యా బాలిక సౌందర్యవతి. వివేకవతి. చూచి
రందఱు నీమె పట్టమహిషి యగునని చెప్పుచు వచ్చిరి.
ముఁడా పిల్లకు సంగీత సాహిత్యములు నేర్పించెను. ఆమె
నీల. ఆమె వివేకము కొంత విలక్షణమైనది. ఏ మాట
నను దానికి వ్యతిరేకముగాఁ జెప్పును. దానిని హాస్యర
లోనికి దించును. ఎంత మనస్ఫూర్తిగా గాఢముగా
విశ్వసించిన దానినయిన నీవు చెప్పుము. ఆమె యామా
విఱిచి వృథాభిమాన పూరితముగాఁ జెప్పఁబడిన ద
నిరూపించును. శ్రోతలకు హాస్యరసము కలుగును.
వానికిఁ గోపము వచ్చును. చెప్పినవాని భావమును శ్రో
మన్నించుటకు వీలులేకుండ నుండును. విక్రమునకామె
పునఁబుట్టిన బిడ్డకాదు. వర్ణముచేత క్షత్రియురాలయినను
ంకుల బిడ్డ కాకపోవుటచేత నామె యంతిపురమ
సూర్యంపశ్యగాఁ బెంపఁబడలేదు. ఆమె తండ్రి
కొంచెము భూమికలదు. ఆమె తల్లియుఁ దండ్రియుఁ
సామాన్య కృషికులవలెఁ బొలములలోనికిఁ బోయి పనిపా
చేసికొనుటయుఁ గలదు, ఆపిల్ల యంతఃపురములో నుం
యెట్లు! వయసు వచ్చిన తరువాత విక్రముఁడామెను
రాజవంశ మర్యాదానుగుణముగాఁ బ్రవర్తింపఁ జేయ
యునని యూహించెను. కాని సాధ్యముకాలేదు. ఆ

నామె యాడినది యాట పాడినది పాట. ఆ పెంపుడు
కామెమీఁదఁ జెప్పరానంత మమకారము. ఆ పాతిక
న్నొకరాజ్యమయినచో సర్వరాజ్య వ్యవహారమామె
నుండెడిది. విక్రముఁడామె చెప్పినట్లు చేసెడివాఁడు.
మాట పట్టి మమకారముకాదు. ఆమె వివేకమందుండె
ట్లుచేయుటయే యోగ్యముగాఁ గనిపించెడిది. కొన్ని
నము లిట్లు జరిగిన తరువాత నామె సహజముగనే నా
లో మంత్రిణియైనది.

ఈ వ్యవహార మటులుండఁగా నాయింటికి నాగార్జు
నాక పోకలు బహుళములై వారిద్దఱికిఁ బరిచయము
ది. ఆమెతోడి పరిచయము నాగార్జునునకొక విచిత్ర
సుఖాపాదకమయ్యెను. రాచయింట్లలోని బిగింపులు
మాటికిఁ గోటికిఁ గనిపించును. గనిపించదన్నదోఁ గని
న్న విషయము లేదు. అవ్యవహితమైన సాహచర్య
భుజములు భుజములు రాచికొని తిరుగుటయు, హేలా
సారములు. మధురమందహాస వికాసములు నంగుళ్యం
పునస్సుకుమార స్పర్శలుచే లాంచల మందపవన
తులకితలోచనచ్ఛవులు, హస్తప్రసారణావరోధములు,
మన తత్పరిహారములు, నేకకార్యప్రవర్తన కాలజనితా
నిరూపణోత్సాహములు, తత్కాల సర్వానుషంగిక
స్పర్శలు, పరస్పర స్వేదాపనయనవ్యగ్రహస్తస్పర్శసహన
ంతః కామభావనా దృఢీకరణములు, మొదలయిన
వారి పరిచయము. విక్రముఁడును దద్భార్యయు
నూర్చి యాలోచించకుండఁగనే వారిద్దఱి ప్రేమలు

ముడివడినవి. క్రమక్రమముగా నిది రాజధానిలోఁ దెలిసి [illegible]
అంతఃపుర వార్తయైనది. నాగార్జునుఁడామెను దక్క [illegible]
యొక ర్తను బెండ్లియాడననెను. రోమపాదుఁ డెట్టకేల కం [illegible]
రించెను. కొందఱు పండితులు గోష్ఠిలో నీ వివాహము [illegible]
మన్నించిరి. భగవంతుఁడైన కృష్ణునకు గల యష్ట భార్యల [illegible]
నీలయన్నయామె యుండెడిది. ఆమె గొల్లవారి పిల్ల. నా [illegible]
ర్జునుఁడు శ్రీకృష్ణునంతటివాఁడు. ఇట్టి మాటలుకూడ రో [illegible]
పాదుని చెవులఁబడినవి. ఆరాజు నవ్వి యూరకుండెను

పెండ్లి యయ్యెను. పెండ్లికూతురు ధాన్యకటకము [illegible]
వచ్చెను. వచ్చిన తరువాత నామెపని నీరు తెలఁగిన [illegible]
వలె నయ్యెను. పెంపుడు తండ్రి యింటిలో నామె గ్రా [illegible]
మంతయుఁ దిరిగెడిది. అతని పాలనము క్రిందనున్న య [illegible]
రూరు పోయెడిది. తీర్పులు చెప్పెడిది. ప్రజలను లాలించె [illegible]
కసరెడిది. అచట నామె మాట వేదవాక్యముగాఁ జెల్లె [illegible]
రాజధానికి వచ్చిన తరువాత బయటకుఁ బోవుటకు వీలులే [illegible]
పంజరములోని చిలుకయైనది. ఈ పరిస్థితి రెండుమూఁడే [illegible]
జరుగునప్పటి కామె మనస్సు నియమింపఁబడిన స్వేచ్ఛను [illegible]
యొక తిరుగుబాటు సంభవించినట్లు పరులకుఁ దెలియని యొ [illegible]
కోపభావ మలవఱచి కొనెను. నాగార్జునకే యామెతో [illegible]
తొలినాటి సుఖము కాదు. నాగార్జును నామె తిరస్కరిం [illegible]
చుండును. సమానమయిన భావనయు విహారమును బ్రస [illegible]
మును గల యొకనాటి చెలిమి, నేఁడవి యసమానములగు [illegible]
చేత నాగార్జునుని యాధిక్యమామె సహించలేకపోయె [illegible]
ఎదురు తిరిగెను. ఆ యెదురు తిరుగుట సహజమైనది. తొ [illegible]

[illegible] నదియొక హేలవగా భాసించినది. ఏడాది రెండేండ్లు
[illegible] ద్దఱి ప్రతిభలకు సంఘర్షణ జరిగెనని చెప్పవచ్చును.
[illegible] డు తన ప్రతిభాధిక్యముచేత నీల నానూత్న పరిస్థి
[illegible] కొదిగించి యామె నేలుటయా! నీల తన ప్రతిభాధి
[illegible] చేత నతనినిఁ దనకు వశునిగాఁ జేసికొనుటయా?
[illegible] యీ సంఘర్షణలో నీలది పై చేయి యైనది. కాని
[illegible] అంతఃపుర మర్యాదలకు లొంగియే యుండునది. ఆమె
[illegible] గోపురమునకు వచ్చినప్పుడు డంతఃపుర స్త్రీలలోఁ బరి
[illegible] లో నామె ప్రవర్తన విడ్డూరముగానే యుండెను.
[illegible] గడచినకొలది నామెలోను గొంతమార్పు వచ్చెను.
[illegible] ముకూడ నామెనుగూర్చి కొన్ని మర్యాదోల్లంఘ
[illegible] ముందుఁ బట్టించుకొనుట మానెను. ఆమె యంతియే,
[illegible] చేయఁగలమన్న భావము కలిగెను. నాగార్జునుని
[illegible] సిన గీత. మఱియు మితిమీఱిన యొక సందర్భమున
[illegible] నామెను మందలించును ఒకొకప్పుడామె యూరకుం
[illegible] కప్పు డెదిరించును.

నాగార్జునునకు నీలయందొక రహస్యమైన యాశ
[illegible]. ఆమె గొప్ప భాగ్యవంతురాలగుననియు రాజ
[illegible] మగుననియు విక్రమునియింటఁ బలుమాఱులు వినెను.
[illegible] విక్రముని యూళ్లను బాలించిన సంగతి తనకుఁ దెలి
[illegible] ఆమె రాజనీతివేత్రి. ప్రజాపాలన నిపుణురాలు. తన
[illegible] గొప్పవానిభార్య కాఁదగినది. ఒక మహారాజు భార్య
[illegible] రాజు వెనుకనుండి రాజ్యము నడపగల ప్రతిభ గలది

మొదలయిన భావములచేత నతని మనస్సులో నీల
మిక్కిలి గౌరవము కలదు. మఱియుఁ బైకనరాని
యాశ కలదు. ఆ యాశ పైకనరానిదేకాదు లోపలఁ
ననుకోరానిది. తాను రాజెట్లగును! ఆమె రాణి యెట్ల
అతఁ డప్పుడప్పుడిటు లూహించును. తన యన్న శ్రీము
రాజైనప్పుడు విజయసింహుఁడు సేనాపతి యగును.
సింహుఁడు మహావీరుఁడు. అతఁడు పరరాజ్యముల
దండెత్తి వానిని గెలువవచ్చును. శ్రీముఖుఁడు తన్నా
మునకు రాజుగా నియమింపవచ్చును. అప్పుడు నీల
దేహముగా రాణి యగును.

నీల చెదురుగా నంతిపురము వదలి తదితర రా
షుల గృహములకుఁ బోవుట గలదు. ఆ యధికారుల
లతో నామెకుఁ బరిచయము బాగుగాఁగలదు. అం
ములో నేదియైన నుత్సవము జరిగినపుడు రాజధా
మహోద్యోగుల భార్యలందఱు కోటలోనికి వత్తురు
యూరిలోని క్షత్రియాంగనలతో నంతఃపుర స్త్రీల కి
బరిచయము కలదు. అంతఃపురములోని స్త్రీ వారియిం
బోవుట యెప్పుడును లేదు. తొలినాళ్ళలో నీల వెళ్లెను.
దాసిచేత మందలింపించెను. ఒక యేడాది నీల మఱల
లేదు. తరువాత వెళ్లెను. రాణి యూరకుండెను. నీల
దఱచుగా వెళ్లదు. వెళ్లినప్పు డంతఃపురములో గు
కాని మందలించుటలు నడుపులోఁ బెట్టుటకుఁ బ్రయత్న
లేవు.

మఱియు నీల మేడకుఁ జిత్రవిచిత్రములైన వ్యక్తులు
చుందురు. ఆ వ్యక్తు లెందుకు వచ్చిరని యడుగుటకు
లేదు. ఈమె యచ్చటికిఁ బోలేదనుటయే చాలు.

దుస్సల నీల మేడకుఁ బలుసార్లు వచ్చుచుండుటయుఁ
చుండుటయు జరుగుచుండెను. దుస్సలయనఁగా జయ
తల్లి. తొలుత నీలయే యామెకు వార్త పంపించెను.
సారి యామె వచ్చినప్పుడు నీల యామెను మిక్కిలి
ంచెను. 'మా మామగారు చాల యన్యాయము
ఎవరినో పాంథులను ధర్మశాలలో విడిపించినట్లు
చిరి. మీ కుమారునకొక యుద్యోగ మీయరాదా?
క్షత్రవిద్యలో గొప్పవాఁడట. మావారు చెప్పుచుం
మావారికిని మీ కుమారునకును జెలిమియట. కాని
కుమారుఁడు మా వారితోఁ దనకుఁగల చెలిమి చాల
ముగా నుండవలెనని చెప్పెనట. ఎందుకో తెలియదు!
రాజోద్యోగుల కది యసూయాహేతువగునని చెప్పెనట.
మాట నిజమే. నేను మావారితోఁ జెప్పితిని. మహారాజు
పోయి యాయన కుద్యోగమిమ్మని మీరు చెప్పరాదా
మావారేమియుఁ బట్టించుకొనరు.'

ఈ మొదలయిన మాటలతో దుస్సలకు నీల మేడకు
లో వెనుకాడవలసిన యవసరము పట్టలేదు. ప్రతి
ప్రొద్దు గ్రుంకినంతనే నాగార్జునుఁ డెచ్చటికో
రాత్రి కొంచెము ప్రొద్దుపోయి వచ్చును. ఆసమయ
ందు దుస్సలవచ్చి నీల మేడలో నుండును. ఇద్దఱును
యములు మాటాడుచుందురు. నీలకు దుస్సల గొప్ప

పండితురాలని తెలిసెను ఆమెకుఁ దెలియని విషయము
రాజనీతి తెలియును మతము సంఘము ధర్మవిష
భారతదేశమందలి బహురాజ్యములలో పెక్కు
ములు దుస్సలకుఁ గరతలామలకముగా నుండెను. అ
తానే తెలివిగలదాన ననుకొన్న నీల దుస్సల ముందెం
బనికి రాక పోయెను. క్రమక్రమముగా నీలమీఁద దుస్స
కారము కలిగెను. దుస్సల యిట్లు చేయుమన్నచో
చేయును. ఆమె వలదన్నచోఁ జేయదు. నీలా దు
ప్రసంగము చేయుచున్నప్పుడు పరిచారికలు వచ్చుటకు
ననుజ్ఞ లేదు. దుస్సల కెన్ని విషయములు తెలియును.
వృద్ధురాలు. ఆమె వయసు తొంబదియేండ్లుండవచ్చు
కొంత నెఱిసెనుగాని దంతపటుత్వముకాని శరీర దా
కాని తగ్గలేదు. నీల యొకనాఁడడిగెను. 'ఏమమ్మా!
లలోఁ గొందఱు నూటయేఁబదియేండ్లు దాటినను బలిష్ఠ
ముండుట యెఱుఁగుదును; గాని స్త్రీలలో వందయేండ్ల
తరువాత నీవలెఁ బలిష్ఠమైన దేహముకలవారినిఁ జూడలే
దుస్సల యిట్లు చెప్పెను. "నా కొక్కఁడే కొడుకు.
వేఱ సంతానములేదు. నేనెక్కువ కనినదిలేదు. నాకు
బదవయేట నితఁడు పుట్టెను. తరువాతఁ బదునేడేండ్ల
భర్త మరణించెను సేనించుమించుగాఁ బుట్టినదాన
నట్లే యుంటిని. నా కాహారనియమము కలదు. మ
మము కలదు. పైగా మేము పేదవారము. ఇంత తిను
అజీర్ణము చేయునదిలేదు. అజీర్ణము సర్వవ్యాధులకు మూ
తగినవేళయందు క్షుత్తునకుఁ దగినంత యాహారము

మఱియేమియుఁ దినకుండుటవలన నేవ్యాధియుఁ
సామాన్యముగా నట్లు చేయరు. పండుగలని-పబ్బము
ఎక్కువ భుజింతురు. మఱియు రాజవంశములలో సురా
చేయుదురు. రాజవంశములలో నింకొక వ్యాధి కలదు.
నము ననుభవించుటకు స్త్రీ పురుష సంగమ వ్యవహా
సురాపాన మధిక సుఖదాయి యనుకొందురు. కామ
త్తి బలిసి సురాపాన వివశులయి మఱునాఁడు ప్రొద్దెక్క
యా నీరసము పోవుట కెక్కువగా భుజించి పవలు నిద్ర
విశృంఖలముగాఁ బ్రవర్తింతురు. అందుచేత నాయు
ము భంగమగును. శరీర వ్యాయామము చేయువాఁడు
గమును పరిమితముగాఁ జేయవలయును. స్త్రీసంగమము
నాఁడు వ్యాయామము చేయరాదు. తత్పూర్వ పరదిన
ముందుఁగూడఁ జేయరాదు. వారమున కేడుదినములు.
మునాఁడు సంగమము చేయరాదు. అష్టమి, ఏకాదశి,
మ, అమావాస్య ఈ దినములు పరిహరించవలయును.
వ్యాయామము చేతఁగాని రాజపురుషుఁడు రాజ్య
ర యోగ్యుఁడుగా నుండఁడు. ఇంతింత యినుప
క్కులు తొడిగికొనుటకు నేస్తతొండములు నఱకుటకుఁ
సిన బరువయిన యినుప కత్తులు ధరించుటకు శరీర
నెంతయో బలముండవలయును. దాని కెంతయో
మము చేయవలయును. అటు దినదినము వ్యాయా
చేయుదురు. ఇటు ప్రతిరాత్రము స్త్రీసంగమము నెఱ
. వారి కాయుర్దాయము లెందుకు క్షీణించవు? మన
దేశములో దీర్ఘాయుర్దాయమనఁగా రెండు వందల

యేండ్లు. అందఱును రెండు వందల యేండ్లు. బ్ర
చున్నారా? నూట యేఁబది యేండ్లు దాటినవారి సంఖ్య
కొద్ది అప్పటికే గొప్పగానున్నది. మాత్సర్యములు
ద్వంద్వయుద్ధములాడి కొందఱు చిన్న వయస్సులోనే
పోవుచున్నారు. ఒకొక్కప్పుడు తీవ్ర వ్యాధులుకలిగి
చున్నారు. ఈ నియమములు మానినవారు చాల
నూఱేండ్లు రాకుండఁగానే చనిపోవుచున్నారు. రెండు వ
యేండ్లు బ్రతికినవారు పల్లెలలో నుందురు. రాజధాను
నెక్కువ కనిపించరు. క్షత్రియులలో లేనేలేరని చెప్పవచ్చు
ఏలయనఁగా వీరందఱును స్త్రీ భోగలాలసులు, నిత్య వ్యా
మశీలురు. అధికాహార భోక్తలు, మఱియు రాజ్యవ్యవహా
లయందు నిత్యముగా మనస్సు తవులుకొని తాప
మెక్కువ యగుటచేత నదియు నాయుర్దాయమును క్షీ
జేయును. నా కేదిగులు నులేదు, ఎవరిపంచనో యుండె
పొట్ట గడచుచున్నది. నాయారోగ్యము చెడలేదు.''

ఒక్కమాట కదలించుము. దుస్సల యింత యుప
మిచ్చును. ఆ యుపన్యాసమెంతో యనుభవమును
చును. లోకజ్ఞానమును నివేదించును. మఱియు ద
మాటాడునపు డెదురు మాటాడుటకు వీలుండదు.
యుపన్యసించువేళ నామె కంఠధ్వనిలో, నామె ముఖ
ములో నొక యధికారముద్ర భాసించుచుండును. ఊ
వినుచుండవలయును. ఆమె చెప్పిన మాటల కంగీకరించ
నంగీకరించక పోయినను నెదిరివారు సమాధానము చె
జరుగదు. నీల కామె మాటలన్నియు నంగీకారములే.

లకుఁ జిన్నప్పటి నుండియు మతవిషయ మేమియుఁ
. ఆమె తన పుట్టినింటఁ దెలియని నాళ్లలోఁ బెరిగి
వయేటనే విక్రముని యింటికి వచ్చినది. విక్రముని
విక్రముఁడు నతనిభార్యయు నిద్దఱే. విక్రముఁ
నింటిలో నుండఁడు. ఎక్కువ భాగము రాజధానిలో
యుండెడివాఁడు. ఇంటిలో నతనిభార్య యేకాకిని.
నికనికోటయున్నదేకాని యూరు మిక్కిలి చిన్నది.
దికెడివానివద్దనుండి యచ్చటికిఁ బారుగూరునుండి
నదే ఆ యూరిలో బ్రాహ్మణులు లేరు. క్షత్రియ
ము వారి యొక్కరిదే. కొంత రాచఠీవి కొంత యాచా
విక్రముని భార్యను దన యింటిలోఁ దన్నే యుండ
. ఒకరిద్దఱు పరిచారికులు, ఒక యవర్ణపు వృద్ధ స్త్రీ
లోఁ బనిచేయుచుండెను. విక్రముఁ డూరిలో
సంవాహకుఁ డొకఁడు ఖడ్గవాహకుఁ డొకఁడు నిద్ద
వ మనుష్యు లింటిలో నుందురు. ఆ యవర్ణపు స్త్రీ
సమాచార వ్యవస్థకుఁ జెందిన స్త్రీ కాదు. వారి కేదో
సము.

ఈ కథ యైదు వేల యేండ్ల క్రిందటి కథ. కలియు
ప్రారంభించిన తరువాత వందయేండ్లు గడచిన తరు
జరిగినకథ. అది క్రోధినామ సంవత్సరము. శరదృతువు.
యుజ పూర్ణిమ గడచి పది దినములయినది. ఆశ్వయుజ
నాఁడే నిరంకుశుఁడు గంగువద్ద కాలంజరిమంత్ర
నేర్చుకొనెను. ఐదువేలయేండ్లక్రిందట భారతదేశమునఁ
లెట్లుండిరి! వారి యాచారము లేమి? అప్పుడు వర్ణాశ్ర

మాచార వ్యవస్థకుఁ జెందిన మ్లేచ్ఛవర్ణములవారు
దేశములో నెట్లుండిరి? అన్న ప్రశ్నరాగాఁ గొంత చెప్ప
యున్నది. ఈ సృష్టి మూఁడువేల యేండ్లక్రింద జరి
నాల్గువేల యేండ్లక్రింద జరిగినది యని చెప్పువారి వివే
పరిశీలింపఁ దగినది. పూర్వమొక రాజున్నాఁడట.
రాజు. తమ పాండిత్యమునకు మెచ్చి బహుమతు లిచ్చు
పండితులాయనవద్దకు వచ్చుచుండెడివారు. ఒకఁడు భాష
వైయాకరణుఁడు. మరొకఁడు బాధాంత తార్కి
ఇంకొకఁడు మీమాంసా శాస్త్ర పారంగతుఁడు. ఆ
లోభివారి కెట్లయిన నెగగొట్టవలయును. ఆ రాజు దా
యుపాయ మాలోచించెనఁట. 'అయ్యా! నేనా శాస్త్ర
చదివితి నీశాస్త్రము చదివితి'ననగా రాజు 'నా
యన్నియు నెందులకండి! రాముఁడు మన దేవుఁడు
ఆయన తండ్రి పేరేమి? యని యడిగెడివాఁడు. దశరథ
రాజని పండితులు సమాధానము చెప్పెడివారు.
రాజు 'దశరథునితండ్రి' 'ఈ అజుఁడు. రఘువు. దిలీప
ఈ రాజకుగుటయు వారు చెప్పుటయు. దిలీపుని తండ్రి
రని ప్రశ్న. వారు శాస్త్రవేత్తలేకాని పురాణవేత్తలు
పోవుటచేత వారు మాకుఁ దెలియదనెడివారట. ఈ మా
నికి బాండిత్యమాయని యతఁడు పంపించెడివాఁడు.
డఁగా నొక గడుసువాఁడు - వాఁడు పండితుఁడును గా
ఏమియునుగాఁడు - తాను పండితుఁడని యా రాజు
బోయి దిలీప మహారాజు తండ్రి ప్రభవ మహారాజు,
మహారాజు, ఇట్లు మొదలుపెట్టెను. రాజేమి చేయుఁ గలు

కు దెలియని విషయము. రాజు కాదనుటకు వీలు
అరువది సంవత్సరములు, నక్షత్రములు, యోగ
కరణములు, రాసులు, గ్రహములు వీనిపేర్లు నడుమ
. ఇదియొకకథ. ఈ కథయొక్క తాత్పర్య మేమనఁగా
కాలమును గుఱించి పలుమందికిఁ దెలియదు. యదే
నూహింపవచ్చును. వ్రాయవచ్చును. ఎవఁడో
తన యిష్టము వచ్చినట్లు వ్రాయును. అవివేకులు
విశ్వసింతురు. ఎల్లరును సోమరులు. పరులు చెప్పిన
వెంటనే యంగీకరింతురు.

ఈ కథలో మరియొక యర్థమున్నది. శాస్త్రములు
పురాణము పంచలక్షణము. అనఁగా నైదు లక్షణ
లది. మొదటిది తొలుత సృష్టి యెట్లు జరిగినది
. రెండవది మరల మరల సృష్టి యెట్లు జరుగునన్నది.
వది మొదటి రాజవంశము లేవి. నాల్గవది మన్వంతర
ర్చి చెప్పునది. ఐదవది యా రాజవంశముల
యనుచరితము. అనఁగాఁ బురాణములు సృష్టిని
అనంతకాలమును గుఱించి చెప్పును. రాజవంశము
చెప్పును. ఈ మూఁడు విషయములు కలిసి
మనబడును. రాజవంశ చరితమనఁగా నీనాఁడు చెప్పి
చరిత్ర మున్నమాట. చరిత్ర పురాణములలో భాగము.
పూర్వులు చరిత్ర నెఱుఁగరన్నమాట చరిత్ర లేనివార
. ఈ సృష్టి జరిగి నూట తొంబదియాఱు కోట్ల
ములకుఁ బైన అయినది. కాలము గడచుచుండఁగా
ములు పొందును. భూకంపములు వచ్చును. అనేక

విప్లవములు జరుగును. కొన్ని ఖండములు కొన్ని దేశ
నశించి పోవును. కొన్ని క్రొత్తగా వచ్చును. అనంతకా
మీఁద జరుగు నీ స్థితి నడ్డగించువారులేరు. నేటి హిం
మహాసముద్రమంతయుఁ బూర్వకాలమున భూభాగమం
ఆఫ్రికా చుట్టునున్న సముద్రముకూడ భూభాగమం
అమెరికా దేశములోఁ బూర్వము గొప్ప నాగరిక
రాజ్యము లున్నవని రుజువులున్నవి. నేఁడుత్తర ధ్రు
నందు జనులు నివసించుటకు వీలులేదు. రెండుమూఁడు
యేండ్లక్రింద యూరపు దేశములేదు. వేయి యేండ్ల
నింగ్లాండులేదు. సముద్రము వైదొలగుటచేత నాభూ
ములు పైకి వచ్చియుండును. యూరపు దేశమంత
బూర్వము మంచు దిబ్బలుగా నుండెడిది. ఆ మంచు
లుత్తర ధ్రువములకు దరలిపోఁగా యూరపు బైటప
అచ్చటికి జనముపోయి నివసించ నారంభించిరి. ఈ
మెచ్చటి వారు?

సృష్ట్యారంభమున నున్న దక్షిణభారతదే
మానవసృష్టి యిచ్చటనే జరిగినది. భగవంతుఁడు భగ
లలోఁ జాతుర్వర్ణ్యము నాచేత సృజింపఁబడిన దన్నా
నేఁటి కొందఱకు మన పురాణములు మన వేదములు
ములు నబద్ధములు. నిన్నకాకమొన్నఁ గన్ను దెఱచిన
చెప్పెడిమాటలు నిజములు. దీనికే 'పురాణవైర, మని
పురాణములు వంశానుచరితమును జెప్పును. ఈ కథయ
రెండవ పరమార్థ మిది. శాస్త్రము లెంతచదివినను లా
లేదు. పురాణములు చదువవలయునని తాత్పర్యము.

ండిరి.
మనదేశములోఁ బురాణములు చదువుట తగ్గిపో
శాస్త్ర పాండిత్యముమీఁద మమకారము హెచ్చినది. అది
నకు ద్రోహమైనది. మనదేశములోఁ బూర్వికవులు
ంది తాము పురాణజ్ఞుల మని చెప్పి కొందురు.
ట్టు తాను బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞాన
డవని చెప్పికొన్నాఁడు. పురాణమనఁగాఁ జరిత్ర యన్న
ఎప్పుడైనను జదివెడువిద్యలోఁ జరిత్ర యొకయంశ
ముండునుగదా! మనపురాణము లట్టివి.

భారతదేశములో భగవంతుఁడు తొలుత సృష్టిచేసెను.
క్రమముగా మానవులసంఖ్య పెరుగఁ జొచ్చినది. వారు
దేశమునంతయు నాక్రమించిరి; యయాతి మహారాజు
లో బలియను పేరుగల రాజునకు నాలుగురు కుమా
వారిలో నాంధ్రుఁడనువాఁడొకఁడు. ఈ భూభాగము
కొడుకులలో నొకఁడగు నాంధ్రున కిచ్చుటచేత
నాంధ్రదేశమని పేరు వచ్చినదని చెప్పఁబడినదికదా!

మానవునిబుద్ధి యెప్పుడును వ్యభిచరించుచుండును.
సిద్ధాంతమున కెదురు తిరుగుచుండును. మానవుని లక్షణ
నఁగాఁ గ్రొత్త యొకవింత ప్రాఁతయొకరోఁత. అట్టివారీ
తొంబదియాఱుకోట్ల సంవత్సరములనుండి పుట్టుచునే
న్నారు. కొందఱు సంప్రదాయమునం దిష్టముకలవారు.
ందఱు దాని నెదిరించువారు. వారికి వీరికి నెప్పుడు
కే. ఇదే పురాణవైరము.

మఱియు వారు వీరిని రాక్షసులందురు. వీరు వారిని
సులందురు. ఇట్లు మనదేశమునుండి లేచిపోయినవారు

విష్ణు కర్మలను దెగనాడిరి. అగ్ని వాయు ముఖదేవ
తలను లనిరి. ఇక్కడి యాచారములకు వ్యతిరేకము
ప్రవర్తింపఁజొచ్చిరి. వారి నిచ్చటివారు వెడలనడచిరి.
మ్లేచ్ఛులని పిలిచిరి. వారు భారతదేశముయొక్క వా
దిశనుండి ప్రయాణములుచేసి క్రమముగాఁ దక్షిణ భూ
ముల నాక్రమించికొనిరి. ఇప్పు డరేబియా టర్కీ ప
ఈజిప్టు గ్రీసు చైనా మొదలయిన సర్వదేశములయందు
స్థావరముల నేర్పఱచికొని నివసింపఁ జొచ్చిరి. ఈ దేశ
నేటిపే ర్లివిగాని యైదువేలయేండ్ల పూర్వము పేర్లు
ఆ దేశములవా రే క్రమ క్రమముగా వారి కిష్టమువచ్చిన
తల నారాధించుచుఁ గొన్నివందల యేండ్లక్రింద వా
గొందఱు క్రైస్తవమతస్థులైరి. మరికొందఱు ముసల
లయిరి. తత్పూర్వము కొన్నివందలయేండ్లు వారు యూ
పారసీకులు, మఱియు వారి పూర్వస్థితి యెట్టిదో యెవ
డెలియదు. వా రనాగరికు లగుటచే వారికి వేదములు
పురాణములు లేవు. ఈ కాల మనంతమని తెలియదు.
తామసప్రకృతులు. కండకోసి నెత్తురు త్రావుతారు. దై
పరలోకము సంఘాచారములు దయ మొదలైన మహ
ములగూర్చి తాము తరలివచ్చిన భారతదేశమునందు
భావములలో స్వల్పముగా స్వీకరించి వారి సంఘాలను ని
కొనిరి. వీరందఱిని మనవారు మ్లేచ్ఛులనిరి. ఈ మ్లేచ్ఛ
గొందఱు తెగబడి యితర భూభాగములకుఁ బోయిరి.
ఱచ్చటనే నిలచిపోయిరి. ఎవరివలన సంఘమునకు రా
లకు నాపదలేదో వారిని భారతీయులు వెడలఁగొట్ట

భారతీయులతోఁబాటిచ్చటనే యుండుచుండిరి.
సహజముగా నీచజాతులుగా బరిగణింపఁబడుచు వచ్చిరి.
కాచలము భారతయుద్ధమునాటికే యిట్టి మ్లేచ్ఛ
కు నివసించుచుండిరి. అందులోఁ గొందఱు బలవంతులై
న్న రాజ్యములు చేయుటయుఁ గలదు.
ఈ రీతిగా దేశమునందుఁబలుచోట్ల సేవావృత్తి
యున్న మ్లేచ్ఛ వర్ణములవారు సర్వభారతదేశము
గలరుకదా. ఆంధ్రదేశమునందును గలరు. అట్టిజాతికి
యొక ముసలిది విక్రముని యింటిలోఁ బనికత్తె. నీల
చదువులో సగ మామెవద్ద. ఆమెపేరు శేలంగి. శేలంగి
బుద్ధి బహు మ్లేచ్ఛ కథాసంపుటి. వారి సంప్రదా
లామె కెన్నియో తెలియును. తత్పూర్వము కొన్ని
సంవత్సరములనుండి యనుగతముగా వచ్చుచున్న
వీరుల కథలు, వారిదైవములు, వారి యాచారములు,
యారాధనా విశేషములు చాలభాగ మామెకుఁ దెలి
ఆనాఁడు భారతీయులకేమి మ్లేచ్ఛులకేమి సర్వ
వృత్తాంతములు నానోటినుండి యానోటికిఁ దరతర
వచ్చినవేగాని వేఱుగావు. శేలంగి నీలకు గురువు.
యంట్లుతోముసపుడు దీపములు వెలిగించునపుడు నిల్లు
చ్చునప్పుడు వెన్నెలలో నాఱుబయట నీల భోజనము
మంచముమీఁదఁ బండుకొనియుండఁగా నిద్రపోఁబోవు
సర్వకాలములయందుఁ దమకథలే నీలకు జెప్పెను.
బురాణకథలు తెలిసినది తక్కువ. మ్లేచ్ఛకథలు
దియెక్కువ. ఆనాఁడు దేశమునందు రామాలయములు

కలవు. దాన్యకటక రాజధానిలో గొప్ప రామాలయ
కలదు. కొన్ని పల్లెటూళ్ళలో రామాలయములుం
కావు. విష్ణ్వాలయములు నుండెడివి. విక్రముని కోటయ
యూరిలో నొక యాలయమును లేదు. అది యొక పల్లెటూ
ఆ యూరి జనులెక్కువ కృష్ణచేపలు పట్టుకొని బ్రతికెడవా

నీలమవస్సులో తుషారమేరువ లంపాక బాహ్లి
దేశములలోని మ్లేచ్ఛవీరులు వారి సాహసకృత్యములు
శృంగారకథలు నిండియుండెను. వాఁడెవ్వఁడో యొకవీరు
వానినామము 'ఆరమ' వాఁడు గొప్పవీరుఁడు. ఆ దేశమ
నిద్దరు పెద్ద రాజులు కలరు. ఆ యిద్దరు రాజులకు విరో
ఆరమ యొక రాజకుమారుడు. రెండవ రాజకూతురు
'గీలా' వారి యిద్దరి ప్రేమగాథను గూర్చి రేలంగి నీ
నెన్నివందల సార్లు చెప్పెనో తెలియదు. వారు
నకు రాజులే కాని పెద్ద వైభవములు లేవు. ఆ కొండల్లో
కోట కట్టుకొని యుండెడివారు. క్రమముగాఁ బన్నులుక
ప్రజలు చెల్లించరు. రాజన్నవాఁడు కొన్ని వందల మం
గూడఁగట్టికొని యూళ్ళమీఁదికిఁ బోయి వారివద్దఁగప్ప
తెచ్చెడివాడు. అది పదేండ్లకొకసారి జరుగవచ్చును.
యేండ్ల కొకసారి జరుగవచ్చును. రాజన-గానం తే.
యిద్దరు రాజుల కోటలును దగ్గఱదగ్గఱగా నుండుట
వారు కప్పములు తీసుకొను గ్రామముల విషయములో
విరోధముండెడిది. రాజు భార్యయైనను రాజు కూతురై
రాజు కోడలయినను యథేచ్ఛముగాఁ దిరుగుటకల
ఆరమ యొకనాఁడు సంజవెన్నెలలో . నొక కొండ కొమ

పెనుజాతి బండపైఁ గూర్చుండి వేణు వూదు
. ఆ సంజవెన్నెలలో స్వరము నిద్రాణమై
గాలి పొరలలో నాసన్నని సంగీతము శిశిరవాయ
ల మీఁదఁ దేలిపోవుచుండెను. ఆ సమయమున
ప్రక్కనున్న యొక కొండ కొమ్మనన్న కొండ
పెద్ద తుట్టె దులుపుచుండెను. ఆమె యొడల నం
కంబళీకప్పుకొనెను. ఇది చాల సాహసము. ఆ
కొమ్మలయందలి తేనెబట్టులను గ్రింద మంటలు పెట్టి
తోఁ జొడిచి యీగలన్నియు లేచిపోయిన తరువాత
నోడ్చికొనవలయును. అప్పటికిని గొండ యీగల
ప్పదు. ఈమె చాల సాహసురాలు. చాలవివేకవతి,
తేనెతుట్టెల జాగ్రత్తగాఁ బరిశీలించి నిలువెడి తేన
దేనియ యుండుభాగము గుర్తుపట్టెను. ఆమె కంబళీ
నెమ్మదిగా దానివద్దకుఁ బోయి తేనెయున్న భాగము
ముసరిన యీగలను సన్నని యాకులతో గాడలతో
నును. ఆ తేనెను సన్నని పుల్లలతో నొక్కి తాను
యొక్క అాతిగిన్నెలోని కోడ్చుకొనును. ఆమె యీ
సైన ప్రయత్నములో నా యీగలకు నెవరోవచ్చి
తేనె నోడ్చుకొనుచున్నారని తెలియదు. ఆమె శిలా
నిలుచుండును. పొడుగుపాటి పుల్లలు మాత్రమే
ండును. ఆ కదలికయు నే తేనెటీగకును బాధాజన
నుండదు. అప్పటికిని గొన్ని యీగలామెను గుట్టవని
ట్టినను దద్బాధ నోర్చుకొనవలయును కదలినచో
ండ యీగలు కుట్టును. తేనెపట్టు తేనెపట్టుగా నుం

డగా నిట్లు తాను గొంత తేనే యోడ్చికొని కొన్నియా [illegible]
కుట్టిన బాధసహించుకొనుచు తిరిగి వచ్చుచుండెను. [illegible]
ముగా నీగలు కుట్టినచో బ్రదుకుట యన్నదేలేదు. [illegible]
కొండ యీగలు. ఆమె నెమ్మదిగా నడుచుచు వచ్చు [illegible]
డెను. కొంతదవ్వు వచ్చినతరువాత ఆరము పాడుచున్న [illegible]
మామె చెవులఁబడెను. ఆ గానమాధుర్య మామె [illegible]
యములోనికిఁ జొచ్చి యీగలుకుట్టిన బాధ నపనయిం [illegible]
వట్టి యపనయించుటయే కాదు. ఆమె హృదయమున [illegible]
క్రముగా నవియొక యువకుడు పాడుచుండెనని దెలి [illegible]
ఆమె శరీరమునందుఁ గుసుమించిన యౌవనము లాప్రా [illegible]
మున సన్నని పిందెవేయుట కుపక్రమించినట్లుండెను. [illegible]
తన వద్దనున్న పిల్లంగోరు తీసికొని తాను గూడఁ బాడ [illegible]
భించెను. ఆ ప్రదేశము రెండు కోటలకు సరిహద్దు. [illegible]
కూర్చున్నకొండ తనతండ్రి పాల్యమైన దేశములోనిది. [illegible]
ప్రదేశమును గూర్చి యిద్దఱురాజులకు మున్ను చాల [illegible]
టములు జరిగినవి. గీలాదారి యీ కొండనుజుట్టి పో [illegible]
దారి. ఆమె కొండ యంచునకు వచ్చి నిలుచుండి పాడ [illegible]
భించెను. ఈమె పాట నతడు వినెను. అతడు పాట నా [illegible]
ఈమె కొంతసేపు పాడి తానువిరమించెను. అతడు [illegible]
బాడెను. మరల నీమెయుందుపుచ్చుకొనెను. ఇట్లు [illegible]
ప్రొద్దుపోయెను. వారిట్లుపాడుచునే పరస్పర మభిముఖ [illegible]
నడచుచుండిరి. ఒకరినొకరు చూచుకొనిరి. అతడు తన [illegible]
విరోధికుమారుడని ఈమెకుఁ దెలియదు. ఆమె తన తన [illegible]
విరోధి కుమార్తెయని యతనికిఁ దెలియదు. ఆ పిల్లంగోరు [illegible]

[illegible] ములు సాగెను. చివరకు వారిద్దఱు పెండ్లిచేసికొందు
[illegible] నిరి. వారు తమతల్లితండ్రుల గుఱించి ప్రస్తావించు
[illegible] లేదు. ఆ కొండలలో నొక యాచారమున్నది. తిలి
[illegible] ని యొక తీగ యా కొండలలో బ్రాకుచుండెను. అది
[illegible] హమునకు జిహ్నముగా నా కొండజాతుల వారు పరిగ
[illegible] ఆ తీగయాకులు దూసి కడియముచుట్టి పెండ్లి
[illegible] పెండ్లికూతురు చేతికి, బెండ్లికూతురు పెండ్లికొడుకు
[illegible] కొడిగికొందురు. ఇది వివాహముయొక్క ప్రధా
[illegible] ము. తల్లిదండ్రు లిచ్చుటయు జేసికొనుటయు మొదలై
[illegible] జరిగినప్పుడు తక్కిన యంగములన్నియు నుండును. ఇట్టి
[illegible] త్రేమలకు నీ ప్రధానాంగమే సరిపోవును. ఇదియే
[illegible] వారిట్లు పెండ్లి చేసికొనిరి. బాసలు చేసికొనిరి. వారి
[illegible] యొక్క ముమ్మరమెంత యనగా, వారి ఈపెండ్లి
[illegible] లకు వారు తమతమ తల్లిదండ్రులను గుఱించి ప్రస్తా
[illegible] వనే లేదు. వారి హృదయములలో వారికిఁ దెలియ
[illegible] నేదో భయముండి యుండవలయును. తమ కులము
[illegible] దండ్రులు వారిని గుఱించి ప్రస్తావన చేసికొన్నచో
[illegible] వేళ తమ సంయోగమున కడ్డము వచ్చునేమో
[illegible] భయము. ఆ భయము వారికిఁ దెలియకుండనుండెను.
[illegible] హమయిన తరువాత, దెలిసికొన్న తరువాత నాభయము
[illegible] ట్లు నిజమయ్యెను. ఇది ఈ వివాహము బయటికిఁ
[illegible] ను. ఆరము తండ్రి వానిని దనయింటినుండి వెడలఁ
[illegible] ను. గీలాను నామెతండ్రి కోటలోబంధించి కఠోరముగా
[illegible] పెట్టుచుండెను. ఆరము వెల్లి మామగారిని దన భార్యను

దన కిమ్మని యడిగెను. గీలా తండ్రి వానిని వధించెడి
కలియుగము ప్రవేశించెను. నాటినుండి భారతదేశ కా[illegible]
కులు కలియుగము యొక్క లెక్క ప్రారంభించిరి. ఇదిఁ [illegible]
కము (వ్రాసిన యేఁడు) వికారినామ సంవత్సరము. ఇప్[illegible]
గలి ప్రవేశించి సరిగా నైదువేలయిరువది సంవత్సరము[illegible]
చినవి. శ్రీకృష్ణుఁడు స్వర్గగుఁడయిన తరువాతఁ గలి [illegible]
యాఱేండ్లు గడచినది. పూర్వము సప్తర్షిమండలము [illegible]
నక్షత్రములయందుండెడిది. అప్పుడాశ్లేష యందుఁ ప్ర[illegible]
చెను. సప్తర్షిమండలమొక్కొక్క నక్షత్రమునందు వం[illegible]
డ్లుండును. అ మండలముయొక్క గమనము వెనుక వె[illegible]
నుండును. మఖానక్షత్రము వెనుకటి నక్షత్రమాశ్లేష. [illegible]
యేండ్లాశ్లేష నక్షత్రమునందుండి యాశ్లేషనుండి పుష్య[illegible]
బోవును. ఇది పశ్చాద్గమనము. సప్తర్షిమండలము పూ[illegible]
నిరువదియేడు నక్షత్రములను దిరిగివచ్చునప్పటికి రెం[illegible]
యేడువందల సంవత్సరములగును. శ్రీకృష్ణదేవుఁడు [illegible]
తుఁడైన యా నాఁడే కలిప్రవేశించినది మొదలు నే[illegible]

[illegible]మండలముయొక్క నక్షత్రములను దిరుగుట యొకసారి
[illegible]యయ్యెను. రెండవతిరుగుటలో నింక మూఁడువందల
[illegible]ది సంవత్సరములు గడచినచో రెండవ పరిభ్రమణము
[illegible]యగును. ఆనాటికి మరల సప్తర్షిమండలము మఖా
[illegible]మునందుండును. సప్తర్షిమండలమున కొక మాఖనక్ష
[illegible] నందలి యునికిలో డెబ్బదినాలుఁగేండ్లు గడచును. ఇది
[illegible]గపులెక్క. ఈ కలియుగము ప్రవేశించిన తరువాత
[illegible]దియాఱేండ్లకు యుధిష్ఠిరుఁడు స్వర్గారోహణము చేసెను.
[illegible]ష్ఠిరశకమా నాఁ డారంభించినది. దీనికే లౌకికశక
[illegible]ము సప్తర్షిశకమనియుఁ బేరు. ఈ శకముయొక్క లెక్క
[illegible]ర దేశమునందు మొదలుఁ బెట్టఁబడెను. దానికిఁ 'గాశ్మీ
[illegible]మని కూడఁ బేరు. అనఁగా యుధిష్ఠిర, లౌకిక, సప్తర్షి,
[illegible]రాబ్దములు అనఁగా నన్నియునొకటే. కలిలో నిరువది
[illegible]ండ్లు గడచిన తరువాత నీ శకము ప్రారంభమయ్యెను.
[illegible]కము ప్రారంభమయిన తరువాత రెండువేల మూఁడు
[illegible]లయైదు సంవత్సరములకు నాంధ్రుల సామ్రాజ్యము
[illegible]ను. కలిప్రవేశించిన నాటినుండి రెండువేల మూఁడువం
[illegible] ముప్పదియైదు సంవత్సరములు గడచిన తరువాత నాం
[illegible]మ్రాజ్యము వెలసినదని యర్థము.

ఈ ప్రస్తుత కథాకాలము నాటికిఁ గలి నెన్నియేండ్లు
[illegible]న వనఁగా గలిలో యుధిష్ఠిరుఁడు బ్రదికినది యిఱువది
[illegible]ేండ్లు కలి ప్రవేశించినప్పుడు పరీక్షిత్తునకుఁ బట్టాభిషే
[illegible] జరిగెను. పరీక్షిత్తునకు రాజ్యమప్పగించి ధర్మరాజు తన
[illegible]లతో వానప్రస్థాశ్రమమునకు వెడలిపోయెను. అప్ప

టికిఁ బరీక్షిన్మహారాజునకు ముప్పదియాఱేండ్లు. ఆయన
వదియేండ్లు రాజ్యము చేసెను. ఆయన సర్పదష్టుఁడై
యెను. జనమేజయుఁడు రాజ్యమునకు వచ్చెను.
యుఁడు రాజ్యమునకువచ్చి యేఁబదిరెండు సంవత్స
య్యెను. నాటికి సరిగాఁ గలిప్రవేశించి నూటపదుమూఁడు
త్సరము లయినది.

ధాన్యకటకమునకు దిగువ రెండుక్రోశముల మేర
పల్లియ యున్నదని చెప్పఁబడినదిగదా! దానిపేరు 'అ
ముము' అచ్చటనున్న ప్రజలు పల్లెవారు. కాని వా
తాము క్షత్రియులమని చెప్పుకొందురు. ఈ వంశము
కలిలో సుమారు నాలుగువేల యేండ్లు గడచిన త
రాజ్యములు గడించి భారతదేశములోఁ గొన్ని మం
లేలిరి. కాని నాటికిఁ బల్లెవారే. వారిలోఁ గొందరు
రాజ్యములు చేయవచ్చును. తక్కినవారందరిది వా
వృత్తియే. తరువాత రెండువేల యేండ్లకు నాంధ్రసా
జ్యము వెలసిననాటికిఁ గృష్ణానది వెడల్పెక్కువై
సముద్రము వరకు నడచిననాటికిఁ బరద్వీపములతో
సామ్రాజ్యమునకు సంబంధము విజృంభించిన నాటి
యులు పరద్వీపగత విలక్షణసంప్రదాయ సంపర్కము
జాల మారిపోయిరి. కాని కల్యాదిలో నంత మారిపో
వృత్తి, నదులను దరింపజేయుటయు, మత్స్యసంగ్రహ
మొదలయినవైనను, నాచారములు. కొంతక్షత్రియవం
కాలముగా నుండెడివి. వారు ప్రధానముగా నగ్ని ను
చెడివారు. అందుచేత నగ్ని వంశీయులని పేరు వచ్చినది.

వారిదొక విలక్షణమయిన మతముగా నుండెడిది.
బ్రాహ్మణులును క్షత్రియులును వైశ్యులును యజ్ఞ
గాది క్రతువులు చేసెడివారు. చాలమంది నిత్యాగ్ని
త్రులు. వారు నిత్యాగ్నిహోత్రులైనను వారియొక్క
యుపాసనా లక్షణము వేరు. ఈ యగ్నివంశీయుల యుపా
క్షణము వేరు. చాతుర్వర్ణ్యమువారు నగ్ని నుపాసిం
. వారి కగ్ని నిత్యోపాసనావిషయిక దైవము. పరదైవము
చాతుర్వర్ణ్యమువారికి నారాయణుఁడు పర
ము. అగ్ని యుపాసనాభాగములోనిది. ఉపాసన లనేక
లు. ఓంకారోపాసనము, అక్షిపురుషోపాసనము
్యోపాసనము మొదలయినవి, కాని యనంతకాలము గడ
న్న కొలఁది మానవుల బుద్ధులు మారిపోవు చుండును.
శ్వర నిర్మితమయిన చాతుర్వర్ణ్య వ్యవస్థనుండి బుద్ధులం
గిపోయి మ్లేచ్ఛులై జనులు శక యవన బర్బర దరదాది
లుపోయిరి. అచ్చటినుండి మరియును దూరముపోయి
గ్రీస్ అని పిలువఁబడుచున్న అయోనియా దేశము
సించిరి. యవనశబ్దమే అయోనియా యయ్యెను. సర్వ
సర్వవిషయములకు భ్రంశమనునది లక్షణము. శరీ
యౌవనవేళవరకు వృద్ధిపొందును. అచ్చటనుండి జీర్ణ
మొదలు పెట్టును. పుట్టుట, పెరుగుట, జీర్ణమగుట
యొక్క శరీర లక్షణమే కాదు, సర్వసృష్టి లక్ష
సృష్టియందున్న సర్వవిషయములకిదియే లక్షణము
ప్రారంభమయినది, కృతయుగాంతమువరకు పెరిగినది,
నుండి యంశాంశయందుఁ దరుగుట ప్రారంభించినది.

కలియుగముయొక్క తుదినాటికి సంపూర్ణముగా న
ఇది కాలముయొక్క పుట్టుటయుఁ బెరుగుటయు, జచ్చు
ఇట్లే జాతులు వృద్ధిపొందును. ఒక యున్నతస్థితికి వ
జీర్ణదశ ప్రారంభమగును. సామ్రాజ్యముల స్థితియు
భిన్న భాషలయొక్క స్థితియు నిట్టిదే. ఇట్టిస్థితి యెరుఁగ
యొక్కటే. అది సంస్కృతము. అందుచేత దాని క
యనిపేరు. జగత్తునందలి తదితరములైన సర్వభాషలు
స్కృతముయొక్క యపభ్రంశములు. మ్లేచ్ఛులు భా
వాయవ్య దిశగాఁబోయి సంస్కృత శబ్దములను వారి
వచ్చినట్లుచ్చరింప నారంభింపగాఁ గాలాంతరమున న
భాషలుగా భాసించెను. నూట తొంబదియారుకోట్ల
ములలోఁ బూర్వయుగములు వదలిపెట్టఁగాఁ ప్రస్తుత
యుగమారంబించి ముప్పది తొమ్మిదిలక్షల యేఁబది
వేల సంవత్సరములు గడచినవి. ఒక మహాయుగము
ప్రమాణము నలుబదినూఁడు లక్షలయిరువదివేల
ములు. సృష్ట్యారంభమునుండి జరిగిన సుమారు నూ
బడియాఱుకోట్ల సంవత్సరములలో నిట్టివి కొన్ని మహా
ములు గడచెను. ఆ మహాయుగములలో గూడ
లుండిరి. అప్పుడును నేటివలెనే భారతదేశమునుండి
వర్ణవ్యవస్థ గిట్టక లేచిపోయి మ్లేచ్ఛులై యితరదేశముల
మించినవారుండిరి. యుగయుగాంతములందుఁ బ్రళయ
వచ్చును. కొన్ని భూ భాగములంతరించును. కొన్ని
నశించును. కొన్నిభాషలు లుప్తమగును. ఈ ప్ర
లలో సృష్ట్యాదియందలి ప్రథమ మహాయుగము

లును గొందరు మిగిలినచో మిగిలియుండవచ్చును.
చేత మ్లేచ్ఛులు భారతీయులతోఁ బాటు సృష్ట్యారంభ
తరువాతఁ బదునెనిమిదిలక్షల సంవత్సరములనుంచియు
యేయున్నారని చెప్పవచ్చును. కాని యుగయుగాంతము
నడుమ నడుమ జరుగు ప్రళయములచేత నెన్నియో
దేశములు భూకంపములచేత, సముద్రములు పొంగి
లచేత, మంచుకొండలు వచ్చి యాక్రమించుటచేత
యుద్ధములచేత నశించి పోవుచుండును. మిగిలిన
లను భగవంతుడు కల్క్యవతారమును బూని
కేయును. మరల కృతయుగము ప్రారంభించును. ఇది
క్రమము. దీనికిని వందయేండ్లో రెండువందల యేండ్లో
చున్న మానవులలో నొకజాతి తాత్కాలికముగా
తమై యధికారవంతమయి నిర్మించిన లెక్కకట్టుచున్న
పు టూహాలకును సంబంధములేదు. ధనముచేరి
నే పాండిత్యము లేకున్నను రామయ్య రామశాస్త్రి
ను. భీమన్న భీమవర్మ యగును. రామిగాఁడు రామా
సంతులగును. ఇవి బహు స్వల్పకాలికములైన విషయ
. అనంతకాలము, పరమేశ్వరుఁడు మొదలయిన వాని
విశ్వాసములేక ధనాహంకారము, వర్ణాహంకారము,
త్యాహంకారము, పరాక్రమాహంకారము, విజయా
కారము, దేశాహంకారము, బహువిధాహంకారముల
ప్రలోభితమైన జాతి దుష్టమై దుష్టసిద్ధాంతములను
చును. వానికిఁ గొంత కాలము చెలామణి జరుగును.
తులు తత్సిద్ధాంతముల నాశ్రయింతురు.

ఇది యంతయు నెందుకుఁ జెప్పవలసి వచ్చిన [illegible]
నా యగ్నిగ్రామవాసు లగ్నియే పరదైవతమని భావిం[illegible]
వారికి నారాయణుఁడు లేఁడు. కొందఱకు వాయువే [illegible]
వము. కొందఱి కగ్నిపర దైవతము. కొందఱకు మృత్[illegible]
ర్థము పరదైవతము కావచ్చును. వారిలో నీ పల్లెవా[illegible]
నేతాదృశులు. ఈ రీతిగా నారాయణుఁడు సాక్షాత్[illegible]
తమన్న మతములోననే భిన్నమతస్థులుకలరు. నారాయ[illegible]
వైకుంఠమునం దున్నాఁడు. ఆయన శంఖచక్ర గదా[illegible]
యుధములు గలవాఁడు. ఈ దృశ్యమూర్తిమంతమైన [illegible]
యణ దైవము నిత్యమనువారు కొందఱు. మూ[illegible]
యనినంతనే ద్రవ్యవంతము. అది పదార్థము. పదార్థ[illegible]
నిత్యత్వములేదు. ద్రవ్యము నశించును. దానితో మూర్తి[illegible]
నశించును. కనుక మూర్తిమంతమయిన దైవము[illegible]
సమూర్తమయిన యొక శక్తి యున్నది. అది దైవ[illegible]
అదియే బ్రహ్మపదార్థము. కాని శక్తితః ప్రథమావర్తమైన [illegible]
మూర్తికిని ననావర్తమైన యాబ్రహ్మకును భేదములేదని [illegible]
దఱు, ఈ రెండుశాఖలవారు. భ్రష్టులుకారు. తదిత[illegible]
కొంత కొంత భ్రష్టులు. మ్లేచ్ఛులు పూర్తిగా భ్రష్ట[illegible]
భ్రష్టత్వము మ్లేచ్ఛభావసంధి. అగ్నియే పరదైవమ[illegible]
నుపాసించు వారిలోఁ గొంతమ్లేచ్ఛత్వమున్నది. అందు[illegible]
నా పల్లెలోనివారు జయద్రథుని సిద్ధాంతముకనుకూ[illegible]
జయద్రథుఁడీ రాజ్యమునకు ధూమకేతువుగా వ్యవహరి[illegible]
చున్నాడని లీలగా వారికిఁ దెలియును. ఆ యూరిలో [illegible]
పెద్దయింటిలో భూగర్భగృహమున్నది. దానియందు [illegible]

[illegible] యనుయాయులు సమావేశమగుచుందురు. సామాన్య
[illegible] నాసమావేశము మబ్బులుపట్టిన రాత్రులయందు
[illegible]న గాలివీచు రాత్రులయందు రాజధానిలో మహోత్స
[illegible] జరుగు రాత్రులందు రాజధానికి దూరముగానున్న
[illegible] రాజవంశీయుని యింటిలో నేపెండ్లియో జరిగి రాజ
[illegible]ని యందఱును దదుత్సవమునకు బోయిన నాఁటి
[illegible]ందు నీ సమావేశములు జరుగుచుండును. ఒక వృద్ధ
[illegible] చనిపోవును. ఒక గొప్ప సేనాపతి చనిపోవును. యువ
[illegible]కుఁ గొడుకుపుట్టును. రాజకుమారునకు వివాహమగును.
[illegible] నేవియో పెద్ద ప్రదర్శనములు జరుగుచుండును. ఆ
[illegible] సమావేశము జరుగును. లేదా మూన్నాళ్ళు, నాల్గు
[illegible] ముసురుపట్టి దేశమంతయుఁ జికాకుగానుండును.
[illegible]మును దెఱచుటకే మనుష్యులు తల్లడిల్లిపోవుచుం
[illegible] ఆ వైపునుండి జల్లువచ్చుచున్నది. ఈదురు
[illegible] వచ్చిన యావానజడికి గవాక్షపుఁ దలుపు మూ
[illegible]ల దాల్చినయంగీ తడిసిపోయి మానిసి విహ్వలిం
[illegible] అట్టి రాత్రులందీసమావేశములు జరుగును. అట్టిరా
[illegible] సమావేశములు దీర్ఘకాలము జరుగును. కొన్ని
[illegible] కావ్యములకుఁ బదకములు వేయబడును. సామాన్య
[illegible] రాత్రులందు, వేసిన పదకములెట్లు సాగుచున్నవో
[illegible]ర్యాలోచింపబడును. అది శ్రావణ కృష్ణపక్ష చతుర్దశి.
[illegible] నడివర్షఋతువు. కడచిన పది దినములనుండి సూర్య
[illegible]ములేదు. కృష్ణానది విపరీతమయిన వాయువులచేతఁ
[illegible]మయి యెఱ్ఱని నీళ్ళతోఁ గాళికాదేవి మాటిమాటికి

నాలుక నార్చుచున్నట్లుండెను. అంతటి భయంకర...
కృష్ణానదిమీఁద నిర్భయముగా సురక్షితముగాఁ జలకే...
సమశీతల ప్రదేశమున విహరించుచున్నట్లు ప్రవర్తించు...
పల్లెవాండ్రు, రెండు చిన్న నావలను అగ్నిగ్రామము...
కృష్ణానది యాతలియొడ్డుననున్న పర్వతారణ్యముల...
నడిపికొని పోవుచుండిరి. గాలి జివ్వున వీచుచున్నది. గా...
కారముగా నున్నది. కన్ను కన్ను పొడిచికొనుచున్నను ...
లలోఁ గూర్చున్న యొకరికి మరొకరు విస్పష్టముగాఁ ...
చుటలేదు. ఆ నావలు పోవుచున్నవి. ఆ నావలకుఁ ...
నెవరయిన వెంటాడుచున్నారోయన్న భయముకూడ...
నావలను నడుపువారి యతిప్రగల్భతయే నావలు ...
చున్నవని యందులోని వారనుకొనుచున్నట్లు చేయుచు...
చెకుముకిరాయి కొట్టి నిప్పు కలిగించుటకుఁగూడ వీలు...
అట్లుచేసినచో నెవో నావలు వెళ్లుచున్నవని దూరే...
దెలియవచ్చును. ఆనావలెంతయో వేగముగాఁ బో...
న్నవి. ఆ పోవుటలో వర్షానదీతీవ్రప్రవాహమే కార...
నావికులయొక్క చుక్కానిపట్టు నేర్పుచేత సన్నగాఁ ...
వేయు మెలకువచేత నావలుత్తర దిశగాఁ బోవుచు...
గాని లేనిచోఁ బ్రాగ్దిశగానే పోవును. ఆనావలావలి...
పట్టుటకుఁ దేలికగా నొక యామముపట్టెను. ఆనాఁడ...
గృష్ణానది కొండల నంటుకొనియే యుండెను. ఆ నా...
నుండి నలుగురు మనుష్యులు దిగిరి. నావలు నడిపిన...
నలుగురు. దిగిన నలువురు పదిగజాలముందు పోకముందే ...
నలుగు రానావల నొకయొడ్డునకుఁ జేర్చి యచటఁ బాతి...

...లకు బిగించికట్టి యా కొయ్యలకు సమీపముననున్న
... నేల బొరియలలో ముసుగులువెట్టి, యప్పటికెంతసేపటి
...యో నిదురపోవుచున్న వారివలె నటింప నారంభించిరి,
...త్రులందు బడవల నడుపువాండ్రు నివసించుటకు
... బొరియలు త్రవ్వి వానిపైనఁ గట్టెలువేసి పైన నాకు
...లుకప్పి మట్టిపోసెడివారు. అవి గాలికెగిరిపోవు. బొరి
...కూడఁ జాలలోతుగాదు. సులభముగా లోనికిఁ బ్రాక
...ను. మరల వెలికి రావచ్చును.

దిగిన నలువురు కొండలలోని యరణ్యములలోనికిఁ
...చుండిరి. వారు రెండు మూఁడు గడియలు నడచిరి.
...లో ముప్వురు మహాంధకారమున నాపర్వతారణ్యము
... దారి గుర్తిడుకొని నడువఁగలవారు. నాల్గవవానికా
...ములు తెలియవు. ఆదారి యసలు తెలియదు. పట్టపవ
...నచోఁ మనమిచ్చట దిగితిమి, యీయరణ్యములలోనికిఁ
...చుంటిమి యని, యాయనకుఁ దెలియవచ్చును. ఆ కొం
... నా యరణ్యములు నాయన చూచియే యుండెను. ఐ
...సార్లు వేటకుఁగూడ నచ్చటికి వచ్చెను. పవలయినచోఁ
...గుర్తు పట్టవచ్చును. కనీసమిచ్చోటి యరణ్యములని
...వచ్చును. ఇప్పుడా యంధకారములో నాయన
...యుఁ దెలియదు. తన్ను నడిపించుకొనిపోవు వారిమీఁదనే
...ర్ణముగా నాధారపడియుండెను. వారు నాతనియందు
...గౌరవము నెరపుచుండిరి. ఆ నలుగురు పోయి పోయి
...డవిలో నొక కొండలోయలో నొక గుహాదేశము
... గుహాముఖము దగ్గరకుఁ బోవువరకు నచ్చట

మనుష్యులున్నారనే దెలియదు. ఆ గుహా ము[illegible]
గోపనము చేయుచు రెండు వైపుల బండరా[illegible]
దారిమూఁడవవైపునుండి యున్నది. ఆ మూఁడవ వైపు[illegible]
ంకొని యొక పర్వత మేటవాలుగానున్నది. బాగు[illegible]
గినవారికే తెలియవలను గాని లేనిచో నా గుహా[illegible]
వెలుఁగు మరియెవ్వరికిని గనిపింపదు. ఈ ముగ్గురు నా[illegible]
గుహాలోనికిఁ బ్రవేశపెట్టి గుహ ముఖముననే నిలు[illegible]
ఆ తక్కిన ముగ్వురెవ్వరోకూడ నాయనకుఁ దెలి[illegible]
గుహాలో మంచి వెలుతురుగా నుండెను. నాల్గు[illegible]
వెలుగుచుండెను. అవి కాగడాలుకాదు. అడవిలోని [illegible]
చెట్లనుండి కట్టెలుకొట్టి వాని చివఱలు కొంత [illegible]
నారగా నలగఁగొట్టి దానికగ్గి ముట్టించినచో నవి దివ్వె[illegible]
వెలుఁగును. అవి యట్టివి. ఆ వెల్గులో జయద్రథుఁడు [illegible]
నాగార్జుననకు స్వాగతమిచ్చెను. నాగార్జునునకు జయ[illegible]
జూచిన వెంటనే మొగములో నొక వికాసము కలిగెను. [illegible]
కారములో దెలియలేదు గాని యింతసేపు నాగా[illegible]
కానెచ్చటికిఁ బోవుచున్నాఁడో తనకే తెలియక, తన [illegible]
వచ్చినవారు తన్నేమిసేయుదురో తెలియక యది [illegible]
ధైర్యముచేత గుండెబిగబట్టుకొని వచ్చుచున్నాఁడని [illegible]
మైనది. దివిటీలు తదాది వారిద్దఱి ననుసరించెను. గుహా[illegible]
పులోనికిఁ బోయిరి. అచ్చట నొక స్త్రీ కూరుచుండెను. [illegible]
మిక్కిలి వృద్ధురాలు. ఆ నాఁటి లెక్క ప్రకార మామెకు [illegible]
డువందల యేండ్లుండవచ్చును. ఆమె యొడలంతయు [illegible]
తలుపడియుండెను. శరీరము శుష్కించియుండెను. ఆమె [illegible]

[illegible]లు ప్రోగువలె నున్నది. నోటిలో దంతములు లేవు.
[illegible] నేత్రములు మాత్రము ప్రకాశమానముగా నుండెను.
[illegible] మెడలో నొక పూసలపేరు కలదు. ఆ పూసలయొక్క పరి
[illegible]ము ఒకదానికొకటిసరిపోదు. వర్ణసామ్యము లేదు. జాతి
[illegible]ములేదు. అవికొన్ని గవ్వలు, కొన్ని పెద్ద రుద్రాక్షలు,
[illegible] సన్నని యడవిపూసలు, నాల్గయిదు వ్రేలెడంత నిడివిగల
[illegible] ఆమె యొక చిన్నగుడ్డనుగొంతజఘనభాగమునఁగొంత
[illegible]భాగమున నమర్చికొనియుండెను. వక్షోభాగముమీఁద
[illegible] గుడ్డ తిరిగి తిరిగి జాఱి క్రిందబడి పోవుచుండెను. ఆమె
[illegible]మయినచో నా గుడ్డను అమ్మపైకిలాగి మెడకు
[illegible]యున్న యొక సన్నని పూసలపేరులోనికి దానికొం
[illegible]పును. ఆమెను జూచినచో నాయంధకారములో నా
[illegible]ద్వారములోఁ బీటపెట్టికొని కూరుచుండిన యొక పిశాచ
[illegible]లెను. కాని జయద్రథుఁడున్నాఁడు. దివ్వటీలు పట్టుచున్న
[illegible]న్నారు. వారు నల్వురాటవికులు వేషములు కిరాత
[illegible]లు. వారు చాల వినయమవలంబించుచున్నారు. జయ
[illegible]డు నాగార్జునునితో నిట్లనెను. "ఈమె యే కోణంగి.
[illegible] భవిష్యత్తు చెప్పఁగలదు. తమరితో మనవిచేసితిని
[illegible]! తమచేతి నామెకుఁ జూపించినచో నామె మీ భవిష్య
[illegible]ఱుపును" అనెను. నాగార్జునునకు గొంతజుగుప్స కలి
[illegible] ఆయనపుట్టినదాది నిట్టి పరిస్థితినెఱుఁగఁడు. జయద్ర
[illegible]నతఁడు కొన్ని యేండ్లక్రింద గలిసికొనిరి. తన్నుఁజూచి
[illegible]రథుఁడు నమస్కారముచేసెను. ధాన్యకటకములో
[illegible]ర్వము నాగార్జునుఁడు జయద్రథునిఁ జూడలేదు. మీఁరె

వ్వరని యడిగెను. జయద్రధుఁడు నాగార్జునునితో
తన్నుగూర్చి చెప్పిన మాటలు నాగార్జునునకు
ములు ఘటించెను. అతఁడు పిచ్చివాఁడేమో యను
పిచ్చివాఁడు కాదని తెలిసెను. తమరిని నేను దరువాత
ర్శింతునని జయద్రధుఁడు వెళ్ళిపోయెను.

"నా మాటలు మీరు నమ్ముటకు నాకేయే
వచ్చునని తమతో మనవిచేసితినో వానిలోఁ గొ
నేను మీకుఁ జేసి చూపింతును. అప్పుడు మీరు నన్ను
వచ్చును. ఆ విద్యలు మీకు రహస్యముగా జూపిం
యును. తమరు రాజకుమారులు. సాహసించి నేను
యొకనాటిరాత్రి నావెంట వత్తురేని నేనొక చోటికిఁ
పోయెదను. అచట నామాటల యాథార్థ్యము మీకు
యును. ఇదిచాల రహస్యవిషయము. నేను మిమ్ము
కొన్నట్లు మీనుండి యెవరికిఁ దెలిసినను మీకు మీ
నెఱపుదునన్న విద్యాప్రదర్శనము చేయలేరు." అని చెప్పి
పోయెను. ఆ చెప్పుటలో వినయము కలదు. అధి
కలదు. బెదరింపు కలదు. తరువాత నొకనాటిరాత్రి
ఱచిన సంకేత ప్రదేశమునుండి జయద్రధుఁడు నాగా
గలిసికొని యగ్ని గ్రామమునకు దీసికొనిపోయి
పెద్ద గృహములో నాగార్జునునిఁ గూర్చుండఁబె
తన విద్యాప్రదర్శనము చూపెను. తొలుతఁ జిన్న
ప్రయోగములు చేసెను. ఒక కఱ్ఱపుచ్చుకొని దాని
వేసెను. అది పామయ్యెను. జయద్రధుఁడు దానితో
కొనఁగా నది మరలఁ గఱ్ఱయయ్యెను. ఆ మూల నొక గొ

డెను. ఆ గొంగళి పై కత్తి యొక కొంకె కఱ్ఱనుబాతి,
ళిని దాని మీఁద వేసెను. నాగార్జునునిఁ గన్నులు
కొని వెంటనే తెరువుమనెను. నాగార్జునుఁడు కనులు
కొని రెండు ఱెప్పపాటుల కాలములోఁ దెఱచెను.
ంకెకఱ్ఱయు గొంగళియును వెలుగుబంటి వెనుకకాళ్ళ
క నిలుచున్నట్లుండెను. ఆ భల్లూకము నాగార్జునునకు
లి సమీపమున నున్నది. నాగార్జునుఁడు జయద్రధుఁడు
ఱపుచున్నాఁడని మఱచిపోయి తన నడుములోని బాకును
నిఁబొడిచెను. గొంగళియు గఱ్ఱయు క్రిందఁబడెను.
ద్రధుఁడు నవ్వెను. అతఁడిట్టి వెన్నియో వింతలు చూ
అది వారి యిద్దఱి ప్రథమ సమావేశము. నాఁడు మొ
నాగార్జునకు జయద్రథుని మీఁద నొక లక్ష్యము పెరి
కాని యతనివద్దఁ గొన్ని యిట్టివిద్యలున్నవని మాత్రమే
నెను. తరువాత నొక యేడాది గడచిన తరువాత నీరహ
దేశమునకు నాగార్జునుఁడు రెండు మూఁడు సార్లు వెళ్ళిన
వాత జయద్రధుఁడే తనతో తన ఖడ్గవిద్యానైపుణ్యమును
ప్రస్తావించెను. అతఁడెవరో యాటవికుల వద్ద నింద్ర
దివిద్యలు నేర్చినవాఁడని నాగార్జునుఁ డిన్నాళ్ళనుకొను
ను. నాగార్జునుఁడు విశ్వసించలేదు. కాని నాగార్జునునకు
ద్య తెలియనిది కాదు. శ్రీముఖుఁడును విజయసింహుఁడును
ంకెఁ బెద్ద వారగుటచేత, వారికి నిరంకుశునితోఁ గలిసి
శుని తండ్రి ఖడ్గవిద్య నేర్పెను, ఆ దినములలో నాగా
ుఁడు చిన్నవాఁడు. ఇతనికి వయసు వచ్చిన తరువాత
శుని తండ్రి వద్దకు రోమపాదుఁ డితనినిఁ గూడఁ బంపిం

చెను. ఆయన కప్పటి కేదో వ్యాధిపట్టుకొన్నది. ఇతని [illegible]
సరిగా నేర్పఁజాలక పోయెను. ఇది యిట్లు చేయవల[illegible]
యిట్లు చేయవలయునని సర్వవిద్యా రహస్యములను [illegible]
నునకుఁ జెప్పెను గాని ఖడ్గవిద్యనోటితో నేర్చుకొన[illegible]
సిద్ధాంతముకన్న నాచరణము ప్రధానమయిన విద్య[illegible]
ర్శించుటలోఁ బ్రయోగించుటలో విజయసింహుఁడు [illegible]
మొత్తము మీఁద నధికుఁడని సర్వజనులకుఁ దెలియు[illegible]
తద్విద్యా రహస్యములు నాగార్జునునకుఁ దెలిసినంత [illegible]
వ్వరికిని దెలియదు. ఆ నాటినుండియు నేటివఱకును [illegible]
విద్యలిట్లున్నవి. ఆ విద్యాగురువులుందురు. ఆ విద్యల[illegible]
పలుమందికి నేర్పుదురు. వారా విద్యా ప్రదర్శనము చే[illegible]
కాని వారు విద్యాగురువులు. కోటలో ఖడ్గవిద్యా [illegible]
ములు జరుగునపుడు పలుమార్లు నాగార్జునుఁడు పరీక్ష[illegible]
నిర్ణాయకుఁడుగా మధ్యవర్తిగా నుండును. ఒకటి రెం[illegible]
యములు నాగార్జునుఁడు చెప్పఁగా విజయసింహుఁడు[illegible]
కుశుఁడును నేర్చుకొన్నవి గలవు. ఇది నాగార్జునుని [illegible]
పరిజ్ఞానము. అతఁడు కత్తియుద్ధము చేయ లేకపోయినను [illegible]
తెలిసినవాఁడు. ఎంతవాఁడయిన నెదురుగావచ్చి [illegible]
నేమియు చేయ లేఁడు. అందుచేత జయద్రధునితో [illegible]
విద్యావైశారద్యము నాకుఁ జూపించుమని యడిగెను. [illegible]
నొక మేఘమాలా పరిచ్ఛన్నాకాశమయిన నొ[illegible]
నాయింటిలో వీరిద్దఱు కత్తియుద్ధమాడిరి. జయ[illegible]
సామర్థ్యము నాగార్జునుఁడు తెలిసికొనెను. నా[illegible]
జయద్రధుని మీఁద గౌరవమేర్పడినది. తరువాత [illegible]

[illegible]ంగముల యందు జయద్రధుఁడు నాగార్జునునితో
[illegible]గ్యముగా నతఁడే రాజగునన్నట్లు మాటాడు చుండెను.
[illegible]డిన మాటలకర్థమేమిటని యడిగెను. అతఁడు
[illegible]డు. నీల యొక దేశమునకు రాణికాదగినదని విక్రముని
[illegible]టిలోని ప్రతీతి. ఆమెను గూర్చి నాగార్జునునకు గొప్ప
[illegible]మానము. ఆమె రాజనీతిజ్ఞురాలు. ఆమె భర్త యొక
[illegible]మునకు రాజయినచో నామె రాజ్యనిర్వహణము చేయఁదగి
[illegible] యన్నయూహ నాగార్జునునకున్నది. జయద్రధుఁడు
[illegible]ర్లు తాను రాజగునన్నట్లు వ్యంగ్యముగా మాటాడిన
[illegible] వాని బుద్ధి నీలను గూర్చి తనకున్న యాశాభిమాన
[illegible]చేతఁ దాడితమై కొంచెము కొంచెముగాఁ దానే దేశ
[illegible]కయిన రాజగునేమోయన్న భావమును రేకెత్తించి
[illegible]న్నది. ఇట్లు రెండు మూఁడేండ్లు జరిగిన తరువాత జయ
[illegible]డిట్లనెను. "నాకుఁ దమరు రాజగుదురని యొక విశ్వా
[illegible] కలదనెను. నాగార్జునుడు నా యన్నగారలిద్దఱున్నారు.
[illegible]ట్లగుదును? వారు పరదేశమేదయినను గెలిచి దానికి
[illegible] రాజుగా నియమింపవచ్చును.

జయ- 'అట్లు కాదు. అట్లుకాదు.' మఱియెట్లని
[illegible]ర్జునుఁడడుగఁగా జయద్రధుఁడు సమాధానము చెప్పఁడు.
[illegible]వాఁడు జయద్రధుఁడు నాగార్జునునితో నిట్లనెను. 'ఒకమహా
[illegible]లో నొక యక్షిణికలదు. ఆమె పవలెవ్వరికినిఁ గనిపిం
[illegible]. రాత్రులందు మాత్రమే యా గుహలో నుండును.
[illegible] వృద్ధురాలివలె గనిపించును. నిజానికి వృద్ధురాలుకాదు.
[illegible]క్షిణి. గాఢాంధకారములు క్రమ్మిన యే మహాకాసమని

యమునందో వానలు గ్రుమ్మరించుచుండగాఁ దల
నుటకు వీలులేక యడవిలో జిక్కువడిననాఁడు యా
ముగా నా గుహలోఁ బ్రవేశించినచో వాని నా
ప్రతారించును. నాకారీతి నొకసారి జరిగినది. నేనా
లోనికిఁ బోయి యది యేప్రదేశమో చూతమని
తాయి వెలిగించితిని? ఆ యక్షిణి కనిపించెను. పరమ
రాలుగాఁ గనిపించెను. నా దగ్గఱనున్న మంత్రము
చేత నాకామె యక్షిణియని దెలిసినది. నేనామెను
మంత్రములచేత వశపఱచికొంటిని. ఆమెకు భూతభవి
ర్తమానములన్నియుఁ దెలియును. ఆమె నాచేయి
సాముద్రికము చెప్పినది. నేను మిమ్ము నామె వద్ద
కొని పోవుదును. నా మనసులో నెందుచేతనో మీ
మునకు రాజగుదు రనిపించుచున్నది. మీకిద్ద ఱ
కలరు. అందుచేత నదిపొసఁగదు. నాకీయూహ యె
గలిగినదో తెలియదు. ఆమెనుబోయి కలిసికొ
చెప్పెను.

తరువాతఁ జాలసార్లు నాగార్జునుఁడాతని
సేయుటయు జయద్రధుఁడు తగినవేళ రావలయు
గొన్ని నాళ్లుజరిగిన తరువాత జయద్రధుఁడిట్లు చెప్పె
యక్షిణి సర్వదా ఇచ్చట నుండును. నడివర్షకాలము
యును. నాల్గయిదు దినములు వదలని ముసురు పట్టవల
ముసురునాళ్ళు నాల్గున్నవనఁగా నొకనాటి నడుమ
యామె వద్దకుఁ బోవలయును. ఆమె కృష్ణయవత
మహారణ్యముమధ్య నొకకొండగుహలో నుండును.

చూడవలయునన్న నామె నట్టి దినములందే చూతును.
చెప్పెను. నాగార్జునునకుఁ దొందఱ యెక్కువయ్యెను.
మూర్తితాల్చిన ప్రతీక్షయయ్యెను. అతనికి తాను
దునను దానికంటె నీల రాణియౌనన్నదానికిఁ బట్టరా
కోరికగా నుండెను.

ఈ ప్రతీక్ష నాగార్జునునకిట్లు ఫలించెను.

నాగార్జునుఁడు తన చేతిని యక్షిణికిఁ జూపించెను.
లు రెండు రాజకుమారుని చేతిలోని రేఖలుఁ విస్పష్ట
గనిపించుటకు దగ్గఱగావచ్చెను. యక్షిణి చూచెను.
విఱచెను. చేయితీసివేయుమని సంజ్ఞచేసెను. నాగార్జు
చేతిని వెనుకకు లాగుకొనెను. ఇంతలో నాల్గుకాగ
హఠాత్తుగా నారిపోయెను. గుహలో నొక వికటాట్ట
ము బయలుదేరెను. అంతవఱకు నాగార్జునునకు భయము
లేదు. అప్పుడతని కొక భయము వేసెను. ఈ జయద్ర
తన్నిచ్చటికి సంహరించుటకుఁ దీసికొని వచ్చెనా!
కేమి ప్రయోజనము? ఇది నిజమున యక్షిణీమాయయా!
క్షిణి తన యధీనము నందున్నదని జయద్రధుఁడుచెప్పెను.
ర్జునుడు తానొక్కఁడు. అది యక్షిణి యగునో కాదో
మాట. జయద్రధుఁడు నల్గురు దివ్విటీల వారు కలరు.
ముఖమున మువ్వురున్నారు. వారెనమండుగురు. దివ్వి
వారి వద్దఁ గత్తులులేవు. నాగార్జునుఁడు తన నడుమునకు
ణమువలెఁబెట్టికొన్న కత్తిని దెచ్చెను. అది తెచ్చినట్లెవ్వ
దెలియదు. అతఁడు నడుమునందుండి కత్తిని లాగెను.
సుని తండ్రి యతని కొక విద్య నేర్పెను. దాని పేరు

సర్వదిశారక్షిణి. ఆ కత్తిమెత్తనిది తాటియాకువలె వం
అది త్రిప్పుచుండఁగాఁ ద్రిప్పుచున్నట్లే తెలియదు. అత
డలిమీఁద దెబ్బపడదు. నాగార్జునుడీ సర్వదిశార
ప్రయోగించుచుండెను. ఇంతలో జయద్రథుని పెద్ద కం
వినిపించెను. 'ఓసి యక్షిణీ! నిన్ని గుహయందే బంధించె
ఈయన నాకుఁ బరమమిత్రుఁడు. ఆయన భవిష్యత్తు
చెప్పితీరవలయును. లేనిచో నష్టదిగ్బంధము చేసెదను.
గుహలోఁ బాతిపెట్టెదను. నీ యక్షమాయచేత నీ దివ్వె
ర్పితివి. వెంటనే వెలిగింపుము. ఇదిగో నేను నిన్ను బం
జోవుచున్నాను. ఈ మాటలు పూర్తియైనంతనే యా
తాలి కంఠమునుండి కొన్నిమాటలు వచ్చినట్లు వినిపించె
అవి విస్పష్టముగ లేవుగాని తెలియుచునేయుండెను. '
రాజు కాఁడు. అగుట కొక్కటే త్రోవయున్నది. ఇతని
గార్లిద్దరున్నారు. వారి మరణమునకితఁడు మార్గములు
నచోఁ గనీసము దానికి సహాయపడినచో వారు మరణించి
అప్పుడితఁడు రాజగును. ఇతఁడది చేయలేఁడు. చేసి
నితఁడు రాజగును. ఇతఁడు రాజయి యేమి ప్రయోజన
ఇతని భార్యయున్నది. ఆమె గొప్ప రాజనీతివేత్త్రి. ఇత
యున్నగార్లను సంహరించుటకు సాయపడఁడు. వారి మీ
గంటె నితనికి భార్యమీఁద ప్రేమ ప్రబలమైనచో వట్లు
వచ్చును''

ఇంతలో దివిటీలు మరల వెలిగినవి. అచట ము
కనిపించలేదు.

౧౨

వేదాద్రికి మూఁడు నాలుగు క్రోశముల కెగువఁ గృష్ణా
యుత్తర వాహినిగాఁ బ్రవహించి మరలఁ బ్రాగ్దిశకు
సముద్రమువఱకుఁ బ్రాగ్వాహినిగానే పోవుచుండును.
త్తర వాహినిగాఁ మలఁగినయెడ నాంధ్రరాజులు గొప్ప
ట్టిరి. అక్కడ నది మిక్కిలిలోతు. తరణము సులభ
నదికాదు. ఆ కోటకుఁ బ్రాగ్దిశయంతయు ధాన్యకట
కోటగూడ ధాన్యకటకములోనిదే. శత్రువులనుండి
ంచఁదగినదొక్క దక్షిణదిశయే. ఆవైపునను జాలదవ్వు
రాజ్యభాగమే. ఆకోట తొలుతటి దినములలోఁ జాల ప్రా
్యము వహించి యుండెడిది. విదర్భదేశాధీశు లెన్నాళ్లు
ంతులై యుందురో యున్నాళ్లు విదర్భాంధ్రులకుఁ జెలిమి
దునో అన్నాళ్ళు నాకోటను గుఱించిన భయములేదు.
కృష్ణా గోదావరుల నడిమిదేశము విదర్భాంధ్రము
మించి యుండెను. తపతి కెగువ నిషధ చేది దేశములుం
ఈ రెండు నదుల నడిమిభాగము బహుకాలముగా
్యయవనశకబర్బరహూణ జాతులు నివాస మేర్పఱచికొని
నుండెడిది. వారికి రాజ్యములు లేవు. అదియంతయు
రణ్యప్రదేశము. దేశనిష్కాసితులయిన రాజవంశీయులు
యచటనుండుటయు వారచ్చటి మ్లేచ్ఛ జాతులకు
కులుగా వ్యవహరించుటయు వారు తఱచుగాఁ గెలని

రాజ్యములమీఁద దండెత్తుటయు నాదేశపు రాజు
యినచో వారిని దండించి మరలఁ గొన్నాళ్లవఱకుఁ
కుండఁ జేయుటయు నిట్టి పరిస్థితి యనాదిగా వచ్చు
వారు భారతదేశ నాగరకతా విముఖులగుటవలన సు
లనము సాంఘిక మర్యాదలను వదలిపెట్టి యథేచ్ఛ
నుండి, సోమరులగుటచేత నేదియో తినుచు నెట్లో
గడపుచు జీవించుచు మ్లేచ్ఛులయి యాటవికులై,
కులై బ్రతుకుచు వచ్చిరి. అప్పుడప్పుడు వారి దండ
వలని భయ ముభయ నదీతీరాంతములవారి కుండెడిది.

ఈకథా కాలమునాటికిఁ జాలపూర్వము ను
నట్టి భయము విదర్భాంధ్రములకు లేదు. అందుచేతఁ
యుత్తర వాహినియై ప్రాగ్దిశకు మలఁగిన యాకోనలోని
మునకుఁ బ్రాధాన్యమును బోయినది. ఆకోట కొన్ని
యేండ్లనుండి నిరంకుశుని పూర్వుల యధికారములోనుం
నిరంకుశుని తండ్రి బ్రదికి యున్నన్నినాళ్ళు కోట యా
క్రింద నుండెడిది. అదుపులోననే యుండెడిది. క్రమ
ముగా నాకోటను గూర్చిన శ్రద్ధ సడలెను. వందలయే
నాదెసనుండి యాటవికుల దాడులు లేకపోవుటచేతఁ
నది యచ్చట నిత్యమైన యగాధప్రవాహమయి ప్ర
చుటచేత నాకోటమీఁది శ్రద్ధ సడలెను. నిరంకుశుని
చనిపోయిన తరువాత నిరంకుశునకు సముద్రతీరము
తొట్టుపట్టుమీఁది యధికారము ప్రాప్తించిన తరువాత
కోటవంకఁ జూచెడివారే లేకపోయిరి. నిరంకుశున
లేరు. తమ్ములు లేరు. ఒక్క చెల్లెలు కలదు. ఆమె పేరు

జాంబవతి నాగార్జునునికంటెఁ జిన్నది. విజయసింహుని
మిక్కిలియుఁ జిన్నది. ఆకోటలో నిరంకుశుని తల్లియు
వతియు నివసించుచుండిరి. నిరంకుశుఁడు నతని భార్య
దొట్టుపట్టునందున్న రాజభవనములో నివసింతురు.
జేని వచ్చి తమవద్ద నుండుఁడని నిరంకుశు డెంత
ను దల్లి వినలేదు 'మీతండ్రిని బెండ్లిచేసికొని నేనీ
వచ్చితిని. వచ్చినది మొదలొక్కనాడైనను నేనడుగు
ఁ బెట్టలేదు. నేను రాణిని. ఈకోటవాది. నా ప్రాణ
టనే పోవలయును. మీతండ్రి యిచ్చటనే మరణించిరి.
చోట్లఁ దగులఁబెట్టిరో నన్ను నచ్చోటనే తగులబెట్ట
' ననెను. తల్లి కొఱకు నిరంకుశుఁడు చెల్లెలినిగూడ
లనే యుంచవలసి వచ్చెను. ఒంటరిగా నుండుటయేమి
పరిచారిక లున్నారు. పరిచారకులున్నారు. మఱియు
నదీతీరము మిక్కిలి క్లిష్టమయిన వ్యవహారము.
వైపులను బల్లెవాండ్ర యిండ్లు కోటగోడలనానికొనియే
న్నవి. మఱికొందఱు రాజవంశమువారి చిన్న చిన్న కోట
దగ్గఱ దగ్గఱలోననే యున్నవి. ఈకోట వద్దనుండి
గా వ్యాపించిన యీ దీర్ఘమైన ధాన్యకటకమని వ్యవ
బడుచున్న పలుదుర్గములకు దక్షిణపువైపున సముద్ర
వఱకు వెడల్పయిన రాజమార్గము కలదు. నిరంకు
గుఱ్ఱము నెక్కినచో డెల్లవాఱుకడ బయలుదేరును.
తిరుగకమున్న తనకోటకువచ్చును. ఆ సాయంకా
నారాత్రి యచటనుండి మఱునాడు పవలు రెండు
దాటకముందు తన యుద్యోగభూమికి జేరును.

నిరంకుశుఁడు తోఱ్ఱుపట్టుమీఁది యధికారము గ్ర[illegible]
పోయెడివాఁడే. తనతండ్రి ఖడ్గవిద్యా గురువగుటచేతఁ [illegible]
బ్రతికియున్నన్ని దినములు తమకున్న భూములమీఁద [illegible]
శ్రద్ధ వహించలేదు. వానిని సేద్యము చేయుచున్న కృషీ[illegible]
విరికీయ వలసిన యాఱవభాగములో సగానికి స[illegible]
పావిచ్చి కొన్నియేండ్లు పండలేదని ఋణపడి యాయ[illegible]
వచ్చి బతిమాలికొని యాయన దయతో వదలిపెట్టి, [illegible]
విధములుగా వారి రాబడితగ్గెను. నిరంకుశుఁడు కూడఁ [illegible]
బుద్ధివచ్చువఱకుఁ దండ్రివలెనే వ్యవహరించెను. అప్పు[illegible]
నను దమ భూములమీఁది షడ్భాగమును జాగ్రత్తగా [illegible]
కొన్నచో నిలువఁ ద్రొక్కికొన వచ్చును. కాని రోమ[illegible]
వారి స్థితి చూచి నిరంకుశునకు నీతోఱ్ఱుపట్టుమీఁది య[illegible]
మిచ్చెను. ఆకాలమున దోఱ్ఱుపట్టుమీఁది యధికార[illegible]
గొప్పపదవి. రాబడియెక్కువ. అతఁడు సేనానాయక[illegible]
బాటివాఁడు. సేనానాయకులు పదిమంది యుందురు. [illegible]
పతులు. దళాధిపతులు కొన్నివందలమంది యుండవ[illegible]
తోఱ్ఱుపట్ల యధికారులు సేనానాయకులతో సమా[illegible]
మహారాజ్య రాజకీయ రహస్యచర్చాసభలో మం[illegible]
సేనాపతులు, తోఱుపట్టు నధికారులు, దుర్గాధిపతులు [illegible]
దరుండురు. అందరి సంఖ్యయు వందకు మించియు[illegible]
అది మహాసభ. ఆమహాసభయే రాజ్యముచేయును. [illegible]
నలుబదియేండ్ల కొకసారియైనను సమావేశము కావ[illegible]
కాకపోవచ్చును. ఎవరయిన పరరాజు దండెత్తి వచ్చు[illegible]
నని వార్త తెలిసినపుడే యీసభ సమావేశము జ[illegible]

[illegible]వప్పుడిది సభయని పేరేకాని దానికి సమావేశము జరుగు
[illegible]ట్యదలేదు. సేనానాయకులు మంత్రులును శేషింపఁ
[illegible]గాఁ దక్కిన దుర్గాధిపతులు తోఱ్ఱుపట్ల యధికారులు
[illegible]మించుగా స్వతంత్రులు. వారి పాలనముక్రింద నెన్ని
[illegible]ములుండునో యా గ్రామములమీఁద వారే సర్వాధి
[illegible]లు. కాని వారు గోమపాదునిక్రింది యుద్యోగులు.

ఇట్టి పదవి తాను తనకోటకధికారి యగుటచేత నిరం
[illegible]కుండనే యుండెను. తోఱ్ఱుపట్టున కధికారియగుటవలన
రెండు పదవులు తనయందుండును. తోఱ్ఱుపట్టునధికారి
[illegible] గ్రామములుండవు. పదిపండ్రెండు గ్రామములు పశుసంప
[illegible]నియుండును. ఆగ్రామములలో నితరవర్ణములవారుండరు.
[illegible]పాలకులే యుందురు. ఈ పండ్రెండు గ్రామములలోనున్న
[illegible] సహస్రములయిన గోవులు రాజుగారివే. అనగా రాజ్య
[illegible]కు జెందినవే. కాని యొక గ్రామములోని గోసంపద
[illegible]యుఁద దధికారిది. ఒక తోఱ్ఱుపట్టు నందధికారియైన
[illegible]కిఁ బండ్రెండవ భాగము సంపద వానిదన్నమాట. దాని
[illegible]డఁ జాలరాబడివచ్చును. అతనికి వేయి గోవులున్నవని
[illegible]ము. అతనికి సహస్రగోధనమున్నదని చెప్పికొందురు.
[illegible]గోధనము నిత్యవృద్ధి పొందెడిధనము. సహస్రగోవులుండి
[illegible] సులభముగా నేఁడాదికి రెండువందల మూఁడువందల
[illegible]క్రిందికి రాదగిన గిత్తలు చేతిలోనికివచ్చును. అది యం
[illegible] బంగారము, వెండి. ఈ గిత్తలను కృషీవలులు కొం
[illegible] మెచ్చులుకొందురు. అనఁగా నాటవికులు. వారు పశు
[illegible] గొనిపోయి యడవులలో వానిని మేపికొనివచ్చి వానిని

వ్యవసాయపు టూళ్ళమీఁద నమ్మికొని తీసికొనిపోవు
దురు. బంగారము వెండియు, దులములుగా, జిన్న
ముద్దలు ముద్దలుగాఁ గరగింపఁబడి వ్యవహారమునందు
వినిమయమునకు దాఁటిన. క్రయవిక్రయములు బంగారము
వెఁడితో జరుగుచుండును.

అందుచేత నిరంకుశుఁడు తల్లినిఁ జెల్లిలిని
కోటలో వదలిపెట్టి తాను తన భార్యయుఁ దన
పిల్లలు తన యధికార ప్రదేశమున నుండుచుండిరి. తన
వద్ద నామె పినతల్లికూడ నున్నది. ఆమె యనాదినుండి
దన కుటుంబములోనే యున్నది. ఆమె కెవ్వరును లేరు.
కుటుంబము నాశ్రయించి యున్నది. ఆమె మిక్కిలి
రాలు. కాని యామె కనుచూపు చెడలేదు. దంత
చెడిపోలేదు. పరిచారకలను మించి యేపనియైన జే
ఆమె యున్నచోఁ బరిచారికల కందఱకు భయము.
యిచ్చటి భూములమీఁది రాబడి నామె తన తండ్రి
నెక్కువ గడుసుగా రాబట్టును. అందుచేత నిరంకుశుఁడు
యముగాఁ దల్లిని చెల్లెలి, నామె పర్యవేక్షణక్రింద వది
నెలకొకసారియో రెండునెలల కొకసారియో పోయి
వచ్చుచుండును. ఒకొకప్పుడు పది దినముల కొకసారి
వెళ్లవచ్చును, ఆకోటగోడ దృఢమయినదిగాని లోని
నము చిన్నదే. నాలుగయిదు గదులున్నవి. ఒక గది
వంటచేసి కొందురు. ఒక గది తండ్రిది. మరి రెండు గ
తనదొకటియు, జాంబవతి దొకటియు, వంటగదిలో
జాంబవతి గదిలోనికి దారియున్నది. తన తండ్రి గదిలో

గదిలోనికిఁ ద్రోవయున్నది. తనగదిలోనుండి తండ్రి
నికిఁ ద్రోవయున్నది. వంటగదిలోనికిఁ ద్రోవయున్నది.
ది విశాలమయినది. తనతల్లి ఇపుడు సర్వదా తనతండ్రి
నే యుండును. ఆమె పినతల్లి యెప్పుడయినఁ బనియు
తక్కిన మూఁడుగదులలోని కెప్పుడయిన వచ్చును
వంటగదిలోనే యుండును. అది గదికాదు. పెద్దచావడి.
వడిలో నొక వైపున వంటచేయవచ్చును. నడిమి భాగ
యు భోజనములు చేయుదురు. రెండవవైపున నామె
ను. ప్రతిదినము రాత్రులందు భోజనము చేసెడి
తాను మంచము వేసికొని పరుండును. ఆమెకుఁ దన
గారి కూతురయిన తన తల్లిమీఁద కంటె జాంబవతి
నెక్కువప్రేమ.

శ్రీముఖుఁడును విజయసింహుఁడు నాకోటలో ఖడ్గ
నేర్చుకొనునపుడు జాంబవతి నాల్గయిదేండ్ల పిల్ల. పసి
నామెయందమింత యని చెప్పవీలులేదు. బంగారపు
తెలిదీవినుండి దిగివచ్చిన కందు. ఆమె కేఁడెనిమి
వచ్చువఱకు శ్రీముఖ విజయసింహ నిరంకుశుల ఖడ్గ
భ్యాసము సాగుచునే యుండెడిది. శ్రీముఖ విజయ
లు తరువాత నింటికి వచ్చిరి. వచ్చిన తరువాతఁ బం
పదమూఁడేండ్లు జరిగెను. శ్రీముఖ విజయసింహులు
డును వారి యింటికి వెళ్లనేలేదు. విజయసింహునకు
ము మనసులో జాంబవతి జ్ఞాపకమందే యుండెను.
ఆమె నెనిమిది తొమ్మిదేండ్ల వయసులోఁ జూచెను.
యాపిల్ల జగన్మోహినిగాఁ గనిపించుచుండెను.

బాల్యమునందుఁ గూడ జీవున కెక్కడో లింగభావము [illegible]
అది యవ్యక్తముగా నుండును. కొందరికి వయసురాక [illegible]
తద్భావము విజృంభించి యుండును. కొందఱకు [illegible]
వచ్చిన తరువాతఁగూడ దద్భావము నిదురపోవుచునే [illegible]
డును. మానవజాతియొక్క పుం స్త్రీభావన, భిన్నభిన్న [illegible]
సంస్కారములనుబట్టి భిన్న భిన్న విధములుగాను [illegible]
ఒక జీవునియొక్క తద్భావన ధర్మము నతిక్రమించి [illegible]
డునుబోదు, మరియొక్కని భావన మనస్సు నందెన్ని [illegible]
పోయినను శరీరముతో సంఘధర్మము నతిక్రమించదు [illegible]
రొకని భావన మనస్సునందుఁ జెలరేగదు. తత్ [illegible]
సం దధర్మాచరణము చేయును. మరియొకని మనస్సు [illegible]
తమును రెండును దుష్టములే. వేఱొకజీవి మనస్సు [illegible]
దుష్టుఁడు, శరీరముచేత దుష్టుఁడు, కాని వాని పశ్చాత్ [illegible]
నకు మితి యుండదు.

ఇన్నియు నింక నెన్నియు భేదములుగా మానవ [illegible]
తిలో స్త్రీపురుష సంబంధ భావన యెప్పుడెచ్చట [illegible]
నో చెప్పుటకు వీలుండదు. విజయసింహునకుఁ జన్మ [illegible]
జాంబవతిమీఁదఁ బ్రేమ కలదు. అప్పటికి జాంబవతి [illegible]
చిన్నపిల్ల. విజయసింహునకు వివాహయోగ్య వయ [illegible]
రాలేదు. విజయసింహుఁడు తన చిన్నప్పుడు తాను [illegible]
వతిని వివాహము చేసికొనవలెనని యనుకొనెను. [illegible]
మనసులో ననుకొన్నాఁడని యెవరికిఁ దెలియును? [illegible]
గాక, వారికి వీరి కిచ్చి పుచ్చుకొనుటలు తరతరములుగా [illegible]
వేఱు వేఱు బంధుత్వములున్నవి గాని యిచ్చి పుచ్చు [illegible]

[illegible]త్వములు లేవు. పరుస యగునో కాదో కూడఁ దెలి
[illegible] ఆ విచారణయే లేదు. విజయసింహునియొక్క వివాహ
[illegible]వన జరిగినపుడు నేనామెను జేసికొందునని తాను తల్లి
[illegible]తో జెప్పవలయుననుకొన్నాఁడు ఇద్దరి వద్దను దన
[illegible] చనవులేదు. రాజవంశములలోని మరియాదలవి యొక
బాలకులకుఁ గొంతయీడు వచ్చినంతనే వారి నివ
[illegible] మేడలు వేఱు. వారి పరిచారకులు వేఱు. వారి పాలన
[illegible] వారి విద్యాగురువులు వేఱు. నూటికిఁ గోటికిఁ బోయి
[illegible] జూడవచ్చును. అట్లె తల్లిని దర్శింపవచ్చును. ఈ
[illegible]ఁ దానెవరితోఁ జెప్పును! ఇదిగాక యతని జీవితము
[illegible]లి ఖడ్గవిద్యాభ్యాసములోననే గడపెను. నిరంకుశునకుఁ
[illegible] విధమయిన యంతర్మాత్సర్యము బలిసెను. ఆమా
[illegible]ము తమ యిద్దరిమనసులమాత్రమే యుండెనేగాని
[illegible]కిని దెలియదు. తన గురువు బ్రదికియున్నచో మీ
[illegible]ను జాంబవతిని నాకిమ్మని తాను పోయి యడుగ
[illegible]ను. అడుగవలయునని చాలసార్లను కొన్నాఁడు. గుండె
[illegible] చాలలేదు. తన వివాహ విషయములోఁ దానెవఁడు!
[illegible] యెదో సంబంధము కుదుర్చును. తాను బెండ్లాడి తీర
[illegible]ను. తాను తండ్రి నెదిరించి యొకయువతినిఁ బ్రేమించి
[illegible]హమాడినచోఁ దండ్రి తన్ను తనదారి తన్నే చూచు
[illegible]నును. దేశమునుండి వెడలిపోవలయును.
తన గురువు చనిపోయిన తరువాత నధికారి నిరంకు
[illegible] తమ యిద్దఱినడుమ గర్భశైత్యములు కలవు. తానది
[illegible] నిస్సందేహముగా నిరాకరించును.

ఇట్లుండఁగా నిరంకుశునకుఁ దొంటిపట్టుమీఁ
కారము వచ్చెను. కొన్నాళ్లు గడచిన తరువాత వి
హునకొక యూహతోఁచెను. నిరంకుశుని తల్లి యామె
తల్లియున్నది. వారిద్దఱే యుందురు. తాను రాజకుమా
ఆ యింటిలోఁ జనవు కలవాఁడు. ముసలమ్మకుఁ దన
మిక్కిలి ప్రేమ. తానుబోయి గురుభార్యతో నీప్రసంగము
నచో నామె యనుకూలించినదో నామెయే తన కొ
జెప్పును. అప్పుడు తాను నిరంకుశునితో మాటాడవ
ఇట్లూహించి నిరంకుశుఁడప్పటిలోఁ దనతోటిపట్టువది
కోటకు వెళ్లఁడని తెలిసికొని రహస్యముగ వారికోటకు
నిరంకుశుని తల్లియు నామె పినతల్లియు విజయసింహ
రించిరి. ఎన్నాళ్ళకుఁ గనిపించితివి నాయనా! యనిరి.
ఫలహారములు చేసిపెట్టిరి. అప్పటికి జాంబవతి యా
అచ్చటఁ బెద్ద నంతఃపురములేదు. కనుక నలవాట్లు లేవు.
జయసింహునివద్దకు జాంబవతియువచ్చెను. తానెని
పిల్లయైనపుడు విజయసింహునితో నెట్లు మెలఁగినదో
మెలఁగెను. కొంతనవ్వాట, కొంత పరియాచకములు,
మర్యాదలు, ప్రొద్దుక్రుంకుదాక పరమోత్సాహముగాఁ
రమణీయముగాఁ గాలమంతయు గడచెను. విజయసిం
డింటికిఁ దిరిగివచ్చెను. ఆప్రస్తావనయే చేయలేదు. ఏమి
వలయునో యతనికిఁ దెలియలేదు.

కొన్ని నెలలు గడచిన తరువాత మఱల వెళ్లె
యందు వారు జూపించిన యాదరమున కేమియు లో
లేదు. కాని జాంబవతి మొదటిసారి వచ్చినంత చ

గ్గఱికి రాలేదు. అట్లు మాటాడలేదు. దూరముగా నుం
కాని తానామె వంక చూచినపుడు విలాసముగా నవ్వె
ను. ఇదమిత్థమని నిర్ణయించరాని యొక లేత సిగ్గామె
యుఁ గనిపించెను. కొంత సేపతఁడచట నుండి మఱల
కిఁ దిరిగివచ్చెను. అంతటితో నతనికిఁ దాను ధైర్యము
కొని తల్లి నడుగలేనని తెలిసెను. పైన నామె తల్లి
లేదు. కనుకనే రెండవసారి జాంబవతి తనతోఁ దొలి
చనవు నెఱప వీలులేకపోయినదని యతఁడనుకొనెను.

కొన్నాళ్ళకు మిక్కిలి సాహసించి యొకనాఁడు వెళ్లెను.
ను జాంబవతి తనయున్న చోటికి రాలేదు. ఒక్క
యే కనిపించెను. ఆకనిపించినప్పుడు జాంబవతి పైనుండి
సిగ్గుల బరణియయ్యెను. అతఁడు నామె తల్లియు ము
ల్లియు గూర్చుండి మాటాడుచుండఁగా ముత్తవతల్లి
నెను. "నాయనా! మాఅల్లుడు గారు జాంబవతికి ఖడ్గ
నేర్పెను. నీకుఁ దెలియునా? నీవు ఖడ్గవిద్యలో గొప్ప
వందురు. ఆమెను బరీక్షించరాదా" యనెను. నిరంకు
తల్లి మాటాడలేదు. అంతటితోఁ బ్రస్తావన ముగిసెను.
నితఁడచటికిఁ బోనేలేదు. అతఁడచ్చటికిట్లు రెండు
సార్లు వెళ్ళినవార్త నిరంకుశునకుఁ దెలిసినట్లు నిరంకు
చూపులలో విజయసింహుఁడు గ్రహించెను. యువరాజ
షేకము జరిగెను. నాఁటి ఖడ్గవిద్యా ప్రదర్శనములో
శుని లక్షణము చూచినచోఁ దన్నతఁడు గాయపఱుప
ని యెంచినట్లు తోఁచినది.

ఇది యిట్లుండఁగా భామతోడి తన సంసార [illegible] ర్యము నిండుగాఁ బ్రవహించు తేనె కాలువకుఁ బ్ర[illegible] నొక సన్నని కొబ్బరిపాలవంటి నీళ్లుగల సెలయే[illegible] దన సౌందర్యాభిలాష ప్రవహించుచున్నదని యతఁడు [illegible] కొన్నాఁడు. తాను వివాహమాడినను దన వదినె[illegible] నాపదునేను దినములు రమణీయమయిన యొక మహా[illegible] పొందినను భామవలన శృంగార రసముయొక్క సర్వ[illegible] తాను జూఱగొనుచున్నను సర్వకాలములయందు వి[illegible] హుని మనసులో నొకమూల జాంబవతి తొంగి చూ[illegible] యుండెను. ఆమెమీఁది యనురాగమట్లే యుండెను. [illegible] తనకును జాంబవతికిని సంబంధమేమియు లేదు. ఊరక యే[illegible] చూచి రావచ్చును. పూర్వమునకువలె నామె తల్లియు[illegible] పడనక్కఱ లేదు. తానైన నూఱక చూచివచ్చు[illegible] పోయి యూఱక చూచినందున ఫలమేమి? కాని మన[illegible] తృష్ణ యెట్టిదో. తృష్ణయన్నది విచిత్రమైన పదా[illegible] దానిపై రంగు వేయు. లోనిరంగు వేయు. లోననే పది [illegible] లుంపవచ్చును, మనసు తన్నుఁ దాను బ్రతారించు[illegible] టలోఁ జాలనేర్పరి. మనసు తన్నుదాను బ్రతారించుకొ[illegible] బ్రతారించుకొనుట లేదనుకొనును. ఏమయిననేమి! [illegible] వెళ్లెను. ఈసారి జాంబవతి తనతో వచ్చి స్వేచ్ఛగానే మా[illegible] డెను. తల్లి యభ్యంతర పెట్టలేదు. ఆమె ముత్తవ [illegible] ఖడ్గవిద్యా ప్రస్తావనము చేసెను. తల్లి జాంబవతికి [illegible] సంబంధము చూచిపెట్టు మనెను. కొంత సేపుండి [illegible] సింహుఁడు తిరిగివచ్చెను. కాని యింటికిఁ దిరిగివచ్చుచు [illegible]

[illegible] తన మొదలఁ బొందిన లజ్జతో మధురపానీయ మంది [illegible]ము హస్తాంచలము స్పృశించుటయుఁ జూచిన యొకటి [illegible] చూపులును విజయసింహునకుఁ జిత్రములుగాఁ గని [illegible]ను. చిత్రములేమిటి! భామవద్దఁ దానునేర్చికొన్న తాను [illegible]న తనకు బరిచితములయిన ప్రథమ సమాగమాధ్యా[illegible]ములోని కొన్నియంశములవియే. అప్పటినుండి విజయ[illegible]ఁడు జాంబవతీరహస్యసమాగమాభిలాషాదూషిత చిత్త[illegible]మై ప్రవర్తించుచుండెను. దివాసమయము లందెన్ని[illegible] వారియింటికి వెళ్ళి యేమి ప్రయోజనము? తల్లియు [illegible]త్తవ తల్లియు నెప్పుడు నుందురు. తానివలెకే వివాహి[illegible] గనుక వివాహ పునఃప్రస్తావన లేనేలేదు. ఆమెతో [illegible]స్యముగాఁ దాను గలియవలయును. అప్పుడామె నిజ[illegible]ఁ దనయందుఁ బ్రేమగలిగిన దయినచో నీసౌందర్యాభి[illegible]కొక పరమార్థము కలుగును. అచటికి రాత్రులందుఁ [illegible]పుట యెట్లు? పోయినచో లోనికిఁ బ్రవేశించుట యెట్లు? [illegible]ను మేల్కొలుపుట యెట్లు? ఈమెలకువలన్నియు సిద్ధిం[illegible]ఁగాను వారికి గోటలోని యాచారములు వారి యింటి [illegible] యాచారములు వారెవ్వరెచటనెచట నిద్రింతురో [illegible]ము తెలిసికొనవలసి యుండెను. అందుకొసమయిన మఱి [illegible]సారి పోవలయును. ఎన్నిసార్లు వెళ్ళిన నన్నిసార్లను [illegible]చట నుండగా నిరంకుశుఁ డచ్చటికి వచ్చుట జరుగ[illegible] చూచుకొనవలయును.

ఇన్నిసార్లు వెళ్ళుచున్నందుకుఁ దల్లియు ముత్తవ [illegible]యు నేమనుకొనినో తెలిసికొనవలయును. ముత్తవ లక్షు

ణము తెలిసికొన్నాఁడు. ఆమెకుఁ దొలుతటి నుండియు
వతియుఁ దాను గలసియుండవలయుననియే వాం
చున్నట్లున్నది. అభ్యంతరమంతయుఁ దల్లిదే. ఆయభ్య
తుయినను నిరంకుశోపదిష్టమేమోయని యనుమానము.
కాక అచటఁ దానే కత్తివిద్య నేర్చెనా? యువ
నేర్చెను. నాగార్జునుఁడును నేర్చెను. వారెప్పుడు నచ
బోరే. తానేలపోవలయును? తానచ్చటి కెందుకుఁబో
పలుమంది చూచిరి. ఎందుకనుకొందురు? విజయసింహుఁ
నిశ్చయము చేసికొనెను. ఏమయినను సరే. తానీసారి
పోవలయును, సర్వము తెలిసికొని రావలయును.

వెళ్లెను. జాంబవతి మఱలఁ జనువుగానే ప్రవర్తిం
తల్లి కిష్టములేనట్లే కనిపించెను. కాని యామె యేమియు
లేదు. ముత్తవతల్లి వారిద్దఱిని గలిసి పలుమాటలలో
దూరపుటర్థములు వచ్చునట్లు వారిద్దఱు భార్యాభర్త
నచో నెంత బాగుండునన్న భావము దూరముగా భా
నట్లు పదిసార్లు చమత్కారములు చేసెను. జాంబవతీ!
విజయసింహునితో యుద్ధమాడుము. చూతుమని మా
సార్లు హెచ్చరించెను. మూఁడవసారి జాంబవతి తాను
వెనుకకు బిగించికట్టి పైటకొంగు వెనుకనుండి తీసి నడు
బిగించి కత్తియు డాలును బుచ్చుకొని వచ్చెను. విజ
హునివద్ద డాలులేదు. కత్తియును లేదు. రాజకుమార
తుయిన బొడ్డులోని బాకుమాత్రమే యున్నది. అతఁడు
తనవద్దఁ గత్తి డాళ్ళు లేవన్నట్లభినయించెను. వారి యిం

కు డాళ్ళకు లోపమేమి! ఆమె రెంటినిఁ దీసికొనివచ్చి
చ్చెను.

వారి యిల్లెంతటి మేరఁ గట్టబడియున్నదో యంతటి
యింటికుత్తర దిశయందుఁ గృష్ణానది నానికొని ఖడ్గ
రంగభూమి కలదు. ఇప్పుడా రంగభూమివంకఁ జూచెడి
లేరు. అందులో నైదాఱు గజముల మేర మాత్రము
చెము బాగుచేయించి జాంబవతి యపుడపుడు తానచట
చేయుచుండును. ఈ యిద్దఱచ్చటనే కత్తియుద్ధమాడిరి.
కుని తండ్రి యభ్యాసములేకుండ సిద్ధాంత పూర్వక
న విద్య నాగార్జునున కెంతచెప్పెనో జాంబవతి కంత
ను. నాగార్జునునకు జాంబవతికిని భేదముకలదు. నాగార్జు
వాని నెప్పుడు నభ్యాసములోఁ బెట్టినవాఁడు కాఁడు.
గురువుచెప్పినట్లే తానితరులకుఁ జెప్పినవాఁడు తాన
ము చేసినవాఁడు కాఁడు. ఇతరులమీఁదఁ బ్రయోగించిన
కాఁడు, కాని యితరులు తనమీఁదఁ బ్రయోగించినచో
ఇదియా ప్రయోగమని తప్పించికొనఁ గలఁడు.
యే. జాంబవతి పలుసార్లభ్యాసము చేయుటలోఁ దండ్రి
పూర్వకముగఁ జెప్పిన వీని నన్నిటినిఁ దానొక్కర్తుకయే
యను ప్రత్యర్థి యెదురుగ నున్నాఁడని మనసులోఁ
చుకొని వాని నన్నింటి నభ్యాసములోనికిఁ దెచ్చి
ది.

విజయసింహుఁ డాజానుబాహువు. నిత్య వ్యాయామ
శరీరుఁడు, కొంచెము చామనచాయ మేనివాఁడు.
లాఘవమైన శరీరము కలవాఁడు. సింగమువంటివాఁడు.

జాంబవతి యతని ప్రక్కననిలుచున్నచో నతని
దాక వచ్చును. పలుచని శరీరముకలది. కాని వ్యా
ము చేత నామె యొడలు ప్రేపచువ్వవలె నుండెను.
సంపర్కమెఱుఁగని యామె శరీరము గాలిలోఁ దే
చుండెను. ఆమె ధరించిన డాలుగాని ఖడ్గముగాని
భారమయినవి కావు. సులభములైన యాయుధములు. వా
నెదిరిని లఘువుగా నను కొన్నట్లు ఆ కత్తి యే దె
వచ్చినదో దెలియనియట్లు విలక్షణముగ గాయపరుపవ
అంత దీర్ఘము కానిదియు మిక్కిలి పలుచనిదియు స్ప్రి
నట్లు వంగునట్టిదియు నైన యామె చేతిలోని కరవా
చూపించిన చోటనే తగులునని చెప్పుటకు వీలు లేదు.
వాని డాలుయొక్క యంచునందు నామెకత్తి నడిమి
కము తగులవచ్చును. డాలు చివరకు నెదిరివాని యొ
కూరము లేనిచో నామెకత్తి ప్రక్కవాటుగా దిరిగి యొ
తగులవచ్చును. విజయసింహుఁడెంత లాఘవము కల
యినను మిక్కిలి తేలికయైన యామె శరీరముతోడి దూ
లకుఁ బ్రక్కవాటు దెబ్బలకుఁ దట్టుకొనుట కష్టమయి
యెను. యుద్ధము సమానులయందు జరుగవలయును.
సింహము. మరియొక సింహముతో యుద్ధమాడవచ్చు
ఎదురుగా వచ్చినది లేడి. దానికి భయము లేదు. దాని
దనకుఁ బ్రేమయున్నది. ఆ లేడికిని దనకువలెనే కోరలు
ములు గలవనుకొనుము. ఆ లేడి యా సింహము నెంత ప్ర
రించును. జాంబవతి విజయసింహుని నంత ప్రతారించిన

ఈ సుహృద్యుద్ధము పూర్తియగువేళకు జాంబవతి
మొగము కెక్కి శరీరమునందలి నరములుబ్బ
త్సాహము చేత మొగము వికసించి విజయలక్ష్మివలె
ను. విజయసింహునకు నాల్గయిదుచోట్ల శరీరము గీసి
పోయి నెత్తురు వచ్చుటయు జరిగెను. ఆ యుద్ధమును
చిన వారిద్దఱే. తల్లియును, ముత్తవతల్లియును. పరిచారిక
టికి వచ్చుటకు నిషేధింపఁబడిరి. యుద్ధములో జాంబ
నెరపిన యీ నైపుణ్యమునకుఁ దల్లి చాల సంతోషిం
తత్కాల సంతోషములో విజయసింహుఁడు పురుషుఁ
వివాహితుఁడనియు, జాంబవతి యవివాహితయు
ని మరచిపోయెను. అతనియెడలఁ గలిగిన చిన్నగాయ
జాంబవతి తడిగుడ్డతోఁ దుడిచి తన తండ్రిగారినాఁటి
ములలో నడుగుననున్న మిగిలిన కొంచెము మందులను
రాచుచు, బహుప్రసంగములు చేయుచుఁ దాను
ను నాతని నవ్వించుచు నీవు నన్నుఁ బసిపిల్లవలెఁ జూచి
తో యుద్ధమాడలేదు. నాకత్తియొడ్డాణమువలె నటు
తిరుగును, గనుక నీకీ చిన్ని గాయములయినవి. నీ కత్తి
త్తి అది వంగదు' అని యభినందించుచు క్షమాప
చెప్పుచు బుజ్జగించుచు, బ్రసంగము చేయుచు వళ్లు
చుఁ దన శరీరము నతని శరీరమునకు మిక్కిలి దగ్గఱగా
ట్లు నిలుచుండుచు నీపరిచర్యా సమయమునందుఁ దన
దజాతి యతని భుజముపైనను మొగముపైనను బడు
గా దానినిఁ దీసి సర్దికొనునపుడు వానిభుజ ముఖస్ప
బుద్ధిపూర్వకముగాఁ జేసినట్లు చేయుచుఁ జెప్పరానంత

విలక్షణమయిన ప్రేమను బ్రదర్శించెను. ప్రతి ల[illegible]
శృంగారమునందుఁ బర్యవసించుచున్నట్లే విజయసిం[illegible]
భాసించెను. ఈపరిచర్యా సమయములోఁ గొంత[illegible]
తల్లియు నామె ముత్తవతల్లియు దగ్గర లేకుండుటయు [illegible]
చెను. ఆసమయములో నితఁడు యాదృచ్ఛికముగా [illegible]
తానామె యూహుదేశము నంసదేశముల చేతిదండ[illegible]
నవుమునందుఁ దాకెను. ఆమె యీతాకుటను మ[illegible]
టయే కాక దానికి నవ్వినట్లుకూడ గనిపించెను.

ప్రసంగాపతితమయి యేగదిలో జాంబవతి [illegible]
చర్య చేసినదో యాగదిలో జాంబవతి యొక్క తెయ[illegible]
[illegible]ంచుననియు నాగదికున్న ద్వారమున కెదురుగాఁ [illegible]
[illegible]ంటిలో ముత్తవతల్లి నిద్రించుననియు నాద్వా[illegible]
మెప్పుడు తెఱచియే యుండుననియు దీపము వెలు[illegible]
యుండుననియు, అది యింటికి దక్షిణపువైపు గది. [illegible]
కున్న గవాక్షము మలయానిలాభిలాషవలన నిచ్చలు[illegible]
చియే యుండుననియు నామెతల్లి యీగదికి వాయవ్య[illegible]
నున్న కొంచెపు దూరపుగదిలో నిద్రించుననియు [illegible]
తెలిసికొనెను.

ఆమె తన స్పర్శలను సహించినపుడు నతఁడు [illegible]
వ్రేళ్ల నామె వ్రేళ్లతో నొకసారి కలిపెను. ఆమె [illegible]
సడలింపించికొనెను.

చివరకు బయలుదేరి వెడలిపోవుచుండఁగా [illegible]
కోటదాటి పొలములలోఁ గొంతదవ్వు తన్నుఁ బంపి[illegible]
వచ్చెను. విజయసింహుఁడు సాహసముచేసి యి[illegible]

[illegible]ప్పుడయిన నర్ధరాత్రమునందు వచ్చి నీగదియొక్క దక్షి
[illegible] గవాక్షమునందు నిలిచియుండు ననుకొనుము నన్ను
[illegible]పట్టఁగలవా? దొంగననుకొందువా! యనెను. "ఆమె
[illegible]వే కదా, దొంగవే యనుకొందును" అని నవ్వెను.
తరువాత మాటాడుటకు వీలులేకపోయెను. ఆమె
[illegible]పోయెను. ఒకనాఁడా దొంగ వచ్చెను. జాంబవతి భయ
[illegible]ను. తలుపు తెఱచెను. అతఁడామెను బలవంతముగా
[illegible] కొంతదవ్వు తీసికొనిపోయెను. ఆమె చాలసేపటికి
[illegible]ఁ దానువచ్చి తనగదిలోఁ బండుకొనెను. ఆనాటి నిశా
[illegible]మె యెన్నఁడు ననుభవించని భయమనుభవించినది.
[illegible] నెఱుఁగని సుఖమునను భవించినది. ఆ మిగిలినరాత్రి
[illegible]మె నరకమునకు స్వర్గమునకు నడుమనున్న యొకసన్నని
[illegible]వెంటఁ బోవుచున్నట్లుండెను. నడచుటకా తెరువు
[illegible]ను. కొంతసేపి స్వర్గములోఁ బోవుచుండును. మఱికొంత
[illegible]రకములోఁ బోవుచుండును. తానేమి చేసెనో ఎందుకు
[illegible] తనకేమియు దెలియదు. విజయసింహుఁడు రాగ
[illegible] తెఱచువరకు దనకుఁ దెలియును. ఏదోయొక మధుర
[illegible] తన హృదయముమీఁదఁ దాండవించెను. తలుపు
[illegible] తరువాతఁ దనమీఁదఁ దనకు నధికారము లేక
[illegible]ను. ఆవాంఛ బదులు భయమొక్కఁడు తన హృదయ
[illegible] సమాక్రమించెను. అతనితోఁ గలసి యున్నంతసేపు
[illegible]ఁ బ్రధానముగా నుండెను. లోపలనున్న యామధుర
[illegible] వెనుకనున్న చంద్రుని వెలుఁగు ముందున్న నల్లని
[illegible] గ్రమ్మినట్లే గ్రమ్ముచుండెను. మబ్బచ్చటనున్న

దన్నమాట నిజమే కాని వెన్నెల ప్రభావమే
యయ్యెను. ఆ మబ్బునకు వెన్నెలను దిరస్కరించు
లేకపోయెను.

ఆమెకా నిశాసమయమునందు నిద్రలేదు.
స్యము ముత్తవకుఁ దెలియలేదు. తల్లికిఁ దెలియదు.

ఇట్టి రాత్రులొక యేడాదిలోఁ గనీసము
ముప్పదియైనను గడచెను. ఇంత రహస్యమయిన
లోకమునందెట్లు తెలిసెనో! ఏడాది గడువకముందు
సెను. చాలమంది చెప్పికొనఁ జొచ్చిరి. జాంబవతి
దెలిసెను. ముత్తవకుఁ దెలిసెను. నిరంకుశునకుఁ
కోటలోఁ దెలిసెను. కాని యెవ్వరు నోటితోననరు.
వతి యాగదిలో నిద్రించుటలేదు. నిరంకుశుని గదిలో
చుట యారంభించెను. విజయసింహుని ప్రయాణము
డెప్పుడో తెలిసికొనుటకు నిరంకుశుఁడు నిత్యమును
ములు చేయుచునే యుండెను. నిరంకుశుఁడు తో
వదలివచ్చుటకు నేమియువీలుపడని దినములెప్పు
విజయసింహుఁడు తెలిసికొనుచునేయుండెను. విజయసిం
రహస్యచారులు తోఁబుట్టునఁగలరు. నిరంకుశుని
నున్న సేవకులలోఁ గొందఱు విజయసింహునికి
పడెడివారు. రాజకుమారుఁడని యొక గౌరవము.
చున్నాఁడని యొక యాశ. జాంబవతియందు వారికి
గౌరవమునకు జాంబవతికి నెవఁడో యల్పుఁడు భర్తకా
కుమారుఁడు భర్తయగుట వారికభిమానమయిన
కొన్నాళ్ళిట్లు సాగును. తరువాత విజయసింహుఁడు

వివాహమాడును. ఇద్దఱు ముగ్గురు భార్యలు గల
రాజకుమారులు పెక్కురుగలరు. ఇది సేవకుల యుద్దేశ్యము.
ణపు గదివదలి జాంబవతి తన యన్నగారి గదిలోఁ బండు
నుట యీ వ్యవహారమునకేమియు నభ్యంతరము కలుగ
దు. నిరంకుశునకుఁ దనయింటిలోని పరిచారకుల యంగీ
యు సహాయమును లేకుండనిట్లు జరుగదని తెలియును. వా
తో తెలిసికొనుటయెట్లు! అప్పటికి గొందఱి దండించెను.
ందఱి బెదిరించెను. వారు మాకుఁ దెలియదందురు. శిక్షను
ంతురు. ఒకరిద్దఱిని వెడలఁగొట్టెను. తరువాత నిరంకుశుని కే
సెను. ఇది తనంతట తానల్లరి చేసికొనుట యని. చెల్లె
మాటాడుట మానివేసెను. అతఁడు వచ్చి యింటిలో
న్నప్పుడు నామెయు నోరడిగియేయుండును. నిరంకుశునకొక
హతోచెను. అతఁడు రాజకుమారుఁడు కనుక సర్వత్ర
లకుఁ దనయందుఁగంటె నతనియందు గౌరవముండును.
నతని రహస్యాచరణము తాను బట్టుకొనలేఁడు. శీ
ఁడెట్లును యువరాజు. అతనిద్వారా నితనినడకను గుర్తు
సాధ్యముకాదు. నాగార్జునుఁడున్నాఁడు. నాగార్జును
ఁ దానెక్కువ చెలిమిచేసి తాను బ్రవర్తించుచున్నది.
రహస్యము దెలిసికొనుటకుఁ గాదన్నట్లు గుప్తపఱచి
ని ద్వారా తెలిసికొనవలయును. తనకుఁ గూడఁ జెప్పని
న్ని ఖడ్గవిద్యా రహస్యములు తన తండ్రి నాగార్జునునకును
జాంబవతికిని జెప్పెనని నిరంకుశునకుఁ దెలియును. మున్నెన్ని
సార్లు జాంబవతి నడుగవలయు ననుకొనెను. అది తన
న్నగారితనమునకు యోగ్యమయిన పనిగాదు. నాగార్జు

నుఁడు తనకంటెఁ జిన్నవాఁడయినను విద్య తనతండ్రిది
దా నతనివద్ద నేర్చికొనుటలోఁ దప్పులేదు. విజయసింహ
సాధించుటకుఁ దనకావిద్య యక్కఱలేదు. తాను
నేర్చిన రెండు మాయావిద్యల బలమున విజయసింహ
నెప్పుడు సంహరించిన నప్పుడే సంహరింపఁగల్గును.
విజయసింహుని రహస్యములు తెలిసికొనుటకు నాగా
స్నేహ మొకమిష. ఇట్లు నిర్ణయించికొనియతఁడు నాగా
నితోఁ జెలిమి నారంభించెను. ఈచెలిమి యైదాఱుమాస
సాగెను. నాగార్జునునిలో నిరంకుశుఁడు కొన్ని విపరీత ల
ములనుజూచెను. నిరంకుశుని కవియర్థము కాలేదు. ఒక
ప్పుడు నాగార్జునుఁడు మిక్కిలి యుత్సాహముగా నుం
ఒకప్పుడు దిగులుపడియుండును. ఆ కారణము లితని
యవు. అది పరాభవసంవత్సరము. వర్షర్తువు వెళ్ళిపోయి
వర్షఋతువునందు నాల్గయిదుసార్లు విజయసింహుఁడు
యింటికి వెళ్ళినట్లు తెలిసెను. విజయసింహుని నేర్పెవా
కొన్ని దినములు నిరంకుశుఁడు తాను తోఁటుపట్టునుండి
లుటకే వీలులేనట్లు నిర్మించుచుండెను. ఆ నాఁడు నాగా
నుఁడు మిక్కిలి దుఃఖతుఁడై యుండెను. నిరంకుశుఁడెంతో
యడిగెను. చివఱకు నాగార్జునుడిట్లనెను. "ఓయి! మన
ములో నొక మేధావి యొకమహాఖడ్గవిద్యానిపుణుఁడు రాజ్య
లన్నియు తలక్రిందులుసేయు ప్రతిభాశాలి యొక
మన రాజుగారి కొలువులో నుద్యోగమునకు వచ్చెను. అత
నాకును జాలస్నేహము. అతని కుద్యోగమీయలేదు సరిక
యతఁడు పరరాజు యొక్క రహస్యచరుఁడనియు, దు

ముఁ గొందఱు ప్రచారము సాగించిరి. అతనికొక సేనా
యకుఁడుగానో మంత్రిగానో నియమించినచో మనరాజును
భారత చక్రవర్తిగా జేయఁగలవాఁడతఁడు. సిరిరా మో
ఒడ్డుటయన్నది యిట్లే యుండును. అతనిని బంధించుటకు
జ్ఞమైనది. అతనిని వీరా బంధించువారు. అతఁడు నీళ్ళలో
నికి చేపవలెయోజనము నీదఁగలఁడు. అగ్నిలో విహరించఁ
ఁడు. ఉన్నట్లుండి భల్లూకమువలెఁ గనిపించఁగలఁడు.
తలను దాను చెప్పినట్లు వినిపింపఁగలఁడు. అతఁడు వీరి
లేదు. మఱల నతనిఁ గలసికొనుట కష్టముకదాయని నే
దుఃఖపడుచున్నాను. నాకుఁ గోపమువచ్చినది నీ పని
చేసిపెట్టెదను.

౧౩

శ్రీముఖున కొక కుమారుఁడు. ఆయనకుఁ బదియేండ్లు
న్నవి. నాగార్జునునకుఁ గుమార్తె. ఆమె కాఱవయేఁడు.

విజయసింహునకుఁ బిల్లలు లేరు.

నాగార్జునుని కుమార్తెపేరు సుభద్ర. సుభద్ర మిక్కిలి
నిపిల్ల. ఆమె యెప్పుడును బెదతండ్రుల యిండ్లలోనే
ండును. తెల్లవాఱకముస్నే భామపోయి సుభద్రకు

మేల్కొలుపులుపాడి, బతిమాలి బామాలి తనయిం
దెచ్చును. ఆమె కెప్పుడును గొండమీఁది కోతియే
యును. ఆ కొండమీఁది కోతి దిగిరావలసినదే. ది
పోయినచో భామ విజయసింహుని బ్రదుకనీయదు.
శ్రీముఖుని బ్రదుకనీయదు. అంతదాక నెందులకు,
పాడుఁడే యాకోతి దిగిరానిచోఁ గొండనే క్రింది
ఛేదించుచుఁ బైవఱకుఁ గొండను నేలమట్టము చేయును.
కోతి దిగి రానక్కఱలేదు. కొండయే నేల మట్టమగుసరికి
చేతి కందును. శ్రీముఖుని కుమారుఁడు గూడ నెంతో
బముగాఁ బెంచబడినాఁడు. కాని సుభద్ర గారాబమ
దానికిని పోలికలేదు. ఆయన కయిదేండ్లు రాకముందే
రాభ్యాసము చేసిరి. ఇంకఁ జదువే చదువు. ఆ చదువొక
యింటి! ఇటు శస్త్రవిద్య, అటు శాస్త్రవిద్యలు. ఎప్పు
గాళిందివద్ద నుండఁడు. ఆయనయే తానుబోయి వినయ
యింటిలోఁ గూర్చుండును. వినయశర్మ చెప్పెడు పు
ములు వినును. కథలు చెప్పుమని జాహ్నవియొక్క
ములు తీయును. అట్టి కొడుకుతో గాళిందికి ముద్దు
ములు తీరలేదు. ప్రొద్దుననే భామతీసికొనిపోయి స్నా
చేయించి జడయల్లి కొత్తదుస్తులు కట్టును. భామ
ఱుల్ళునో లేదో సుభద్ర తల చీకిరిబాకిరి చేసికొనును.
దుస్తులనిండ నింత బాడిచేసికొనును. ఆ రాజసౌధ
బాడి యెచ్చట దొరుకునని ప్రశ్న ఏదోఒకమూలనింత
మట్టి ప్రోవుచేసి ముద్దగా నుంచఁబడును. ఆ ముద్ద య
నుండి తీరవలయును. లేనిచో నీమె యేడ్చును. ఎందుక

మట్టియనఁగా సుభద్ర దానితో బండిచక్రములు
మవలయును. బొమ్మలు చేయవలయును. ఇంతలోఁ
ంది కబురంపును. ఆమె సుభద్రకు నీ సర్వాలంకారములు
మవలయును. అక్కడనుంచి నాయనమ్మగారి యింటికిఁ
వలయును. కొంతసేపు రోమపాదుని యొడిలోఁ గూర్చుండ
యును. ఆయన దుస్తులను బాడికావలయును. ఒక్కొ
ప్పుడచ్చటనే భోజనముచేయును. ఒక్కొక్కప్పుడు నీల
ంపును. కబురంపినందువలన ప్రయోజనములేదు. ఒక్కొ
ాఁడు సుభద్ర ప్రొద్దుక్రుంకి నీలవద్దకు వెళ్ళినచో వెళ్ళి
లేనిచో నాయనమ్మగారి వద్దనో యిద్దఱు పెదతల్లు
నెవరివద్దనోయుండును. నాగార్జునునకు సుభద్ర యెచ్చట
నొక్కటియే. అసలు సుభద్రను గుఱించి పట్టించు
. కాని పరాభవనామ సంవత్సర కార్తీకమాసము
తనకూతురు విషయము పట్టించుకొను చున్నాఁడు
కోసము విజయసింహునింటికిఁ బోవును. శ్రీముఖుని యిం
పోవును. సుభద్ర యిచటనున్నదా యని యడుగును.
ందురు. పోఁబోవును, కూర్చుండుమందురు. ఇట్లు శ్రీ
విజయసింహుల గృహములలోఁ బలుసార్లు కూర్చుండు
నాగిపోవుటయు భోజనములు కూడ నచ్చటనే చేయు
నన్నగార్లతో నేదో యేదో దీర్ఘ దీర్ఘ ప్రసంగములు
టయు నాల్గయిదు నెలలో మిక్కిలి వృద్ధిపొందెను.
ర్జునుఁడు మంచిమాటకారి. చమత్కారముగా మాటాడఁ
. కొన్ని యద్భుతమయిన కథలు చెప్పగలఁడు నెంచఁ
. మరియు బహువిద్యలను గూర్చి యగాధముగా

మాటాడఁగలఁడు. ఆయన కెట్లు దెలియునో మ్లేచ్ఛుల
ములు, వారికథలు, వారి విశ్వాసములు, వారి విద్యలు,
దేశములు, వారి చరిత్రలు సమృద్ధిగాఁ దెలియును.
గూర్చి శ్రీముఖుఁడెంతయు గోరికతో నడుగును.
ఖుఁడు భవిష్యత్తులో రాజుకాఁబోవుచున్నాఁడు గనుకఁ
విజ్ఞానమంతయుఁ దెలిసికొనవలయునని కోరికయున్న
గోదావరీ తపతీ నదుల మధ్య నాటవికులుగా మారిపో
మ్లేచ్ఛజాతులు కలవు. వారు నాల్గయిదు వందల యేండ్ల
విదర్భమీఁదికిఁ గాని యాంధ్రముల మీఁదికిఁగాని వచ్చి
డుటలేదు. వారి తాఁకిడి నిషధ చేది దేశముల మీఁద నున్న
కథాప్రసంగముల యందు నాల్గయిదు వందల యేండ్ల
బూర్వము వారి తాఁకిడి యాంధ్రముల మీఁదనుండి లేదని
బడుచుండును. వారు నాల్గువందల యేండ్లటు నాల్గువం
యేండ్లిటు వారి దండయాత్రలు నెఱపుచుండురని యొక
ప్రదాయము కలదు. అందుచేత శ్రీముఖుఁడు తన రా
కాలములో నది ప్రారంభింప వచ్చునని యనుకొనుచుం
అద్దాన నాగార్జునుని నుండి యాకథలు వినుటయం
మిక్కిలి యిష్టము కలవాఁడుగా నుండెను.

ఈ ప్రసంగములలో శ్రీముఖునకుఁ దన రెండవతము
మీఁద మిక్కిలి గౌరవము కలిగెను విజయసింహుని శీల
గూర్చి కొన్నికింవదంతులు కలవు. గాని నాగార్జునుని శీల
గుఱించి రేఖామాత్రమయిన యపవాదు లేదు. నాగార్జును
ఖడ్గవిద్యా రహస్యవేత్త యనికూడ నందఱకుఁ దెలియు

ర్జునుఁడు ప్రసంగించుచున్నప్పుడు పరమభారతీయుఁడు.
ప్రదాయమునందు వేదశాస్త్రపురాణాది విషయ పరిజ్ఞా
మునందు నాగార్జునుని పాండిత్య మగాధమైనదిగాఁ గనిపిం
ను. అతనికి శ్రౌతము బాగుగాఁ దెలియును. అనేక క్రతు
చేయుటలోఁగల రహస్యములు నాగార్జునున కెట్లు తెలి
నో వానినిఁ గూర్చి దీర్ఘోపన్యాసములు చేయును. నాగా
న కిదియంతయు జయద్రథుఁడు నేర్పినవిద్య. జయద్ర
తనతో నాయాక్రతువుల యొక్క యాచరణక్రమ
చెప్పి వానియన్నింటియందు దోషములు చూపించెడి
డు. నాగార్జునుని విశ్వాసము జయద్రథుఁడు చూపించిన
ములయందు, శ్రీముఖునితోఁ జెప్పెడిది తత్క్రిత్వాచ
విధానము. ఎప్పుడయిన విజయసింహుని ప్రస్తావన
వచ్చినచో నాగార్జునుఁడు తూష్ణీంభావము వహించెడివాఁడు.
కుశుని చెల్లెలు తమ యందఱకు గురుపుత్రిక. సోదరివం
వారికిని దమకు సంబంధములు లేవు. నిరంకుశుని తండ్రి
ందిది ద్రోహము. బంధుత్వము చాల దూరమయినను
కు దమకు వరుసకాదు. నిరంకుశుఁడు రాజ్యాధికారులలో
ఁడు అతనికిది యిష్టమో కాదో అతనికిఁ గోపమువచ్చు
ప్రవర్తించుట న్యాయము కాదు. జాంబవతి నతఁడు పెండ్లి
నినచో నెవరికి అభ్యంతరము లేదు. భామయుండఁగ
సింహుడింకొక భార్యను చేసికోఁడు. భామకు సంతానము
లేకపోయినను విజయసింహుఁడు మరల వివాహము చేసి
డు. అట్టి సందర్భములో జాంబవతీ శీలము పాడ్వఱచుట
యము కాదు. ఈ మాటలన్నియు నొక్కసారి యనినవి

కావు. కొన్ని నెలలమీఁద నెప్పుడో యెప్పుడో [illegible]
యొక్కొక్కమాట వచ్చెను. మఱియొకప్పుడు శ్రీము[illegible]
జాంబవతీ విజయసింహుల సంబంధ మున్న ట్లేతాను వి[illegible]
ననెను. నాగార్జునుఁడు తనకును విశ్వాసము లే[illegible]
శ్రీముఖుఁడు నాగార్జునుని వంక నిశ్చలముగా జూ[illegible]
నాగార్జునుఁడు నవ్వెను.

ఇంక నాగార్జునుఁడు విజయసింహునింటికి గూడ [illegible]
చుండును. అచ్చటఁగూడ నెక్కువసేపుండును. అ యు[illegible]
యెక్కువ సాయంకాలముల యందు విజయసింహుని [illegible]
భ్యాస కాలములయందు. క్రమక్రమముగా నన్నదమ్ము [illegible]
కత్తులు పుచ్చుకొని యభ్యాసము చేయుట లోనికిదిగినది. [illegible]
సింహునకుఁ క్రమముగా ఖడ్గవిద్యలో జాంబవతి చూ[illegible]
లాఘవములు మెలపులు నాగార్జునుని యందుఁ గనిపిం[illegible]
ఓహో ! ఇది యొక చిత్రమయిన విద్య. ప్రయో[illegible]
నంమఁ గంటె సిద్ధాంతములందెక్కువ రహస్యములు [illegible]
విద్య. గురువు వద్ద నభ్యసించినచోఁ బ్రయోగ బాహు[illegible]
గల విద్యయే వచ్చును. సిద్ధాంతమునందలి కొన్ని ర[illegible]
ములు తెలియును. వానికిఁ బ్రయోగ ప్రాచుర్యము లేదు. [illegible]
చెప్పుటకును వీలులేదు. విన్నదానినిబట్టి యొక యో[illegible]
నొక యేసగాఁ గత్తులను మెలచుటలో ఝళిపించుటలో [illegible]
రించుటలోఁ గొన్ని విశేషములు భాసించుచుండెను. [illegible]
జాంబవతికిఁ దెలియును. నాగార్జునునకుఁ దెలియును. విజ[illegible]
హునకు జాంబవతితో నిశాపరిచయమే కాని దివాపరిచ[illegible]
లేదు. నాగార్జునునితో దివాపరచయమేర్పడెను. నా[illegible]

[illegible]ు పలుసార్లు జాంబవతీ ప్రస్తావనచేయుచు వచ్చెను.
[illegible]వు జాంబవతికిని దనకును గలిపి యీ రహస్యములు
[illegible]పనని యొకసారి వీనినిఁ బ్రయోగించుటలో స్త్రీలకున్న
[illegible]చక్యము పురుషులకుండదనియు జాంబవతి వీనినిఁ జాల
[illegible]త్తోఁ బ్రయోగించునని యొకసారి జాంబవతినిఁ దానె
[illegible] చూచెను మరలఁ జూడనే లేదని యొకసారి ఇట్లు ఎడప
[illegible] జాంబవతీ ప్రస్తావనయు గురుభార్యా ప్రస్తావనయు
యింటిలోని వృద్ధాంగనా ప్రస్తావనయు నిరంకుశుని
[illegible]చ్చి ప్రస్తావనయుఁ జేయుచుండెను ఈ ప్రసంగములలో
[illegible]డును విజయసింహునితో జాంబవతి సంబంధమున్నదన్న
[illegible]ట దనకుఁ దెలిసినట్లు గాని, యనుమానమున్నట్లు గాని,
[illegible]ర్జునుడుఁ విజయసింహునకుఁబొడఁ గట్టనీయ లేదు. విజయ
[illegible]హుఁడే యొకటి రెండుసార్లు తమ సంబంధమునుగూర్చి
[illegible]ర్జునునకుఁ దెలియునో తెలియదో కనుగొనుటకుఁ గొన్ని
[illegible]ట లనెను. దానికి నాగార్జునుఁడు మూఢునివలె సమాధాన
[illegible]ు చెప్పెను. విజయసింహునకు విశ్వాసము కలిగెను.
[illegible]ర్జునుఁడు నీలయందు బద్ధానురాగుఁడని, నీలకుదాసుడని,
[illegible]కోరి నీలను బెండ్లాడెనని, నీలవంకఁ దప్ప మరియొక స్త్రీ
[illegible] కన్నెత్తి చూడడని, సర్వజనులకు విదితమయిన విష
[illegible]మే. నాగార్జునుని గుఱించి యొక్కటియే యనుమానము.
[illegible] యనుమానము తనకుఁ జంద్రశేఖరశర్మ కనిపించినది.
[illegible]ర్జునుఁడు కొన్ని గాఢమేఘపరిచ్ఛన్న నిశాసమయము
[illegible]ు క్షుద్రవిద్యలు ప్రదర్శించు మ్లేచ్ఛ వాటీకూటములకుఁ
[illegible]ు యెదో నేర్చుకొనివచ్చునన్నది. దానికి నతని శీలమున

కేమి సంబంధము? నాగార్జునుఁడు సహజముగా నెవరి [illegible]
మను బట్టించుకొనువాఁడు కాఁడు. అతని నీలయేమో [illegible]
దై సందినచర్యయేమో విజయసింహునకు నాగార్జుని [illegible]
గాటమయిన ప్రశయము గలిగెను. ఒకనాఁడెదో [illegible]
నలో ఖడ్గవిద్యాభ్యాసమున నడిమిభాగమునఁ గొం [illegible]
సేపువిశ్రమించుచుండఁగా నాగార్జునుఁడిట్లనెను. 'అన్న [illegible]
మీావిద్య రణరంగముల కుపయోగపడెడిది. ఏన్గుల [illegible]
ములు నఱకుటకు గుఱ్ఱముల ముంగాళ్లు నఱకుటకు [illegible]
త్రాణములయిన శత్రువీరుల కంఠములు మధ్యములు [illegible]
వులు నఱకుటకు నుపయోగించెడి విద్య. నాకును జాం [illegible]
కిని దెలిసినవిద్య యొడలికిఁ బూసికొనినగంధము [illegible]
కొనిపోకుండ గత్తిసాములో బేడులుతీసెడి పరమసుకు [illegible]
విద్య. ఈ రెండువిద్యలొక్కచోట నుండవు. ఈ సుకు [illegible]
విద్య నేర్చినవాడు మీా కఠోరవిద్య నేర్చికొనలేఁడు. [illegible]
కఠోరవిద్య నేర్చికొనినవాఁ డీసుకుమారవిద్య నేర్చి [illegible]
వచ్చును. ఈ కఠోరసుకుమార విద్యలు రెండును జ [illegible]
నచో నెంతయో బాగుండును.' అనెను. విజయసిం [illegible]
మనమిద్దఱము కలసియున్నచో నీ రెండువిద్యలు జ [illegible]
నట్లెగదా యనెను.

నాగా— 'అట్లు కాదయ్యా! ఆ విద్యనేర్చిన స్త్రీ [illegible]
నీకుఁ బరిచయము కలుగ వలయును. ఆమె నీకు భార్య [illegible]
యును. భామాదేవిగారి కీవిద్య వచ్చినచో నదియొక [illegible]
ణముగానుండును. ఆమెకీవిద్య నెవరు నేర్పుదురు? జాం [illegible]
చేత నేర్పింపరాదా? ఐనను గురువుగారు మరణించిన [illegible]

[illegible] జాంబవతి యీావిద్యను మఱచిపోయియేయుండును.
[illegible]కుఁ డప్పుడప్పుడు నావద్దకు వచ్చుచుండును. జాంబవతి
[illegible] ప్రస్తావనయే చేయుఁడు అనెను. విజయసింహుఁడు
[illegible]తూలి యిట్లనెను. జాంబవతి యిక్కడికి వచ్చుట
[illegible]? భామ కీవిద్య నేర్పుట యెట్లు? భామ సుకుమార
[illegible] నేర్చినది కాని కత్తిసాము లెఱుఁగదు' అనెను.

తరువాతఁ గ్రమ క్రమముగా జాంబవతీ ప్రస్తావన
[illegible]ను. ఆమె సౌందర్య ప్రస్తావనసాగెను. కొంచెము కొం
[illegible]గా విజయసింహుఁడు నాగార్జునునితోఁ దనకామెయందు
[illegible]యభిలాషను వెలిబుచ్చెను. పరాభవసంవత్సరము పూర్తి
[illegible]య్యెను. ప్లవంగ సంవత్సర మారంభించెను. వసంతర్తువు
[illegible]చుండెను.

ఒకనాఁడు కోటలోని గున్నమామిడిపైఁ గోకిల
[illegible]ను. సాయంకాలముల మలయానిలము వీచుచుండెను.
[illegible]వచ్చిన యెన్నో యేండ్లకు భామను బుట్టినింటివారు
[illegible]పోయిరి. ఆమెను బుట్టినింటివారు తీసికొనిపోవుటకు
[illegible]వాద మహారాజుగారి యనుజ్ఞ యెంతో కష్టముపొందఁద
[illegible]. నెలదినములనుండి భామ యూరిలోలేదు. నిరంకు
[illegible] తన కోటలో నెక్కువ కట్టుదిట్టముచేసెను. ప్రాత పరి
[illegible] నందఱిని తీసివేసెను. క్రొత్తవారినిఁ బెట్టెను. విజయ
[illegible] డీమార్గముచేతను దనకోటలోనికి వచ్చుటకు వీలు
[illegible] నష్టదిగ్బంధనము చేసెనా యన్నట్లుండెను. తమ
[illegible]వ్యారంగభూమికి దక్షిణముగానున్న మల్లెపూఁదోఁటపై

నుండి పరిమళ లహరీతరంగములు మాటిమాటికి వచ్చి [illegible]
చుండెను. విజయసింహుఁడు సొమ్మసిలిపోయెను. వా[illegible]
మనసుపట్టువదలి గుండెగూడు చెదిరి నాగార్జునునితో [illegible]
నెను. 'ఓయీ' నీవు పరమసత్పురుషుఁడవు. నీవైకవ్రత[illegible]
నేనట్లుకాదు. నేను మనతండ్రి కడుపునఁ బుట్టఁదగినవా[illegible]
గాను. ఇన్నాళ్లు దాచితిని. నీతో నొకరహస్యము చెప్పె[illegible]
ఎవ్వరితోడను జెప్పనని ప్రమాణము చేసినచో చెప్పెద[illegible]
నాగార్జునుఁడు దేనిమీదఁ బ్రమాణము చేయుమందు [illegible]
వేద శాస్త్రములమీదఁ బ్రమాణము చేయుమని [illegible]
సింహుఁడనెను. మ్లేచ్ఛభావ నిమగ్నచిత్తుఁడైన నా[illegible]
నకు వేదశాస్త్రములు ప్రమాణములు కావు. వాని[illegible]
ప్రమాణము చేసెను. ఒకటి తమ్ముఁడు, రెండేకపత్నీవ్ర[illegible]
మూఁడు బహువిద్యావేత్త, నాల్గు తనకు ఖడ్గవిద్యా[illegible]
స్యము లెన్నో చెప్పినవాఁడు, ఐదు తనముద్దునంతయు [illegible]
గొన్న సుభద్రకుఁ దండ్రి, ఆఱు తాను తనతండ్రి క[illegible]
చెడఁబుట్టితివి ననుకొనుచుండఁగా నట్టిదోషములేకుండఁ [illegible]
త్రించుచుఁ దన తండ్రి కడుపునఁ బుట్టినవాఁడు. ఏడు [illegible]
క్కువ మర్యాద నెఱపుటకు యువరాజుకాఁడు.

ఇన్నికారణముల చేత భామతనవద్ద లేకుండుటచేత [illegible]
బవతి దర్శనమయి కొన్ని నెలలగుటచేత నామెదర్శన[illegible]
మిక్కిలి దుస్తరముగాఁగనిపించుటచేతఁ బుంస్కోకిలార[illegible]
చెవులలో గింగురెత్తించుటచేత మందమారుతములు [illegible]
మేనియందుఁ దేళ్లులు ప్రాకించుటచేత మాఖ్యసుమ[illegible]
పరిమళ తరంగములు ఘ్రాణేంద్రియమునందుఁ జొ[illegible]

[illegible]హస్త్రీశ్వరస్వామి భక్తులయిన సర్పానేకపముల మాత్సర్య
[illegible]మునందు సర్వము దంతావళ నాసారంధ్రముల నుండి
[illegible]ప్రాకి కుంభస్థలమునఁ బీటపెట్టికొని కూర్చున్నట్లు తన్న
[illegible]చుటచేతఁదాను వేలవోయి నాగార్జునునితోఁ దన
[illegible]యు జాంబవతి యొక్కయు శృంగారకథయంతయుఁ
[illegible]చెసెను. నాగార్జునుఁడు మిక్కిలి సానుభూతితో వినెను.
[illegible] సంతోషించినట్లు నటించెను. విజయసింహుఁడు తాను
[illegible] పని దోషభూయిష్ఠమనుచుండఁ నాగార్జునుఁడు దానిని
[illegible] సమర్థించుచుండెను. 'అన్నా! నాకుఁ దెలియును. జాం
[illegible]చేత నీ విద్య వదినెగారికిఁ జెప్పించుమంటిని. చెప్పించ
[illegible]లేదు. జాంబవతితో నీకీసంబంధము కలదేని రెండు
[illegible] విడివిడిగానుండు నీ విద్యలు సమావేశమయి యొక్క
[illegible] నున్నట్లే. ఆమెతో నెప్పుడైనఁ గత్తియుద్ధము చేసి
[illegible] తొలిసారి మీ పరిచయమట్లే కలిగినదని చెప్పితిని
[illegible] అన్నా! జాంబవతి యెంత యదృష్టవంతురాలయ్యా! నీ
[illegible] భర్తదొరకుట యామెభాగ్య విశేషము. ఆమె సౌంద
[illegible]నకు నీ మహాశౌర్యమునకు సరిపోయినది. పరమేశ్వరుఁ
[illegible]యు నాలోచించి సమకూర్చెను. మీ యిరువురి
[illegible]మమునకు నా యాత్మయెంతో సంతోషించుచున్నది!'
[illegible] తన యానందమంతయు మొగములో భాసింపఁజేసెను.
తరువాత వారిద్దఱెప్పుడు గలిసికొనినను జాంబవతి
[illegible] తప్పకుండ వచ్చుచుండెను. నాగార్జునుఁడు జాంబ
[illegible] వివాహమాడుమని యతనితోఁ జెప్పెను. అతఁడట్లు
[illegible]దని యనును. తాను బోయి మహారాజుతో మహారా

జ్ఞతో జెప్పి యొప్పింతుసనును. పూర్వమువలెఁగాదు. ఇ
తనకు యువరాజుగారితో నధికపరిచయము కలదు. వారి
గూడ నొప్పించఁగల నసును. వేనికిని విజయసింహుఁడ
రింపఁడు.

ఒకనాఁడు నాగార్జునుఁడిట్లనెను. ఏమయ్యా! మీ
ఒొకరినొకరు ప్రేమించుచుండిరా యేమి. పరస్పరము సం
ధముగల వారాయెను. వివాహమునకు వెనుదీయుదు
యని బలవంతముచేసి యడుగఁగా విజయసింహుఁ డిట్ల
ఓయీా! నేనామెను బెండ్లియాడఁదలచి కొన
ఆమెతోఁ జెప్పితిని. ఆమె యంగీకరించినది. భామయు
గా నేనింకొక స్త్రీని వివాహమాడను. భామచేతఁగూడ
గీకరింపఁ జేయగలనని నాకు విశ్వాసమున్నది. కాని
చేయను. భామకిదివఱకే ద్రోహము చేసితిని. ఆమె
స్సులో నీ సంగతి యొక యనుమానముగా నున్నది. ఆ
మానము దూరమై యెచ్చటనో యున్నది. దానిని నేను
పెడగాఁ ద్రోయుచున్నాను. ఓయీా! భామయనఁగానొక దే
స్త్రీ. మనకోటకు వచ్చిన యందఱును దేవతలే. భా
నొక వైలక్షణ్యమున్నది. దాని కేమి. అన్నదమ్ములలో
చెప్పుకోఁదగినవికావు. కానినాగా! నీవునాకు సోదరుఁడవు
గనిపించుటలేదోయి, పరమాప్తుఁడయిన యొక
తునిగాఁ గనిపించుచున్నావు. భామమనస్సున కాకష్టము
గలిగించుట కిష్టములేదు. జాంబవతియు దీనికనుకూలు
ఆమెతో నిదంతయుఁ జెప్పితిని. ఆమెకు మేమిరువురము
హమాడుట పొసగదని తెలియును. ఆమె నన్నేభర్త

చును. నిరంకుశుఁడు బలవంతము చేసినను దాను వివాహ
మాడదు. నేను వివాహమాడవలయునన్న పట్టుదలయు నా
కు లేదు. ఆమె యొక విచిత్రమైన స్త్రీ సృష్టి. ఆమెలో స్త్రీ
మున్నది. స్త్రీత్వములేదు. నేనున్నయప్పుడు మదవరో
ము వలన నామెయందుఁ బురుషవాంఛ యుత్పన్నమగును.
నప్పుడా వాంఛ యామెయందు లేదు. అస్మత్ప్రథమ
వేళమునందు నామెకు లోకసహజమయిన శృంగారసే
వనయేగాని శరీగతవాంఛలేదు. తుచ్ఛశరీరగత వాంఛా
హణము జాంబవతియందు నన్ననుసరించుట మాత్రమే.
మెకు నేనే భర్తను. లోకసహజమయిన వివాహమాడనక్క
లేదు. ఆమెకు నన్ను మాటిమాటికిఁ గలిసికొనవలయునని
ండదు. నేనెచ్చటనున్నను మనసులో నన్ను భావించు
డును. నేనామె వియోగము ననుభవించుచుంటిని. ఆమె
వియోగము ననుభవించదు. నేనామెను గలిసికొన్నప్పుడు
గారరస లోకములయందు భావనాయందెంత యనుకూల
మో ఆమెయు నంతయనుకూలవతి”యని యుస్సుర
. దిగులుపడెను. ఖిన్నుఁడయ్యెను. సింహమువంటి విజయ
హుఁడు పిల్లి యయ్యెను. అతనిని జూచిఁ నాగార్జునుఁడు
లి జాలిపడినట్లు నటించెను. ఒక యుత్సాహము తెచ్చి
యిట్లనెను. “నిరంకుశుని దుష్టత్వము వలన మీా సమా
ము కలుగుటలేదు. నిరంకుశుఁడు నావద్దకు వచ్చుచుం
. నేనతని కనుగప్పి మీా యిద్దఱికి సంయోగము ఘటింప
దను. మీా రిద్దఱును గలిసికొనుటకు నే ననుకూలత
ఱచనిచో నన్ను మాఱుపేరఁ బిలువుము. ఇది ప్రతిజ్ఞ.

మీ సంబంధము మానుషాతీతమైనది. దైవమునుగూడ
మించినది. జాంబవతి వంటి యువతి సృష్టిలో ను
నీవు చెప్పఁగా నేను వినిన దానినిబట్టి యా యేకాగ్రత
యోగివలె నుండుట యివి యద్భుతమయిన విషయము
స్త్రీయు నిటులుండదు. ఆమె యొక యాశ్చర్యమైన
సృష్టి. ఆమెను నిన్ను సమావేశపరచనిచో నా మన
నేవిచిత్రమైన భావావేశము కలదో యా భావావేశ
దృష్టి కలుగదు' అని పదిపండ్రెండు సారులు జెప్పి
సింహు నూఱార్చి వెడలిపోయెను.

తరువాత నొకనాఁడు శ్రీముఖునితో ప్రసంగించు
డగాఁ జాంబవతీ విజయసింహుల సంబంధము చాల
మయిన విషయమని తానుజెప్పుట కిష్టములేనివానివలెఁ
వలసినచో దానిని ఋజువు పఱచఁగలనని గూడఁ జెప్పె
నాఁడు విజయసింహుఁడు జాంబవతీ దర్శనమునకు వె
యేవేళకు వెళ్ళునో తాను జెప్పఁగలననియు, వలసినచో
ముఖుఁడు తానంతట తానేపోయి స్వంతకన్నులతోఁ
దృఢపఱచి కొనవచ్చుననియుఁ జెప్పెను. అంతియే కా
యసింహుఁడు చెప్పిన మాటలన్నియు జెప్పి తాను
వతిని బెండ్లియాడుమని చెప్పెననియు నతఁడంగీకరించ
నియు నిదిచాలనధర్మమయినవిషయమనియునొక్కియు
కుండఁ దనకుఁ బట్టినట్లు తనకున్న యాదుర్దా యంతయు
యధర్మమగుటలో మాత్రమే యన్నట్లు నటించెను.
ఖున కధర్మమనినచో నుంతయు నిష్టము లేదు. ఆయనకుఁ

వచ్చెను. తన తండ్రికడుపున బుట్టినఁ వాఁడిట్లు
యుట యతని కేమియు నంగీకారముగా లేదు. తాను దన
న్నులతోఁ జూచినఁగాని తాను నమ్మఁడు శ్రీముఖుఁడిట్లుం
ను.

నాగార్జునుఁడు నిరంకుశునితో ఏ సంగతి నెమ్మది
మ్మదిగా గడపి యతనిని గొంతదువ్వి కొంతఱెచ్చగొట్టి పలు
ములుగా నతనిఁ గ్రిందుమీఁదఁ బెట్టెను. చివఱకు నిరం
సుఁడేమియుఁ జేయలేని స్థితియందుండెను. అదియట్లుజరిగినచో
ట్లుజరుగును. ఇట్లు జరిగినచో నట్లుజరుగును. కాలికివదలించు
న్నచో వ్రేలికి, వ్రేలికిఁదీసినచోఁ గాలికివేసి, వేయివిధము
గా నిరంకుశు నాడించెను. ఆ నిరంకుశుఁడు నాగార్జునుని
లివికి నివ్వెఱపోయెను. నాగార్జుఁడు వామనుఁడు అందఱు
జకుమారులును శరీరవ్యాయామము చేసినవారే. అందు
దృఢశరీరుఁడయ్యెనునాకారవిశేషముచేత వామనుఁడు.
మనుఁడయ్యును నొకానొకఁడు కండపుష్టి చేత నింతఱొమ్ము
తలావు దండలును, నెలుఁగుబంటివలెఁ బెరుగును నాగార్జు
నట్లు పెరుగలేదు. అతఁడు చిన్నప్పటినుండి యొడలు
రుగకుండ నొడలుగట్టిపడు వ్యాయామము చేసెను. వామ
ఁడే గాక బక్కపలుచని వాఁడని కూడఁ జెప్పవలయును.
ని మొగములో గాంభీర్యమే కనిపించదు. అతనిఁజూచినచో
వ్వరికిని గొప్ప రాజవంశీయుఁడనిగాని ప్రతిభాశాలియనిగాని
చదు. బాగుగాఁ బరిచితులయిన వారికి నిరాదరణముచేయు
నవాఁడని తెలియును. కానినిరంకుశుని కతఃపూర్వము నాగా
నుఁడింత తెలివి గలవాఁడని తెలియదు. నిరంకుశున కేమి,

మరియెవ్వరికిని దెలియదు. అతఃపూర్వము నాగార్జున[illegible]
తెలియును. తనవద్ద నంత తెలివి యున్నదని యనుకొ[illegible]
జయద్రథుని సంయోగముచేత నతనిలోని తెలివియం[illegible]
బయటికి వచ్చెను. జయద్రథుఁడు తొలుత నాగార్జు[illegible]
తాను చెప్పినట్లు విను ననుకొనెను. తాను జూపించిన [illegible]
జాలమునకు నాగార్జునుఁడు వశుఁడు కాలేఁడు. తాను ప్ర[illegible]
చిన ఖడ్గవిద్యా ప్రదర్శనమునకు నాగార్జునుఁడు ని[illegible]
లేదు. తరువాత జయద్రథుఁడు తెలిసికొనెను. నాగార్జు[illegible]
సహజముగా విపరీతబుద్ధి. అతనికి భారతీయ ధర్మము[illegible]
విశ్వాసములే దవిశ్వాసములేదు. మ్లేచ్ఛభావములలందా[illegible]
కే దనాదరములేదు. ఆ యర్ధరాత్రమున జయద్ర[illegible]
నాగార్జునునకు ముసలిదానిని యక్షిణిగాఁ జూపిన తరు[illegible]
నగ్రగ్రామములో నున్న యింటికి వచ్చిన తరువాత నా[illegible]
ర్జునుఁడు జయద్రథునిట్లడిగెను. 'ఏమయ్యా! ఆ గుహ[illegible]
వెనుక నింకొక గూడున్నదా? ఆ ముసలిదాని నందు[illegible]
బంపించితి'వని, జయద్రథుఁడు తెల్లబోయెను. నాగార్జు[illegible]
మీఁదఁ దన ప్రయోగములన్నియు వ్యర్థమయ్యెను. [illegible]
టియే మిగిలినది. నాగార్జునునకు నీల రాణికావలయు [illegible]
కోరిక, ఇంక జయద్రథుఁడు దానిమీఁదనే తనయాశ [illegible]
కొనెను. జయద్రథుఁ డేదయినఁ జెప్పఁబోయినచో నాగార్జు[illegible]
నిరాదరముగా నవ్వెను. మఱియు నో త్తిడిచేసినచో నా[illegible]
దెలియునులే యనును.

ఇట్లుండికూడ నాగార్జునునకు జయద్రథుడన్న[illegible]
నెక్కువ స్నిగ్ధభావము కలదు. తనకతఁడొక్కఁడే స్నేహి[illegible]

[illegible]కొనుచుండును. ఆ సంగతి జయద్రథునకుఁ దెలియును.
[illegible] నాగార్జునుఁడు రాజయినచో నతని క్రింద జయద్ర
[illegible]మియు నధికారముండదు. తన్నాతఁడు లొచ్చుబఱు
[illegible]. పెఱయాస లేదు.

చివఱకు నిరంకుశుఁ డెట్లయ్యెననఁగా నాగార్జునుడెంత
[illegible]న యంతయయ్యెను. ఈ మాత్రముతో నాగార్జునుని
[illegible]కారము స్పష్టముకాదు. ఈనాఁడు నా యన్న విజయ
[illegible]ుఁడు రాత్రిపూట పోయి మీ చెల్లెలిని జాంబవతిని
[illegible]కొనును. మీ సేవకులడ్డుపడఁ గూడదు. నీవు వారితోఁ
[illegible]ము. అని నాగార్జునుఁడు శాసించినచో నిరంకుశుఁడట్లే
[illegible]ను. నాగార్జునుఁ డనెనుగదా 'నీకు విజయసింహుని
[illegible]ద మాత్సర్యమున్నది. పగయున్నది. నేను జెప్పినట్లు
[illegible]చో నీవు పగసాధింపఁగలవు. వేఱొకమార్గమున నీకు
[illegible]ముకాదు. ఇంకొకరీతిగాఁ జేసితివా నీ భార్య విధవ
[illegible]గును. నీ పిల్లలకుఁ దిండి లేకుండఁ బోవును. నీ యుద్యో
[illegible] పోవును. నీకోట రాజుయొక్క యాస్తిలోఁ జేరును.
[illegible]ల్లియు చెల్లియు నడిగికొంచుఁ బోవుదురు' అని చెప్పి
[illegible]పెను. నిరంకుశుఁడు నిజమే యనెను. ఆనాఁడు మొదలు
[illegible]సింహుఁడు మరలఁ దన యిష్టమువచ్చినప్పుడెల్ల జాంబవ
[illegible] బోయి కలిసికొను చుండెను. పూర్వము తానచటికి
[illegible]న రాత్రులందు నిరంకుశుఁడచటికి రాకుండఁ గట్టుదిట్ట
[illegible] చేయవలసియుండెను. ఇప్పుడదియేమియు లేదు.
[illegible]సింహునికి యథేచ్ఛముగా నుండెను. నాగార్జునుఁడు
[illegible]శునితోఁ జెప్పియంగీకరింపఁజేసె ననుకొనెను, విజయ

సింహుని కిప్పుడు నాగార్జునుఁడన్నచోఁ బరమదైవము. మ
వివేకి అఘటనఘటనా సమర్థుఁడు. ఏ పనియైన నాగార్జును
చెప్పవలయును. విజయసింహుఁడు చేయవలయును.

ఒకనాఁడు తమ శృంగార లీలలను విజయసింహు
నాగార్జునునితోఁ జెప్పుచుండగాఁ బ్రతిదిన ముత్సాహము
వినెడి నాగార్జునుఁడు మొగము దించికొని కూర్చుం
విజయసింహున కర్థముకాలేదు. విజయసింహుఁడెంతయో
బతిమాలి యడిగెను. చివరకు నాగార్జునుఁడుఁ డిటులనె
'ఓయీ స్త్రీలను నమ్మవచ్చునో రాదో నాకుఁ దెలియ
జాంబవతిని నీవొక్కఁడవే ప్రేమించుచున్నావని నీవను
వచ్చును. ఆమెను ప్రేమించెడి మఱియొకరు కలరు. అయి
జాంబవతి నిన్ను ప్రేమించుచున్నట్లు ప్రేమించుచున్న
లేదో తెలియదు. ఆయనకు నామెకు సంబంధమున్నదో లే
నాకుఁ దెలియదు. ఇంకొక పురుషుఁడామెను ప్రేమించుచు
నని యర్ధరాత్రములందు వారి మేడలకుఁ బోవుచున్నా
నాకుఁ దెలియును. ఆమె యంగీకరించుటలేదని కూడఁ
యును. కాని యాయన ప్రయత్నమాయన మానలేదు.'
చెప్పెను విజయసింహునకు నఖశిఖాపర్యంతము మహా
జ్వాలలు రేగెను. వాఁడెవఁడో చెప్పుమని విజయసింహుఁ
తయో బలవంతము చేసెను. నాగార్జునుఁడు తాను
రాదనెను. విజయసింహుడు వాఁడెవఁడా యని పాతికపేర్లు
వెను. 'ఆ పేర్లలో నెవ్వఁడుకాఁడే' మఱియెవ్వఁడు నాగా
నుఁడు చివర కిట్లనెను. 'నేను జెప్పరాదు. నీవే చూచికొ
వచ్చును. ఆయన యేరాత్రి యీ కోటకు వెళ్ళునో

నాటి రాత్రియనియు నావేళకాయన యచ్చటనుండు
యు నీకుఁ జెప్పెదను. నీవే నీకనులతోఁ జూడవచ్చును.
నెను. విజయసింహుఁడు కనులతోఁ జూచెదనో కత్తి కెఱ
సెదనో చూతువుగాని' యనెను.

నాగా– 'అదియేమయ్యా! అందఱినిఁ గత్తితో నఱకఁ
మా! ఆరాత్రిపూట నీవచ్చట సర్వభారత సామ్రాజ్యాధిపతి
న జనమేజయ మహారాజును జూతువనుకొనుము. కత్తితో
కుదువా!'

విజయ– 'నిస్సందేహముగా నఱకుదును' కాని జనమే
ముఁడెట్లు వచ్చును?

నాగా– 'ఎట్లువచ్చునేమి? నీవు వినలేదా? నాయన
వానప్రస్థాశ్రమునకుఁ బోవుచున్నారు. ఆ పోవుటకుఁ
ర్వము యువరాజుగారికి రాజుగాఁ బట్టాభిషేకము చేయు
. ఆ పట్టాభిషేకము నాటికి జనమేజయ మహారాజుగారిని
మ్మని వార్త పెట్టినారు.'

విజయ – 'జనమేజయున కాసేతుశీతాచలము సర్వ
లును సామంతులే. ప్రతి సామంత భూపాలుఁడును తన
మారునకుఁ బట్టాభిషేకము చేయునపుడు చక్రవర్తి
చ్చుచుండునా?'

నాగా– 'రాఁడు. కాని చక్రవర్తి యీ ప్రాంతములకు
చ్చుచున్నాఁడు. అందుచేత నాయనగారు పిలిచెను. వారు
మని అంగీకరించినారు.'

విజయ- 'నీ కెట్లు తెలియును ?'

నాగా- ఎట్లు తెలియుననఁగా తమకోటలోని వి
యున్నాఁడే యాయన పేరు కిహినారుఁడు. నీవెఱుఁగుదు
నీ వెఱుఁగవు. నీకు లోకములోఁ బట్టినవి మూఁడే
ములు. కత్తివిద్య, భామాదేవి, జాంబవతి, ఆ కిహినా
గొప్పశిల్పి. ఏ దానశాసనమైనను దక్షిణాపథమునందు
చేతనే వ్రాయింతురు. ఆ దానశాసనము నాయన వ్రా
న్నాఁడు. తుంగభద్రా నదియొడ్డుననున్న మునులు సీ
మాలయమును నిర్మించుచున్నారట. ఈ ప్లవంగనామ
త్సర కార్తీ కామావాస్యా సోమవారమునాఁడు జనమే
మహారాజు తదాలయ దర్శనార్థము వచ్చి యచ్చట
లకు నచ్చటి క్షేత్రమును వ్రాసియిచ్చుచున్నాఁడు అ
సూర్యగ్రహణ మున్నది. ఆ క్షేత్రమును మునులకు
రాజు దానమిచ్చుచున్నాఁడు. ఈ దానశాసనమును కి
రుఁడు చెక్కుచున్నాఁడు. నేనది చూచితిని. అచట
దానము చేసి యచటనుండి చక్రవర్తి మనరాజధానికివచ్చు
మార్గశిరశుద్ధ దశమి ప్రాంతములయందు శ్రీముఖుఁడు
రాజగును. ఆ మఱునాఁడే మహారాజు వానప్రస్థాశ్ర
కేగును. జనమేజయ మహారాజెట్లును వచ్చుచున్నా
గావున మార్గశిరశుద్ధ దశమినాఁడిచట నుండును కదా.
నాఁడు రాత్రి తాను జాంబవతిని జూచుటకుఁ బోవచ్చు
వాయనను నఱకుదువా!''

విజయసింహున కేమిసమాధానము చెప్పవలె
తోచలేదు. కాని యిట్లనెను. ఓయి! మార్గాంతమున

త్రి నిరంకుశుని కోటలో నా రాత్రి నిలువవచ్చును. అంత
త్రము చేత నాయన జాంబవతిని ప్రేమించునా ?'

నాగా- ప్రేమించునా! బలేమాటయన్నావే' ప్రేమిం
కాదు. రాజులు రత్నగ్రాహులు కాదయ్యా! అంతసౌం
వతిని జూచి యూరకుండునా? వెంటనే హస్తినకుఁ దర
చికొనిపోవును.'

విజయ - 'ఆమె నా భార్యకదా!'

నాగా - 'నీవామె మెడలో బుస్తె కట్టలేదుగదా!'

విజయ - 'నీది నట్టి యూహాగానము.'

నాగా - 'కాదొకవేళ నిజమయినచో'

విజయ - జనమేజయ మహారాజు కాదు. వానితాత
భిమన్యుఁడు వాని మామ శ్రీకృష్ణుఁడు; ఆ శ్రీకృష్ణుఁడువచ్చి
వానిని నా కత్తికెఱచేసెదను.'

నాగా - 'ఆఁ. నీవిప్పుడట్లందువే కాని యాయనను
చువఱకుఁ గాళ్ళును చేతులు జల్లబడును.'

విజయ - నాగా! వినయశర్మగారు చెప్పుచున్న భార
ము పురాణము వింటివా! ఆ మహాకావ్యము వ్యాసమహర్షి
సెను. అందులో నచట నచట వినయశర్మగారు వేనిచే
వ్రాయించికొనివచ్చి యా భాగమును జదువుచుం
ను. భీమార్జునుల సంగతి నీవు వినలేదు. అందులో నర్జు
డు ప్రతిజ్ఞ చేసినచో నది మహాపాపమయినను సరే, పాపము
నిష్కృతి యింకొకరీతిగాఁ జేసికొనవచ్చును. ఆ ప్రతిజ్ఞ
హించితీఱును. నే నట్టివాఁడను.'

నాగా - నవ్వుచు - 'నీవేమి ప్రతిజ్ఞ చేసితివి.'

విజయ - 'ఇదివఱకుఁ జేయలేదు. ఇప్పుడు చేయు
చున్నాను. జాంబవతి నాకుఁ బ్రాణప్రియ. ఆమెను నా నుం
డెవఁ డపహరింపఁబూనునో వాఁడు భగవంతుఁ డయిన
సరే, తండ్రియైనను సరే, తోఁబుట్టువైన సరే, సామ్రాజ్య
పతియైన సరే, వాని శిరస్సును జాంబవతి గడపముందు
కెదను. ఇది గొప్ప ప్రతిజ్ఞ.' యని విజయసింహుఁడు తన క
దూసి ముక్కున కెదురుగా శిరస్సుపైని పాపటవలెఁ బట్టి
మోకరించి ప్రతిజ్ఞచేసి, యా కత్తిని నాగార్జునుని ముం
చెను. నాగార్జునుఁడు తీవ్రమయిన దృష్టులతో వెడలిపోయె

ఆ ప్లవంగనామ సంవత్సరమునఁ గార్తీకమాస
ష్టమి వచ్చెను. అదివఱకే జనమేజయ మహారాజు
భద్రానదీతీరమునకు వచ్చి యచ్చటి మునులకు దానశాసన
వ్రాయించి యిచ్చె. తన తాతగారి మేనమామయైనభగవం
డైనఁ శ్రీకృష్ణుఁడే శ్రీరామచంద్రుడుగా భావించి శ్రీరామ
చంద్రుని సేవించి ధాన్యకటకమునకు వచ్చుచున్నాఁడన్న
వార్తలు వచ్చుచుండును. దశమినాఁడు పట్టాభిషేకము. ఏకా
దశినాఁడు చక్రవర్తి హస్తినకుఁ బ్రయాణమగును. రోమహ
ర్షుఁడు వనములకుఁ బ్రయాణమగును. పట్టాభిషేకోత్సవము
లన్నియు వారు వెళ్ళిన తరువాతనే జరుగును. అష్టమినాటి
ప్రొద్దున నాగార్జునుఁడు శ్రీముఖుని వద్దకుఁ బోయెను. నవమి
పవలంతయు శ్రీముఖుఁడు స్నానములు నియమములు
హోత్రములు హోమములుగా నుండవలయును. శ్రీముఖు

నకుఁ గనిపించఁదగిన యుత్సాహము కనిపించుటలేదు.
డు సహజముగా వినయవంతుఁడగుటచేత లోనియుత్సా
ము నడఁచికొనుచుండెను. నాగార్జును డిట్లనెను. అన్న
గా! ఎల్లుండి నుండి తమరు రాజ్యమునకు వత్తురు. రేపం
తా మీరు నియమములలో నుందురు. చిన్నన్నగారి
ప్రియ జాంబవతినిగూర్చి మీకు నిశ్చయముకాలేదు.
నిశ్చయము మీకుఁ గావలయునన్నచో నీనాటిరాత్రియే
ఒకటి యవకాశము. ఉత్సవములారంభించిన తరువాతఁ
చిన్నన్నగారు మరలఁ బదేనుదినములు జాంబవతినిజూడఁ
బోవుటకు వీలుండదని, నేఁడు రాత్రిపోవుటకే నిర్ణయించిరి.
రాత్రి జాము ప్రొద్దుపోయిన తరువాత వారు గుఱ్ఱము నెక్కి
నా నడిరాత్రికి నిరంకుశుని కోట జేరుదురు. మీరప్పుడు
రాఁగవచ్చును. మీరుకొంత సేపాగి పోయి తలుపుతట్టినచో
జాంబవతీ విజయసింహులను నిస్సంశయముగా జూడఁగలరు.
మీరు కత్తిపిడితోఁ దలుపు తట్టుఁడు. వారెట్టి స్థితిలోఁ దలుపు
తీయకతప్పదో నాకుఁ దెలియదు. ఇది నేనన్నగారిమీఁది
ద్వేషముతోఁ జెప్పుటలేదు. తమరిన్యాయమందఱికిఁ దెలి
యును. తమరు రాజ్యమునకు వచ్చిన తరువాత నిట్టి యన్యా
యములు రాజ్యములో జరుగుట నా కిష్టములేదు. ఆయన
జాంబవతినిఁ బెండ్లియాడ నగును. అది న్యాయముకాదుకదా!
మీరు వారినట్లు చూచినపుడు మీరు కోపపడి నీవీమెను
పెండ్లియాడక తప్పదని నిరంకుశుని సమాధానపరచి పెండ్లి
చేయించుడు. అది యీ నాఁడే జరుగవలయును.'' అని
నాగార్జునుఁడు వెడలిపోయెను.

మరల విజయసింహుని వద్దకుఁ బోయి యా
యెవ్వరో నీకీనాటి రాత్రి తెలియును. నీవు జాంబవతి
లోనికిఁ బోరాదు. ఆద్వారబంధమునకు దగ్గఱగా దాఁగి
డుటకు వీలుగా నేదయిన ప్రదేశమున్నదా?

విజయ - 'ఉన్నది. ఆగోడకుఁ బ్రక్కఁగా రంగ
కలదు. ముంగిటికి రంగభూమి కనిపించకుండ నట్టిగోడ
దవ్వు పొడిగింపఁబడి కట్టఁబడినది. దాని వెనుక దాఁగి
వచ్చును':

నాగా - 'దాఁగియుండుము. ఎవరోవచ్చి
తట్టుదురు. వారెవరో నీకే తెలియును. అని వెడలిపో

ఆనాఁడు నిరంకుశునకు నాగార్జునుఁడు వార్తపె
నిరంకుశుఁడు నిరుత్సాహముతో వచ్చెను. నాగార్జు
నవ్వి యిట్లనెను. 'ఓయీ! ఇంకెన్నాళ్ళునాదగ్గఱకు మొ
వ్రేలవేసికొని వచ్చెదవు? ఆదినములైపోయినవి. అ
నాశన్నగారన్న మమకారము కోసివేసికొన్నాను.' '
వతిని నీవు పెండ్లాడుము. నేనందఱిచేత నొప్పింతును.
కుశునిచేతఁ గూడ నంగీకరింపఁ జేయుదునని యెం
చెప్పితిని.' అతడు వివాహమాడఁడట, ఆమెతో జార
చేయుచుండునట, అది పవిత్రమయిన ప్రేమగా లోక
కొనవలయునట, ఇంతకంటె మ్లేచ్ఛభావ మేమియుం
అగ్నిసాక్షిగాఁ బెండ్లియాడుట వైదికము. ఇది మ్లేచ్ఛ
ఇన్నాళ్ళు నీతో నెందుకుఁ జెప్పలేదనఁగా నిదివఱకత

యి సంహరించినచో నీ నెత్తికిఁ జుట్టుకొనెడిది. నేడట్లు
గదు. ఈనాఁడచ్చటికొక మహాపురుషుఁడు వచ్చును. ఆ
రుషుని విజయసింహుఁడు సంహరించును. నీవు వెంటనే విజ
యసింహుని సంహరించుము. ఆయన నితఁడు సంహరించి
ఁడు. కాన గోపముపట్టలేక నే నితనిని సంహరించితినని
ప్పుము. అప్పుడు నీమీఁద సభయోగము లేదు. ఏలయనఁగా
యసింహుఁ డీరాత్రి యెవరిని సంహరించునో నీవు చూచిన
కే తెలియఁగలదు.'' అని నిరంకుశుని దిట్టముచేసి పం
ంచెను.

అచ్చట శ్రీముఖుఁడు తానెంతయో విచారించెను.
నానాఁడు పోవలయునా? వలదా? పోయినచోఁ దనమాట
జయసింహుఁ డాదరింపఁడేమో! అతనికిఁ దానన్నచో గౌర
ము కలదు. కాని తాను తనంటె నధిక శౌర్యవంతుఁడనని
హంకారముకూడఁ గలదు. తాను రాజయినచో నతఁడు
నానాయకుఁడగును. రాజ్యదృష్ట్యా యివి యధికార నామ
లు గాని సోదరులగుటచేత సమానాధికారములుగానే గని
చును. తన తండ్రికిఁ జెప్పకుండఁ దానీపని చేయరాదు.
ని శ్రీముఖుఁడుపోయి రోమపాదునితో నీసంగతియంతయుఁ
సగ్రుచ్చినట్లు చెప్పెను. రోమపాదుఁడు తాను విజయ
హునిఁ బిలిపించి మందలింతు ననెను. శ్రీముఖుఁడనెను
: యతఁడు నిరాకరించును. నేనెఱుఁగనును. మనమేమి
చేయవలయును? కావున దొంగను దొంగతనము చేయుచు
న్నప్పుడే పట్టుకొనవలయును. కనుక నేనెవరినో పంపించి
జావు చేయుదునులే యని శ్రీముఖునిఁ బంపించివేసెను.

తన మువ్వురు కొడుకులెంతో ధర్మపరులనుకొను...
రోమపాదునికీవార్త హఠాత్తుగా నిరుత్సాహము కలిగిం...
విజయసింహుఁడు పెండ్లి యాడినచో నాడనిమ్ము. ఇది ...
త్యమనిపించుకొనును జారత్వ మధర్మవిషయము. ఈ సి...
మేమిటి? ఇది యెచ్చటనయిన నున్నదా? తన భార్య...
మనస్సునకు గష్టము కలుగునని యొక యుత్తమకుల స...
యైన యువతినిఁ దాను వశపఱచికొని యామెను బెండ్లి...
దఁడా? ఎల్లుండినుంచి శ్రీముఖుఁడు రాజు కాఁబోవుచున్నా...
నాదారిని నేను వానప్రస్థాశ్రమమునకుఁ బోవుచున్నా...
శ్రీముఖుఁడు మహాధర్మబుద్ధి. తమ్ముఁడన్నచో నెంతె...
ప్రేమ గలవాఁడు. అతఁడితని నేమియుఁ జేయఁడు. రా...
తమ్ముఁడే యిట్లు చేయుచున్నాఁడు. మన కేమియని ప్రజ...
నొక దుస్సాహసము బయలుదేరను. ఇల్లు చక్కఁబెట్టికొ...
మాఱచక్కఁబెట్టునా? శ్రీముఖుఁడెంతయో మనస్సులోఁ...
పడుచున్నాఁడు. ఎల్లుండి పట్టాభిషిక్తుఁడు కాఁబోవుచు నీ...
రాత్రి యతఁడు పోయి యీ రహస్యమును గనుగొన...
ప్రయత్నము చేయవలయునా? ఈ పని మీఁద మరెవరినై...
బంపించినచో నేమగును? విజయసింహుఁడు లెక్క చేయ...
ఎవఁడైనను జూచివచ్చినను దానది యబద్ధమనును. పో...
ఘర్షణ పడినచో విజయసింహుఁడు మహాబలశాలి, సా...
గోపి. అందులో నిది స్త్రీ విషయము. వానిని సంహరించి...
సంహరించవచ్చును. వెళ్ళినచో శ్రీముఖుఁడు వెళ్ళవలయు...
లేనిచోఁ దాను వెళ్ళవలయును. శ్రీముఖునికంటెఁ దాను వె...
టయే మంచిది. ఇద్దఱినిఁ గూర్చుండఁబెట్టి తను పోని...

...ప్పవచ్చును. నిరంకుశుని తల్లితో మాటాడవచ్చును. ఎన్ని
...యములఁ జూచినను దాను వెళ్ళుటయే మంచిది తానె
...ండి పలికె రాజు. ఎట్లు వెళ్ళుట? తన వయసులో నప్పుడ
...డు మాఱువేసమున రాజధానియందుఁ దిరుగుచుండెడి
...ఁడు. తనకు వందయేండ్లు దాటిన తరువాత నట్లెప్పుడును
...నులేదు. ఆ నాడు చేయుదమనుకొనెను. తనయంగరక్షక
...డునితోఁ జెప్పవలయును. చంద్రశేఖరవర్మతోఁ జెప్పెను.
...ంద్రశేఖరవర్మ దీర్ఘముగ నాలోచించెను. రాజు చెప్పిన
...తయు సమంజసముగా నున్నది. ఆ రాత్రి రాజువెంట చం
...శేఖరవర్మ వెళ్ళుటకు నిర్ణయించెను. వర్మకేదో మనసులో
...తో యనుమానము జయద్రథుఁడు తమ రాజ్యమును వదలి
...యి రెండేండ్లయినది అతని సంగతి తాను జూచికొ
...న్నాఁడు. జయద్రథుఁ డిప్పుడెచ్చటనున్నాఁడో జయద్రథునికే
...లియదు. అతఁడెచ్చటనున్నాఁడో చంద్రశేఖరవర్మకుఁ
...లియును. ఆ జయద్రథుని పన్నాగమేమియు సాగకుండఁ
...ంద్రశేఖరవర్మ వానినిఁ గడచిన యాఱునెలల నుండి వాని
...టలు సాగనిచోట నుంచినాఁడు. ఇందులో నతనిదేమియు
...దేమో ఉన్నచో నతఁడా పూర్వమే వేసిన పదకము
...లాంతరమునందు ఫలింపఁబోవుచున్నదేమో. తన యూహ
...నాధారమేమో?

రోమపాదుఁడు వర్మతో, వర్మయు నతని వెంటవచ్చు
...ఱు భటులును జాలదూరమునందుండవలయుననియు, దాను
...యి వారిని బిలిచినప్పుడు వారు రావలయుననియు, లేని

చో తాను తండ్రివలెఁ గాక భూపతివలె నధికారము చే
వచ్చెనని యనుకొని బిగియునేమో? సామముచేతఁ గార్య
సాధింపఁబడవచ్చుననియు విజయసింహుఁ డంగీకరింప
నపుడు వర్మను భటులనుఁబిలిచి వారిచేత నీయాధార్య
నిరూపింపఁజేయ వచ్చుననియు నెంచి యట్లు కట్టుది
చేసెను.

ఆ నాఁడు జాము పొద్దుపోయెను. రోమపా
కోటలోని దొడ్డిగుమ్మమునుండి రహస్యముగాఁ బశ్చిమా
ఖుఁడయి బయలుదేరెను. తాను దానుగాఁకాక యువ
మో యున్నట్లు దూరస్థ జనులకు భ్రాంతికలుగునట్లుగా వే
వేసికొనెను. తాను వృద్ధుఁడెయుండి యిట్లు పోవుట త
కొనెను. ఆకృతివిశేషముచేత రోమపాదునకు శ్రీము
కును భేధములేదు. రోమపాదుఁడు వృద్ధుఁడు. శ్రీము
యువకుఁడు. ఇంతే రోమపాదుఁ డర్ధక్రోశము దూరమ
యెనో లేదో యాకాశమునందు మబ్బులుపెట్టెను. క్రమ
ముగా నంధకారమగుచుండెను. మెఱుపులు మెరయు
డెను. ఉఱుములుఉఱుము!చుండెను. వెనుకకు మరలవలయు
వలదా? కాదని రోమపాదుఁడు వర్మతోఁ దక్షిణ యు
భటులతో ముందునకుఁ దూగిపోయెను.

౧౪

రోమపాదుఁడు తన గుఱ్ఱముమీఁద నంగరక్షకులతో
లు దేరిన సమయమున కొకగడియ గడియన్నర కాల
లోఁ గోటనుండి మఱికొందఱు గూడ బయలుదేరిరి.

ఒకఁడు నాగార్జునుని సేవకుఁడు. అతఁడనాదినుండియు
ద్రధుని బంటు. వానిని గుఱ్ఱముమీఁద నాగార్జునుఁడు
పెను. నిరంకుశుని కోటకుఁబోయి యచట జరిగిన దం
ముఁ జూచి వెంటనే వాయువేగ, మనో వేగములమీఁద
తనకుఁ జెప్పవలయును. అతఁడు వేదాద్రినుండి సముద్ర
మువరకు వ్యాపించియున్న శిలామయమహారాజ మార్గము
లఁబోఁడు. కృష్ణానది యొడ్డుననుండి పోవును. ఆ కృష్ణా
యొడ్డుననున్న మార్గముసూక్ష్మముగా శిలాఘట్టితమయి
న్నను, నదికాలిబాట. నడుమ నడుమ బాటయేయుండదు.
బాటమీఁద గుఱ్ఱముమీఁదఁ బోవుట యశ్వారోహణ
ప్రాపరమదక్షుఁడయి యుండవలయును. వాఁడు వట్టి యీ
కలవాఁడే కాదు. కొన్ని క్షుద్రవిద్యలు కూడఁ గల
డు. వానికాభయములేదు. వాఁడు బయలుదేరి వెడలెను.

రెండవ బయలుదేరినవారు మువ్వురు. అది రథము
కుఁడు, శ్రీముఖుఁడు, వినయశర్మ, చంద్రశేఖరవర్మ
తనతో నీ ప్రయాణముమీఁద వెళ్ళుచున్నానని చెప్పిన

వెంటనే తాను పోయి వినయశర్మతో నీ సంగతి చెప్పి [illegible]
వినయశర్మ యీ వేళను గుఱించి చూచెను. వేళ మిక్కి[illegible]
దుష్టముగానుండెను. రోమపాదునకు మహాపద కలుగు[illegible]
డెను. అంతియ కాదు, మరియు నేవో వాకొనరాని యాప[illegible]
సూచించుచుండెను. ఆయన వెంటనే శ్రీముఖుని వద్దకుఁ[illegible]
యీ సంగతి చెప్పెను. రాజు వెనుకపీటిని శ్రీముఖుఁడు [illegible]
దమనెను. వినయశర్మ 'రథముమీఁద బోవలయును. అ[illegible]
నేపరిస్థితి యెట్లుండునో యనెను. శ్రీముఖుఁడు వినయశ[illegible]
గూడ రమ్మనెను. శ్రీముఖుఁడు తన రథమునుగట్టించెను. [illegible]
సారథిని నియమించెను. ఇందులోని చిత్రమేమనఁగా [illegible]
రాజుసారథి, యువరాజును, యువరాజు బండియుఁ గో[illegible]
నుండిపోవుచున్నను నీ సఁగతి యెవరికిని దెలియదు. ఇ[illegible]
తయుఁ గోటలో నాలుగురు మందికి మాత్రమే తెలిపిని [illegible]
స్యము. రోమపాదుఁడును దదంగరక్షకులును శ్రీముఖ[illegible]
సారథియును. ఇంత రహస్యముగా నీ వ్యవహారము జరిగె[illegible]

అచ్చటికి శ్రీముఖుఁడును వినయశర్మయుఁ జేరి [illegible]
కుశుని కోటను సమీపించువేళకు బెద్దగా గురియుచున్న [illegible]
కురియ లేదు. మబ్బులు తారాడుచుండెను గని యు[illegible]
యందుఁ దెలిమబ్బులెక్కువయి వెన్నెలవేతఁ బ్రతి[illegible]
యీ వెన్నెలయు నస్తమింపఁబోవుచున్న చంద్రుని[illegible]
వినిర్గమించిన దగుటచేత నెట్టినై మూరదేశమంత వి[illegible]
ముగా లేదు. శ్రీముఖునకు వినయశర్మకు నిరంకుశుని [illegible]
నము ముందర నైదాలుగురు మూగినట్లుండిరి. శ్రీము[illegible]

[illegible]ముదిగి సారథి నచట నుండుమని చెప్పి తానును వినయ
[illegible]ర్మయుఁ బెద్ద పెద్ద యంగలతోఁ బోయిరి. పోయిచూచినది
[illegible]మ విషాదమయిన దృశ్యము. రెండు దీపములు లోనుండి
[illegible]ొని రాఁబడినవి. రోమపాదుఁడు కత్తిచేత గుండెలోఁబొ
[illegible]ఁబడి క్రిందఁబడియుండెను. ఆయన మరణించెనని యే
[illegible]నుకొనవలయును. విజయసింహుని మెడమీఁదఁ దీవ్రమ
[illegible]న ఘాతము తగిలియుండెను. అతఁడు క్రిందబడిపోయెను.
[illegible]ఁడు బ్రదుకునని యాశ లేదు. కాని పూర్తిగా స్మృతిపో
[illegible]ను. నిరంకుశుఁడు ప్రక్క నిలుచుండియుండెను అతని
[illegible]లోఁ గత్తి లేదు. ఇరువైపులఁ జంద్రశేఖరవర్మయొక్క
[illegible]లు ఖడ్గపాణులై నిలిచియుండిరి. చంద్రశేఖరవర్మ పరమ
[illegible]ణ్ణముఖుఁడై చూచుచుండెను. నిరంకుశుని తల్లియు
[illegible]మె పినతల్లియు ద్వారబంధమునందు నిలుచుండి యేడ్చు
[illegible]ండిరి.

శ్రీముఖునిఁ జూచినంతనే చంద్రశేఖరవర్మ మోక
[illegible]ని నమస్కరించి 'మహారాజా' యని పాదములమీఁదబడి
[illegible]డ్చెను. శ్రీముఖునకేమియుఁ దోచలేదు. తండ్రిశవమును
[illegible]చుచుండెను. పెదతమ్మునిఁ బరమదుస్థితిచూచెను. ఆయన
[illegible]స్సులో మెఱుపువలె నొక భావము తోఁచెను. తాను వచ్చి
[illegible]ఁ దాను దన తండ్రివలె నీరీతిగానై యుండెడివాఁడు.
[illegible]న దంతయు విస్పష్టముగానే యున్నది. తన తండ్రియని
[illegible]యక జాంబవతి కొఱకు మరెవ్వరో వచ్చిరని విజయసిం
[illegible]ఁడు తండ్రిని జంపెను. ఆ విజయసింహుని నిరంకుశుడు

ఖడ్గముతో నఱకెను. ఇంతలోఁ జంద్రశేఖరవర్మ భటు[illegible]
వచ్చి నిరంకుని నిరాయుధునిఁ జేసిరి. ఏమి జరిగి[illegible]
చంద్రశేఖరవర్మ నడుగనక్కరలేదు. ఈ పెద్దధ్వ[illegible]
లోనుండి స్త్రీలువచ్చిరి. వారీబీభత్సముచూచి నివ్వెఱపో[illegible]
దుఃఖించుచుండిరి. శ్రీముఖున కచ్చట జాంబవతి కనిపించ లే[illegible]
ఆమెయేమయినది! శ్రీముఖుఁడు గురుభార్యను జూచి 'మీ[illegible]
కుమార్తె యేమైనది? ఆమె యేమయినదో చూడవలయు[illegible]
అనెను. ఆమె లోనికిఁ బోయెను. లోనుండి పెద్దపె[illegible]
యేడ్పు వినిపించెను. శ్రీముఖుఁడు వినయశర్మతో నిల్లనె[illegible]
'గురూ! జాంబవతి గత్తితోఁ బొడిచికొని చనిపోయి[illegible]
దును. తమరును జంద్రశేఖరవర్మయు లోనికి బోయిఁచూ[illegible]
రిండు'అని పంపించెను. వారు తిరిగివచ్చి 'యట్లే' యని
శ్రీముఖుఁడు నిరంకుశుని వంకఁ దీక్ష్ణముగాఁ జూచెను. ప్రక్క
నున్న భటులను దొలఁగుఁడని చెప్పెను. ఆతని ఖడ్గము[illegible]
కిప్పించెను. తాను తన ఖడ్గము చేతితోఁ బుచ్చికొనె[illegible]
ఇట్లనెను. 'ఓయీ నిరంకుశుఁడా? మనము ముగ్గురమును సహా
ధ్యాయులము. నా తండ్రియు నా తమ్ముఁడును నీ కతము[illegible]
జచ్చిరి. నీవు విజయసింహునంత ఖడ్గవేత్తవు. నేను మీ[illegible]
నటి వాడఁనుగాకపోవచ్చును. నాతోఁ గత్తియుద్ధమాడుము[illegible]
నన్నుఁ గూడ సంహరింపుము. నీకిది యంతయు నాగా[illegible]
నుఁడు నేర్పిన విద్య యనుకొందును. నాకిప్పుడు తెలియు
చున్నది. రథములో వచ్చుచున్నప్పుడు వినయశర్మగా[illegible]
నాకుఁ గొంతగొంత తెలియఁజేసిరి. నాగార్జునుఁడు రాజగు[illegible]

[illegible] సేనానాయకుఁడవు కమ్ము. నాతోఁ గత్తియుద్ధమాడి
[illegible] సంహరించుము. రమ్మ'ని పిలిచెను. నిరంకుశుఁడు
[illegible] చేతిలోనికత్తి దూరముగాఁ బాఱవేసి శ్రీముఖుని పాద
[illegible]లపై బడి యేడ్వనారంభించెను. శ్రీముఖుఁడు తన పాద
[illegible] పట్టువదలించుకొని రెండడుగులు వెనుకకు వేసెను.
[illegible]ంకుశుఁడేడ్చుచు నాటి ప్రొద్దున నాగార్జునుఁడు చెప్పిన
[illegible]తయుఁ జెప్పెను. 'మహారాజా! నాకుఁ జాలయేండ్లనుండి
[illegible]యసింహునిమీఁద మాత్సర్యము కలదు. జాంబవతి నన్యా
[illegible]ము జేయుచున్నాఁడని కోపము కలదు. అతనిని సంహరించ
[illegible]యునని నాకు లేదు. గాయపరచవలయుననియే నాయుద్దే
[illegible]ము. నాకుఁ దెలియకుండఁగనే మోపయిన దెబ్బ తగిలినది.
[illegible] చనిపోయినది మహారాజని నేననుకొనలేదు. మీరే యని
[illegible]ంటిని. దానితో నాకుఁ గోపమెక్కువైనది. నాగార్జునుఁడు
[illegible]తోఁ జెప్పినాఁడు. విజయసింహుని నీవు వధింపుము. విజయ
[illegible]హుఁ డెవరిని వధించునో నీకే తెలియును. అందుకు విజయ
[illegible]హుని వధించితినని చెప్పుము. నీ యందు దోషముండదని
[illegible] యాతఁడు చెప్పెను. కాని దూరమునుండి మహారాజును
[illegible]చి నేనును మీరేయనుకొంటిని. నాకుఁ గోపము
[illegible]ప్పినది. చంద్రశేఖరవర్మ భటులు వచ్చిన వెంటనే నేను
[illegible] స్వాధీనమయిపోతిని. వధింపఁబడిన మీరనుకొన్న
[illegible]డ్రిగారిని జూచినంతనే నాఁ పై ప్రాణములు పైనఁబోయి
[illegible] నేను నా దోషమును గప్పిపుచ్చుటలేదు. నేను విజయ
[illegible]హునిమీఁద నా మాత్సర్యమును చెల్లించుకొనుటకే
[illegible]తినిగాని మిమ్ము విజయసింహుఁడు వధించెనని ప్రతి

క్రియగా జేయలేదు. ఇంక మీాయిష్టము. నన్నుఁ
వేయించుఁడు. శిరశ్ఛేదము చేయించుఁడు ఇంకమీారే
రాజులు' అని నిరంకుశుఁడు నేలపై బడి యేడ్వనారంభిం

శ్రీముఖుఁడు నిరంకుశునిఁ గత్తితోఁ దట్టి 'లేచి
చుండు'మనెను. నిరంకుశుఁడు లేచినిలుచుండెను. శ్రీము
నెను. 'నీవు నాకు గురుపుత్రుఁడవు. నీ తల్లి నాకు గురు
నీకు దొట్టుపట్టు నధికారమిచ్చినచో నాయనగారితోఁ
యిప్పించినది నేను. మీా యింటిలో నేఁడు మహా
నున్నది. నేను నా తండ్రిని నా సోదరుని రథముమీాఁదఁ
కొనిపోవుచున్నాను. రథముమీాఁదఁ వచ్చినది మేము
రము. నాయనగారితోఁ వచ్చినది మువ్వురు. మే మార్గ
నా తండ్రిని నా తమ్ముని నేను రథముమీాఁదఁ దీసికొని
చున్నాను. నీ యింటిలో నీవు నీతల్లియు నీముత్తవయు
యున్నారు. నీ పరిచారకు లున్నారు. ఈ రాత్రి నీయింటి
నేమియు జరుగలేదు. ఈ రహస్యము మన పదిమందిని
మరియొకచోటికిఁ బోయినచో మీా యందఱను వధి
చెదను. ఇది మహా రహస్యము. నీ చెల్లెలికిఁ పెద్దజబ్బు
దని చెప్పుము. రెండుమూాన్నాళ్ళయిన తరువాత చనిపో
డని జెప్పుము. నీ యిల్లు నీవు తీర్చికొనుము. తరువాత
వద్దకు రమ్ము. నిజమయిన పౌరునివలె రాజ భక్తునివలె
వద్దకు వచ్చితివా సరే. నీ కధికృతులయొక్క పరి
విధించిన శిక్ష విధింతురు. లేనిచో దొంగవలె దేశము
నిన్ను నీవు నిష్కాసితుని, జేసికొంటివా చేసికొమ్ము.

డ్రియు నన్నగారియు శరీరములు రథముమీాదఁ జేర్పించి
రథినిఁ దోలుమని వినయశర్మయుఁ జంద్రశేఖరవర్మయుఁ
నును దక్షిణ యిద్దఱు భటులును బయలుదేరి కోటమార్గ
ను బట్టిరి. బలవంతముచేసి శ్రీముఖుఁడు వినయశర్మను
ముమీాఁద నెక్కించెను. శరీరములు జాగ్రత్తగాఁ జూచు
డవలయునని జెప్పెను. భటుల నిద్దఱిని ముందుఁ బరుగె
పించెను. మార్గమున నెవ్వరు లేకుండఁజూడుడని చెప్పెను.
నును జంద్రశేఖరవర్మయు రథమునకు రెండు వైపులఁబరు
త్తుచుండిరి. రథము కొంత వేగముతో సాగుచుండెను.

అక్కడ నాగార్జునుని వద్దకు భటుఁడు మేఘముల
ఁద వచ్చెను. మేఘములమీాఁద వెళ్లెను. ఇచ్చట జరిగిన
మును దెలిసికొనెను. ఇదియంతయు నాగార్జునునితోఁ
ప్పెను. రథము దుర్గమును జేరుటకు మరిరెండు రెండు
గడియలు పట్టవచ్చును. నాగార్జునుఁడు తాను వేసిన
మంతయుఁ జెడిపోయినదని తెలిసికొనెను. తన లెక్క
కారము తన యన్నలిద్దఱును జనిబోవలయును. ఇప్పుడుతండ్రి
రెండవ అన్నయుఁ జనిపోయిరి. శ్రీముఖుని మాటలను
తన రహస్యమంతయు వినయశర్మకుఁ దెలియునని తెలి
. ఈ వినయశర్మ వట్టి పౌరాణికుఁడుగాఁడని జయద్ర
డు చెప్పనే చెప్పెను. తన రహస్యమంతయు నిరంకు
డు రాజుతోఁ జెప్పనే చెప్పివేసెను. తనకిప్పుడు రెండే
ర్గములున్నవి. ఇచ్చటనేయుండిపోయి రాజువిధించు శిక్ష
భవించుటయా? దేశమును వదలిపెట్టి తానే పారిపోవు
యా? కాని శ్రీముఖుఁడిదియంతయు రహస్యముగా నుంచ

వలయునని చెప్పినాఁడుగదా! అతని తాత్పర్యమేమి? అతఁ
చేయును? జాంబవతి వ్యాధిగ్రస్తురాలయి చనిపో
వదంతిపుట్టించవలయునని నిరంకుశునికాజ్ఞ యిచ్చెను.
విషయములో విజయసింహుని విషయములోఁ దా
చేయునా? తండ్రి విషయములోఁ జేయవచ్చును. విజ
హుని విషయములో నెట్లు చేయును? తాను శ్రీము
జిన్నప్పటినుండి యెఱుఁగును. ఈయన యింతటివా
జయద్రథుఁడు శ్రీముఖుఁని సరిగా నర్థము చేసికొనలేదు.
డేదో యుత్సాహవంతుఁడనియు నొకవిలక్షణమైన యా
ము ననుభవించుటకుఁ బ్రతీక్షించుచున్నాఁడనియు
కొఱకు శరీర త్యాగమయిన జేయనున్నాఁడనియుఁ జె
నేనతఁడొక యున్మాది యనుకొన్నాను. ఇంతటిగంభీరుఁ
నచో నతఁడే రాజుగా నుండఁ దగినవాఁడు. అతని ము
నేనెంత నీల యొక్క-నీతి యెంత? అతఁడే రా
నుండఁదగిన వాఁడు. జయద్రథుఁడు తేనెపూసిన
గోముఖ వ్యాఘ్రము. వాఁడు నాలోని భార్యా
మయిన వాంఛను రేకెత్తించెను. నేనేల పారిపోవలయు
నిరంకుశుఁడు పాటిపోలేదే. అంతకంటెఁ బిఱికివాఁడ
నిరంకుశుఁడొక పనిని చేసినచో బాగుండెడిది. శ్రీముఖుని
యుద్ధముచేసి యతనిని సంహరించినచో నేననుకొన్న పద
దానియంతట నది ఫలించెడిది. తరువాత నిరంకుశుఁడు
సంహరించి రాజ్యము కైవశము జేసికొనెడివాఁడే
వానికి నన్ను సంహరించుట సాధ్యమా. అతఁడు గం
బగళా కాలంజరీ విద్యలు నేర్చెను. విజయసింహునిమీ

లంజరిని బ్రయోగించెను. అందుచేత విజయసింహుఁడా
కుఁ దాను దనకత్తి గూడ నొడ్డుకొనలేక యుండును. లేదా
త్రు వెంత హఠాత్తుగా మీఁదికుఱికినను ఖడ్గవిద్యావేత్తయైన
డు, నందులో విజయసింహుని వంటివాఁడు కొంచెము
బ్బతినునేమో గాని వెంటనే శత్రువు నెదిరించును. శత్రు
తో యుద్ధము చేయును. అట్టిదేమియు లేకుండ విజయసిం
ఁడు పడిపోయెననఁగా నితఁడు కాలంజరిని బ్రయోగించి
యుండును. ఈ కాలంజరీవిద్యాసంహరణశీలమయిన విద్య
కుఁ దెలియునే. జయద్రథుడు నాకుఁ జెప్పెనే? నాకు
పకము వచ్చుచున్నదే. విజయసింహుఁడింకఁ బ్రాణ
లతో నున్నాఁడా? బండి కుదుపులతో నతని ప్రాణములు
లేదుగదా! కాలంజరీవిద్యలోనిది సర్పవిషము. నేను
నికిఁ బ్రతివిఘాతము చేయఁగలుగుదును. కోటకు వచ్చు
కు విజయసింహునికిఁ బ్రాణము మిగిలియున్నచో నేనత
ని బ్రదికించఁగలను. అది పట్టి ఘాతముగా మిగిలిపోవును.
మ్మదిగా గాయము కుదురవచ్చును. ఆవిద్యా మహత్వ
ంతసేపుండును. తెల్లవాఱువఱకుండును. తెల్లవాఱువఱకు
జయసింహుఁడు చనిపోవును. ఈలోపుగా జనిపోఁడు. తండ్రి
నిపోయినది చాలును. రాజ్యము నాకెట్లును రాదు. నీలకన్న
ముఖుఁడే రాజ్యమేలఁగల మహాశక్తిమంతుఁడు. విజయసిం
ఁడు చనిపోరాదు. నేనేమైననేమి? విజయసింహుని బ్రతికిం
ను. జాంబవతి చనిపోయినది. మాకోటకుఁ బట్టిన దుర్లో
ము వదలిపోయినది. నీల మొగమున బసుపును భామ మొగ
న విభూతియు నొక్క-చోటనే యుండరాదు. నాబుద్ధి

యేమి పెడత్రోవ ద్రొక్కినది. ఈపాటికి రథము కోటలో[illegible] వచ్చియుండును. రహస్యముగా వచ్చియుండును. చ[illegible] నులు లేకుండవచ్చును. నేను వెంటనే పోవలయును. [illegible] వెంటనే స్నానముచేసి తడిగుడ్డలు కట్టికొని, కొన్ని సర్[illegible] కలు తీసికొని-యీ సర్పాస్థికలు నేను భద్రముచేసియే [illegible] చితిని. వెళ్ళవలయును. వారు నామాట విశ్వసింతురా? [illegible] పారిపోలేదుగదా! నన్ను విశ్వసింతురు. విజయసింహు[illegible] వెంటనే మరణించుటకు నేను బ్రయత్నించుచున్నానని [illegible] రనుకొందు రేమో! నాల్గుతలల పాము ముగ్గు వేయవలయు[illegible] దానిలో విజయసింహునిఁ బండుకొనఁ బెట్టవలయును. [illegible] గీకరింపవచ్చును. శ్రీముఖునికిది చెప్పెదను. అట్టి [illegible] విద్యాప్రయోగము కానిచో విజయసింహుని సంహరించు[illegible] కెవరికి సాధ్యమని నచ్చఁజెప్పెదను. అంతటి వివేకవంతు[illegible] నంతటి యాలోచనా దక్షుఁడు, నంతటి గంభీరుఁడు శ్రీ[illegible] ఖుఁడు నా మాటను విశ్వసించును. వినయశర్మ పరమవై[illegible] మార్గగామి. ఆయన కీతుచ్ఛవిద్య లుండునని తెలియు[illegible] తెలియనో!

అంతటితో నాగార్జునుని యూహ కదలుట మా[illegible] సెను, పోయి వెంటనే స్నానముచేసెను. తలమైనఁ దు[illegible] కొనకుండ దడిగుడ్డలతో సర్పాస్థికల బరణి వెదకి దా[illegible] జేతఁబుచ్చికొని ముగ్గును బసుపును కుంకుమయు బొగ్గుపొడి[illegible] దానదివఱకే యీ విద్యలు నేర్చినప్పటినుండియు రహ[illegible] ముగా దాచి యుంచినవి, తీసికొని కోటవద్ద దొడ్డిగుమ్మ[illegible] వద్దకుఁ బోయెను. అప్పుడే వేగుచుక్క పొడుచుచుండె[illegible]

[illegible]ంక నైదాఱు గడియలరాత్రి మిగిలియున్నది. ఇతఁడు రథ[illegible] ములు ప్రవేశించు కోటద్వారమువద్దకుఁ జేరుటయు రథము [illegible]చ్చుటయు నొక్కసారి జరిగెను. శ్రీముఖుఁడు నాగార్జునుని [illegible]ర్తుపట్టెను. శ్రీముఖునకుఁ బట్టరానంత కోపము వచ్చెను. [illegible]నితోఁబాటు నివ్వెఱకలిగెను. అతఁడు కోటనుండి యీ [illegible]టికిఁ బరారియైయుండు ననుకొనెను. వెంటనే కత్తిదూసి [illegible]గార్జునుని ఖండింతమనుకొనెను. అతనికి రాజదండనము [illegible]యవలయును గాని దాను ఖండించరాదు. నిరంకుశుని [illegible]ందే యౌదార్యరేఖ చూపించెనే, సగర్వుఁ డితనియందేల [illegible]పించరాదు. ఈ వేషమేమి? ఈ తడిగుడ్డలేమి? ఈ తల [illegible]యఁబోసి కొనుటయేమి? చేతులలోని యాద్రవ్యము లేమి?

బండి లోనికి వచ్చినంతనే నాగార్జునుఁడు బండిలోని [illegible]క్కఁబోయెను. చంద్రశేఖర వర్మాదులు శ్రీముఖునివంకఁ [illegible]చిరి. శ్రీముఖుఁడేమియు మాటాడలేదు. వారునూఱకుం[illegible]. నాగార్జునుఁడు తండ్రి శవమును జూచెను. తండ్రి పాద[illegible] ములు పట్టికొని కన్నులకద్దికొనెను. విజయసింహుని వంకఁ [illegible]చెను. విజయసింహునికి స్మృతిలేదు. నాడి చూచెను. [illegible]చ్చుటనో యాడుచున్నట్లుండెను. శరీరమునందు శైత్యము [illegible]మ్ముచుండెను. నాదేశమును బరికించెను. వాయు వాడు [illegible]న్నది. తాను బండి దిగెను. గుఱ్ఱపుశాల విశాలమయినది. [illegible]చటనొకచోట విడిగా కొంతస్థలమున్నది. నాగార్జునుఁడు [illegible]ముఖునితో మాటాడలేదు. విజయశర్మవంకఁ జూడలేదు. [illegible]ద్రశేఖరవర్మను గుర్తుపట్టినట్లులేదు. తక్కిన యుద్ధభటు [illegible]తో నిట్లనెను. విజయసింహుఁడు జీవించియున్నాఁడు.

సూర్యోదయమగు వేళకుఁగాని చనిపోఁడు. నేను జెప్పి
జేసినచోఁ జనిపోవుటయే యుండదు. మీకు నేను జె
దర్థముకాదు. ఆ మహారాజునకును నా వినయశర్మగా
సీ గూఢచారదళాధిపతికిని దెలిసికొనఁ బ్రయత్నించిన
దెలియును. ఎంత యేమఱుపాటుగా వచ్చినను విజయసింహు
నింతగాఢముగాఁ గత్తిదెబ్బ కొట్టఁదగినవాఁడెవఁడు?
వెనుక రహస్యమున్నది. ఇదియొక మ్లేచ్ఛవిద్య. నిరంకు
దాని నుపాసించెను. ఆ ప్రయోగమాయన మీఁదఁ జే
విజయసింహునకుఁ గత్తియాడలేదు. గాయము మో
నది తగిలినది. ఆమ్లేచ్ఛవిద్యాప్రతివిఘాతుకమైన విద్య నే
గుదును. ఆ విద్యాబలము సూర్యోదయము వఱకుం
సూర్యోదయవేళకు దద్విద్యాప్రతి విఘాతముచేయ
నీయన నిస్సందేహముగా మరణించును. ఆ విద్యా ప్రతి
గాయముకూడ నింత మోపయినదిగఁ గనిపించదు. కొ
దినములలో గాయము నెమ్మదించును. తొందఱగా
దివిటీ తెప్పించుఁడు. నేనీయశ్వశాలలో నొక ముగ్గు
దను. విజయసింహుని దీసికొనివచ్చి యా ముగ్గులోఁ బం
బెట్టుఁడు. తెల్లవారువఱకు మఱియెవ్వరిని రానీయకుఁడు.
డ్రి నేమిచేయునో? యీ గాయపడిన తమ్ము నేమి జేసికొను
శ్రీముఖ మహారాజు' నిష్టము' అన్నాఁడు. అశ్వశాలలో
వెళ్ళినాఁడు. ఏదో ముగ్గువేసినాఁడు. ఆ భటులలోని
డు పరమరహస్యముగా దివిటీ తెచ్చినాఁడు. విజయసిం
నా ముగ్గులోఁ బండఁబెట్టినాఁరు. ఆ ముగ్గునచ్చటివా
దఱు చూచిరి. నాల్గుదిక్కులయందు నాల్గుతలలపాము ప

తో వేయఁబడియున్నది. ఈ నాల్గుసర్పముల యొక్క
చ్ఛములు ముగ్గు నడిభాగమున యందుఁ బెనవేసికొని
మున్నవి. ఒక పాము పసుపుతో నొకపాము కుంకుమతో
నొక పాము బొగ్గుపొడితో నొక పాము ముగ్గుతో వేయఁ
డియుండెను. ఆ నాల్గింటి పుచ్ఛములు ముగ్గు నడిమి భాగ
మునఁ బెనవేసికొని నాల్గురంగుల తాటియాకుతో జదర
మల్లినట్లుండెను.

నాగార్జునుఁడు తన పాదములు విజయసింహుని శిర
స్సువై పునకుఁబెట్టి తల విజయసింహుని పాదములవైపుఁబెట్టి
తాను విజయసింహుని పాదములఁ గౌగిలించుకొని పండుకొని
ఏదో మంత్రమును జపించుచుండెను. అచటనిలుచున్న యా
వారికు నిదియంతయు నొక యాశ్చర్యముగా నుండెను. బం
లో రాజు శవమున్నది.

గడియసేపయిన తరువాత శ్రీముఖుఁడవతలికి వచ్చెను.
రే అదియేమి జరుగునో చూడవచ్చును. తన తండ్రి శవ
ను రాజు యొక్క పడకగదిలోఁ బెట్టించెను. కోటలో
వ్వరును నిద్రమేల్కొన్నట్లులేదు. తన తల్లికీవార్త
చెప్పుట యెట్లో తెలియలేదు. చంద్రశేఖరవర్మ నచ్చటఁ
గాపుంచెను. ఏ పరిచారకులును రాజు గదిలోనికిఁబోరాదు.
కట్టుదిట్టము చేసెను. తెల్లవాఱిన తరువాత విజయసింహుని
స్థితి యేమగునో తెలిసికొనిన తరువాత విజయసింహుఁడు
బ్రతికియున్నను జనిపోయినను తన గదిలో నతని శరీరము
నుంచవలయునని తీర్మానించికొని యచట వినయశర్మను నియ

మించెను. తాను నిద్దఱు భటులు నాగార్జునుఁడు జ
చేయు స్థలమునకు వచ్చి నిలుచుండిరి. సారథితో రథము
డదీయుమనెను. గుఱ్ఱాలను గట్టివేయుమనెను. తెల్లవా
వఱకు రథము ప్రయాణము చేసిన చిన్నెలు రథము మీఁ
లేకుండ జేయుమనెను. సారథిపోయి తనయింటిలో నిద
చుచున్నట్లే నటించవలయును.

ఒక్కొకప్పుడు కోటలోఁ గొన్ని రహస్యసమా
ములు జరుగుచుండును. అప్పుడు కోటలో నొక విధము
ఘంటాధ్వానము చేయుదురు. ఆ ఘంటాధ్వానము చేయ
బడినంతనే కోటలోని జనులందఱు తమ యిండ్లలోఁ దా
యుండవలయును. బైటికి రాఁగూడదు. మరలఁ గొంత
టికి ఘంటాధ్వానము జరుగును. అప్పుడు రావలయు
అంతఃపుర స్త్రీలొక్కొక్కప్పుడు కోటలో నలుమూలల
రొూ పనిమీఁదఁ దిరుగుట జరుగును. పట్టమహిషియు నా
పరిచారికలును వీథులఁ వెంటఁ జాటులేకుండఁ దిరుగు
దురు. అపుడీ ఘంటాధ్వానము జరుగును. ఒక్కొక
మిత్రులయిన పరరాజులు తమయంతఃపుర స్త్రీలతో వత్తు
ఆ యంతఃపురస్త్రీలు కోటలోనికి వచ్చినప్పుడిట్టి ఘంటా
నము చేయుదురు. మరియొకప్పుడు కూడఁ చేయుదురు.
యుగమైన తరువాతఁ త్రేతాయుగమునాటికే దక్షిణా
మంతయు సూర్యచంద్రవంశపు రాజులసంతాన మాక్రమిం
వైదికమతాను యాయులతోఁబాటు మ్లేచ్ఛులును దే
నుండుచును వచ్చిరి. ఆ మ్లేచ్ఛులనఁగా నెవరు! వైది
తమునుండి చెడిపోయినవారే. మరియు దేశమునుండి నిప

తులయిన వారు. వారరణ్యములలో స్థావరములేర్పఱచి
ని యుండిరి. వేలు లక్షలు సంవత్సరములు జరుగునప్పటికి
రాటవికులై పోయిరి. ఈ మ్లేచ్ఛులు తామాటవికుల యా
రములు మతములు దేవతలు వారి నాచరించుచువచ్చిరి.
క్కొకచోట వారు వీరు కలిసియుందురు. ఒక్కొకచోట
విడిగా నుందురు. కోట్ల సంవత్సరముల మీఁద నిదియిట్లు
గునని యెవరుఁ చెప్పఁగలరు? పేరునకు నాల్గువర్ణములు
ని శూద్రులలోఁ గొన్ని వందలు వేలు వర్ణములు వెల
ను ఈ యవర వర్ణముల వారు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు,
ముఁడు కృష్ణుఁడు, శివుఁడు, కుమారస్వామి, నంది
దలయిన సర్వదేవతలయందు నమ్మకము గలవారే. వారి
రాధించెడివారే' కాని చెడిపోయి మ్లేచ్ఛులై యాటవిక
యినవా రుపాసించు దేవతలను గూడ వీరుపాసించుట
దు. ఆ మ్లేచ్ఛులలోననే చాలమంది వారు మ్లేచ్ఛులయి
ండి వైదికదేవతల నుపాసించుట కలదు, ఈ పండుగలు
రును జేయుట కలదు. మ్లేచ్ఛులపండుగ లవర వర్ణములవారు
యుటయుఁగలదు. ఇట్లీ యా సేతుశీతాచలమయిన దేశ
లో నూఱు నూటయేఁబదికోట్ల సంవత్సరములలో నిది
ట్లు జరిగినదని జెప్పుటకు వీలులేదు. కొందఱుత్తమ కుల
లు కూడ మ్లేచ్ఛ దేవతల నారాధించుట కలదు. కొన్ని
చ్ఛ దేవతలే వైదిక దేవతలుగా వ్యాఖ్యానించుటచలదు.
భారతదేశమనాదిగాఁ గొంతమేర పంచకోలగపాయము.
ని యొక రహస్యమున్నది. ఉత్తమ వర్ణములలోఁ జాలవఱకు
దికమతము స్వచ్ఛముగా మహాప్రవాహముగా సృష్ట్యాది

నుండి నేటివఱకు ప్రవహించుచునేయున్నది. ఈ మ్లేచ్ఛ [illegible]
తలు త్తమ వర్ణములలోని కొందఱు స్త్రీలచే నుపాసింప[illegible]
దురు. వానియందుఁ బురుషులు నిరాదరము వహిం[illegible]
వహించుటయే కాదు, ఆ దేవతోత్సవములకుఁ గా[illegible]
సదుపాయములను జేసిపెట్టుచునే యుందురు. అట్టి యు[illegible]
ములలో నప్పుడప్పు డంతఃపురస్త్రీలు గ్రామము వెంట[illegible]
చుందురు. ఆ సమయములందుఁ గూడ ఘంటానాదము [illegible]
గుటయుఁ గోటలోని జనములు వెలికి రాకుండుటయు [illegible]
చుండును.

శ్రీముఖుఁడు తానేపోయి యా ఘంటానాద[illegible]
జేసెను. కారణమెట్టిదో యెవరికిని దెలియదు. ఈ [illegible]
నిర్ణయించి శ్రీముఖుఁడు సూర్యోదయము కొఱకుఁ ప్ర[illegible]
చుచుండెను.

సూర్యోదయము కాఁబోవుచున్నది. తూరుపున[illegible]
జాతపుఁబూలు చల్లినట్లు, తెల్లగన్నేరుపూలు వికసించి[illegible]
సితపుండరీకములు పరచఁబడినట్లు. తెలిముద్ద మందార[illegible]
విశీర్ణములయినట్లు, తెల్లావుల మందలు విహరించినట్లు, [illegible]
వాలుకా ప్రదేశములు ప్రాతర్వాయువులకుఁ జిన్నచిన్న వె[illegible]
నలంకరింపఁబడినట్లు, తెలిమబ్బులాకాశములో గలసి[illegible]
నట్లు, సూర్యునిరథము వచ్చుచుండఁగా దెల్లనిధూళిము[illegible]
దూకినట్లు, వనూరుని ముంజేతివజ్రకంకణకాంతులు [illegible]
శను గుత్తగొన్నట్లు. సితకల్హారవనములుముకుళించికొన[illegible]
చున్నట్లు. మార్తాండ దేవుఁడరుదేరఁ బోవుచున్నాఁడని [illegible]
గ్దిశాదేవి తన యింటికి వెల్లవేసినట్లు, ఏడుగుఱ్ఱాల ని[illegible]

[illegible]కొన్న చెవులనడిమి సితమయూరీ ఫింఛనేత్రముల యలం
[illegible]రములకు నిజముగా గన్నులు వచ్చి తమ పయనింపఁబోవు
[illegible]ో దేశమును బరామర్శించుచున్నట్లు, శరత్కాలమంతయు
[illegible]క్క కెరటముగా వచ్చితూర్పుదిక్కున బడఁబోసికొన్నట్లు,
[illegible]ద్దు క్రుంకిన తరువాత నడిమింటఁ గనిపింపఁబోవు చంద్రుఁ
[illegible]ను వెన్నెలయు మేమిప్పటినుండి వెన్నెల లారంభింతు
[illegible]న్నట్లు, కాలసర్పములు తొలఁగిపోయి యవి తొలఁగి
[illegible]యిన మేర వానిప్రాకినమేర తెల్లని చాళ్ళుగా దున్నుకొని
[illegible]న్నట్లు, తోకనున్నప్రాణము తలకువచ్చినట్లు, సితసర్ప
[illegible]ాష్ఠాస్థికలు వెఁదజల్లినట్లు, రంగురంగుల ముగ్గులు చెదరి
[illegible]యి యొకబూదిరంగుగాఁ బ్రదేశమంతయు మాఱినట్లు,
[illegible]త్తునకు మరలఁ బ్రాణమువచ్చుచున్నట్లు. కనులలోనున్న
[illegible]లువ్యమును విఱిచికొని యొక మహాపురుషుఁడు ప్రసన్న
[illegible]ృక్కుఁ బ్రసరింపఁజేసినట్లు, ఎవనిదో కచ్చరమయిన గుండె
[illegible]ాంధకారమును విరియించికొని యంధకార పంకపరిక పెం
[illegible]ంచికొని దివాసితకాంతులు వెల్లివిరియింపించికొన్నట్లు, కాల
[illegible]న్న పురుషుఁడు మరలఁ బ్రదుకఁబోవుచున్నాఁడాయన్నట్లు
[illegible]ాగ్దిశ వెన్నెవలు వన్నెవలుగా భాసించెను.

నాగార్జునుఁడు లేచెను. అతనితోఁబాటు విజయసిం
[illegible]ఁడును లేచి కూర్చుండి తన మెడమీఁదఁ జేయివేసికొ
[illegible]ను. చేయి తడిసినట్లుండెను. చూచికొనెను. చేయి నెత్తుర
[illegible]్యెను. అంతకుఁ గొంచెము పూర్వమయినచో నెత్తురు విస్ప
[illegible]ముగాఁ గనిపించెడిదే. త్రోసికొనివచ్చుచున్న సూర్యుండు
[illegible]యించక ముందు వెలారియున్న దోరవాఱియున్న దివ్విటీ

వెలుతురులో వెలతెలవోయి యా దోరవెల్గులలోఁ
పోయెను. ఆ వెలుగుఁలకు విస్పష్టతలేదు. నాగార్జునుఁడు
నిలుచుండెను విజయసింహుఁ డతనివంకఁ దేఱిపాఱ
చెను. నాగార్జునుఁడతని గుర్తుపట్టెను. ఇది యేమివేసము
నెను. నాగార్జునుఁడు పోయి శ్రీముఖునితో నిట్లనె
"ఇప్పుడు మీరే మహారాజులు. విజయసింహునిఁ దీసి
పోయి మీరేమి రహస్యము పాలింపఁదలంచికొన్నా
దానినిఁ బాలించుకొండు. నే నెచ్చటికిఁ బోను నా
లోననే నేనుందును. రాజాజ్ఞ యెప్పుడైనచో నప్పుడు
వచ్చి సర్వవృత్తాంతమును నివేదించికొందును. మీరు
టనే విజయసింహునిఁ దీసికొని పొండు. మీరు వెం
రమ్మనఁచో నేను వత్తును. కాని యీ వేసముతో నేను
గురికిని గనిపించరాదు. మీ యాజ్ఞ"

శ్రీముఖుఁడు 'రేపుప్రొద్దున జనమేజయ మహా
వారు మన పురమే తెంతురు. మీరువచ్చి సాయంకాల
నందు మాతో మీరు మనవిచేసికొనదగినది మనవిచేసి
వచ్చును. మీరు వెళ్ళను వచ్చును. మీరు రాజధానిను
యెచ్చటికైన వెళ్ళదలఁచినచో మరలఁదిరిగి రానిచ్చు
నిచో మిమ్మెవ్వరు నడ్డుపెట్టరు. ఉండఁదలఁచినచో సా
కాలమున సూర్యాస్తమయ మింకరెండుగడియలకు
ననఁగా మా వద్దకురావచ్చును' అనెను. అంతట శ్రీ
ఖుఁడు విజయసింహు నా యిద్దఱి భటులచేతఁ బట్టించి
తన గదిలోనికిఁ దీసికొనిపోయెను. నాగార్జునునకు శ్రీము
డన్న మాటలలోని సర్వార్థము తెలిసెను. ఆయన తన

రుకాఁడు. తాను తమ్ముఁడుగాఁడు ఆయన మహారాజు,
ాను దోషియైన సేవకుఁడు ఇంతకుమున్న సోదరుఁడన్న
వమునకు మాత్రము గౌరవమిచ్చుచుండెను. నాగార్జునుఁడు
న మేడకు వెడలిపోయెను. శ్రీముఖుఁడు విజయసింహునిఁ
నగదిలో మంచముమీఁదఁ బరుండబెట్టి రాజవైద్యుని వెం
నే పిలిపించెను. ఆయన వచ్చిజూచెను. వైద్యుఁడు గాయము
లమైనదేగాని ప్రాణాపాయము లేదనెను. విజయసింహుఁడు
టాడుచునేయుండెను. రాజవైద్యున కేహేతువుచేత విజ
యసింహుని కీగాయముతగిలెనో తెలియదు. శ్రీముఖుఁడా
యమెట్లు కలిగెనని యడిగెను. రాజవైద్యుఁడు చాలసేపు
చారించి యిట్లనెను. "ఈయన స్మృతితప్పిపడిపోయి యుండ
లయును. అప్పుడెదోయొక విచిత్రమైన సర్పమువీరి మెడ యం
యుఁ గొఱికి యుండవలయును. అట్టిసర్పములు మహారణ్యము
లో నుండును. కొండదేశములలో నుండును. దానికి నాల్గు
రస్సులుండవలయును. ఎందుకనఁగా నాల్గు నాల్గు గాట్లుగాఁ
నిపించుచున్నది. ఆ సర్పము చాలసేపు కొఱికినట్లుండెను.
ాములు కాటువేయును. వెడలిపోవును. ఆ సర్పమిదియేదో
ాను భక్షించుపదార్థమని యనుకొని యుండవలయును.
ోనినరములను గూడఁ గొఱికినది. నరములు తెగిపోవలసి
దే. మఱికొంతసేపు రాజకుమారుని రక్షించినవారు కనిపిం
క పోయినచో నరములు కూడఁ గొఱికివేసెడిది. ఎందుచే
నో యీ సర్పముయొక్క కోఱలయొక్క వాడితగ్గిపోయి
ది. ఆ సర్పము తన కోఱలతో దాళ్ళను గొఱికినట్లున్నది.
కోఱల వాడితగ్గిపోయినది. ఇది యంతయు నా యూహ.

నేనదో తెలిసికొన్న విషయము. మన సమీపారణ్యములలో గూడ నట్టి సర్పములు లేవు. ఇట్టి సర్పములు చాల తఱచుగా నుండును. అవి దరద బర్బర శకాది దేశములందుండును. నా నడివయస్సులో నెప్పుడో చూచితిని అనెను. శ్రీముఖుడు 'ఇది నెమ్మదించునా' యని యడిగెను. వైద్యుడు "యువ రాజా! నిస్సందేహముగా నెమ్మదించును. వైద్యుడను గనుక నెమ్మదించును. అయ్యా! నేను నలుబది యేండ్లు భారత దేశము సంచరించి వైద్యము నేర్చినవాడను. నాకీ ములోని వ్యాధులు తెలియును, నీ దేశములోనివి తెలియ లేదు. భారత దేశమునకు వాయువ్యదిశనున్న సర్వమ్లేచ్ఛ ములలోఁ గూడ నేను దిరిగి యచటి జంతువులు వాని కా వానికిఁ దగిన చికిత్సలు నేను నేర్చికొంటిని. యువరా కుఱియొకమాట ఇది పాముకాటు కాకపోవచ్చును. ఎవ యాయనమీఁద తుచ్ఛ సర్పప్రయోగమును జేసియుం వచ్చును. అప్పుడుకూడ గాయమిల్లయుండును. నేను కఱచినదని యేల చెప్పితిననఁగా నట్టి ప్రయోగమయిన రాజకుమారుఁడీపాటికి జీవించియుండఁడు ఆ ప్రయోగము రాత్రి రెండుజాములకుఁ జేయుదురు. తెల్లవాఱు వఱకా షుఁడు మరణించును. రాజకుమారుఁడు జీవించియున్నాఁ అందుచేత నిది సర్పదంశమే కాని తుచ్ఛప్రయోగముకా యనుకొనుచుంటిని. దీనిని నెమ్మదింపఁ జేయుటకుఁ బది ములకంటె నెక్కువ యవసరములేదు. నేనిప్పుడే నాయిం బోయి పదినిమేషములలో మందులు తీసికొని వత్తును అని వైద్యుఁడు వెడలిపోయెను.

జాము ప్రొద్దెక్కినది. మరల ఘంటాధ్వానములు గినవి. కోటలో యథేచ్ఛముగా జనుల రాకపోకలు జరుగు చున్నవి. కోటలో నొక చాటింపు నవి. మహారాజుగారు రాజ్యపాలనమంతయు యువరాజుగారికి నప్పఁజెప్పిరి. రేపు యువరాజుగారికి రాజ్యాభిషేకము జరుగును. సర్వాధికారుల యొక్క మహాసభ వెంటనే జరుగును. సర్వప్రజలును రా వచ్చును' అని.

మహాసభ జరుగుచున్నది. మంత్రులు సేనానాయకులు సేనాపతులు రాజోద్యోగులు నందఱును వచ్చిరి. విజయసింహుఁ డును నాగార్జునుఁడును మాత్రమే రాలేదు. ఆ సభలో శ్రీముఖుఁడిట్లు చెప్పెను. "మహామంత్రులారా! సేనానాయకు లారా! మహోద్యోగులారా! కడచిన రాత్రి యొక వింత జరిగినది. నాయనగారు మహా యోగి. మీలోఁగొందఱకది తెలియును. ఈ రెన్నాళ్ళయిన తరువాత మీరు యోగము నందుఁ బ్రవేశించుఁడంటిని కాని నాయనగారు కడచినరాత్రి రెండుజాముల వేళకే యోగమునందుఁ బ్రవేశించిరి. సమాధి గతులైరి. ప్రబోధించినను ప్రబోధింపఁబడుట లేదు. ఆ రహ స్యము నాతోఁ బూర్వమొకటి రెండుసార్లు చెప్పిరి. నేనట్లు చేయవలదని యెన్నిసార్లో ప్రార్థించితిని. వారికి నా మీఁద దయ లేదు. రాత్రి సమాధియందుఁ బ్రవేశించిరి. దానికఱు వది గడియల ప్రమాణము. అదియొకసిద్ధి. నేటిరాత్రి రెండు జాములకు వారి కపాలము విభిన్నమయి జీవుఁడు వినిర్గమిం చును. మా పట్టాభిషేకము రేపు జరుగదు. కర్మలై పోయిన

తరువాత జరుగును. కాని తండ్రిగారి యాజ్ఞవలన మేము …
చివరాత్రి పండెండు గంటలనుండియే రాజ్యాధికార…
వహించితిమి యనెను. సభలో జయధ్వానములు చెలరేగె…

౧౭

ఆ ప్లవంగనామ సంవత్సర కార్తీక శుద్ధ నవమినా…
రాత్రి రెండుజాములకు విజయశర్మయు జంద్రశేఖరవర్మ…
నిద్దఱు సేనాపతులును మరిద్దఱు మంత్రులును నాలుగేను…
లతో వంద గుఱ్ఱాలతో నాల్గయిదు వందల పదాతి సైన్య…
ముతో బయలుదేరి విదర్భరాజధానియైన కుండిన నగర…
నుండి ధాన్యకటకమునకు వచ్చుచున్న జనమేజయమహారా…
నెదుర్కొనుటకు వెళ్ళిరి దశమినాఁడు తెల్లవాఱువేళ…
ధాన్యకటకమునకు దక్షిణదిశయందుఁ బదిక్రోశముల దూరము…
నందు జనమేజయమహారాజ సైన్యమును గలిసికొని…
చక్రవర్తి వెంట లక్షమంది యున్నారు. రథములు, ఏనుగు…
గుఱ్ఱములు, పరతులు, వారకాంతలు. బహువిధోద్యోగు…
చక్రవర్తి సైన్యము నేలయీనినట్లుండెను. వినయశర్మా…
లెదురుకొని తమ్ముఁ దామెఱింగించుకొనిరి. చక్రవర్తి సైన్య…
మాగెను. చక్రవర్తి యాంధ్రమంత్రి సేనాపతి వినయశర…
చంద్రశేఖర వర్మలకు దర్శనమిచ్చెను. చక్రవర్తితో విన…
శర్మ యిట్లనెను 'మహారాజా! ఆంధ్రదేశపు రాజయి…
రోమపాదుఁడు నేటిరాత్రి రెండవ యామమునఁ బరమపది…

…ను. ఆయన మూనాళ్ళుగా సమాధిగతుఁడై యుండెను.
…త్రి రెండు జాములకుఁ గపాలము విభిన్నమయి బ్రహ్మైక్య
…ను బొందెను. ఆయన మహాయోగి. తమరు దయచేయు
…కుఁ బ్రతీక్షించి యుండవలయునని యువరాజయిన
…ముఖుఁడు మిక్కిలి వినయముతోఁ బ్రార్థించెను. కాని యా
…హాయోగి లోకమునకుఁ జెందినవాడు కాడు. ప్రాణము
…యినంతనే తెల్లవాఱక ముందే దహనాది క్రియలు జరుగ
…లయునని యాయన శాసించెను. ఈపాటికి దహనాదిక్రియ
…యిపోయి యుండును. లేనిచో శ్రీముఖుఁడు కూడ వచ్చెడి
…డే. తమరికి మున్నువార్త పంపించినట్లు నేటిపగలు రెండు
…ములకుఁ బట్టాభిషేకము జరుగదు కాని తమరి రాకకయి
…తీక్షించుచున్నాఁడు. తాను రాలేనందుకు వినయ వినమిత
…స్కుఁడై నాముఖమున క్షమాపణ లర్థించుచున్నాఁడు.
…మరి సైన్యము తమరు విడిదిచేయుటకు గృష్ణానది యొడ్డు
…నే రెండుక్రోశముల చేర యరక్రోశము వెడల్పున శిబిరము
…దివఱకే నిర్మింపఁబడియున్నవి. చక్రవర్తులయిన తమరు
…గుటకు నివసించుటకు వేయితులముల సువర్ణమును వెచ్చించి
పెద్దరాజ భవనము నిర్మించఁబడి యున్నది. ఆ భవనములోఁ
…ణ్యాహకర్మలన్నియు జరిగింపబడి తమరిని బ్రతీక్షించుచుం
…రి. ఈకర్మలైనన్నినాళ్ళు తమరు ధాన్యకటకమునందుండి
తరువాత శ్రీముఖునికిఁ బట్టాభిషేకముచేసి హస్తినకు మఱలి
…వలయునని శ్రీముఖుని యభ్యర్థన' యని మనవిచేసెను.
జనమేజయుఁడు విచారించి యిట్లనెను. బ్రాహ్మణోత్తమా!
…నిపుడు ధాన్యకటకమునకు వచ్చుట యెందులకు? అట్లు

సిద్ధిపొందిన రోమపాదుని శరీరమునుగూడఁ జూచుటకు వీ
లేదాయెను. కర్మలు జరిగినన్నాళ్ళు మేమిచ్చట నుండుట
వీలులేదు. మాకు హస్తినలో మిక్కిలి పనియున్నది. కాశ్మీ
ములో మాసోదరుఁడు తద్రాజ్యాధిపతిగా నున్నాఁడు. తమ
దెలిసిన విషయమేకదా! మానాయనగారు శ్రీ పరీక్షిన్మ
రాజుగారు కాశ్మీరమును జయించి, వారి జీవితకాలము
గాశ్మీరమును హస్తినాపురమునుండియే పాలించిరి.
విప్రశాపవశమున సర్పదష్టులయి తాము మరణంతు
తెలిసికొన్నప్పుడు హస్తినాపుర సామ్రాజ్యమును జ్యే
పుత్రుఁడనయిన నాకిచ్చి ద్వితీయపుత్రుఁడును నా తరువా
సోదరుఁడునయిన కరణదేవునకుఁ గాశ్మీరరాజ్యమిచ్చిరి. కా
రము మ్లేచ్ఛ దేశములకుఁ జాల సమీప దేశము. ఆ దే
మున కెప్పుడును మ్లేచ్ఛరాజుల యొత్తిడి కల్గుచునే యు
డును. మేము తుంగభద్రాతీరమున నుండఁగా మా సోదరు
మాకు వార్త పంపెను. మేము వెంటనే కాశ్మీరమునకుఁ బో
టయో కొంత సైన్యమునక్కడికిఁ బంపుటయో చేయ
యును. తుంగభద్రా తీరమునుండి యక్కడనుండి య
హస్తినకు బోఁదలచికొంటిమి. కాని వృద్ధులయి యోగీశ్వ
లైన రోమపాదుల దర్శనము చేసినట్లుండును. మా తాత
గారయిన రుక్మిణీదేవిగారి జన్మస్థానమును దర్శించిన
డును. మాకు సామంతుఁడు కాబోవు శ్రీముఖుని పట్టాభి
కము చూచినట్లుండునని బయలుదేరి వచ్చితిమి. మే
మరల నీ ప్రాంతములకు మరియొకసారి యేడాదికి వత్తుము. శ్రీ

నితోఁ జెప్పుడు. మేము ధాన్యకటకమునకు రాము. ఈనా
చ్చటనే శిబిరములు వేయించి ప్రొద్దువాటారిన తరువాత
హస్తినకు మరలిపోవుదుము'' అనెను.

చక్రవర్తి కెదురుపోయిన యాంధ్ర సైన్యము చక్ర
ర్తి సైన్యము బయలుదేరి హస్తినాముఖముగా వెళ్ళిన తరు
వాత దిరిగి ధాన్యకటకమునకు వచ్చెను. ధాన్యకటకమునకుఁ
రువేళకు నేకాదశి వచ్చెను. చక్రవర్తి సైన్యము వచ్చునని
యొక నెలనాళ్ళు ధాన్యకటకమున నుండునని యానెలనాళ్ళు
త్సాహముగా వినోదముగాఁ జక్రవర్తి లక్షణము లెట్లుం
నో యుత్తరాహులయిన వారి యలవాట్లెట్టివో వారి వేష
షలెట్టివో వారి వినోదములెట్టివో చూడవలయునని
యెదురు చూచుచు నువ్విళ్ళూరుచున్న ధాన్యకటక ప్రజ
కు నిరుత్సాహము రెట్టింపయ్యెను. రోమపాద మహారాజు
బ్రహ్మకపాలభేదము చేసికొని సిద్ధిపొందెనన్న వార్తచేత
యొక్క ధాన్యకటక మహానగరమే కాక గోదావరి యొడ్డువరకు
నున్న సర్వాంధ్రదేశము మహానందభరిత మయినది. అన్ని
ళ్ళయందు రోమపాదుని ధర్మపాలనము నాయనయొక్క
యోగాభినివేశము వేద వేదాంగ విద్యా పారంగతత్వము
ప్రశంసింప నారంభింపఁబడినవి. ఈ వార్తతో దేశమునందు
వైదిక సంప్రదాయాభిమాన మెక్కువయైనది. వైదికమార్గాభి
చి మిక్కుటమయినది. సనాతన ధర్మము సర్వోత్కృష్ట
మైనదన్న భావము ప్రబలినది. బ్రాహ్మణగృహముల యం
గ్ని హోత్రములు పరమప్రీతితో హవిస్సులు స్వీకరించినవి.

కర్మదినములు గడచిపోయెను. ధాన్యకము నం[illegible]
కోత్సవములు జరిగినవి. ఆంధ్రదేశమునందలి యనేక [illegible]
ముల నుండి లక్షమంది బ్రాహ్మణులు, వేదపండితు[illegible]
శాస్త్రపండితులు వచ్చిరి. భూరిసంభావనలను దీసి[illegible]
పోయిరి. రాజధాని రాజధానియంతయు నుత్సవముల[illegible]
నానంద తరంగములు విరిసినవి. ఎన్నియుత్సవములు [illegible]
నను ప్రతివాని నోట నొక్కటియే మాట. విజయసింహ [illegible]
గార్జునులు కనిపించరేమి? దానికి హేతువనేక విధములు[illegible]
జెప్పికొనఁబడినది. రోమపాదుఁడు సిద్ధి పొందిన విషయ[illegible]
రోమపాదుని గురువయిన యొక మహాయోగి బదరికాశ్ర[illegible]
మున నున్నాఁడట. యాయనకోఁ జెప్పుటకు విజయసింహ[illegible]
బంపించినారట. తపతీగోదావరీమధ్య భాగములనున్న మ్లే[illegible]
జాతులు సామాన్యముగా నొక రాజు చనిపోయి మఱి[illegible]
రాజు రాజ్యమునకు వచ్చునడిమికాలమున నాదేశముమీ[illegible]
దండెత్తుదురు. రోమపాద మహారాజు సిద్ధి పొందుచున్న [illegible]
యము ముందే తెలియును గనుక కొంతసైన్యము ని[illegible]
నాగార్జునుని మ్లేచ్ఛజాతుల నడుపులో నుంచుటకునాగార్జు[illegible]
బంపించినారట. ఈ రెండు వార్తలు మాత్రము ప్రబలము[illegible]
నుండెను.

కర్మలు వానితోఁబాటు నుత్సవములు పూర్తియై[illegible]
తరువాత నెలనాళ్ళకు గాని ధాన్యకటకము మఱల [illegible]
పొందలేదు. కర్మలైన వెంటనే శ్రీముఖుని పట్టాభిషేక[illegible]
జరుగును. మరల రెండు మూఁడు మాసములు వచ్చిన [illegible]
జనులు ధాన్యకటకమునందే యుండవలయు ననుకొనిరి. [illegible]

పట్టాభిషేకము కీలకనామ సంవత్సర మధు మాధవ మాసముల
నాటికిఁ గాని జరుగదని ప్రకటింపఁబడినది. ఈ లోపుగా రా
జెవరన్నది ప్రశ్న. శ్రీముఖుఁడే రాజు. రాజ్యమాయనయే
పాలించుచుండును. అది సంప్రదాయము కాదు. వెంటనే
పట్టాభిషేకము జరిగి తీరవలయును. కాని శ్రీముఖుఁ డంగీక
రించలేదు. శ్రీరామచంద్రుని పాదుకలు భరతుఁడు నంది
గ్రామమునఁబెట్టి శ్రీరామచంద్రుని పేర రాజ్యము చేసినట్లు
రోమపాదుని ఖడ్గము సింహాసనమునందుఁ బెట్టి శ్రీముఖుఁడు
తాను రాజ్యము జేయుదునని చెప్పెను. ఈ నాల్గయిదు నెల
లట్లే చేయుదుననెను. ప్రకృతి జనులును విద్వాంసులును గాద
నలేకపోయిరి. శ్రీముఖుఁడు చెప్పినమాట సంప్రదాయ బద్ధ
ముగానున్నది.

అట్లు రాజ్యము జరుగుచున్నది.

మార్గశిరము వెళ్ళిపోయినది. పుష్యమాసము వచ్చి
నది. విజయసింహుఁడు పూర్తిగా నారోగ్యము బొందెను.
శ్రీముఖుఁడును విజయసింహుఁడును గూర్చుండిరి. పలుసార్లు
నాగార్జునునిఁ బిలిచి జరిగిన సర్వవర్తమానములు తెలిసికొను
చుండిరి. నాగార్జునుఁడు రాజుగారిమేడకు నర్ధరాత్రము
లందు వచ్చును. అర్ధరాత్రములందు వెడలిపోవును నిరంకు
శుని యధికారము నందున్న తొట్టిపట్టునకు వేఱొకయధి
కారి నియమింపఁ బడెను. నిరంకుశుఁడు తన కోటనుండి బయ
టికి వచ్చుటకు నాజ్ఞలేదు. నాగార్జునుఁడు వినయశర్మ చంద్ర
శేఖరవర్మ వీరితో జయద్రధుని సర్వగూఢచార రహస్య
ములు రెండు నెలలలో గరతలామలకములయ్యెను.

ఒకనాఁటి రాత్రి యగ్ని గ్రామమునకుఁ బరశురా... ప్రీతి జరిగెను. ఆ యూరెందుకు ముట్టుకొనినదో యెవరికిని దెలియదు. ఆ గ్రామములో నొక జీవియు బ్రదికి బైటఁబడ... లేదు. ధాన్యకటకములోనున్న కొన్నియిండ్లు కూడ ... దగ్ధములయినవి. కొందఱు పురుషులేమయినారో తెలియదు. దీనితోఁబాటు సర్వాంధ్రదేశము నందును మహాపట్టణము... యందుఁ గొందఱు పురుషులయొక్క నిర్బంధము జరిగెను. గోదావరీతీరము నందలి కొన్నిపల్లెటూళ్లు నాశనముచేయ... బడెను. ఇట్లు జరుగుటకుఁ గారణమెవ్వరికిని దెలియదు. ఇది కొందఱు రాజాగ్రహమనుకొందురు. కొందఱు దైవప్రాతి... కూల్యమనుకొనిరి. గోదావరీనదిమీఁద కృష్ణానదిమీఁద బ్రయాణముచేయు కొన్ని నావలు వాని యజమానులం... రించి పోవుటచేత నవి రాజకీయములుగాఁ జేయఁబడినవి. ఆ నావలమీఁద నధికారమును గేవును దీసికొనుట... ధాన్యకటకము నుండి ప్రత్యక్షముగా నియోగింపఁబడిన రా... జాధికారుల చేతులలో నుండెను.

ఇట్లుండఁగా నొకనాఁడు ధాన్యకటకములో బదరికా శ్రమము నుండి విజయసింహుఁడు తిరిగి వచ్చుచున్నాఁడన్న వార్త రాజసభలో నొకవార్తాహరుఁడు తెచ్చి చెప్పెను. ఆ సాయంకాలమున శ్రీముఖుఁడు తన సర్వసైన్యముతో సర్వప్రకృతి జనముతో రెండు క్రోశముల దూరమెదురు పోయి యూ వచ్చుచున్న విజయసింహునకు స్వాగతము నెఱపి యూయనను రాజధానికిఁ దీసికొని వచ్చెను. కోటయంతయు విజయసింహు నెగఁబడిచూచెను. విజయసింహుని మోము...

...బాదఁగుడివైపున నెదో పెద్దగాయమైయున్నట్లుండెను. శ్రీము...డందఱు వినుచుండఁగాఁ దనతమ్మునితో నీగాయమెప్పుడై...నదని యెంతో యాదుర్దాగా నడిగెను. విజయసింహుఁడు తాను బదరికారణ్యములలో బోవుచుండఁగా నొక పులి వెనుకనుండి తనమీఁద దూకెననియు దానినిఁ దాను సంహరించితిననియు నొక యోషధీపరిజ్ఞాతయైన యాటవికుఁడు దానిని బదునేను దినములలో నయము చేసెననియుఁ పదునేను దినములకుఁ బూర్వమే దానిచ్చటికి వచ్చెడివాఁడనని యుఁ దన ప్రయాణవేగమున కాగలేక మార్గమునఁ దాను ...చిన యేబఁది గుఱ్ఱములు శ్రమచేత మరణించెననియుఁ ...థలు కథలుగాఁ జెప్పెను. అవియన్నియుఁ బ్రజలలో వ్యాపించెను.

మఱి పదిదినములకు నాగార్జునుఁడు మ్లేచ్ఛజాతుల ...డచి సైన్యముతోఁ దిరిగివచ్చుచున్నాఁడని వార్త వచ్చెను. ...ఆ సైన్యములో సగానికి సగముబందీలయిన మ్లేచ్ఛులు వారి చుట్టును గోదావరీ మహారణ్యప్రాంతములయందున్న రాజ...సేన. ఈ సర్వసేనయు గోదావరీ పాపికొండల వద్ద బయలుదేరి ధాన్యకటకాభిముఖముగా వచ్చెను. ధాన్యకటకములో మహోత్సాహము చెలరేగెను.

ఇదియంతయుఁ జంద్రశేఖరవర్మ యొక్క ప్రతిభా...సమున్మేషము.

తరువాతఁ బది దినముల కొకనాఁటి యుదయమునఁ ...కోటలోని విశాలమయిన రహస్య మందిరమునందు శ్రీము...ఖుఁడు రాజాసనమునఁ గూర్చుండెను. విజయసింహుఁడన్న

గారి ప్రక్కఁ, గొంచెమెత్తు తక్కువ పీటమీాదఁ గూర్చుం
డెను. చంద్రశేఖరవర్మయు వినయశర్మయు రాజునకుఁ గుడి
వైపున తాముచియసనము లందాసీనులయి యుండిరి. రాజున
కెదురుగా నాగార్జునుఁడును, నిరంకుశుఁడును, నిలుచుండి
యుండిరి. వారి కిష్టమయినచో వారు కూర్చుండవచ్చును.
వారు కూర్చుండలేదు. నిలిచియేయుండిరి. రాజు ప్రాఙ్ము
ఖముగా నాసీనుఁడయి యుండెను. ఈశాన్యదిశయందొక
వ్యక్తి నిలిచియుండెను. అతఁడు మిక్కిలి చిక్కియుండెను.
మీాసములు గడ్డములు పెరిగియుండెను. శిరోజము లట్టలు గ
యుండెను. హస్తములు శృంఖలాబద్ధములై యుండెను. అత
నిని నిదానించి చూచినచో నతఁడు జయద్రథుఁడని తెలి
యును.

అంతఁ జంద్రశేఖరవర్మ లేచి యిట్లు చెప్పనారం
భించెను. 'మహారాజా! ఈయన జయద్రథుఁడు. ఈయన
తండ్రి పేరు జయద్రథుఁడు. అతని కుమారుని పేరు జయద్ర
థుఁడే. ఇతని తల్లి పేరు దుస్సల. దుర్యోధనమహారాజు చెల్లె
పేరు దుస్సల కదా, ఆమె భర్తపేరు జయద్రథుఁడు. భారత
మహాకావ్యమునందు జయద్రథుఁడు సైంధవుఁడను పేరుతో
వ్యవహరింపఁ బడుచుండును. ఆ సైంధవునకు మేనల్లుఁడు
కలఁడు. అతని పేరు కనకసింహుఁడు. ఆ కనకసింహుఁడు
తన తండ్రియింటిలోఁ జాల గారాబు బిడ్డ. అతఁడు సింధుదే
శపు రాజధానిలో విశృంఖలముగా దిరుగుచుండెడివాఁడు.
ఆతఁడన్నచో సైంధవునకు మిక్కిలి ప్రేమ. సైంధవుఁడు
సింధుదేశపురాజు. అతని విశృంఖలమైన ప్రవర్తనకు రాజ్యము

లో నడ్డు లేకుండెడిది. అతఁడు మ్లేచ్ఛులతోడి సావాసము
మ్లేచ్ఛ దేవతారాధనము మ్లేచ్ఛాచారము నవలంబించుట
మ్లేచ్ఛ సిద్ధాంతములయందు విశ్వాసము మొదయిన లక్షణ
ములు కలవాఁడుగా నుండెడివాఁడు. ఇదంతయుండి వైదిక
మతమునుఁ బరిత్యజించ లేదు. వర్ణము చేత క్షత్రియుఁడు, విశ్వా
సము చేత మ్లేచ్ఛుఁడు. అతనికి సైంధవునిమీాఁద గల యను
రాగము చేతఁ గానిచో మ్లేచ్ఛులచేత సింధుదేశముమీాఁద దం
డెత్తింపించెడివాఁడు. రామఠులు మ్లేచ్ఛులు. రామఠసింధుదే
శమునకు దగ్గఱి దేశము. రెండు రాజ్యములకుఁ బొలిమేర
కలిసియేయున్నది. అతని కొక కూతురు కలదు. ఆమెకుఁ దన
మేనమామ భార్యపేరుపెట్టెను. అందుచేత నామె పేరును
దుస్సలయే. సైంధవుఁడు పరమపతివ్రతయయిన ద్రౌపదీ
దేవినిఁదన బావమఱదులభార్యయనియైన విచారించక వావివరు
సలు పరిగణించక వారరణ్యవాసము చేయుచున్నప్పుడు వారును
పర్ణశాలయందు లేకుండఁ జూచి యామెను బలాత్కరింపఁబో
వుటయుఁ దరువాత భీమసేనుడు వచ్చి వానిని బరాభవించి
పంపించుటయు, ప్రతిక్రియగా నతడు శివునారాధించు
టయు శివునియొక్క దయావిశేషమున నర్జునుడు కాని తక్కిన
నలుగురు పాండవులను ద్రోణుడు పన్నిన పద్మవ్యూహభేదన
సమయమునందు సైంధవు డడ్డుకొనుటయు, భీమ నకులసహ
దేవులు పద్మవ్యూహములోనికి ప్రవేశింపవీలులేనందున నభి
మన్యుఁడు సంహరింపఁబడుటయు నందుచేతఁ గుపితుడైన
పార్థుఁడు మఱునాఁడు సూర్యుఁడస్తమింపకమున్న వానిని
సంహరింతునని ప్రతిన చేయుటయు గధారూపమున జగద్విది

తములయిన విషయములే దానినే భగవంతుఁడైన వ్యాసుఁ[illegible]
భారతమహాకావ్యమున గుంఫించెను. అంతటితోఁ గథపూ[illegible]
కాలేదు. ద్రోణాదుల పరాక్రమము వలన మఱుఁగాఁడు సై[illegible]
ధవ వధ యర్జునునకుఁ బచ్చివెలగకాయమైనది. అ[illegible]
శ్రీకృష్ణుఁడు సూర్యునకుఁ దన చక్రమడ్డుపెట్టి సూర్యా[illegible]
యమైనదన్న భ్రాంతి కల్పించి, సైంధవుఁడు తలయె[illegible]
చూడఁగా నర్జునుఁడు వాని శిరస్సు ఖండించెను. అది [illegible]
బడినచో నర్జునుని శిరస్సు సహస్రధా వ్రయ్యలగును. భగవ[illegible]
తుఁడైన శ్రీకృష్ణుఁడు పార్థుని ప్రబోధించి పాశుపతాస్త్రమ[illegible]
చేత నా శిరస్సును మీఁట నాడింపించుచు సైంధవుని తండ్రి[illegible]
యావేళకుఁ దానెదోయొక నదీతీరమున సంధ్యార్ఘ్యంబుప్ర[illegible]
వడలు వేళ వానిచేతిలో వేయించెను. ఇది వాని వ్రేల[illegible]
వాని కన్నెపొడిచినట్లయ్యెను. ఆ సైంధవుని తండ్రి [illegible]
కొడుకు తల యెవనిచేతిమీఁదుగా నేలపడునో, వాని [illegible]
వేయివ్రక్కలగునని కొడుకునకు వరమిచ్చుటయో, యిది[illegible]
వనినో శపించుటయో, తన మృత్యువును దాను నిర్ణయించు[illegible]
కొనుటయో గానొకవాక్యమనెను. దాని వెనుక నా సైంధ[illegible]
వుని తండ్రి తపోబలమున్నది. ఇది జరిగిన విషయము. [illegible]
వార్త యందఱకుఁ దెలిసెను. సింధుదేశములో నిధియో[illegible]
విపరీతమయిన, దుష్టమైన, నీచమైన, కృత్రిమమైన శ్రీకృ[illegible]
దేవుని దుర్మేధనుండి వికసించిన యర్జునుని యసమ[illegible]
కుదాహరణప్రాయమయిన విషయముగా భాసించెను. [illegible]
యు సింధురాజు కుటుంబములో నింతకంటె ఘోరమయి[illegible]
దుర్వార్త సృష్టిలో జరుగదన్న విశ్వాసమేర్పడెను. ద్రా[illegible]

[illegible]ట్టుఘట్టము లోలుచుటగూడ నింత యన్యాయమైన విష
[illegible]యముగా వారికిఁ దోచలేదు. సైంధవుఁడు చనిపోయెను.
[illegible]ర్యోధనాదులే సంహరింపఁబడిరి. ఈ పగ తీర్చెడివాఁడె
[illegible]డు? ఎవనిమీఁదఁ దీర్చవలయును? సైంధవుని కొక్క కుమా
[illegible]ఁడున్నాఁడు. వాఁడు నిసుగు. అర్జునుఁడు తరువాత ధర్మ
[illegible]రాజాశ్వమేధ సమయమున దిగ్విజయము చేయుటకుఁబోయి
[illegible]పుడు ధృతరాష్ట్రుని కూతురయిన దుస్సల తన చిన్న కొడు
[illegible]ను దెచ్చి యర్జునుని పాదములమీఁద నుంచి ప్రాణదానము
[illegible]రినది. సైంధవుని భార్యకుఁ గాని యాయన కుమారునికిఁ
[illegible]గాని యీ పగ పటలేదు. సైంధవుని కుమారుఁడు పెద్దవాఁ
[illegible]య్యెను. ఆయనయే సింధు దేశమును బాలించెను. సైంధ
[illegible]వుని మనుమఁడిప్పుడు పాలించుచుండెను. ఈ పగ తీర్చవల
[illegible]యునని పుట్టినదెవరికి? కనకసింహునకు. ఆ కనకసింహుఁడుఁ
[illegible]న కూతురయిన దుస్సలకీ విరోధము యొక్క నిష్కృతి
[illegible]యామె జీవిత పరమార్థముగా నిర్ణయించెను. ఆ కనకసింహుఁ
[illegible]ొక పరమరాక్షసుఁడు. ఈ నిర్ణయమెట్లు చేసెననఁగా నది
[illegible]ర్జునుని మీఁది పగ కాదు, కృష్ణదేవునిమీఁది పగకాదు.
[illegible]అది వైదిక ధర్మముమీఁది పగ. దీనికిఁ గారణమతఁడు మ్లేచ్ఛ
[illegible]ావ పరిపూర్ణుఁడై యుండుటయే. మ్లేచ్ఛుల సంఘాచారముల
[illegible]యందతనికున్న పరమానురాగమే. అతనికి వైదిక
[illegible]ర్మమన్నచో సుంతయుఁ బడదు. అతనికంటె హిరణ్యాక్ష
[illegible]హిరణ్యకశిపులును, రావణకుంభకర్ణులును, శిశుపాలదంత
[illegible]వక్త్రులును మేలు. ఏలయనఁగా వారు శివభక్తులు. ఈ
[illegible]నకసింహుని దైవతమెవరు.? శక దరద బర్బర యవన కిరాత

హూణ పారశీక దేశములలో నుండి వైదిక మార్గమునకు వ్యతిరేకులయి యిచ్చటి సుక్షత్రియులచేత వెడలనడువఁబడి వాళ్ళను రప్పలను గొన్నిలోయలలోని పిశాచములను నొక నొక ప్రదేశమునందలి ప్రకృతి సహజమయిన విపరీత లక్షణములచేత నాకాశమునందుఁ దేజోమయమైనది — తేజోమయము కానిదియైన యొక శక్తి భాసించుచుండఁగా దానినొక దేవతగా నుపాసించుచుండి, వైదికములయిన ఋగ్వేద దేవతలను దిరస్కరించుచు నారాధించెడి యొకవిచిత్ర, జాతియొక్క మానుషశక్తుల కతీతమయిన యెదోశక్తిగా భాసించెడి యసంస్కృతమయిన, యపూతమైన, యవహ్నికమైన యిదమిత్థమని చెప్పరాని దెదోయది వీరి దైవతము. ఆ దైవతము కొండలోయలలో మాఱును ఉపలుకును. తీవ్రమయిన యెండలలోననడచివచ్చినపుడు కనులుబైరులుక్రమ్మిమంటలుగా గనిపించును. ఏవో మాటలు వినిపించును. వారి దైవమనఁగా నది. ఆ దైవమును భారతదేశములోని చాతుర్వర్ణ్యము వారుపాసించవలయును. అది వారి యున్మాదము. ఇది యెచ్చట నయిననున్నదా! తాము చెడిపోయిదూరముగాఁబోయిరి. పోయిన వాఁడు దేనినుండి చెడిపోయెనో దానినిఁ గూడఁ జెఱుపవలయుననియా! ఆ కనకసింహుఁడు తన కూతురయిన దుస్సలకుఁ గలిగించిన విశ్వాసమిది. సైంధవుఁ డెందుకుఁ జనిపోయెననఁగా శ్రీకృష్ణుని హేతువుచేత, కృష్ణుఁడు లేనిచో నర్జునుఁడే చచ్చెడివాఁడు. కృష్ణుఁడు భగవంతుఁడను చున్నారుగదా. ఆ భగవంతుఁడెవరికి? వైదికమతానుయాయులకు. కనుక వైదికమతమును నాశనము చేయవలయును. వైదిక

మతమును నాశనముచేయుటయెట్లు? తన్మత సంరక్షకులయిన రాజులను నశింపఁజేయుట. ఆ రాజ్యములను దామాక్రమించుట. కాని కనకసింహుఁడును వాని గురువులును మూర్ఖులు కారు. సృష్ట్యారంభము జరిగిన తరువాతఁ గృతయుగము కొన్ని లక్షల సంవత్సరములు గతించిన నాటినుండి తమ మ్లేచ్ఛ జాతులు సృష్టియందున్నవని. వారు మాటిమాటికి భారత దేశమునందలి చిన్నరాజ్యములమీఁదఁ దమ కెప్పుడు వీలయినచో నప్పుడు దాఁడి చేయుచుండిరని. తాత్కాలికముగాఁ దాము గెలిచినను సమర్థుఁడయిన యే మహాచక్రవర్తియో యే శకకర్తయోవచ్చి తమ్ము మఱల భారతదేశముయొక్క వాయవ్యములకుఁ దోలుదురనియు వారికిఁ దెలిసిన విషయమే. కాని కనకసింహుఁడు చేసిన క్రొత్త విషయమేమనఁగా దన కూతురైన దుస్సలయు నామె సంతానమును వైదిక మతమును వదలిపెట్టరు. లోనుండి యామతమున కెంత యుపకారమును జేయవలయునో యంతయుఁ జేయుదురు. వైదిక ధర్మప్రవంతి తన స్వచ్ఛ వాస్తరంగములతోఁబోవుచుండఁగా వెంటనే యీ మురుగుకాలువ కూడఁ బ్రక్కనే పోవుచుండును. కనకసింహుని కూతురయిన యీ దుస్సల యొక్క భర్త పేరు రామకుఁడు. అచ్చటినుంచి యొక సాంప్రదాయ మేర్పడెను. ఆ రామకునకు దుస్సలకు నొక కొడుకు పుట్టెను. వాని పేరు జయద్రథుఁడు. వాడు వివాహమాడెను. ఆ వివాహమాడిన స్త్రీపేరు దుస్సలగా మార్తురు. ఆ దుస్సలకుఁ గొడుకు పుట్టును. వానిపేరు జయద్రథుఁడు. వాని భార్య పేరు దుస్సల. భారత యుద్ధము జరిగి యీ

నాటికి నూటయిఱువది యైదేండ్లయినది. భారతయుద్ధము
నాటికి బాలురుగానున్న వారిప్పటికి బ్రదికియున్నారు. కాని
యీ దుస్సలా జయద్రథుల తరములు మూడీ నాటికి గడచి
నవి. ఈ జయద్రథుఁడు మూఁడవ తరము వాఁడు. నాల్గవ
తరము జయద్రథుఁడు, వీని కొడుకున్నాఁడు. ఇతని భార్య
దుస్సలయున్నది. ఆమె పుండ్రదేశములోని యొక క్షత్రియ
వంశీయుని కుమార్తె. నేనా నాల్గవతరమును గ్రహించుటకు
బ్రయత్నము చేసితిని. అది సులభమైన పని గాదు. పుండ్ర
దేశాధిపతి యనుమతితోఁ జేయవలయును. పుండ్రదేశాధిపతి
యల్లుఁడయిన మహారాజుగారికే నేను జేసిన యీ బ్రయ
త్నము యొక్క వైఫల్యము తెలియును. అప్పటికే వారు
తప్పించుకొనిరి. తపతీనదిని దాటి చేది నిషధదేశముల నతిక్ర
మించి వింధ్యారణ్యములలోఁ బ్రవేశించిరి. అచ్చట మ్లేచ్ఛు
లయిన యాటవికుల మీఁదికి మన యాంధ్ర సైన్యములు
పోవుట యెట్లు?

ఈ మ్లేచ్ఛులలో మన విద్యలన్నియు నున్నవి. వీరె
వ్వరు? మననుండి తెగద్రెంచికొని పోయినవారే కదా. వీరికి
త్రిమూర్తులు పనికిరారు. రామకృష్ణులు పనికిరారు. అగ్ని
ప్రణవాత్మ పురుషాద్యుపాసనములు పనికిరావు. వర్ణాశ్రమా
చార భేదము పనికిరాదు. వైదిక ధర్మమునందు సర్వవిద్యలు
వేదకర్మల కంగములు. మ్లేచ్ఛులయం దేవిద్యలకావిద్యలే.
ఆరీతిగా వారు పారలౌకికమునకుఁ జెడిపోయిరి. వారిలో జ్యో
తిషమున్నది. సంగీత సాహిత్యములు కలవు. వైదిక ధర్మము
నందు సంగీతము వేదాంగమయిన విద్య. మ్లేచ్ఛులలోఁ గొం

దలలో గుమ్మటములవంటి గుడ్డలు కట్టుకొని సంకేత రమ్య
మైన హస్తాద్యభినయమునకు దూరమైన వెఱ్ఱిగంతులు
వేయుచుఁ బాడదగినది. భారతదేశమునందలి విద్యలకు మ్లేచ్ఛ
విద్యలకిదియే భేదము. ఇచటి విద్యలన్నియు సంకేతితములై
పార లౌకిక సంపత్తిమార్గస్థ బహుభావములకు స్ఫోరకమయి
యుండును. అచ్చటి విద్యలు మహారణ్యములందు జెట్లు మొలి
చినట్లు. వారిలో గొప్ప జ్యోతిష్కులుకలరు. ఖగోళ శాస్త్ర
జ్ఞులు కలరు. రాజనీతివేత్తలు కలరు. బుద్ధిమంతులును గలరు.
ఆ సర్వ మ్లేచ్ఛదేశములకు రామఠదేశము గురుస్థానమైనది.
దానికిని సింధుదేశమునకు ననాదియైన సంబంధము. వైదిక
ధర్మ ప్రపంచకమున సాహిత్య ప్రపంచకమున నథర్వవేద
మెట్టిదో తాదృశమైన బహు తుచ్ఛమంత్ర సంప్రదాయము
వారియందు గలదు. ఆవిద్యలలో నొకటి కాలంజరి. గం
గావిద్యను నిరంకుశునకు నేర్పెను. నిరంకుశుఁడు విజయసింహుని
మీఁదఁ బ్రయోగించెను. ఆవిద్యలకొక దోషమున్నది. ద్వా
త్రింశద్దంతములు సరిగా లేనివాని కావిద్యలు పనిచేయవు.
ప్రభువుల కెందుకుఁ బనిచేయవో నేను చెప్పరాదు. కాని విన
యశర్మగారి యాదేశానుసారము చెప్పుచున్నాను. ఇది జయ
ద్రథుఁడు వినవలయునని వినయశర్మగారి యభిప్రాయము.
అతడు విన్నందువలన బ్రయోజనములేదని వినయశర్మగారికి
విన్నవించితిని. వారు జయద్రథుని జీవుని సంస్కారములో నీ
విషయముకూడ నుండవలయునని యభిప్రాయపడిరి. ఆ సద్బ్రా
హ్మణునకు జయద్రథుని జీవునిమీఁద దయపుట్టినది. వైదిక
మంత్రములకు నధిదేవత లుందురు. అవి తపోమయములయిన

యక్షరములు తన్మంత్రద్రష్టలయినవారి తపస్సు తన్మంత్ర
ముగా రూపొందును. అనగా వారి తపస్సునుండి యొక దేవత
యావిర్భవించును. ఆమంత్ర మా దేవతయొక్క యక్షర రూ
పము. ఈమంత్రములన్నియు దపోజనితములైనవి. బాహిరము
లయిన విపరీతములయిన వికృతి జన్యములయిన పంచభూత
ములయొక్క సంయోగమునుండి కలిగిన యల్పశక్తును వ్యా
ఉచ్చారణాదక్షత వేదమంత్రములకు జెప్పబడినది. అది ప్రతి
సమయములందు సాఫల్యము కలద. తక్కిన మహామంత్రముల
విషయములలో నామంత్రములకు గల పటిష్ఠత యాచ్చారణ
సంబంధి కాదు. ధ్యాన సంబంధి. ఈ మ్లేచ్ఛులయొక్క మంత్ర
ములుచ్చారణ మాత్రజనిత శక్తిమంతములు. దంతములూడి
పోయిన వానికవి పనిచేయవు. అందుచేత గంగునకు రాజా
ప్రకారము ముందటి దంతములు రెండును దీసివేయబడినవి.
మఱి మ్లేచ్ఛులలోని కార్తాంతికులును రామఠదేశమునందలి
వారు. సర్వదా తమ మ్లేచ్ఛప్రభావ మెప్పుడే దేశము మీాద
వ్యాపించుటకు వీలుండునో యే రాజ్యమునకు బలము లేదో
యే దేశభాగమునకు గురుబనముతక్కువో విచారించి మ్లేచ్ఛ
రాజులకుఁ జెప్పుచుందురు. నాయా వేళలయందు, దత్తద్దేశ
భాగములమీాఁద దండెత్తు చుందురు. ఆక్రమించుచుందురు.
ఈ యాంధ్రదేశమిప్పుడు మేచ్ఛరాజులచేత సమాక్రమింప
బడుటకు యోగ్యమయిన కాలముగ వారు నిరూపించిరి.
ఈ నూటపాతిక యేండ్ల నుండి యీా జయద్రథులు మ్లేచ్ఛ
రాజులకొక యాయుధమువంటివారు. నాల్గువందల యేండ్ల
నుండి యీా యాంధ్రదేశము మీాద మ్లేచ్ఛజాతుల ప్రభా

ము లేదు. ప్రతి నాల్గువందల యేండ్లకు నాల్గువందలు
కపోయినచో మూఁడు వందలు కావచ్చును. మఱి
యొకప్పుడింకొక యేఁబది పెరుగవచ్చును. సర్వ దేశ
ములు మ్లేచ్ఛభావప్రసారణమున కనుకూలములయి యుం
డును. ఇది కాలముయొక్క పద్ధతి దైవాసురసంపద్విభాగ
విషయమునకు సంబంధించినది. కాలమునందే యొకప్పుడు
దైవాంశ యొకప్పుడసురాంశ యుండును. అది దేశములకు
కూడ సంబంధించి యుండునని మ్లేచ్ఛకార్తాంతికుల సిద్ధాం
తము. ఇప్పుడాంధ్రదేశమునకు మంచిదినములు కావు. కావని
తెలియుచున్నదికదా. ఆ రామఠ లీ జయద్రథుని నాంధ్ర
దేశమునకుఁ బంపించిరి.

ఈజయద్రథునకు నిరువదియేండ్లు రాకమున్న సర్వ
కారతమ్లేచ్ఛ విద్యలందు నిష్ణాతృత్వము కలుగునట్లు బోధించు
గురువు లున్నారు. ఈయన మూఁడవ జయద్రథుఁడని
మనవి చేసితినిగదా' వెనుకటి యిద్దఱు జయద్రథులును
నొకఁడు కాశ్మీరరాజ్యము కూలఁద్రోయవలయునని ప్రయ
త్నించి చనిపోయెను. అప్పుడే జనమేజయమహారాజు కాశ్మీర
మును దండెత్తి పోయి దాని జయించి తమ పాలనమునం
దుంచికొని మన జనమేజయ మహారాజునకుఁ దమ్ముఁడయిన
హరదేవునందు సమర్పించిరి. రెండవ జయద్రథుఁడు వంగ
దేశమునం దంతరించెను. మూఁడవ యాయన యీాయన. ఈ
జయద్రథుఁ డిచ్చటికి వచ్చెను. మహారాజుగారి ప్రకృతియు,
విజయసింహుని ప్రకృతియు, నాగార్జుని ప్రకృతియు, సం
పూర్ణముగఁ దెలిసికొనెను. ఇట్లు తెలిసికొనుట వారికి వెన్న

తోఁబెట్టిన విద్య. మీా యన్నదమ్ము లిరువురిలో దమ
విజయసింహుఁడును వైదిక ధర్మాభిమానులు. నా
నుఁడు గాఢమయిన వైదికధర్మాభిమానము లేనివాఁ
మీా సోదరులిద్దఱును దొలగినచో నాగార్జునుఁడు రాజగు
నాగార్జునుఁడు రాజయినచో మ్లేచ్ఛరాజ్య మయిన
తొలుత నితనిప్రయత్నము తనయం దేమియు దోషము
పించకుండ మహారాజుగారికి మరణము ఘటింపవలయునని
మహాజలపాతము వెంటఁ దమరిని దూకించెను. ఈ సేవ
తమ్ము రక్షించికొనెను. అదివఱకితని మీాఁద నా కను
నము లేదు. ఆ తీవ్రాతపములలో నేనితనిని గుర్తుపట్ట
కున్నాఁడు. ఆ యెండలోఁ గనిపించుటకుఁ గనులకుఁబెట్టి
నంజనము నాకుఁ దెలియును. అది వేఱే కథ. ఆ రీతిగా మి
మియుఁ జేయలేకపోయెను. అచటినుండి వేఱేకుతంత్ర
రంభించెను. ఎన్నికుతంత్రములు పన్నెనో యన్నియు
రాజు గారికి నిరంకుశుని వలన విజయసింహుని వలన నా
ర్జునుని వలనఁ దెలిసియే యున్నవి. అతఁడు తరువాత
చేసెడివాఁడో నాకుఁ దెలియదు. కాని శంబరదీవిలో
దానును దన దల్లియు రెండేండ్లుంటిమని చెప్పినమాటలో
యా యాధార్థ్యము కాళిందిదేవిగారి మాటవలన
ఋజువు చేసుకొనుటయు జరిగినది. అదివఱకే యిత
నాగార్జునుని ప్రబోధించి విజయసింహుని చేత మహా
గారిని, నిరంకుశుని చేత విజయసింహుని సంహరింపించి
కృతకృత్యుఁడ నగుదునను కొన్నాఁడు, కాని దైవమన్య
తలచినది. తమరివివేకమే తమరిని రక్షించినది. త

ళ్ళినచో సోదరభావముచేత విజయసింహునిఁ జిక్కుఁబఱుప
మను తాత్పర్యముతో మీారు పెళ్ళలేదు. నాయనగారు
ళ్ళిరి. తక్కినదంతయు మహారాజు గారికి విదితమయిన
విషయమే. ఈ జయద్రథుఁడు తెలిసికొనుటకు నేనింకొక్క విష
యము మాత్రము చెప్పవలయును. కృష్ణయవతలనున్న మహా
రణ్యములోని పర్వత గుహలో దను వెలయించిన యక్షిణి
యున్నట్లు నాగార్జునుని భ్రమింపజేసి నాయాటవిక వృద్ధ
రాలు వయసు ముసలితనము కాదు సరికదా స్త్రీయుఁగూడఁ
గాదు. అతఁడు విదర్భదేశము యొక్కయు నాంధ్రదేశము
యొక్కయు నొక పల్లెటూరిలో నున్న యొక హాస్యగాఁడు.
అతఁడు చండప్రచండుఁడు. అతని కేఁబది యేండ్లుండును.
అతఁడు చూచుచుఁ జూచుచుండఁగనే చప్పిదవడలు చేసి
లొట్టకన్నులు పెట్టి తన శరీరమంతయుఁ బరమవృద్ధుని శరీ
రమువలెఁ జేసి డొక్కలుదించికొనిపోయి బుజము బొమికలు
తొలగిపోయినట్లు పెట్టి చేతివ్రేళ్లు కొంకరలు పోవునట్లు
పెట్టును. వానిని నేను వృద్ధురాలయిన యాటవికస్త్రీగా జయ
ద్రథుని మోసగించి నిరూపించితిని. ఆ హాస్యగానిని తరు
వాత ప్రభుదర్శనమునకుఁ దీసికొనివత్తును. నేనింతయుఁ జేసి
పొరపాటు పడితిని. జయద్రథుని నే నాఱునెలల క్రింద బంధి
తుని జేసి యీ దోషము దీనితోఁ దొలఁగిపోయినదని తలఁ
చితిని. దీనికిఁ దోడింకొక కారణము వచ్చినది. నీలాదేవి
జన్నెమ్మగారి ప్రభావముద్రితురాలయినది. జన్నెమ్మగారి
ప్రభావము నీలాదేవిమీాఁదఁ బడుటకు మహారాణిహేతువై

నది. నాగార్జునుఁడు నీలైక వ్రతుఁడు. అందుచేత నాగార్జు
నుఁడు మాఱిపోవుననుకొంటిని. ఇది కథ.''

అని కూర్చుండెను. అంతట వినయశర్మ జయద్రథు
నితో నీవే మందువని యడిగెను. జయద్రథుఁడిట్లనెను- ''నే నే
మందును. మీరందఱు మీరే, నేను కాదన్నచో నిరంకు
శుఁడును నాగార్జునుఁడు నే నందురు. కనిపించుచునే యున్నది
కదా. కాని సైంధవుఁడు ద్రౌపదిని వాంఛించుటలోఁ దప్పే
మి? అది స్త్రీ పురుష సహజమయిన కామము. మీరు వావి
వగపు లందురు. శిశుపాలుని కీయవలసియుండిన రుక్మిణిని
కృష్ణుఁడు పెండ్లాడినపుడు మీకు వావివగుసలు లేవు. ఆరుక్మిణి
మీ పొరుగు రాజ్యమయిన విదర్భరాజుల యింటి యాఁడుబిడ్డ.
నే నేమియు ననునది లేదు. చెప్పినాఁడు గదా. నా కొడుకు మీ
చేతి కందలేదు. ఈ విరోధము ప్రళయాంతమును మీకు
దప్పదు. ఇది కనకసింహుని యాజ్ఞ. మీ చంద్రశేఖరవర్మ
నా కొడుకు చిక్కలేదని దుఃఖించుచున్నాఁడు. నా కొడుకు
చిక్కనను నేను దుఃఖించను ఏలయనఁగా నాకీ రహస్యము
తెలియును. మీకే తెలియదు. ఆ ప్రళయము మీరు మ్లేచ్ఛ
భాష తాడితులగుచునే యుందురు. కొన్నాళ్లు మీరు గెలు
తురు. కొన్నాళ్ళు మేముగెల్తుము. దీనికి మూర్ఖులయిన మీరు
సంతోషించవలయును. ఈ సృష్ట్యాది నుండి మే మొక
ప్పుడు రాక్షసులము, ఒకప్పుడు దస్యులము, ఒకప్పుడు
మ్లేచ్ఛులము, ఒకప్పుడు యవనులము, ఒకప్పుడు హూణులము.
మా బాధ మీ కెప్పుడు తొలగినది. లెక్కవేసిచూచుకొనుఁడు.

మేము రాజ్యము చేసిన దెక్కువకాలము. మీఁది తక్కువ
కాలము. నేను జెప్పున దింతే.''

చంద్రశేఖరవర్మకు జయద్రథునిఁ దీసికొని పొమ్మని
మహారాజు కనుసన్న జేసెను.

తరువాత నెలనాళ్ళలో నిట్టిట్లుజరిగెను. నాగార్జునుఁడు
సుభద్రను విజయసింహుని కప్పజెప్పి, తానును నీలయు రోమ
పాదుని బదులు వానప్రస్థాశ్రమమును జేరిరి. విజయసిం
హుఁడు మహాసేనానియయ్యెను. నిరంకుశుఁ డతని క్రింది
సేనాని యయ్యెను. అన్నగార్లు వారించినను నాగార్జునుఁ డడ
వికి వెడలిపోయెను.

శ్రీముఖుని పట్టాభిషేకమయిన తరువాత నొకనాఁడు
శ్రీముఖుఁడు వినయశర్మతో నిట్లనెను. ''స్వామీ! జనమేజయ
మహారాజు నిజముగా నా తండ్రి సిద్ధిపొందెనని యనుకొనెనా,
యని. వినయశర్మ యిట్లుచెప్పెను. 'రాజా నేను జనమేజయ
మహారాజునకుఁ బరమ మిత్రమును. నీకుఁ దెలియును. ఆయ
నతో మిమ్ము గూర్చి చెప్పితిని. మీ ప్రతిభ కాయన విస్మి
తుఁడయినాఁడు. రాజ్యమున కింక భయము లేదని వెడలి
పోయినాఁడు''

౧౬

అది వింధ్యారణ్యములలో నొక ప్రదేశము. మహాకాంతార మధ్యమున రెండుకొండల మధ్య నొక పెద్దవాగు ప్రవహించుచున్నది. ఆ వాగునకుఁ దూర్పుదెసనున్న పర్వతసాను ప్రదేశమునందుఁ గొన్ని గుడిసెలు కలవు. అక్కడికిఁ బోయి చూచెడివారే లేరు. చూచినచో నవి దూరానికి గుడిసెలువలెఁ గనుపించునే గాని లోనికిఁ బోయినచో మంచి విశాలముగా నుండును. నేల పరిశుభ్రముగా నున్నది. యుద్ధవీరులు నివసించు ప్రదేశములుగాఁ గనిపించును. డాళ్ళు కత్తులు పులిచర్మములు జింకచర్మములు నడవిలో దొరకు ననేకములయిన యాహారపదార్థములు సారపప్పు విప్పపువ్వు ప్రశస్తమైన తేనెతో నిండిన కుండలు నూచబియ్యము జాతియుప్పు బహువిధములయిన పదార్థములు గలవు. సుఖముగా నిద్రించుటకు భోజనము చేయుటకు విహరించుటకుఁ దగినంత ప్రదేశము కలదు. ఎంత వానలు కురిసినను నీటిబొట్టు ప్రదేశమునందు నిలువదు. ఆ వాగు ప్రవహించుచున్నప్పుడు తత్ప్రదేశ మనభిగమ్యము. ప్రవహించనప్పుడా వాగే మార్గము. పైనఁ బదిక్రోశముల మేర నొక పెద్ద గ్రామము కలదు. దిగువ నేఁడెనిమిది క్రోశముల మేర మఱియొక గ్రామము కలదు. అచ్చటివా రిచ్చటికి నిచ్చటి వారచ్చటికిఁ బోవుచుందురు. వచ్చుచుందురు. ఈ రాకపోకలు వాగు ప్రవహించునప్పుడు నిబద్ధములగును. ఆ వాగయినను నిండుగా

వచ్చినచో నాల్గయిదు దినములు మాత్రము రాకపోకలకు యోగ్యముగా నుండదు. తక్కిన దినములలో సన్నని ప్రవాహముగా నుండును. ఇసుకనేలయే యెక్కువయుండును. ఈరెండు కొండల నడుమ నడుమ నున్న యా ఝరీప్రదేశము మహావృక్షములచేతఁ గప్పఁబడి సర్వదా సూర్యకిరణ ప్రసారము జరుగకుండ నుండును. అది యడవి మెకములకు నీరు పట్టుదీర్చుకొనుటకు నెండలకుఁ దాళలేకవచ్చి విశ్రమించుటకు ననువయిన ప్రదేశము. ఆ యూరినుండి యీ యూరికిఁ బోవు పథికులు పెద్దపులి మొదలయిన మెకములు తత్ప్రదేశమున లేకుండుటఁ జూచి యావాగు నుత్తరింతురు. అవి యున్నచో ఝరీ ప్రవాహమున్నప్పుడు వెనుకకెల్లు మరలిపోదురో, యడవిమృగము లున్నప్పుడు నట్లే మరలిపోదురు. ఆ వాగునకు నుత్తరముననున్న కొండమడుపులో నున్న యా గుడిసెల వద్దకామార్గ మీవాగులోనుండి కొండ లెక్కిపోవలయునన్నట్లు కనిపించును. మార్గమేమియు లేదు. కాని నిజానికది మార్గమేకాదు. అచ్చటికి మార్గము వేరేయున్నది. ఆ మార్గమును మార్గము కాదు. ఆ కొండలకు మఱియు నుత్తరముగాఁ బది యోజనముల మేరఁ బర్వతప్రదేశమే తప్ప మఱియేమియు లేదు. ఆ వెనుకనున్న సమప్రదేశము జనుల నివసించు పట్టు కొండలమీదనుండి సూటిగాఁ జూచినచోఁ బది యోజనము లుండును. కాని యచ్చటికిఁ బోఁదలచినవారు రహస్యమార్గము తెలిసినచో నది మార్గమని వారి బుద్ధికిఁ దోచినచో నది యిరువది యోజనముల దవ్వు. అచ్చటికిఁ బది దినముల కొకసారి యిరువది దినములకొకసారి యొక్క

కొప్పుడు మాసమున్నర గూడ గడుప వచ్చును. జనము వచ్చుచుందురు, పోవుచుందురు.

ఆ నాల్గు కుటీరములలో నొక దాని యందొక యువతి కూర్చుండి యున్నది ఆమె దగ్గఱఁ బదియేండ్ల బాలుఁడు కూర్చుండి యున్నాఁడు. వేసముచేతఁ గాని ముఖలక్షణముల చేతఁగాని వా రాటవికులుగారు. సింధుదేశ రాజస్త్రీ యోగ్య వేషము నామె ధరించియుండెను. ఆ పిల్లవాఁడును రాజకుమార యోగ్యవేషమునే ధరించియుండెను. ఆ గుడిసె ముంగిట నొక యాటవికుఁడు గూర్చుండియుండెను. ఆ రాజవంశ స్త్రీ దేనికోసమో ప్రతీక్షించుచుండెను. ఆ ప్రతీక్ష యొకనాటిది కాదు. కొన్ని సంవత్సరముల నుండి చేసెడి ప్రతీక్ష. ప్రతీక్షా భావములోఁ గూడ భేదమున్నది. అద్యతన భవిష్యత్తులో ఫలితముపుట్టునన్న ప్రతీక్షస్వరూపము వేఱు. అనద్యతన భవిష్యద్గత ఫలప్రతీక్షా స్వరూపము వేఱు. ఆమె నేత్రములలోని ప్రతీక్షా ఫలితము వెంటనే జరుగవలసినదిగాఁ గనిపించుచున్నది. ముంగిటనున్న యాటవికుఁడు మాటి మాటికిఁ దన కుడివైపునకుఁ జూచుచుండును. ఆ కుడివైపునఁ బదిబాఱలు పోయినంతనే కొండమలుపు తిరుగును. ఆ మలుపు తిరిగినది త్రోవ. ఆ మలుపు పది బాఱలున్నది. ఇట్టి మలుపులు పది యోజనముల పర్వతప్రదేశము మేఱ వందలు కలవు. కనుక నెవ్వఁడో వచ్చునని దారివంకఁ బాఱచూచి తెలిసికొనుటకు లేదు. నాల్గయిదు మలుపులు తిరిగివెళ్ళి చూచినను బ్రయోజనము లేదు. మఱియు నీ ప్రతీక్ష యీ యాటవికుని యందున్న లక్షణము వేఱు ఆ క్షత్రియ స్త్రీ యందున్న లక్ష

ము వేఱు. ఆటవికులు ప్రతీక్షింతురు. అది ప్రతీక్షయే కాదు. ానియందుఁ బ్రతీక్షాతీవ్రతాస్పర్శ యుండదు. ఒక పని రుగవలయును. అది జరుగు వఱకు నీ వచ్చటఁ గూర్చుండుని యొక యాటవికునితో జెప్పుము. వాఁడు కూర్చుండును. ంతకన్న వాఁడేమియుఁ జేయఁడు. అది వాని కుటుంబ విషయయినను గావచ్చును. వాఁడుద్వేగము పొందఁడు. మడమలు రుగఁద్రొక్కికొనఁడు. వాఁడొక యోగివంటివాఁడు. యోగికిఁ బరమపశువునకును మొండివానికిని వ్యవహారదశయందు భేదములేదు. భేదము జ్ఞానవిషయముననే. ఆ క్షత్రియ స్త్రీ ప్రతీక్షా స్వరూపము వేరు. ఆమె క్షణక్షణము గుమ్మము వంకఁ జూచుచుండెను. వాకిటిలోనికి వచ్చి యీ యాటవికుని వంకఁ జూచును. వాఁడొక శిలాప్రతిమ. మఱల లోనికిఁ బోవును. వానినిఁ బోయి చూచిరమ్మని చెప్పుటకును వీలు లేదు. వాఁడు వినిపించికోఁడు. వాఁడచ్చట నెందుకుండె ననఁగా నది యే యాపదయు రానిచోటు. ఒకవేళ నే యాపదయైన వచ్చినచో వారిని రక్షించుటకు. వారిని రక్షించుట యనఁగా వాఁడు తన ప్రాణము నక్కడ బలియిచ్చియైనను రక్షించును. ఇది ప్రాణము, ఇది పోవచ్చును, పోయినచో మనము చనిపోదుము. చనిపోయినచో దూరపుగూడెములో భార్యా పుత్రులున్నారు, వారేమగుదురో యన్న భావమే వానికి లేదు. ఆటవికుల కుండదు. అట్లుండకపోవుటకుఁ గారణములు రెండు. మొదటిది వారి స్వభావము. రెండవది వాఁడు తన భార్యా పుత్రులనుఁ బోషించెడి వాఁడు కాదు. అందరు డవిమీఁద బ్రదికెడివారే. వీఁడు తెచ్చునది లేదు, పోషిం

చునద లేదు, వారు పోషింపఁ బడునదిలేదు. ఈ లెక్క
వీఁడు భర్తకాఁడు. అది భార్యకాదు. కాని వాఁడు భర్త
ఆమె భార్య. ఈ భార్యాభర్తృ విషయము మగవాని సంపా
దనమీఁద నాడదాని పోషింపఁబడుట మీఁదలేదు. అది వే
సృష్టిగత రహస్య విషయము. ఆ రహస్యమిది యని యా
వికులకు నపండితులకు నదివైదికులకుఁ దెలియదు. వైదికధ
రహస్య వేత్తలకుఁ దెలియును. వారే యీ నామముల నే
ఇచినది. వేదధర్మమనఁగా సృష్టియు లోకమును నవిచ్ఛిన్న
సంప్రదాయానుగుణ సంతానావ్యవచ్ఛిత్తియు, దీని రహ
స్యము క్రోడీకరింపఁబడిన విషయము. అర్ధజగత్తృణవత్
తుల్యులకు దాని పాటింపుండదు. వారు తెలిసీ తెలియనివా
తెలియని దానినిఁ బరిగణించరు. తెలిసిన సగమునకు విలు
మెక్కువ కట్టుదురు. ఆటవికు లచ్ఛముగాఁ దెలియని వా
తెలిసికొన వలయునని యిచ్ఛగూడ లేనివారు. మనకుఁ దె
యదు కనుక మనకుఁ దెలియనిది లేనేలేదని వాదించగ
విప్లవబుద్ధి లేనివారు. అందుచే వారు భార్యాభర్తలే, అతి
ంచరు. వాఁడు తన ప్రాణమును బలియిచ్చును. తన భార్యా
పుత్రులెట్లు బ్రదుకుదురన్న దిగులు వానికి లేదు. వా
బ్రదుకుదురు. బ్రదికించెడు నడవి కలదు. ఈ సృష్టిలో మా
వులు పొందు సగము బాధలోఁ దమ తరువాతఁ దమ బి
లేమగుదురు? వారెట్లు బ్రదుకుదురన్న బాధయే మెక్కువ
అట్టి బాధ జనసామాన్యమున కధికముగా లేకుండఁ జేయు
దియే చక్కని సంఘవ్యవస్థ. ఆ వ్యవస్థను భావించుటయే
రాజ్యపాలన.

ఆ క్షత్రియస్త్రీ ప్రతీకా పాలనము యొక్క స్వరూ
ము వేఱు. ఆమెయు నొక విధముగా నాటవికురాలే. అటవి
లనఁగా భూతభవిష్యత్కాలములను గూర్చి తక్కువ యో
ంచువారు. తత్కాలము నందలి కార్యమునందు వారు నిమ
గ్నులైనట్లు భవిష్యద్విషయములందు నిష్కారణప్రతీక్షో
ద్వేగాదులను బొందరు. ఆమెయు నట్టిదే. ఆమె తన భర్తను
వాహము చేసికొనినపుడే యొక తీవ్రనియమమునందుఁ బ్ర
ోధింపఁబడి మనస్సును గట్టిచేసికొని వివాహము చేసికొ
న్నది, కొడుకు కలిగినాఁడు. వానికిప్పుడు పదేండ్లు దాటినవి.
దేండ్ల వయసునాటికే యతఁడింత ఱొమ్మును మంచి దండ
ను బలిష్ఠమయిన దేహపుష్టి గలవాఁడు. ఖడ్గవిద్యలో నిపు
త తేఱినవాఁడు. భారతీయ ధర్మములు తెలిసినవాఁడు.
చ్ఛభావములం దభిమానము కలవాఁడు. వింటిబద్ద పుచ్చి
ని లక్ష్యమును సులభముగా భేదించఁగలవాఁడు. కాని
మతనిలో స్వతంత్రమైన యూహయింతవఱ కుద్బోధము
ాలేదు. పసితనమెంత తీవ్రమయిన నియమములతోఁ బెంచఁ
డినను నెన్నికట్టుదిట్టములలోఁ బెరిగినను వానియందు బాల్య
లక్షణమైన క్రీడాబుద్ధిపోలేదు. తక్కిన బాలురయందు వలె
ది విజృంభణమంది యుండలేదు, కాని యున్నది. ఈపూట
తఁడు తల్లివద్ద నుండెడివాఁడు కాదు. ఎప్పుడు నుండడు.
డవులలోఁ దిరుగుచునే యుండును. అతఁడేమయి పోవు
న్న భయము తల్లికిఁ గూడలేదు. వాని నడవిమృగము
లేమియుఁ జేయలేవు. ఎప్పుడును విల్లంబులతో గత్తితో సం
చరించు చుండును. సమీపమందున్న మృగమును ఖడ్గముతో

సంహరింపఁగలఁడు. ఆకస్మికముగాఁ దన మీఁదికి దూ
మృగలాఘవముకంటె నధిక లాఘవముతో వెనుకకు లంఘిం
ప్రక్కకుఁ దిరిగి దాని మెడ నరుకఁగలఁడు. దూరస్థములై
మృగములను బాణములతో సంహరించఁగలఁడు. అంతే
కాదు, అతనికిఁ దగినన్ని యాటవికుల మంత్రములు తె
యును. ఆ మంత్రములతోఁ బులినోరు కట్టివేయవచ్చు
పాములు తన మీఁదికి రాకుండఁ దొలగిపోవునట్లు చే
వచ్చును. తాను వేధించఁదలఁచికొన్న లక్ష్యము చలింపకుం
జేయవచ్చును.

అట్టి కుఱ్ఱవాఁ డీయుదయమునం దిలు వెడలిపో లే
తల్లి యనుజ్ఞలేదు. తల్లియతనితో నీవీ యుదయమున
వెచ్చుటికిఁ బోరాదు. నీతోఁ జెప్పితినిగదా. నీ తండ్రి
దూరరాజ్యము లందెవరో సంహరించిరి. అతనిని బంధించి
అతనినిఁ గొఱతవేసిరి. పట్టణబహిః ప్రదేశములందుఁ గొ
వేసిరి. కొఱత మీఁదనున్న యాతని శిరస్సును జాల రహ
ముగా ఖండించి దాని నెంతో జాగ్రత్తగాఁ దీసికొని వచ్చు
టకు మహా ప్రయత్నములు చేయవలసి వచ్చినవి. ఆ దేశ
నందు మన యందభిమానము కలవారి నేఱి యేఱి సంహ
చిరి. అందుచేత నిది గడ్డైన పనియైనది. వేయివిధముల జ
కనులఁ గప్పి యబద్ధములాడియు శిరస్సు నొక పెట్టెలో
దాని నా దేశమునుండి తరలించి తీసికొని రావలయు
అప్పుడే యేడాది గడచినది. ఆ దేశమునుండి యీ
వచ్చుటకే యేడాది పట్టెను ఆ పెట్టెను గొన్నాళ్ళిచ్చ
రహః ప్రదేశమునందు దాచవలసివచ్చెను. తీర్థయాత్రికు

పోవుచుండఁగా యాత్రికులకుఁ దెలియకుండ వారి మూటలలో
నిదియొక మూటగాఁ బెట్టి తరలించవలసి వచ్చెను. ఏ నిమి
సమునందు రాజభటులు దానినిఁ బరీక్షింతురో వారి పరీక్ష
కగ్గము కాకుండ వేయికన్నులతోఁ గాపాడవలసివచ్చెను.
ఎట్లయిన నేమి యీ యాపద గడచెను. శిరస్సాదేశమునుండి
వెలికివచ్చెను. మిగిలిన ప్రయాణము సులభమే. ఈ ఘాట నా
పేటిక యిచటికిఁ జేరునని నాకు మూనాళ్ళ క్రింద వార్త
వచ్చినది. మీతండ్రి యేమహాకార్యమునందు నియమవంతుడై
యీ మహాకార్యాచరణమునందు మృతినందెనో యీ మహా
నియమమును నా యావేశమును నా కార్యదీక్ష నీ యం
దీనాటినుండి నెలకొనవలయును. నీ కనేక విషయములు తెలి
యును. భారతీయుల పురాణకథలన్నియుఁ దెలియును. మన
యాచారములు దేవతలు మంత్రములు చాలఁ దెలియును.
ఖడ్గధనుర్విద్యలయందు నీ నేర్పు తక్కువది కాదు. పది
యేండ్లు దాటులోన నింతటివిద్యాదక్షత లోకములో నెవ్వరి
కిని గలుగదు. నీకది కలుగఁజేయఁ బడినది. ఏతన్నియమ
పాలనము కొఱకే నీవిట్లు శిక్షింపఁ బడితివి. ఈనాఁటినుండి
నీవు నీ చిన్న తనమును విడిచిపెట్టవలయును. నరుకఁబడి
యేడాదిపైన నయి యొక పేటికలో నుంచఁబడి యీ పేటిక
లోని కెంతవఱకు ప్రసరించునో యంతవఱకైన గాలి యెంత
వానల కగ్గమై నీ తండ్రి శిరస్సెట్టి యవస్థలో నున్నదో తెలి
యదు. దానిని జూచినగాని తెలియదు. పెట్టె తెఱచినంతనే
పట్టరాని చెడ్డ కంపు పుట్టవచ్చును. కాని యది నా భర్త
గారి శిరస్సు. నీ తండ్రి శిరస్సు. నీవా శిరస్సును జూచి

తద్దర్శనము వలన నీ తండ్రికి గలిగిన యాపద నూహించి నీవు బ్రదికియున్నన్నినాళ్ళు నీ శత్రువులమీఁదఁ బగతీర్చుకొనవలయును. జీవితమంతయు దానికి ధారపోయవలయును. ఆ శిరస్సు మీఁదఁ జేతులుంచి ప్రమాణము చేయవలయును ఆ శిరస్సు వచ్చెను. నీ చేతఁ బ్రమాణము చేయింతును. నేటి సాయంకాలముననో రేపుదయముననో మన మిచ్చటినుండి బయలుదేరి పోవుదుము. నీకింక నెనిమిది తొమ్మిదేండ్లు వచ్చువఱకు మనము రామఠదేశమం దుండుదుము. అప్పుడు నీకు వివాహము జరుగును. ఏతత్సర్వనియమ పాలనమున కంగీకరించిన యొక రాచకూతును నీకు వివాహము చేయుదురు. ఆమెయందు బుత్రసంతానము కలుగువఱకు నీవేమహానియమపాలనమునకు జన్మించితివో యా మహానియమపాలన కార్యాచరణము నీ యందుండదు. నీకుఁ బుత్రసంతానము కలిగిన తరువాత నీవే దేశమున కేగవలసియుండునో యెచ్చట నేమి చేయవలసియుండునో చెప్పి చేయించెడివారు రామఠ దేశమునందున్నారు. ఇచ్చటనే కూరుచుండుము. ప్రొద్దు నడినెత్తికి వచ్చులోపలనే యా పేటిక వచ్చును. ఏ నిముసమునందుఁబడిన నా నిముసముననే రావచ్చును. అని చెప్పి యతని నక్కడఁ గూరుచుండఁ బెట్టెను. లిప్తలు నిమేషములు పావుగడియ లరగడియలు గడియలు గడచుచుండెను. పగటి రెండవ జామున సగము గడచిన తరువాతఁ బేటిక వచ్చెను. తెచ్చినవాఁడు గుమ్మమున కెదురుగ నిలుచుండి పేటిక తలమీఁద నుండి దింపి గుమ్మములో వంగి యా పేటిక నామె ముందుంచి యతడు వెడలిపోయెను. ఆ పేటిక యచట

నున్నది. తల్లికొడుకులు దాని కెదురుగాఁ గూర్చుండిరి. ఎంత నియమమయినను నెంత తీవ్రవ్రతమయినను పదుల యేండ్లనుండి వచ్చునొక పరమ కఠోరమైన యాచారమెంతటిదయినను విషయమంతయు సంపూర్ణముగా నిదివఱకే లక్షసార్లు పర్యాలోచింపఁబడి నిశ్చయింపబడినను జన్మమెత్తిన తరువాత శరీరమున్న తరువాతఁ దత్కాలోచితావేగము మానవహృదయ సహజమైన దుఃఖము కలుగకుండఁ బోదు. ఆమె కన్నులందు నీరు రావచ్చెను. ఆమె వానిని రానీయలేదు. ఆమె గుండె కొట్టుకొనఁబోయెను. ఆమె నిశ్చలముగా నుంచెను. ఆమె ముక్కుల వెంట దీర్ఘనిశ్శ్వాసము రాఁబోయెను. ఆమె దానిని నియమించెను. కంఠములో సముద్భవింపఁబోవు గాద్గదికమును బహిరించెను. వణకఁ బోవుచున్న చేతులను ముష్టిబిగించి చేయి జాడించి వణుకు మాన్పెను. పేటికను దెఱచెను. లోనుండి యొక విలక్షణమైన దుర్వాసన వెలికి వచ్చి కుటీరమునంతయు గ్రమ్మెను. లోని శిరస్సు పచ్చిగా లేదు. ఎండిపోలేదు. ఎక్కువ యెండిపోయినదనియే చెప్పవలయును. ఆ శిరస్సును వెలికిదీసి, బుట్ట వెనుకకుఁ ద్రోసి మొగము కొడుకున కెదురుగాఁ బెట్టెను. ఆ పిల్లవాఁడు దానివంకఁ జూచెను. అతఁడు కడచిన రెండేండ్లుగా దాను క్రీడార్థము నఱికిన క్రోతుల తలలు, జింకల తలలు, సివంగుల తలలు నడవిలోఁ బడియుండి వానినిఁ దరువాత దరువాత నతఁడు కాంతారమునఁ దిరుగుచుఁ జూచుట కలదు. తండ్రి తల జూచి యతని కేమియు ననిపించలేదు. అది తండ్రితల యని తన తల్లి

చెప్పుటయే గుర్తు. తన మూఁడేండ్లవయస్సున నొకనాఁడు తండ్రిని జూచెను ఐదవయేటఁ దండ్రినిఁ జూచెను. తన యేడవయేట దన తండ్రివచ్చును. చూతువుగాని యని యతని తల్లి పది దినములు చెప్పెనుగాని యా తండ్రిరాలేదు. అతనికి దండ్రి గుర్తులేదు. తండ్రియందుఁ బ్రేమలేదు. లేదనఁగా నొక లీలగానున్నది. ఆ లీలయొక్క లక్షణమెట్టిదనఁగా సర్వమానవులును దమకుఁ దెలియకుండఁ దమకొక తండ్రియున్నాడని యనుకొందురు. ఆ తండ్రివలననే తామీలోకమునకు వచ్చితి మనుకొందురు. ఈ భావము మానవునకు సహజమో పదిమందిలోఁ బెరుగుటచేత వారిని వీరినిఁ జూచి తా పుట్టి యూహ కలిగించుకొందురో తెలియదు. లేదా మాటిమాటికిఁ దల్లిచెప్పుటచేతఁ గలుగవచ్చును. ఈ పై కారణములన్నియు లేకపోయినను దాను స్వయంభువనని యెవ్వఁడు ననుకొనఁడు. అనుకొనుట సృష్టిలక్షణము కాదు. కొందఱి యహంకారలక్షణము. ఆ శబ్దమునకది వాచ్యార్థము కాదు. తదితరమైన యర్థము. వాచ్యార్థములో నెవఁడును దాను స్వయంభువననుకొనఁడు. తనకుఁ దండ్రియుండవలయును. ఆ తండ్రియన్న భావము కొంత ప్రేమతోఁ గలిసియుండును. ఆ ప్రేమయెట్టిదనఁగా దాను బుట్టిపెరుగుట తన కిష్టమయిన విషయము. దానికెవ్వఁడో హేతువయినవాఁడున్నాఁడుకదా! వానియందీ యిష్టము సహజముగాఁ బ్రసరించును. ఆ యిష్టము వేరే ప్రేమ. తాదృశమైన ప్రేమ వానికిఁ దండ్రియున్న భావమునందుఁ గలదు. ఆ భావమునకు నీ కని

ంచుచున్న నూఁతిలోఁ దొంబది పాళ్లుండిపోయించిన ప్పించిన మొగము మొగముగాఁ లేని యీ లకఱచికొని యిన కృత్త శిరస్సునకు సంబంధము. అదియేమి చమత్కామ! వానికా శిరస్సుచూచినంతనే కన్నులవెంట నీరువచ్చెను. ంగి దుఃఖము రాఁబోయెను. ఈ దుఃఖమెందుకు వచ్చెను? ఁడెవ్వనినో తండ్రి యనుకొను చుండెను. వానిఁ జూడవలనన్న ప్రతీక్ష వానియెడఁదలో నిత్యముగా నుండెను. క్తమాంసము సజీవమయిన యా పురుషుని దర్శనము యుటకు వానిగుండెలోని ప్రతీక్ష కోరుచున్నది. ఆ దర్శన ట్టిది కాక లోకమునందు దృశ్యమానమగుచున్న సామాన్య ృత్యువుకంటెఁ దానడవులలో ఖండించిన మృగముల యొక్క మృత్యువువంటి మృత్యువుపొంది శరీర విరహితమయి యా ప్రతీక్షభావము యొక్క ఫలితమును తొంబదిపాళ్ళు శించి పదిపాళ్ళు వికృతముగా గనిపించెను. ఆ దుఃఖము ండ్రి కోసము కాదు. తన ప్రతీక్ష ఫలించలేదన్న దుఃఖము. దలక్షణములు చిత్రములుగా నుండును.

ఆమె శూన్యహృదయురాలై కూర్చున్నట్లుండెను. మి చేయవలయునో తెలియలేదు. తనయత్తగారేమయినదో తెలియదు. భర్తను బంధించిరి. కోటవేసిరి. అత్తగారే యినది? ఆమెను బంధించలేదు. ఆమెకొకయూహతోఁచినది. తత్పూర్వుఁడైన జయద్రథుఁడు మరణించినంతఁ దరువాతి జయద్రథుఁ డానియమము చేకొనును. తత్పూర్వ రాలయిన స్సల చెప్పకుండ గతించిపోవును గాఁబోలు. తన తండ్రి

తన్నివిచిత్రమయిన తీవ్రవ్రత ధారామధ్య బిందువుగా
జేసెను. కఠోరములయిన ప్రమాణములు జరిగెను. తా
జేయవలసినది చేయకతప్పదు. అచ్చటఁ గూర్చున్న కొడుకు
నకుఁ దాను తల్లి కానట్లు తనెదో పిశాచమనినట్లు తన భర్త
యొక్క ఖండితమయిన శిరస్సు బహు ప్రయత్నముమీఁద
నెంతో కష్టముమీఁద దాను దెప్పించికొని దానిమీఁదఁ బడి
యేడ్చుటకు వీలులేదు. తనగుండె బాదుకొనుటకు వీలులేదు.
చితిపేర్చి దానితో సహగమనము చేయుటకు వీలులేదు.
కర్మలు లేవు. పరలోకములు లేవు. దైవము లేదు. ఆ చనిపో
యిన జీవునియొక్క పరలోకమెట్టిదో తెలియదు. అచ్చమయిన
యింత కఠోరమైన యింతవికృతమైన యనిశ్చిత ఫలము
యిన వ్యర్థమయిన జీవుఁడు వాంఛించు సుఖమునకు వ్యతిరేక
మయిన వట్టి యిహలౌకికమయిన యీ వ్రతమేమిటి? ఈ
నియమ పాలనమేమి! ఆమె కేమియు నర్థముకాలేదు. కాని
కొడుకు వెంటనే యుండవలయును.

ఆమె మాటాడకుండఁ గొడుకు కుడిచేయితీసి తండ్రి
తలమీఁద బెట్టించెను. అతనిచేత నిట్లనిపించెను. 'ఈ శిరస్సు
నాతండ్రిది. ఖండితమయిన నాతండ్రి శిరస్సుమీఁద చేయి
యుంచి ప్రమాణము చేయుచున్నాను. ఈ ప్రమాణమునకు
నేను తొలఁగిపోయినచో నేను బ్రదికియుండగనే నా శరీరము
క్రిములచేతఁ దినఁబడుగాక! కాక గృధ్రముల కాహారము
గాక! నిద్రలో సర్పదష్టుఁడనై నిద్రలోననే మరణింతునుగాక!
ఇక కనకసింహుని యాజ్ఞ. ఆయనకూతురయిన దుస్సల యాదే
శము. ఇది సైంధవుఁడయిన జయద్రథునిఁ గృష్ణుడు మాయో

పాయమున వధించినందులకుఁ గృష్ణునిమీఁద దీర్చికొనెడు
పగ. ఈ పగను నేను నిర్వహింతును. ఈపగ నావలె మూర్తి
కట్టినది. రామఠదేశ కార్తాంతికుల యాజ్ఞ నేను సర్వదా
పాలింతును. మ్లేచ్ఛరాజ్యముల భావపరంపరలకు నాశరీర
మును నాయాత్మను నేనమ్మివేసితిని. నేను నేనుకాను. నాశరీర
ముమీఁద నాకధికారము లేదు. సుఖమునకు దుఃఖమునకు
నాకు సంబంధము లేదు. నేను వివాహమాడుదును. ఆవివాహ
మీ వ్రతపాలనమునకై యాడుదును. నాకు సంతానము కలు
గును. అది ఈవ్రతపాలనమునకై యేర్పడినసంతానము కానినా
సంతానము కాదు. ఆభార్యయు నాపుత్రుడును గనకసింహుని
పగకోసమయిన భార్యాపుత్రులు. నాకోసమయినవారు కారు.'
అంతట దుస్సల కొంతమన్ను దీసి యాకృత్తకంఠ ప్రదేశమం
దలి గడ్డకట్టిన నెత్తురుమీఁద రాచి దానిని జయద్రథుని గుండె
మీఁద స్వస్తికాకారమున గీసెను. ఇద్దఱును గుడిసెనుండి
వెలికివచ్చిరి. వారింక గుడిసెలోనికిఁ బోరాదు. పెట్టె తెచ్చిన
వాఁడును బూర్వము కాపలాయున్నవాఁడును లోనికిఁబోయి
[illegible]రికున్న కొద్ది పరికరములను దెచ్చిరి. రామఠదేశాభిముఖ
ముగా వారు పోయిరి.

రెండవ నవల 'నాస్తిక ధూమము'